ninadam.in

తెలుగు దినపత్రిక

# నినాదం

నిఖార్సైన జర్నలిజం

ఆదివారం, నవంబర్ 16, 2025 | సంపుటి - 22 | సంచిక 55 | వెల - 7 | పేజీలు - 12 - 8

Published from Hyderabad, Vijayawada Circulated from TS and AP.. Hyderabad, Karimnagar, Khammam, Mahabubnagar, Nalgonda, Nizamabad, Warangal, Vijayawada, Guntur, Ongole, Nellore, Tirupathi, Kadapa, Ananthapur, Kurnool, Tadepalligudem, Rajahmundry, Visakhapatnam, Srikakulam





# లక్ష కొట్టు.. భూమి పట్టు

## అడవిలో పోడు గోదావరిలో ఇసుక

## ఆక్రమాలకు అడ్డ పలిమెల గడ్డ?

**జయశంకర్ భూపాలపల్లి బ్యూరో/ మహాదేవపూర్ నవంబర్ 15, (నినాదం):**

*అసలే సరిహద్దు ప్రాంతం.. మారుమూల మండలం.. అక్కడ ప్రభుత్వ అధికారులు తమ విధులు నిర్వహించాలంటే కత్తి మీద సాముల మారింది. మండల కేంద్రంలో ప్రభుత్వ పనులు నిర్వహిస్తున్నామని కాంట్రాక్టర్ ఏకంగా గోదావరి నది, వాగుల్లో నుండి ఎలాంటి అనుమతులు లేకుండా ఇసుక రవాణా చేస్తుంటే మరోవైపు మండలంలోని లెంకలగడ్డ వద్ద అడవిని నరికి అటవీశాఖ అధికారులను బెదిరిస్తూ సుమారు 40 నుండి50 ఎకరాల పోడుచేసి పోడు భూమి కావాలన్న వారికి అడ్వాన్సుగా లక్ష రూపాయల చొప్పున వసూలు చేస్తున్నారు. ఇదంతా అధికార యంత్రాంగానికి తెలిసిన ఏమి చేయలేని దుస్థితి ఏర్పడిందని ప్రభుత్వ అధికారుల్లో అలజడి రేగుతుంది.*

దర్జాగా అక్రమాలకు పాల్పడుతున్న వారిపై ఎలాంటి చర్యలు తీసుకోవాలన్న రాజకీయంగా ఇలాంటి ఇబ్బందులు ఎదురవుతాయని ఉన్నతాధికారులు క్రింది స్థాయి అధికారులకు సపోర్ట్ చేయడం లేదని మండలంలో చర్చ కొనసాగుతుంది. అడవిలో చెట్లు నరికి పోడు చేస్తున్న వ్యక్తికి అధికార పార్టీ అండదండలు పుష్కలంగా ఉన్నాయని అందుకే ఉన్నతాధికారులు అతనిపై చర్యలు తీసుకోవడానికి వెనుకంజ వేస్తున్నారనే అధికార యంత్రాంగంలో గుసగుసలు వినిపిస్తున్నాయి.



### డబ్బులు కొట్టు.. పోడు భూమి పట్టు

పలిమల మండలం లెంకలగడ్డ వద్ద పోడు భూమి కావాలా.. అడ్వాన్సుగా ఒక లక్ష రూపాయలు ఇస్తే పోడు భూమి ఇస్తామని అధికార పార్టీ నాయకుడు వసూలు చేస్తున్నట్లు ఆరోపణలు వెల్లువెత్తుతున్నాయి. పట్టా అయిన తర్వాత 1 లక్ష, భూమిపైకి వెళ్లిన తర్వాత మరో లక్ష ఇవ్వాలని అక్రమ వసూళ్లకు పాల్పడుతున్నట్లు చర్చ సాగుతుంది. ఇదంతా అధికార యంత్రాంగానికి తెలిసిన రాజకీయంగా తమకేమీ ఇబ్బందులు ఎదురవుతాయోనని అటవీశాఖ ఉన్నతాధికారులు వెనకంజ వేస్తున్నట్లు సమాచారం.

### పట్టించుకోని ఉన్నతాధికారులు

2




పలిమెల మండలంలో ఎన్ని అక్రమాలు చోటు చేసుకున్న ఉన్నతాధికారులు మాత్రం అటువైపు కన్నెత్తి చూడకపోవడం పలు విమర్శలకు తావిస్తోంది. క్రింది స్థాయి ప్రభుత్వ ఉద్యోగులు ఆ మండలంలో ఉద్యోగం చేయాలంటే కత్తి మీద సామల ఉందని, దానికి తోడు ఉన్నతాధికారుల అండదండలు తమకు లభించడం లేదనే విషయాన్ని గ్రహించి తమకేమీ సంబంధం లేనట్లు వ్యవహరిస్తున్నారని ఆరోపణలు వెల్లువెత్తుతున్నాయి.

# దేశ 'ఏరో ఇంజిన్ రాజధాని'గా తెలంగాణ

- 2030 నాటికి తీర్చిదిద్దేలా కాంప్రెహెన్సివ్ రోడ్డు మ్యాప్
- 'ఏరోస్పేస్, డిఫెన్స్ మ్యానుఫ్యాక్చరింగ్ సమ్మిట్'లో మంత్రి శ్రీధర్ బాబు



**హైదరాబాద్,నవంబర్14 (నినాదం):**

2030 నాటికి తెలంగాణను దేశ "ఏరో ఇంజిన్ రాజధాని"గా తీర్చిదిద్దాలన్నదే తమ ప్రభుత్వ సంకల్పమని రాష్ట్ర ఐటీ, పరిశ్రమల శాఖ మంత్రి దుద్దిళ్ల శ్రీధర్ బాబు అన్నారు. ఇందుకోసం ప్రపంచంతో పోటీపడేలా దిగ్గజ పరిశ్రమలు, ప్రముఖ విద్యా సంస్థల భాగస్వామ్యంతో "ఏరోస్పేస్, డిఫెన్స్ ఎకోసిస్టమ్"ను రాష్ట్రంలో అభివృద్ధి చేసేందుకు

▸▸తరువాయి 2లో..



## రాహుల్ గాంధీని కలిసిన సీఎం రేవంత్, నవీన్ యాదవ్

2

**హైదరాబాద్,నవంబర్14 (నినాదం):**

జూబ్లీహిల్స్ ఉప ఎన్నికలో ఘన విజయం సాధించిన నేపథ్యంలో ఎమ్మెల్యేగా గెలుపొందిన నవీన్ యాదవ్ ను తోడ్కొని వెళ్లి ఢిల్లీలో రాహుల్ గాంధీ ని మర్యాదపూర్వకంగా కలిశారు ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి ఈ సందర్భంగా జూబ్లీహిల్స్ ఉప ఎన్నికలో గెలుపొందిన నవీన్ యాదవ్ ను రాహుల్ గాంధీకి ముఖ్యమంత్రి పరిచయం చేశారు. సీఎంతో పాటు రాహుల్ గాంధీని కలిసిన ఏఐసీసీ జనరల్ సెక్రటరీ కేసీ వేణుగోపాల్, ఏఐసీసీ తెలంగాణ ఇంచార్జ్ మీనాక్షి నటరాజన్, ఉప ముఖ్యమంత్రి భట్టి విక్రమార్క, పీసీసీ అధ్యక్షుడు మహేష్ కుమార్ గౌడ్, రోహిన్ రెడ్డిలు రాహుల్ గాంధీని కలిసిన వారిలో ఉన్నారు.

## లొంగు బాటలో మరో కీలక నేత..?

- అజ్ఞాతం.. ఆయుధాలు వీడుతున్న మావోలు
- అగ్రనేతల లొంగుబాట్లతో మావో పార్టీకి ఎదురుదెబ్బ
- గోపన్న పోలీసుల అదుపులో ఉన్నట్లు అనుమానాలు

**జయశంకర్ భూపాలపల్లి బ్యూరో, (నినాదం):**

మొన్నటి వరకు జరిగిన ఎన్‌కౌంటర్‌లతో సభ్యులను కోల్పోయిన మావోయిస్టు పార్టీకి అగ్రనేతల వరుస లొంగుబాటు ఎదురుదెబ్బ తగిలినట్లు అయింది. గత నెల రోజుల క్రితం ఇద్దరు అగ్రనేతలు పోలీసుల ఎదుట లొంగిపోగా మరో కీలక నేత లొంగి పోయేందుకు రంగం సిద్దం చేసుకున్నట్లు సమాచారం. నిషేధిత కమ్యూనిస్ట్ పార్టీ ఆఫ్ ఇండియా (మావోయిస్ట్) – సీపీఐ పార్టీ తెలంగాణ రాష్ట్ర కమిటీ సభ్యుడు కొయ్యడ సాంబయ్య అలియాస్ ఆజాద్ అలియాస్ గోపన్న,

2



## అనుమతి ఉన్న బెట్టింగ్ యాప్ అని ప్రచారం చేశా : రానా

### బెట్టింగ్ యాప్‌లకు ప్రచారం కేసులో సిట్ విచారణ



2

**హైదరాబాద్,నవంబర్14(నినాదం):**

హైదరాబాద్‌లోని సీఐడీ కార్యాలయంలో సినీ నటుడు రానా దగ్గుబాటి సిట్ విచారణకు హాజరయ్యారు. బెట్టింగ్ యాప్‌లకు ప్రచారం చేసిన కేసులో ప్రత్యేక దర్యాప్తు బృందం విచారణ చేసింది. ఇవాళ సీఐడీ సిట్ విచారణకు యాంకర్ విష్ణుప్రియ సైతం వచ్చారు. బెట్టింగ్ యాప్ ప్రచారానికి సంబంధించి విష్ణుప్రియను సిట్ అధికారులు ప్రశ్నించారు.బెట్టింగ్ యాప్‌లకు ప్రచారం కేసులో రానాను దాదాపు గంటన్నర పాటు సీఐడీ అధికారులు పలు కోణాల్లో ప్రశ్నించినట్లు ప్రశ్నించారు. అనుమతి ఉన్న యాప్ అని తెలిశాకే ప్రచారం చేశానట్లు రానా అధికారులకు చెప్పినట్లు తెలిపారు. ఆ యాప్ గురించి తన న్యాయ బృందం విచారణ చేసిందని వెల్లడించారు.

# జమ్మూకశ్మీర్‌లో పేలుడు

### పేలుడు పదార్థాలు పరిశీలిస్తుండగా ప్రమాదం మొత్తం 9మంది మృత్యువాత



*జమ్మూకశ్మీర్ ఫరీదాబాద్‌లో శుక్రవారం అర్ధరాత్రి భారీ పేలుడు సంభవించింది. ఈ ఘటనలో మొత్తం తొమ్మండుగురు మృతి చెందగా 27 మందికి తీవ్రగాయాలయ్యాయి. పేలుడు దాటికి పోలీస్ స్టేషన్‌లో పలు వాహనాలు ధ్వంసమయ్యాయి. పోలీసులు సంఘటన స్థలాన్ని పరిశీలించి, క్షతగాత్రులను చికిత్స నిమిత్తం ఆస్పత్రికి తరలించారు.*

6

**శ్రీనగర్, నినాదం:**

ఫరీదాబాద్‌లో ఇటీవల స్వాధీనం చేసుకున్న అమ్మోనియం నైట్రేట్ నిల్వల శాంపిల్స్‌ను పరిశీలిస్తుండగా పేలుడు జరిగినట్లు తెలుస్తోంది. ఢిల్లీ ఉగ్రదాడిపై దేశవ్యాప్తంగా జరుగుతున్న దర్యాప్తులో నౌగామ్ పోలీసులు అనుమానిత ప్రాంతాల్లో సోదాలు నిర్వహించారు. ఈ క్రమంలో ఫరీదాబాద్‌లోని ఓ ఇంట్లో ఇటీవల సోదాలు నిర్వహించిన

## తెలంగాణ హైకోర్టు వెబ్‌సైట్ హ్యాక్



2

పోలీసులకు ఫిర్యాదు చేసిన రిజిస్ట్రార్

సీపీ సజ్జనార్ ఫేస్ బుక్ ఖాతా హ్యాక్

## ఇంజక్షన్ వికటించి 17 మంది చిన్నారులకు అస్వస్థత

- సంఘటనపై కమిటీ నివేదిక ఆధారంగా కఠిన చర్యలు
- అదనపు కలెక్టర్ నారాయణ్ అమిత్



# 3 రోజుల్లో రూ. 13 లక్షల కోట్ల పెట్టుబడులు

- విశాఖ సదస్సు అంచనాలకు మించి రాబడులు
- 16.31 లక్షల ఉద్యోగాల కల్పనకు అవకాశం
- సిఎం చంద్రబాబు సమక్షంలోనే ఒప్పందాలు
- విజయవంతంగా ముగిసిన సీఐఐ సదస్సు





*ఆంధ్రప్రదేశ్ పారిశ్రామిక ప్రగతిలో విశాఖ సాగర తీరం సరికొత్త చరిత్రను లిఖించింది. రాష్ట్ర ప్రభుత్వం, సీఐఐ సంయుక్తంగా నిర్వహించిన 30వ భాగస్వామ్య సదస్సు అంచనాలకు మించి అద్భుత విజయం సాధించింది. రాష్ట్రానికి పెట్టుబడుల సునామీని తీసుకొచ్చింది.*

## కూరగాయల సాగుకు ప్రోత్సహం

- కొత్తగా 10 వేల ఎకరాల్లో సాగు
- రైతులపై రూ.9,600 నేరుగా సబ్సిడీ
- రాష్ట్ర ప్రభుత్వం కీలక అడుగులు!

**హైదరాబాద్,నవంబర్15(నినాదం):**

రైతులకు ఇది నిజంగా గుడ్ న్యూస్ అని చెప్పాలి. రాష్ట్రంలో కూరగాయల కొరతను తగ్గిస్తూ స్థానిక అవసరాలను తీర్చేందుకు ప్రభుత్వం పెద్ద ఎత్తున చర్యలు చేపట్టింది. ఇందులో భాగంగా 2025%-%26 ఆర్థిక సంవత్సరానికి కొత్తగా 10 వేల ఎకరాల్లో కూరగాయల సాగును ప్రోత్సహించేందుకు నిర్ణయం తీసుకుంది. రైతులపై భారం తగ్గించేందుకు ఎకరాకు రూ.9,600 సబ్సిడీని నేరుగా వారి బ్యాంకు ఖాతాల్లో జమ చేయనున్నారు.



## 5 బిలియన్ డాలర్లు చెల్లించాల్సిందే

### లేకుంటే పరువు నష్టం దావా వేస్తా • బీబీసీకి డొనాల్డ్ ట్రంప్ అల్టిమేటం



**న్యూఢిల్లీ, నవంబర్15(నినాదం):**

ప్రముఖ అంతర్జాతీయ వార్తా ప్రసార సంస్థ బీబీసీ తనకు క్షమాపణలు చెప్పినా ఆ సంస్థపై చట్టపరమైన చర్యలు తీసుకునేందుకు సిద్ధమైనట్లు అమెరికా అధ్యక్షుడు డొనాల్డ్ ట్రంప్ ప్రకటించారు. బీబీసీపై బిలియన్ నుంచి 5 బిలియన్ల డాలర్ల వరకు పరువు నష్టం దావా వేయనున్నట్లు ట్రంప్ వెల్లడిరచారు. వచ్చే వారం కేసు వేయనున్నట్లు చెప్పారు. డొనాల్డ్ ట్రంప్ ఎయిర్ ఫోర్స్ వన్ లో మాట్లాడుతూ, బీబీసీ ఇప్పటికే తనకు క్షమాపణ చెప్పింది కానీ పరిహారం చెల్లించడానికి నిరాకరించిందన్నారు.

# ఐరాసాలో సంస్కరణలు చేయాలి

- మరింత పారదర్శకంగా పని చేయాలి
- ఐరాసా భారత రాయబారి పర్వతనేని హరీశ్
- ఆఫ్రికా ఖండానికి శాశ్వత సభ్యత్వం కల్పించాలి
- 15 దేశాలకే శాశ్వత సభ్యత్వం ఎందుకు?



**న్యూఢిల్లీ, నవంబర్15(నినాదం):**

ఐక్యరాజ్యసమితి భద్రతా మండలిలో సంస్కరణలు చేయాలని భారత్ మరోసారి డిమాండ్ చేసింది. భద్రతా మండలి అనుబంధ విభాగాలు, కమిటీలకు దేశాలను ఎంపిక చేసే ప్రక్రియలో మరింత పారదర్శకత అవసరమని పేర్కొంది. భద్రతా మండలి ఉగ్రవాద వ్యతిరేక కమిటీ వైస్ ఛైర్ హోదాతో పాటు తాలిబన్లపై



## లక్ష కొట్టు.. భూమి పట్టు

**ఇసుక అక్రమ రవాణ**

పలిమెల కొత్తగా ఏర్పడిన మండలం కావడంతో ప్రభుత్వ కార్యాలయాల నిర్మాణం పేరిట ఎలాంటి అనుమతులు లేకుండా కాంట్రాక్టర్లు గోదావరి నది, వాగుల నుండి జేసీబీ ట్రాక్టర్ల ద్వారా అర్ధరాత్రి ఇసుకను అక్రమ రవాణా చేస్తూ అడిగిన వారికి ఎంతో కొంత రూపాయలు అప్పజెప్పి తన కార్యకలాపాలు నిర్వహిస్తున్నట్లు సమాచారం.

**పోడు భూములపై స్పందించని అటవీశాఖ**

అడవిలో నుండి వంట చెరుకు కోసం ఎండిన పుల్లలను, చీపురు పుల్లలను తీసుకువచ్చిన నానా హంగామా చేసే అటవీ శాఖ అధికారులు పెద్ద పెద్ద వృక్షాలను నరికి పోడు చేస్తున్న అట్టి భూమిని అమ్మి లక్షలాది రూపాయలు జమ చేస్తున్న వ్యక్తుల వివరాలు, ఆధారాలు ఉన్న కేసులు నమోదు చేసి వాహనాలు సీజ్ చేయకుండా కాలయాపన చేస్తున్న ఉన్నతాధికారుల తీరు మండలంలో చర్చనీయాంశంగా మారింది. ఇప్పటికైనా అక్రమాలకు తావివ్వకుండా ఉన్నతాధికారులు అధికార యంత్రాంగం చూడాల్సిన బాధ్యత ఎంతైనా ఉందని మండల ప్రజలు కోరుకుంటున్నారు.

## లొంగు బాటలో మరో కీలక నేత...?



డివిజన్ కమిటీ సభ్యుడు అప్పాసి నారాయణ అలియాస్ రమేష్‌తో పాటు వారి క్యాడర్ లొంగిపోతున్నట్లు ప్రచారం జరుగుతోంది. అయితే గోపన్న లొంగిపోయే క్రమంలో పోలీసులు అదుపులోకి తీసుకున్నట్లు తెలిసింది. అయితే ఆయనతో పాటు డివిజన్ కమిటీ సభ్యుడు అప్పాసి నారాయణ అలియాస్ రమేశ్ లొంగి పోనున్నట్టు సమాచారం. కీలక నేతల లొంగుబాటు అధికారికంగా ధృవీకరణ కాలేదు.

**20ఏండ్ల క్రితమే అజ్ఞాతంలోకి..**

కొయ్యడ సాంబయ్య అలియాస్ ఆజాద్ అలియాస్ గోపన్నది ఉమ్మడి వరంగల్ జిల్లా ప్రస్తుత ములుగు జిల్లాలోని గోవిందరావుపేట మండలం మొద్దులగూడెం. ఆయన 1995లో అజ్ఞాతంలోకి వెళ్లినట్లు సమాచారం. ఇతడిపై రూ.20లక్షల రివార్డ్ ఉంది. అలాగే అప్పాసి నారాయణ అలియాస్ రమేష్ పెద్దపల్లి జిల్లా రామగుండం ఎఫ్‌సిఐ ప్రాంతం స్వస్థలం. 1999 నుంచి అజ్ఞాతతంలో ఉంటున్నట్లు తెలిసింది.

**వరుస లొంగుబాట్లతో...**

మావోయిస్టు పార్టీలో కీలకంగా వ్యవహరించే అగ్రనేతలు వరుసగా లొంగిపోవడం తీవ్ర చర్చనీయాంశంగా మారింది. ఇటీవలి కాలంలో ఇద్దరు అగ్రనేతలు లొంగిపోగా తాజాగా గోపన్నతో పాటు అప్పాసి నారాయణ వారి క్యాడర్‌తో లొంగిపోతున్నట్లు ప్రచారం జరుగుతోంది. దీంతో మావోయిస్టు పార్టీకి తీవ్ర నష్టమే జరిగినట్లు అవుతోంది. మావోయిస్టులంతా లొంగిపోయి జనజీవన స్రవంతిలో కలిసిపోవాలని ఇటీవల ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి ఇచ్చిన పిలుపు మేరకు లొంగిపోయినట్లు తెలుస్తోంది.

## అనుమతి ఉన్న బెట్టింగ్ యాప్ అని ప్రచారం చేశా : రానా

దీనిపై సీఐడీ అధికారులకు పూర్తిగా వివరించినట్లు పేర్కొన్నారు. బెట్టింగ్ యాప్‌లకు ప్రముఖ సినీతారలు, సెలబ్రిటీలు పెద్ద ఎత్తున ప్రచారం కల్పించడంతో పలువురు యువకులు వాటికి బానిసలై ప్రాణాలు పోగొట్టుకున్నారంటూ పలు పోలీస్?స్టేషన్?లలో కేసులు నమోదయ్యాయి. దీంతో వాటి విచారణకు తెలంగాణ సీఐడీ అదనపు డీజీపీ నేతృత్వంలో ప్రభుత్వం ప్రత్యేక దర్యాప్తు బృందాన్ని(సిట్) ఏర్పాటు చేసిన విషయం తెలిసిందే. ఆయా కేసుల్లో విజయ్ దేవరకొండతో పాటు సినీ నటులు రానా దగ్గుబాటి, ప్రకాశ్‌రాజ్, మంచు లక్ష్మి, విష్ణుప్రియ, సిరి హనుమంత్ సహా మొత్తం 29 మంది నిందితులుగా ఉన్నారు. ఇప్పటికే పలువురు సెలబ్రెటీలను సిట్ అధికారులు విచారణ చేశారు. అందులో విజయ్ దేవరకొండ, ప్రకాశ్‌రాజ్‌ను సిట్ ప్రశ్నించిన సంగతి తెలిసిందే.

## తెలంగాణ హైకోర్టు వెబ్‌సైట్ హ్యాక్

**హైదరాబాద్, నినాదం:**

తెలంగాణ హైకోర్టు వెబ్ సైట్ ను సైబర్ నేరగాళ్లు హ్యాక్ చేశారు. ఆర్డర్ కాపీలు డౌన్ లోడ్ చేస్తుండగా ఆన్ లైన్ బెట్టింగ్ సైట్ తెరచుకుంది. వెబ్ సైట్ హ్యాకింగ్ పై హైకోర్టు రిజిస్ట్రార్ పోలీసులకు ఫిర్యాదు చేశారు. పీడీఎఫ్ ఫైల్స్ కు బదులుగా బీడీజీ స్లాట్ ట్టింగ్ సైట్ వస్తోందని ఫిర్యాదులో పేర్కొన్నారు. హైకోర్టు వెబ్ సైట్ హ్యాక్ పై సైబర్ క్రైమ్ పోలీసులు కేసు నమోదు చేశారు. తన పేరుతో నకిలీ ఫేస్ బుక్ ఖాతా సృష్టించారని, ఆపదలో ఉన్నానని డబ్బు పంపాలని మెసేజ్ లు పంపిస్తున్నారని హైదరాబాద్ సీపీ సజ్జనార్ తెలిపారు. ఇప్పటికే ఒక స్నేహితుడు రూ.20 వేలు పంపి మోసపోయారన్నారు. డబ్బు పంపాలన్న మెసేజ్ లు ఎవరూ నమ్మవద్దని సూచించారు. అనుమానాస్పద లింకులు, మెసేజ్ లు, వీడియో కాల్స్ బ్లాక్ చేయాలని కోరారు. ఆయా సైట్లు బ్లాక్? చేసి పోలీసులకు ఫిర్యాదు చేయాలన్నారు. సైబర్? మోసాలపై 1930 ఫిర్యాదు చేయాలని సీపీ సజ్జనార్? సూచించారు. నా పేరుతో నకిలీ ఫేస్‌బుక్ ఖాతా సృష్టించారు. ఆపదలో ఉన్నానని, డబ్బు పంపాలని మెసేజ్‌లు పంపిస్తున్నారు. ఇప్పటికే ఒక స్నేహితుడు రూ.20 వేలు పంపి మోసపోయారు. డబ్బు పంపాలన్న మెసేజ్‌లు ఎవరూ నమ్మవద్దు. అనుమానాస్పద లింకులు, మెసేజ్‌లు, వీడియో కాల్స్ బ్లాక్ చేయాలి. ఆయా సైట్లు బ్లాక్ చేసి పోలీసులకు ఫిర్యాదు చేయాలని అన్నారు.

## కూరగాయల సాగుకు ప్రోత్సాహం

ప్రస్తుతం రాష్ట్రంలో సుమారు 1.35 లక్షల ఎకరాల్లో 14.64 లక్షల టన్నుల కూరగాయల ఉత్పత్తి జరుగుతోంది. అయితే రాష్ట్రంలో దాదాపు 26 లక్షల టన్నుల కూరగాయల ఉత్పత్తి అవసరముంది. వ్యవసాయ విశ్వవిద్యాలయ సర్వే ప్రకారం.. 12.68 లక్షల టన్నుల లోటు ఉత్పత్తి ఉందని, ఈ లోటును పూడ్చేందుకు ప్రతి ఏడాది 10 వేల ఎకరాల్లో అదనపు సాగు చేపట్టాలని ప్రభుత్వం లక్ష్యంగా పెట్టుకుంది. ఉద్యానశాఖ అంచనా ప్రకారం ఎకరానికి విత్తనాలు, నారు, ఎరువులు, పురుగుమందులు, పోషక యాజమాన్యం వంటి ఖర్చులు కలిపి రూ.24,000 వరకూ ఉంటాయి. అందులో 40% సబ్సిడీగా ఇవ్వాలని ప్రభుత్వం నిర్ణయించడంతో రైతులకు రూ.9,600 మద్దతు లభిస్తుంది. ఒక్కో రైతు గరిష్ఠంగా 2.5 ఎకరాల వరకు ఈ సబ్సిడీ పొందవచ్చు. టమాట, వంకాయ, బెండకాయ, క్యాబేజీ, కాలీఫ్లవర్, మిర్చి, బీర, క్యాప్సికం, చిక్కుడు, కాకర, దొండ, సొరకాయ వంటి పంటలు వేసే రైతులు స్థానిక ఉద్యానశాఖ అధికారుల వద్ద దరఖాస్తు చేసుకోవాలి. ఎంపికైన తర్వాత సాగు ప్రారంభించిన వెంటనే ఉద్యానశాఖ గుర్తించిన నర్సరీల నుంచి నారు%–%విత్తనాలు కొనుగోలు చేస్తే, వారికి సబ్సిడీ మొత్తాన్ని నేరుగా ఖాతాలో జమ చేస్తారు. రాష్ట్రంలో కూరగాయల ఉత్పత్తి పెంచి మార్కెట్లలో ధరలను స్థిరంగా ఉంచేందుకు ఈ ప్రోత్సాహక పథకం కీలకమవుతుందని వ్యవసాయశాఖ అంచనా వేస్తోంది.

# దేశ 'ఏరో ఇంజిన్ రాజధాని'గా తెలంగాణ



కాంప్రెహెన్సివ్ రోడ్డు మ్యాప్ ను రూపొందిస్తున్నామన్నారు. 'ఎండ్ టూ ఎండ్ ఎకోసిస్టం' కోసం గత కాంగ్రెస్ ప్రభుత్వాలు వేసిన పునాదులే ప్రస్తుతం తెలంగాణను దేశ స్ట్రాటెజిక్ డిఫెన్స్ హబ్ గా మార్చాయని వివరించారు. కాలేజ్ ఆఫ్ డిఫెన్స్ మేనేజ్ మెంట్, ఐఎస్ బీ, ముంజాల్ ఇన్స్టిట్యూట్ ఫర్ గ్లోబల్ మ్యానుఫ్యాక్చరింగ్ సంయుక్తాధ్వర్యంలో శనివారం గచ్చిబౌలి లోని ఇండియన్ స్కూల్ ఆఫ్ బిజినెస్ (ఐఎస్ బీ)లో నిర్వహించిన 'ఎంపవరింగ్ ఆత్మనిర్భర్ భారత్: ఇండియాస్ ఏరోస్పేస్ & డిఫెన్స్ మ్యానుఫ్యాక్చరింగ్ సమ్మిట్'కు ఆయన ముఖ్య అతిథిగా హాజరై కీలకోపన్యాసం(కీ నోట్ అడ్రస్) చేశారు. ఈ సందర్భంగా మంత్రి శ్రీధర్ బాబు మాట్లాడుతూ... ప్రపంచవ్యాప్తంగా ఏఅండ్ డీ రంగంలో నమోదవుతున్న వేగవంతమైన వృద్ధిని మనకు అనుకూలంగా మార్చుకునేందుకు రాష్ట్ర ప్రభుత్వం చిత్తశుద్ధితో కృషి చేస్తుందన్నారు. ఇటీవలి కాలంలో అంతర్జాతీయ స్థాయిలో జరుగుతున్న పరిణామాల వల్ల గ్లోబల్ సప్లై చెయిన్ ఒత్తిడికి గురవుతుందని, ఈ తరుణంలో విశ్వసనీయమైన సరఫరాదారుల కోసం ప్రపంచం ముఖ్యంగా 'భారత్' లాంటి దేశాలవైపు చూస్తోందన్నారు. గతేడాది దేశ రక్షణ రంగ ఉత్పత్తుల విలువ రికార్డు స్థాయిలో రూ.1.5 లక్షల కోట్ల మార్కును దాటిందన్నారు. రక్షణ రంగ ఎగుమతుల్లో 12 శాతం వృద్ధి రేటు నమోదు కావడం ఈ రంగ పురోగతికి నిదర్శనమన్నారు. 2047 నాటికి తెలంగాణను 3 ట్రిలియన్ డాలర్ల ఆర్థిక వ్యవస్థగా మార్చాలనే లక్ష్య సాధనలో 'ఏరో స్పేస్ అండ్ డిఫెన్స్' రంగం కీలక పాత్ర పోషించేలా సమగ్ర ప్రణాళికలు రూపొందించి అమలు చేస్తున్నామన్నారు. ఇప్పటికే రాష్ట్రంలో 25కు పైగా 'ఏఅండ్ డీ' అంతర్జాతీయ, జాతీయ దిగ్గజ సంస్థలు, సుమారు 1500కు పైగా ఎంఎస్ఎంఈలు 'తెలంగాణ బ్రాండ్' ను విశ్వవ్యాప్తం చేస్తున్నాయన్నారు. రాష్ట్ర ఏరోస్పేస్ ఎగుమతుల విలువ 2023-24లో రూ.15,900 కోట్లు కాగా 2024-25లో కేవలం మొదటి తొమ్మిది నెలల్లోనే రూ.30,742 కోట్లకు పెరగడం రాష్ట్ర ప్రభుత్వ పనితీరుకు నిలువెత్తు సాక్ష్యమన్నారు. ఆదిభట్లలో రూ.425 కోట్ల పెట్టుబడితో ఏర్పాటు చేసిన 'టాటా–సాఫ్రాన్' ఫెసిలిటీ ఇటీవల అందుబాటులోకి వచ్చిందన్నారు. త్వరలోనే రూ.800 కోట్లతో జేఎస్ డబ్ల్యూ డిఫెన్స్ 'యూఏవీ మాన్యూఫ్యాక్చరింగ్ యూనిట్', రూ.500 కోట్లతో ప్రీమియర్ ఎక్స్‌ప్లోజివ్స్ డిఫెన్స్ ఫెసిలిటీ కూడా వస్తాయన్నారు. ఈ తరహాలోనే పెట్టుబడులు పెట్టేందుకు మరికొన్ని దిగ్గజ సంస్థలు కూడా ఆసక్తి చూపిస్తున్నాయన్నారు. కార్యక్రమంలో హీరో ఎంటర్ ప్రైజెస్ ఛైర్మన్ సునీల్ కాంత్ ముంజాల్, ఐఎస్ బీ డీన్ ప్రొఫెసర్ పి.మదన్, ప్రొఫెసర్ చందన్ చౌదరి తదితరులు పాల్గొన్నారు.

# ఐరాసాలో సంస్కరణలు చేయాలి

**మొదటిపేజీ తరువాయి**

ఆంక్షల కమిటీకి ఛైర్ హోదాలో పాకిస్థాన్ ఉండటాన్ని ఉద్దేశించి ఐరాసలోని భారత రాయబారి పర్వతనేని హరీశ్ పరోక్షంగా ఈ వ్యాఖ్యలు చేశారు. 'ఐరాస భద్రతామండలి పని విధానాల'పై న్యూయార్క్‌లోని ఐరాస ప్రధాన కార్యాలయంలో నిర్వహించిన బహిరంగ చర్చలో ఆయన ప్రసంగించారు. అనుబంధ విభాగాలు, కమిటీల్లోని కీలక హోదాలకు దేశాలను ఎంపిక చేసే అవకాశాన్ని స్వప్రయోజనాలు, సంకుచిత భావనల కోసం పాకులాడే భద్రతా మండలి సభ్యదేశాలకు ఇవ్వకూడదని అన్నారు. స్వార్థపూరిత ఆలోచనలు కలిగిన దేశాలకు ఐరాస భద్రతా మండలిలో చోటు లేకుండా చేస్తేనే, దాని అసలు లక్ష్యాలు నెరవేరుతాయని పర్వతనేని హరీశ్ అన్నారు. భద్రతా మండలి అనుబంధ విభాగాలు, కమిటీల్లో ఉండ్టే దేశాల భుజస్కంధాలపై కీలకమైన బాధ్యతలు ఉంటాయన్నారు. ప్రపంచ శాంతి భద్రతల నిర్వహణ అనే పెద్ద బాధ్యత భద్రతామండలి భుజాలపై ఉన్నప్పటికీ, అందులో 15 దేశాలకే శాశ్వత సభ్యత్వం ఉండటంపై పర్వతనేని హరీశ్ ఆందోళన వ్యక్తం చేశారు. భద్రతా మండలి శాశ్వత సభ్యదేశాల సంఖ్యను మరింత పెంచితే, దాని పనితీరు మరింత ప్రభావవంతంగా, జవాబుదారీగా, పారదర్శకంగా ఉంటుందన్నారు. భద్రతామండలి ఆధ్వర్యంలోని ఐరాస శాంతి పరిరక్షణ దళాలకు పెద్దసంఖ్యలో బలగాలను భారత్ సమకూరుస్తోందని ఆయన గుర్తు చేశారు. ఐరాస శాంతి పరిరక్షణ దళాల నిర్వహణపై అదనపు భారాన్ని మోపేలా ఉండే 'క్రిస్మస్ ట్రీ మ్యాన్‌డేట్'కు బదులుగా సాదాసీదాగా ఉండే 'వెనీలా మ్యాన్‌డేట్'కు మారిపోవడం మంచిదన్నారు. ఐరాస శాంతి పరిరక్షణ దళాలకు బలగాలను అందించే స్థాయిని బట్టి దేశాలకు ఇన్‌పుట్ నిధుల కేటాయింపును పెంచాలని ఆయన కోరారు.''ఐరాస భద్రతా మండలి నిర్మాణ స్వరూపానికి కాలం చెల్లింది. ప్రస్తుత భౌగోళికపరమైన వాస్తవికతలు, అంతగా ప్రాతినిధ్యం దక్కని ప్రాంతాలకు, ఖండాలకు మండలిలో శాశ్వత సభ్యత్వం ఇవ్వాలి. ఆఫ్రికా ఖండానికి ఆ అవకాశమిస్తే భారత్ తప్పకుండా సహకరిస్తుంది. చాలా ప్రపంచ దేశాలు కూడా ఇదే కోరుకుంటున్నాయి. యావత్ ప్రపంచాన్ని కలుపుకుపోయే, సమర్థమైన భద్రతా మండలిని ప్రపంచం కోరుకుంటోంది. ఇప్పటిదాకా భద్రతామండలిలో ఆఫ్రికాకు చాలా అన్యాయం జరిగింది. ఆ ఖండానికి సముచిత స్థానం దక్కలేదు. మండలిలోని 10 తాత్కాలిక సభ్యదేశాల్లో మూడు దేశాలు ఆఫ్రికా ఖండం నుంచే ఉంటున్నాయి. దీనివల్ల ఆఫ్రికాకు ఎలాంటి ప్రయోజనం దక్కదు. ఆ ఖండానికి భద్రతామండలిలో శాశ్వత సభ్యత్వం లభిస్తేనే అసలైన న్యాయం జరిగినట్టుగా భావిస్తాం'' అని పర్వతనేని హరీశ్ పేర్కొన్నారు.''భద్రతా మండలి పరిశీలనకు వచ్చే అంతర్జాతీయ అంశాలపై నిర్ణీత గడువుల్లోగా సమీక్షలు పూర్తయ్యేలా చూడాలి. భద్రతా మండలి అనుబంధ విభాగాల పనితీరులోనూ పారదర్శకతను పెంచాలి. ఐరాసలోని ఇతర విభాగాలతో పాటు ఐరాస సర్వసభ్య సమావేశంతో 'మండలి' సమన్వయం పెరగాలి. కొన్ని అంశాలను చర్చ కోసం లిస్టింగ్ చేయమని భద్రతామండలిని పలు దేశాలు కోరుతుంటాయి. కానీ ఆ విన్నపాలు తిరస్కరణకు గురవుతుంటాయి. ఇలా ఎందుకు జరిగిందనే కారణాన్ని తెలుసుకునే అవకాశం మండలి సభ్య దేశాలకు మినహా ఇతర దేశాలకు ఉండకపోవడం సరికాదు. ఐరాస భద్రతా మండలి వార్షిక నివేదికపై ఐరాస సర్వసభ్య సమావేశంలో నామమాత్రపు చర్చ జరిపి వదిలేయకూడదు. ఆ నివేదికను మండలి పనితీరుకు గీటురాయిగా పరిగణించాలి. నివేదికను ఆ కోణంలోనే విశ్లేషణాత్మకంగా తయారు చేయించాలి'' అని పర్వతనేని హరీశ్ కోరారు.


## కూరగాయల సాగుకు ప్రోత్సాహం

ప్రస్తుతం రాష్ట్రంలో సుమారు 1.35 లక్షల ఎకరాల్లో 14.64 లక్షల టన్నుల కూరగాయల ఉత్పత్తి జరుగుతోంది. అయితే రాష్ట్రంలో దాదాపు 26 లక్షల టన్నుల కూరగాయల ఉత్పత్తి అవసరముంది. వ్యవసాయ విశ్వవిద్యాలయ సర్వే ప్రకారం.. 12.68 లక్షల టన్నుల లోటు ఉత్పత్తి ఉందని, ఈ లోటును పూడ్చేందుకు ప్రతి ఏడాది 10 వేల ఎకరాల్లో అదనపు సాగు చేపట్టాలని ప్రభుత్వం లక్ష్యంగా పెట్టుకుంది. ఉద్యానశాఖ అంచనా ప్రకారం ఎకరానికి విత్తనాలు, నారు, ఎరువులు, పురుగుమందులు, పోషక యాజమాన్యం వంటి ఖర్చులు కలిపి రూ.24,000 వరకూ ఉంటాయి. అందులో 40% సబ్సిడీగా ఇవ్వాలని ప్రభుత్వం నిర్ణయించడంతో రైతులకు రూ.9,600 మద్దతు లభిస్తుంది. ఒక్కో రైతు గరిష్ఠంగా 2.5 ఎకరాల వరకు ఈ సబ్సిడీ పొందవచ్చు. టమాట, వంకాయ, బెండకాయ, క్యాబేజీ, కాలీఫ్లవర్, మిర్చి, బీర, క్యాప్సికం, చిక్కుడు, కాకర, దొండ, సొరకాయ వంటి పంటలు వేసే రైతులు స్థానిక ఉద్యానశాఖ అధికారుల వద్ద దరఖాస్తు చేసుకోవాలి. ఎంపికైన తర్వాత సాగు ప్రారంభించిన వెంటనే ఉద్యానశాఖ గుర్తించిన నర్సరీల నుంచి నారు%–%విత్తనాలు కొనుగోలు చేస్తే, వారికి సబ్సిడీ మొత్తాన్ని నేరుగా ఖాతాలో జమ చేస్తారు. రాష్ట్రంలో కూరగాయల ఉత్పత్తి పెంచి మార్కెట్లలో ధరలను స్థిరంగా ఉంచేందుకు ఈ ప్రోత్సాహక పథకం కీలకమవుతుందని వ్యవసాయశాఖ అంచనా వేస్తోంది.


## 5 బిలియన్ డాలర్లు చెల్లించాల్సిందే

అందుకే వచ్చే వారం పరువు నష్టం దావా వేయాలని భావిస్తున్నట్లు పేర్కొన్నారు.మేము బీబీసీ మీద దావా వేస్తాం. మేము వారిపై 1-5 బిలియన్ డాలర్ల మేర దావా వేస్తాం. బహుశా వచ్చే వారం ఎప్పుడైనా ఈ దావా వేస్తాం. మనం అలానే చేయాలి. ఎందుకంటే వారు మోసం చేశారు. నా నోటి నుంచి వచ్చిన పదాలను మార్చారు. తప్పుడు అర్థం వచ్చేలా దాన్ని పబ్లిష్ చేశారు. చివరకు అది ఎడిటింగ్ లోపం చెప్పి క్షమాపణలు అడిగారు. కానీ నాకు జరిగిన నష్టానికి పరిహారం చెల్లించడానికి నిరాకరించారు. అందుకే వారిపై దావా వేయాలని ఆలోచిస్తున్నా. ఈ విషయంపై త్వరలోనే బ్రిటన్ ప్రధాని కీర్ స్టార్మర్‌తో మాట్లాడుతానని అన్నారు. బీబీసీ తప్పుగా ఎడిట్? చేసిన క్లిప్?ను ఉపసంహరించుకుని, క్షమాపణ చెప్పి, పరిహారం చెల్లించాలని, లేకుంటే చట్టపరమైన చర్యలు తీసుకుంటామని, గతంలోనే ట్రంప్ న్యాయవాదులు హెచ్చరించారు. ఇందుకోసం శుక్రవారం రాత్రి 10 గంటల వరకు గడువు ఇచ్చారు.ట్రంప్? 2021 జనవరి 6న ఓ ప్రసంగం చేశారు. అందులో అమెరికాలోని క్యాపిటల్ హిల్‌పై దాడి సందర్భంగా తన మద్దతుదారులను ఉద్దేశించి ప్రసంగిస్తూ 'ఫైట్? లైక్ హెల్?' అని చెప్పారు. కానీ బీబీసీ ఆ మాటలను తప్పు అర్థం వచ్చేలా మార్చింది. డొనాల్డ్? ట్రంప్ హింసాత్మక చర్యలకు ప్రత్యక్షంగా పిలుపునిచ్చారు అనే తప్పుడు అభిప్రాయం కలిగేలా చేసింది. దీనితో వివాదం చెలరేగింది.చివరకు బీబీసీ తన తప్పును ఒప్పుకుంది. ఆ తప్పుడు ఎపిసోడ్?ను ఉపసంహరించుకున్నట్లు బీబీసీ తెలిపింది. ఆ తరువాత బీబీసీ డైరెక్టర్? జనరల్? టిమ్ డేవి, న్యూస్ చీఫ్? డెబోరా టర్నెస్? రాజీనామాలు చేయాల్సి వచ్చింది. చివరికి బీబీసీ ఛైర్మన్ సమీర్ షా క్షమాపణలు చెబుతూ వైట్?హౌస్?కు వ్యక్తిగతంగా లేఖ పంపారు. బీబీసీ న్యాయవాదులు ట్రంప్ న్యాయబృందాన్ని కూడా సంప్రదించారు. అయితే తప్పు చేసినందుకు క్షమాపణలు చెప్పిన బీబీసీ, పరువు నష్టం దావాకు ఆస్కారం లేదని తేల్చిచెప్పింది. దీనితో ట్రంప్?నకు చిర్రెత్తుకు వచ్చింది. 'బీబీసీ ప్రజలను మోసం చేసిందంటూ' ధ్వజమెత్తారు. పరువు నష్టం దావా వేయకపోతే, ఇతరుల విషయంలోనూ వార్తా సంస్థలు ఇలానే ప్రవర్తించే ప్రమాదం ఉందని అభిప్రాయపడ్డారు.ట్రంప్ దావా వేస్తామని చెప్పినప్పటికీ కొన్ని చట్టపరమైన అడ్డంకులు ఉన్నాయని నిపుణులు చెబుతున్నారు. యూకేలో పరువు నష్టం కేసు దాఖలు చేయడానికి ఇప్పటికే గడువు ముగిసింది. ఎందుకంటే సదరు డాక్యుమెంటరీ ప్రసారం అయ్యి ఒక ఏడాది గడిచిపోయింది. పైగా యూకేలో పెద్ద మొత్తంలో (1-5 బిలియన్ డాలర్లు) పరిహారం అందించడం చాలా అరుదు. పైగా బీబీసీ ప్రసారం చేసిన డాక్యుమెంటరీ వల్ల తన పరువుకు నష్టం కలిగిందని నిర్ధరించడం చాలా కష్టం అని నిపుణులు చెబుతున్నారు.

# బీహార్ నేడు ప్రపంచవ్యాప్తంగా ప్రసిద్ధి

### బీహారీలు మత విషాన్ని తిరస్కరించారు
### అభివృద్ధి ఎజెండాను ఆమోదించారు
### కుల రాజకీయాలను తిరస్కరించింది
### సూరత్ బహిరంగ సభలో ప్రధాని మోదీ

**నర్మదా, నవంబర్15(నినాదం):**
వేల సంవత్సరాలుగా భారతదేశ చైతన్యంలో గిరిజనులు అంతర్భాగంగా ఉన్నారని స్వాతంత్ర్య ఉద్యమంలో ఆదివాసీలు అందించిన సహకారాన్ని దేశం మరచిపోదని ప్రధాని నరేంద్రమోదీ అన్నారు. ఆరు దశాబ్దాలుగా కాంగ్రెస్ ప్రభుత్వాలు గిరిజనవర్గాల్ని గాలికి వదిలేసిందని విమర్శించారు. గిరిజనుల ఆరాధ్యదైవం బిర్సాముండా పుట్టినరోజు సందర్భంగా గుజరాత్‌లోని నర్మదాలో జన్‌జాతీయ గౌరవ్‌దివస్ వేడుకల్లో ప్రధాని పాల్గొన్నారు. ఈ మేరకు మాట్లాడారు.'గతంలో వచ్చిన కాంగ్రెస్ ప్రభుత్వాలు గిరిజనులను వదిలేశారు. ఆ కారణంగా విద్య, పోషకాహార లోపం కొనసాగి, ఆ ప్రాంతాలు దురదృష్టానికి గుర్తింపుగా మారాయి. ఆదివాసీ ప్రాంతంలో సికిల్‌సెల్ వ్యాధి ప్రమాదకరంగా మారింది. దీన్ని ఎదుర్కొనేందుకు గిరిజనప్రాంతాల్లో డిస్పెన్సరీలు, మెడికల్ సెంటర్లు, ఆస్పత్రుల సంఖ్యను పెంచాం. దేశంలో 6కోట్ల మంది ఆదివాసీలకు స్క్రీనింగ్ పరీక్షలు నిర్వహించాం. కొత్త జాతీయ విద్యావిధానం కింద స్థానిక భాషల్లో చదువుకునే సౌకర్యం కల్పించాం. గిరిజన సమాజానికి చెందిన పిల్లలు కేవలం భాష కారణంగా పేదవారిగా మారేవారు. ఇప్పుడు స్థానిక భాషల్లో చదువుకుని ముందుకు సాగుతున్నారు. దేశాభివృద్ధిలో వీరెలైనంత ఎక్కువగా పాల్గొంటున్నారు.గిరిజన సమాజం నుంచి అనేక మంది స్వాతంత్ర్య సమరయోధులు ఉద్భవించారు. వారు స్వేచ్ఛా జ్యోతిని ముందుకు తీసుకెళ్లారు. గిరిజన సమాజం స్వేచ్ఛ కోసం తన రక్తాన్ని చిందించింది. కానీ వారి సహకారాన్ని విస్మరించిన ఘనత కొన్ని కుటుంబాలకే దక్కుతుంది. ఈ వైఖరి కారణంగా, 2014 కి ముందు భగవాన్ బిర్సా ముండాను ఎవరూ గుర్తుంచుకోలేదు. స్వాతంత్ర్య ఉద్యమంలో గిరిజన సమాజాల సహకారాన్ని మనం మరచిపోలేం. గిరిజనల సంక్షేమానికి బీజేపీ ప్రభుత్వం పెద్ద పీట వేస్తోంది. మౌలిక సదుపాయాలను కల్పిస్తోంది. రాష్ట్రపతి ద్రౌపదిముర్ము, ఛత్తీస్‌గఢ్, ఒడిశా, అరుణాచల్‌ప్రదేశ్, నాగాలాండ్ సీఎంలు సహా పలువురు కేంద్రమంత్రులు, గవర్నర్లు ఆదివాసీలే. ఇటీవల క్రికెట్ ప్రపంచ కప్ గెలిచిన మహిళా జట్టులో ఒక గిరిజన క్రీడాకారిణి ఉంది' అని నరేంద్ర మోదీ పేర్కొన్నారు. అంతకుముందు, ఆ తర్వాత దేశంలో నిర్మితమవుతున్న తొలి బుల్లెట్ రైల్వే కారిడార్ ప్రాజెక్టును ప్రధాని నరేంద్రమోదీ పరిశీలించారు. సూరత్?లోని అంత్రోలి ప్రాంతం దగ్గర నిర్మాణంలో బుల్లెట్ రైల్వే ప్రాజెక్టు పనుల పురోగతిని పరిశీలించారు. 508కిలోమీటర్ల ఈ కారిడర్‌ను త్వరలో అందుబాటులోకి తేవాలని అధికారులను ఆదేశించారు. అనంతరం ప్రధాని మోదీ నర్మదా జిల్లాలోని దేదియాపాడాలో పర్యటించారు. గిరిజన స్వాతంత్ర్య సమర యోధుడు బీర్సా ముండా 150వ జయంతి సందర్భంగా ఆయన విగ్రహానికి నివాళులర్పించారు. సగ్బరాలోని దేవ్‌మోగ్రా గ్రామంలో గిరిజనుల కుల దేవత పందోరి మాత ఆలయంలో మోదీ పూజలు నిర్వహించారు. అనంతరం రూ.9,700 కోట్ల వ్యయంతో కూడిన పలు మౌలిక సదుపాయాలు, అభివృద్ధి ప్రాజెక్టులను ప్రారంభించి, శంకుస్థాపన చేశారు.

# 3 రోజుల్లో రూ. 13 లక్షల కోట్ల పెట్టుబడులు

**అమరావతి, నవంబర్15(నినాదం):**

ఆంధ్రప్రదేశ్ పారిశ్రామిక ప్రగతిలో విశాఖ సాగర తీరం సరికొత్త చరిత్రను లిఖించింది. రాష్ట్ర ప్రభుత్వం, సీఐఐ సంయుక్తంగా నిర్వహించిన 30వ భాగస్వామ్య సదస్సు అంచనాలకు మించి అద్భుత విజయం సాధించింది. రాష్ట్రానికి పెట్టుబడుల సునామీని తీసుకొచ్చింది. మూడు రోజుల పాటు జరిగిన ఈ సదస్సులో ఏకంగా రూ.13,25,716 కోట్ల విలువైన పెట్టుబడులపై ఒప్పందాలు (ఎంఓయూలు) కుదిరాయి. ఈ పెట్టుబడుల ద్వారా రాష్ట్రంలో 16,31,188 మందికి ప్రత్యక్షంగా, పరోక్షంగా ఉపాధి అవకాశాలు లభించనున్నాయని ప్రభుత్వం అంచనా వేస్తోంది.వాస్తవానికి ఈ సదస్సును రెండు రోజుల పాటు నిర్వహించాలని ప్రభుత్వం మొదట భావించింది. సుమారు రూ.10 లక్షల కోట్ల పెట్టుబడులు వస్తాయని అంచనా వేసింది. అయితే, పారిశ్రామికవేత్తల నుంచి అనూహ్య స్పందన రావడంతో సదస్సును మరో రోజు పొడిగించాల్సి వచ్చింది. పెట్టుబడులు పెట్టేందుకు దేశ, విదేశీ సంస్థలు భారీగా తరలిరావడంతో అంచనాలను మించి ఏకంగా 30 శాతం అధికంగా, అంటే రూ.13 లక్షల కోట్లకు పైగా పెట్టుబడులు రాష్ట్రానికి రావడం ప్రభుత్వ వర్గాల్లోనూ కొత్త ఉత్సాహాన్ని నింపింది.కూటమి ప్రభుత్వం ఏర్పడిన నాటి నుంచే ముఖ్యమంత్రి చంద్రబాబు పారిశ్రామికాభివృద్ధిపై ప్రత్యేక దృష్టి సారించారు. క్రమం తప్పకుండా రాష్ట్ర పెట్టుబడుల ప్రోత్సాహక మండలి (ఎసఐప◌ీబీ) సమావేశాలు నిర్వహిస్తూ పరిశ్రమలకు శరవేగంగా అనుమతులు మంజూరు చేశారు. దీనికి కొనసాగింపుగా, రాష్ట్రానికి భారీ పెట్టుబడులను ఆకర్షించాలనే లక్ష్యంతో ముఖ్యమంత్రి స్వయంగా సింగపూర్, యూఏఈ, లండన్ వంటి దేశాల్లో పర్యటించి పారిశ్రామికవేత్తలను సదస్సుకు ఆహ్వానించారు. ఈ కృషి ఫలించి భాగస్వామ్య సదస్సు రికార్డు స్థాయి విజయాన్ని నమోదు చేసింది.మూడు రోజుల పాటు జరిగిన ఈ పెట్టుబడుల మేళాలో సింహభాగం ఒప్పందాలు ముఖ్యమంత్రి చంద్రబాబు సమక్షంలోనే జరగడం విశేషం. మొత్తం 123 ఎంఓయూల ద్వారా రూ.7,63,210 కోట్ల పెట్టుబడులు సీఎం సమక్షంలోనే ఖరారయ్యాయి. ఐటీ శాఖ మంత్రి నారా లోకేష్ సహా ఇతర మంత్రులు కూడా తమ వంతు కృషి చేసి 490 ఎంఓయూల ద్వారా రూ.5,62,506 కోట్ల పెట్టుబడులను సాధించారు. సదస్సులో తొలి రోజు రూ.3.65 లక్షల కోట్లు, రెండో రోజు రూ.3.49 లక్షల కోట్లు, చివరి రోజు రూ.48,430 కోట్ల విలువైన ఒప్పందాలు కుదిరాయి.ఈ సదస్సు ద్వారా మొత్తం





12 కీలక రంగాల్లోకి పెట్టుబడుల ప్రవాహం రానుంది. ఇందులో ఇంధన, పరిశ్రమలు, మౌలిక వసతుల రంగాలు అత్యధిక పెట్టుబడులను ఆకర్షించాయి. మొత్తం మీద, విశాఖ భాగస్వామ్య సదస్సు ఆంధ్రప్రదేశ్ ప్రభుత్వ పారిశ్రామిక విధానాలకు, ముఖ్యమంత్రి చంద్రబాబు నాయకత్వానికి లభించిన గొప్ప విజయంగా నిలుస్తోంది. ఈ ఒప్పందాలు క్షేత్రస్థాయిలో కార్యరూపం దాలిస్తే రాష్ట్ర ఆర్థిక ముఖచిత్రం మారడంతో పాటు, నిరుద్యోగ యువతకు పెద్ద ఎత్తున ఉపాధి అవకాశాలు లభిస్తాయని నిపుణులు విశ్లేషిస్తున్నారు.

రంగాల వారీగా వివరాలు ఇలా ఉన్నాయి:

విద్యుత్ రంగం – రూ. 5,33,351 కోట్ల పెట్టుబడులు %–% 2,66,722 మందికి ఉద్యోగాలు

పరిశ్రమలు %–% రూ. 2,80,384 కోట్ల పెట్టుబడులు %–% 5,19,083 మందికి ఉద్యోగాలు

మౌలిక వసతులు %–% రూ. 2,01,758 కోట్ల పెట్టుబడులు %–% 3,06,649 మందికి ఉద్యోగాలు

ఐటీఈ అండ్ సీ %–% రూ. 1,59,467 కోట్ల పెట్టుబడులు – 2,96,315 మందికి ఉద్యోగాలు

ఏపీ సీఆర్డీఏ %–% రూ. 48,711 కోట్ల పెట్టుబడులు %–% 41,625 మందికి ఉద్యోగాలు

టూరిజం %–% రూ. 21,036 కోట్ల పెట్టుబడులు %–% 1,05,804 మందికి ఉద్యోగాలు

ఫుడ్ ప్రాసెసింగ్ %–% రూ. 13,008 కోట్ల పెట్టుబడులు – 47,390 మందికి ఉద్యోగాలు

పట్టణాభివృద్ధి %–% రూ. 4,944 కోట్ల పెట్టుబడులు – 12,150 మందికి ఉద్యోగాలు

టెక్స్ టైల్స్ %–% రూ. 4,490 కోట్ల పెట్టుబడులు – 8,450 మందికి ఉద్యోగాలు

వైద్యారోగం %–% 4,208 కోట్ల పెట్టుబడులు %–% 24000 మందికి ఉద్యోగాలు

విద్యా రంగం %–% రూ. 4,359 కోట్ల పెట్టుబడులు – 3,000 మందికి ఉద్యోగాలు

ఇతర శాఖలు %–% రూ. 50,000 కోట్ల పెట్టుబడులు

## యూనియన్ బ్యాంక్ ఆఫ్ ఇండియా
(భారత ప్రభుత్వ యాజమాన్య సంస్థ)
చందూర్ బ్రాంచి (Sol Id: 24731)- మహబూబ్‌నగర్ రీజియన్
మొబైల్: 9676655409, ఇ-మెయిల్ ఐడి: UBIN0820156@UNIONBANKOFINDIA.BANK
Ref: 24731/SARFAESIA/Sale Notice/46155414/2025-26 తేది: 14-11-2025
వేలం గురించి తెలియజేస్తూ రుణగ్రహీతకు నోటీసు (30 రోజుల నోటీసు) సెక్యూరిటీ ఇంటరెస్ట్ (ఎన్‌ఫోర్స్‌మెంట్) రూల్స్, 2002 యొక్క రూల్ 9(1)
హామీగా ఉంచబడిన స్థిరాస్తుల అమ్మకం యొక్క నియమనిబంధనలు
1) రుణగ్రహీత, సహ-దరఖాస్తుదారు పేరు మరియు చిరునామా: 1) శ్రీ రాంప్రసాద్ మిర్యాల, చిరునామా-1: తండ్రి కృష్ణయ్య, ఇ.నెం. 11-130/1, రాంప్రసాద్ హాస్పిటల్, చండూర్, చండూర్ మండలం, నల్గొండ జిల్లా, తెలంగాణ-508255, మొబైల్: 8008384855.
...
అస్తిని ప్రభావితం చేయు క్లెయిములు/హక్కులు/బకాయిలపై స్వంత స్వతంత్ర విచారణలను ఆసక్తి గల బిడ్డర్లు విధిగా చేసుకోవాలి. ఆస్తిని విక్రయించుటలో బ్యాంకుకు ఏవిధమైన నిబద్ధత ఉందని గానీ, ఏవిధంగా అయినా బ్యాంకు ప్రాతినిధ్యం వహిస్తుందని గానీ ఇ-వేలం ప్రకటన తెలుపడం లేదు. మూడవ పక్షం వారి క్లెయిములు/హక్కులు/బకాయిలకు అధీకృత అధికారి/సెక్యూర్డ్ క్రెడిటర్ బాధ్యత వహించరు.
స్థలం: చండూర్
తేది: 14-11-2025
చీఫ్ మేనేజర్ & అధీకృత అధికారి
యూనియన్ బ్యాంక్ ఆఫ్ ఇండియా, చండూర్ బ్రాంచి (Sol Id: 24731)



## HDFC BANK హెచ్‌డిఎఫ్‌సి బ్యాంక్ లిమిటెడ్
బ్రాంచ్: ఇంటి నెం. 3-6-310, హైదర్‌గూడ రోడ్, బషీర్‌బాగ్, హైదరాబాద్-500 029,
టెలిఫోన్: 18002100018/040-66588491 - CIN: L65920MH1994PLC080618, వెబ్‌సైట్: www.hdfcbank.com
### స్వాధీనతా ప్రకటన
సెక్యూరిటైజేషన్ అండ్ రీకన్‌స్ట్రక్షన్ ఆఫ్ ఫైనాన్షియల్ అస్సెట్స్ అండ్ ఎన్‌ఫోర్స్‌మెంట్ ఆఫ్ సెక్యూరిటీ ఇంటరెస్ట్ యాక్ట్, 2002 ("సదరు చట్టము") క్రింద హెచ్‌డిఎఫ్‌సి బ్యాంక్ లిమిటెడ్ (ఉత్తర్వు తేది: 17 మార్చి 2023 ప్రకారం గౌరవ NCLT-ముంబయిచే ఆమోదించబడిన విలీన పథకం ప్రకారం హెచ్‌డిఎఫ్‌సి బ్యాంక్ లిమిటెడ్ తో విలీనమైన పూర్వపు హెచ్‌డిఎఫ్‌సి బ్యాంక్ లిమిటెడ్ (హెచ్‌డిఎఫ్‌సి) యొక్క అధీకృత అధికారి సెక్యూరిటీ ఇంటరెస్ట్ (ఎన్‌ఫోర్స్‌మెంట్) రూల్స్ 2002లోని రూల్ 3తో చదవబడే చట్టంలోని సెక్షన్ 13(12) క్రింద సంక్రమించిన అధికారాలను వినియోగించుకుంటూ తమ ఆయా పేర్లకు ఎదురుగా తెలిపిన మొత్తాలను వర్తించు రేట్ల వంతున దానిపై వడ్డీ, చెల్లింపు తేది మరియు/లేదా వసూలు అయ్యేంత వరకు అనుషంగిక ఖర్చులు, వ్యయాలు, ఛార్జీలతో కలిపి సదరు నోటీసు తేదీ నుంచి 60 రోజులలోగా చెల్లించవలసిందిగా దిగువ రుణగ్రహీత(లు)ను కోరుతూ సదరు చట్టములోని సెక్షన్ 13(2) క్రింద డిమాండ్ నోటీసులు జారీ చేశారు.

| క్ర. సం. | రుణగ్రహీత(లు) పేరు | బకాయి మొత్తములు | డిమాండ్ నోటీసు తేది | స్వాధీనతా తేది | స్థిరాస్తి(లు)/సెక్యూర్డ్ అస్తి(లు)ల వివరణ |
|---|---|---|---|---|---|
| 1 | శ్రీ చింతలపూడి శ్రీనివాస్ (రుణగ్రహీత) శ్రీమతి సిహెచ్ మల్లిక (సహ-రుణగ్రహీత) | 31-జనవరి-2025* నాటికి రూ. 24,59,183.63 (రూపాయలు ఇరవై నాలుగు లక్షల యాభై తొమ్మిది వేల నూట ఎనభై మూడు మరియు పైసలు అరవై మూడు మాత్రమే) | 26-ఏప్రిల్-2025 | 13-నవంబర్-2025 (లాంఛనప్రాయ స్వాధీనం) | మేడ్చల్-మల్కాజిగిరి జిల్లా, శామీర్‌పేట్ మం॥, యాదారం గ్రామపంచాయితీ పరిధి క్రింద మేడ్చల్ మల్కాజ్‌గిరి జిల్లా, శామీర్‌పేట్ మం॥, మురహరిపల్లి గ్రా॥ వద్ద సర్వే నెంలు. 41/1, 41/3, 42, 43, 57, 58 మరియు 59 లలో "ప్రజయ్ వాటర్ ఫ్రంట్ సిటీ" వద్ద 226 చ॥గ॥లు లేదా 188.93 చ॥మీ॥ల ... |
| 2 | శ్రీ పెద్ది వినోద్ కుమార్ (రుణగ్రహీత) శ్రీమతి పెద్ది విజయ లక్ష్మి (సహ-రుణగ్రహీత) | 31-జనవరి-2025* నాటికి రూ. 35,91,503.87 (రూపాయలు ముప్పై ఐదు లక్షల తొంభై ఒక్క వేల ఐదు వందల మూడు మరియు పైసలు ఎనభై ఏడు మాత్రమే) | 25-ఫిబ్రవరి-2025 | 13-నవంబర్-2025 (లాంఛనప్రాయ స్వాధీనం) | తెలంగాణ రాష్ట్రం, మేడ్చల్ మల్కాజ్‌గిరి జిల్లా, మేడ్చల్ మండలం, మేడ్చల్ మున్సిపాలిటి ... |
| 3 | శ్రీ కటారి వినయసాగర్ రావ్ (రుణగ్రహీత) శ్రీమతి శ్రీలత కటారి (సహ-రుణగ్రహీత) | 31-జనవరి-2025* నాటికి రూ. 45,65,867.94 (...) | 19-ఫిబ్రవరి-2025 | 11-నవంబర్-2025 (లాంఛనప్రాయ స్వాధీనం) | తెలంగాణ రాష్ట్రం, (పాత రంగారెడ్డి జిల్లా), మేడ్చల్ మల్కాజ్‌గిరి జిల్లా, ఆల్వాల్ మండలం, ఆల్వాల్ ... |
| 4 | శ్రీ వంజరపురపు రేవంత్ అంజని (రుణగ్రహీత) శ్రీమతి వంజరి కుమారి (సహ-రుణగ్రహీత) | 31-జనవరి-2025* నాటికి రూ. 37,02,438.21 (...) | 19-ఫిబ్రవరి-2025 | 11-నవంబర్-2025 (లాంఛనప్రాయ స్వాధీనం) | తెలంగాణ రాష్ట్రం, మేడ్చల్ మల్కాజ్‌గిరి జిల్లా, ... |

ప్రదేశం: హైదరాబాద్
తేది: 15.11.2025
నమోదిత కార్యాలయము: హెచ్‌డిఎఫ్‌సి బ్యాంక్ హౌస్, సేనాపతి బాపట్ మార్గ్, లోయర్ పరేల్ (వెస్ట్), ముంబయి-400013.
హెచ్‌డిఎఫ్‌సి బ్యాంక్ లిమిటెడ్ తరఫున సం/- అధీకృత అధికారి



## SHRIRAM Finance శ్రీరామ్ ఫైనాన్స్ లిమిటెడ్
రిజిస్టర్డ్ ఆఫీస్: శ్రీ టవర్స్, ప్లాట్ నెం. 14ఎ, సౌత్‌ఫేజ్, ఇండస్ట్రియల్ ఎస్టేట్, గిండీ, చెన్నై-600032, అడ్మినిస్ట్రేటివ్ ఆఫీస్: 6వ అంతస్తు (లెవల్-2), బిల్డింగ్ నెం. Q2, అరోమ్ Q పార్క్, జెన్ 4/1, టిటిసి, థానే, బేలాపూర్ రోడ్, ఘన్‌సోలి, నవీ ముంబయి-400710.
### లాంఛనప్రాయ స్వాధీనతా నోటీసు
ఇందుమూలముగా తెలియజేయడమేమనగా సెక్యూరిటైజేషన్ అండ్ రీకన్‌స్ట్రక్షన్ ఆఫ్ ఫైనాన్షియల్ అస్సెట్స్ అండ్ ఎన్‌ఫోర్స్‌మెంట్ ఆఫ్ సెక్యూరిటీ ఇంటరెస్ట్ యాక్ట్, 2002 (సదరు చట్టము) క్రింద మరియు సెక్యూరిటీ ఇంటరెస్ట్ (ఎన్‌ఫోర్స్‌మెంట్) రూల్స్, 2002 (సదరు రూల్స్)లోని రూల్ 3తో చదవబడు సెక్షన్ 13(12) క్రింద సంక్రమించిన అధికారాలను వినియోగించుకొనుచూ శ్రీరామ్ ఫైనాన్స్ లిమిటెడ్ (శ్రీరామ్ సిటీ యూనియన్ ఫైనాన్స్ లిమిటెడ్ వారు శ్రీరామ్ ట్రాన్స్‌పోర్ట్ ఫైనాన్స్ కంపెనీ లిమిటెడ్ వారితో విలీనమై, తదుపరిగా శ్రీరామ్ ట్రాన్స్‌పోర్ట్ కంపెనీ లిమిటెడ్ పేరు ఇన్‌కార్పొరేషన్ సర్టిఫికెట్ తేది: 13.11.2022 ద్వారా శ్రీరామ్ ఫైనాన్స్ లిమిటెడ్‌గా మార్చబడినది), భారత కంపెనీల చట్టము 1956 ప్రకారం ఒక కంపెనీగా రిజిస్టర్ చేయబడి, నాన్ బ్యాంకింగ్ ఫైనాన్షియల్ కార్యకలాపాలు నిర్వహిస్తున్న సదరు సంస్థ యొక్క నమోదిత కార్యాలయము: శ్రీ టవర్స్, ప్లాట్ నెం. 14ఎ, సౌత్ ఫేజ్, ఇండస్ట్రియల్ ఎస్టేట్, గిండీ, చెన్నై-600032 మరియు పరిపాలన కార్యాలయం: ...
...
ప్రదేశం: నాగర్‌కర్నూల్
తేది: 14.11.2025
సం/- అధీకృత అధికారి, శ్రీరామ్ ఫైనాన్స్ లిమిటెడ్


## మహావీర్ ఇన్ఫోవే లిమిటెడ్
Mahaveer Infoway Ltd
CIN: L65910TG1991PLC012704
నమోదిత చిరునామా: 7-1-24/2/సి, 301/ఎ, ధన్సి సురభి కాంప్లెక్స్, గ్రీన్ ల్యాండ్స్, అమీర్‌పేట్, హైదరాబాద్ - 500016
Email: cs@mahaveerinfoway.com

### 30 సెప్టెంబర్, 2025తో ముగిసిన త్రైమాసికపు ఆడిట్ అయిన ఆర్థిక ఫలితాల ప్రకటన
(రూ. లక్షలలో)

| క్ర. సం. | వివరములు | త్రైమాసికపు ముగింపు 30.09.2025 (ఆడిట్‌కానివి) | త్రైమాసికపు ముగింపు 30.06.2025 (ఆడిట్‌కానివి) | త్రైమాసికపు ముగింపు 30.09.2024 (ఆడిట్‌కానివి) | సంవత్సరం నుండి తేదీ వరకు 30.09.2025 (ఆడిట్‌కానివి) | సంవత్సరం నుండి తేదీ వరకు 30.09.2024 (ఆడిట్‌కానివి) | గత సంవత్సరం ముగింపు 31.03.2025 (ఆడిట్‌అయినవి) |
|---|---|---|---|---|---|---|---|
| 1 | నిర్వహణల నుండి మొత్తము ఆదాయము (నికరం) | 67.255 | 75.412 | 101.618 | 142.667 | 184.228 | 301.223 |
| 2 | ప్రస్తుత కాలానికి నికర లాభం (పన్ను, మినహాయించిన మరియు /లేదా అసాధారణ ఐటమ్స్‌కు ముందు) | 2.734 | 10.054 | 16.271 | 12.788 | 18.017 | 17.630 |
| 3 | ప్రస్తుత కాలానికి నికర పన్నుకు ముందు (మినహాయించిన మరియు /లేదా అసాధారణ ఐటమ్స్‌కు తరువాత) | 2.734 | 10.054 | 16.271 | 12.788 | 18.017 | 17.630 |
| 4 | ప్రస్తుత కాలానికి నికర లాభం పన్ను తర్వాత (మినహాయింపు మరియు /లేదా అసాధారణ ఐటమ్స్ తర్వాత) | 2.734 | 10.054 | 16.271 | 12.788 | 18.017 | 7.996 |
| 5 | ప్రస్తుత కాలానికి మొత్తం సమగ్ర ఆదాయం (ప్రస్తుత కాలానికి లాభం/(నష్టం) (పన్ను తర్వాత) మరియు ఇతర సమగ్ర అదాయం (పన్ను తర్వాత) కలిగివుంటాయి) | 2.734 | 10.054 | 16.271 | 12.788 | 18.017 | 7.996 |
| 6 | ఈక్విటీ షేర్ క్యాపిటల్ | 550.900 | 550.900 | 550.900 | 550.900 | 550.900 | 550.900 |
| 7 | గత సంవత్సరపు ఆడిట్ చేసిన బ్యాలెన్స్ షీట్‌లో చూపిన విధంగా రిజర్వులు (రీవ్యాల్యేషన్ రిజర్వు మినహా) | -147.744 | -147.744 | -155.740 | -147.744 | -155.740 | -147.744 |
| 8 | ఒక షేరుకు ఆదాయములు (ఒక్కొక్కటి రూ. 10/-) | | | | | | |
| | (ఎ) బేసిక్: | 0.050 | 0.183 | 0.295 | 0.230 | 0.230 | 0.145 |
| | (బి) డైల్యూటెడ్: | 0.000 | 0.000 | 0.000 | 0.000 | 0.000 | 0.000 |

**గమనికలు:**
ఎ) 30 సెప్టెంబర్, 2025తో ముగిసిన త్రైమాసికపు మరియు సంవత్సరము కొరకు స్వతంత్ర ఆడిట్ అయిన ఆర్థిక ఫలితాల వివరణాత్మక నమూన యొక్క సారాంశము పైన తెలుపడమైనది. అవి ఆడిట్ కమిటీచే సమీక్షించబడినవి మరియు 14.11.2025న జరిగిన వారి సంబంధిత బోర్డ్ డైరెక్టర్లచే రికార్డులోకి తీసుకొనబడినవి. కంపెనీ యొక్క చట్టబద్ధ ఆడిటర్లు పైన తెలిపిన ఫలితాల కొరకు ఆడిట్ నిర్వహించినారు.
బి) సెబి (లిస్టింగ్ మరియు ఇతర డిస్క్లోజర్ రిక్వైర్‌మెంట్స్) రెగ్యులేషన్స్ 2015 యొక్క రెగ్యులేషన్ 33 క్రింద త్రైమాసికపు మరియు సంవత్సరపు ఆర్థిక ఫలితాలతో పైన తెలిపిన వివరణాత్మక సారాంశమును స్టాక్ ఎక్స్ఛేంజ్‌లో దాఖలు చేయడమైనది. పైన తెలిపిన 30.09.2025తో ముగిసిన త్రైమాసికపు మరియు ఆరు నెలల కొరకు స్వతంత్ర ఆర్థిక ఫలితాల పూర్తి నమూన స్టాక్ ఎక్స్ఛేంజ్ వెబ్‌సైట్ అనగా www.bseindia.com మరియు కంపెనీల వెబ్‌సైట్ www.mahaveerinfoway.com వద్ద కూడా లభ్యమగును.

మహావీర్ ఇన్ఫోవే లిమిటెడ్ కొరకు
సం/-
శ్రీ అశోక్ జైన్,
ఛైర్‌పర్సన్ & మేనేజింగ్ డైరెక్టర్
(DIN: 00043840)
ప్రదేశము: హైదరాబాద్
తేది: 14.11.2025


## పంజాబ్ నేషనల్ బ్యాంక్
(భారత ప్రభుత్వ రంగ సంస్థ)
అనుబంధము-4 (రూల్ 8(1))
స్వాధీనతా ప్రకటన (స్థిరాస్తి కొరకు)
...
తేది: 14.11.2025
ప్రదేశం: హైదరాబాద్
సం/- అధీకృత అధికారి, పంజాబ్ నేషనల్ బ్యాంక్


# గుండె పోటుతో రేషన్ డీలర్ ఆకస్మిక మృతి



### మల్లారంలో విషాదం

**మల్హర్, నవంబర్ 15 (నినాదం):** భూపాలపల్లి జిల్లా మల్హర్ మండలంలోని మల్లారం గ్రామానికి చెందిన రేషన్ డీలర్ చాట్లపెల్లి పురుషోత్తం, (50) శనివారం తెల్లవారుజామున గుండెపోటు తో మృతి చెందారు. గ్రామస్తులు,కుటుంబ సభ్యులు తెలిపిన వివరాల ప్రకారం తెల్లవారుజామున అకస్మాత్తుగా ఛాతీ నొప్పి రావడంతో కుటుంబ సభ్యులు ఆసుపత్రికి తరలించగా మార్గం మధ్యలో మృతి చెందినట్లు తెలిపారు.

# వీధి వ్యాపారుల సమస్యపై డిప్యూటీ మేయర్‌కు వినతి





**హైదరాబాద్, నవంబర్ 15 (నినాదం) :** కోటీ ఉమెన్స్ కాలేజీ - తిలక్ పార్క్ ప్రాంతంలో తమ జీవనాధారం కొనసాగిస్తున్న సుమారు 60 కుటుంబాల వీధి వ్యాపారులు GHMC చేపడుతున్న ఫెన్సింగ్ పనుల కారణంగా ఎదుర్కొంటున్న ఇబ్బందులను వివరించే వినతిపత్రాన్ని గ్రేటర్ హైదరాబాద్ నగర డిప్యూటీ మేయర్ శ్రీమతి మోతే శ్రీలత శోభన్ రెడ్డి గారికి సమర్పించారు. వారి అభ్యర్థనపై వెంటనే స్పందించిన డిప్యూటీ మేయర్ గారు ఈరోజు స్థానిక కార్పొరేటర్ సురేఖ ఓం ప్రకాష్ GHMC అధికారులతో కలిసి ప్రత్యక్షంగా స్థలాన్ని సందర్శించారు. వ్యాపారుల సమస్యలను వివరంగా తెలుసుకుని, పార్క్ లోపలే ఫెన్సింగ్ పనులు పూర్తి చేయాలని, వారి చిన్న వ్యాపార స్థలాలకు ఎలాంటి ఆటంకం కలగకుండా చర్యలు తీసుకోవాలని అధికారులను ఆదేశించారు. గత 30 ఏళ్లుగా ఈ ప్రాంతంలోనే జీవనాధారం కొనసాగిస్తున్న వీధి వ్యాపారుల అభ్యర్థన ప్రకారం ఫెన్సింగ్ పనులను సవరించేందుకు GHMCఅధికారులకు ప్రత్యేక సూచనలు చేయడం ద్వారా 60 కుటుంబాల జీవనోపాధి రక్షణకు డిప్యూటీ మేయర్ గారు ముందడుగు వేశారు. వ్యాపారులు కూడా తమవంతు బాధ్యతగా పార్క్ పరిసరాలను శుభ్రంగా ఉంచుతామని, పుస్తకాల ఎత్తు పెంచడం వంటి అసౌకర్యాలు కలగకుండా చూసుకుంటామని హామీ ఇచ్చారు. డిప్యూటీ మేయర్ గారి వెంటనే స్పందనకు, సమస్య పరిష్కార దిశగా సానుకూల చర్యలకు వ్యాపారులు కృతజ్ఞతలు తెలిపారు.

# మౌలిక వసతుల వసతుల కల్పనకు కృషి

### పీఏసీ చైర్మన్ ఆరికపూడి గాంధీ



**శేరిలింగంపల్లి, ప్రతినిధి, (నినాదం) :** కాలనీలో అన్ని రకాల మౌలిక వసతుల వసతుల కల్పనకు నిరంతరం కృషి చేస్తున్నామని పిఏసి చైర్మన్ ఆరికపూడి గాంధీఅన్నారు. శనివారం కొండాపూర్ డివిజన్ పరిధిలోని మాధవ హిల్స్ కాలనీ వాసులు పలు సమస్యలు, చేపట్టవలసిన పలు అభివృద్ధి పనులపై పిఏసి చైర్మన్ ఆరికపూడి గాంధీని వివేకానంద నగర్ లోని వారి కార్యాలయంలో కలిసి వినతి పత్రాన్ని అందజేశారు. ఈ సందర్భంగా మాధవ హిల్స్ వాసులు మాట్లాడుతూ మాధవ హిల్స్ లో అంపూర్తిగా మిగిలిపోయిన రోడ్లను పూర్తి చేయాలని కోరారు. అనంతరం ఆయన మాట్లాడుతూ త్వరలోనే మాధవ హిల్స్ కాలనీలో త్వరలోనే పర్యటించి రోడ్డు పనులను ప్రారంభిస్తామని అన్నారు. అవసరమున్న చోట రోడ్లను, యూజీడీ పైప్ లైన్ లు ఏర్పాటు చేస్తామని, డ్రైనేజి వ్యవస్థను మెరుగుపరుస్తామని అన్నారు. ప్రజలకు ఇబ్బంది లేకుండా సుఖవంతమైన ప్రయాణానికి బాటలు వేస్తామన్నారు. ఏ సమస్య వచ్చిన తన దృష్టికి తీసుకువస్తే తప్పకుండా పరిష్కరిస్తానని, ఎల్లవేళల అందుబాటులో ఉంటానని తెలిపారు. ఈ కార్యక్రమంలో మాధవ హిల్స్ కాలనీ వాసులు శ్రీనివాస్, వెంకటేష్, రమేష్, చందు, కాలనీ వాసులు తదితరులు పాల్గొన్నారు.



సైబరాబాద్ యాంటీ హ్యూమన్ ట్రాఫికింగ్ యూనిట్ చేపట్టిన ప్రత్యేక డ్రైవ్లో ఐదుగురు ట్రాన్స్‌జెండర్లను, 22 మంది సెక్స్ వర్కర్లను అదుపులోకి తీసుకున్నట్లు ఉమెన్ అండ్ చిల్డ్రన్ సేఫ్టీ వింగ్ డీసీపీ సృజన తెలిపారు. ఈ సందర్భంగా ఆమె తెలుపుతూ రెండు పీఐటీఏ కేసుల్లో ముగ్గురు బాధితులను రక్షించి, 5 మంది నిందితులను పట్టుకున్నామన్నారు. అలాగే సైబరాబాద్ షీ టీమ్స్ కమిషనరేట్ పరిధిలో 142 డెకాయ్ ఆపరేషన్లు చేపట్టి బహిరంగ ప్రదేశాల్లో అసభ్యచర్యలకు పాల్పడిన 76 మందిని రెడ్హ్యాండెడ్పట్టుకున్నమన్నారు. 3 పిటా కేసుల్లో 04 బాధితులను రక్షించి, 08 మంది నిందితులను అరెస్టు చేశామన్నారు. ఈ వారంలో మొత్తం సైబరాబాద్ షీ టీమ్స్ 140 డీకాయ్ ఆపరేషన్లు నిర్వహించాయని, పబ్లిక్ ప్రదేశాల్లో మహిళలతో అసభ్యంగా ప్రవర్తించిన 87 మందిని ప్రత్యక్షంగా అదుపులోకి తీసుకున్నామన్నారు. వీరిలో 82 కేసులు పెట్టీ కేసులు బుక్ చేసి, మిగిలిన వారికి కౌన్సెలింగ్ ఇచినట్లు తెలిపారు. అలాగే మహిళా బాధితుల నుంచి వచ్చిన 14 ఫిర్యాదులను షీ టీమ్స్ స్వీకరించి, ఫ్యామిలీ కౌన్సెలింగ్ సెంటర్స్, సి డి ఈ డబ్ల్యూ సెంటర్స్ ద్వారా భార్యాభర్తల మధ్య కుటుంబ వివాదాల్లో 28 కుటుంబాలను మళ్లీ కలపడానికి కృషి చేశామన్నారు. అలాగే అవగాహన కార్యక్రమాల్లో భాగంగా, యాంటి హ్యూమన్ ట్రాఫికింగ్ యూనిట్, షీ టీమ్స్ సైబరాబాద్ పరిధిలో వివిధ ప్రాంతాల్లో విస్తృతంగా అవగాహన కార్యక్రమాలు నిర్వహించినట్లు తెలిపారు. 304 మంది ఈ కార్యక్రమాల్లో పాల్గొనగా వీరికి మానవ అక్రమ రవాణా (హ్యూమన్, చైల్డ్ ట్రాఫికింగ్), ఈవ్ టీజింగ్, సామాజిక మాధ్యమాల్లో వేధింపులు, బాల్య వివాహాలు, బాలల హక్కులు, బాల కార్మికత్వం, స్టాకింగ్, సైబర్ బుల్లీయింగ్, సైబర్ మోసాలు మొదలైన అంశాలపై అవగాహన కల్పించామన్నారు. అలాగే మహిళల హెల్ప్‌లైన్ 181, చైల్డ్ హెల్ప్‌లైన్ 1098, డయల్ 100 ప్రాముఖ్యత, క్రైమ్స్ 1930 మొదలైన వాటి గురించి వివరించినట్లు తెలిపారు.

**శేరిలింగంపల్లి, ప్రతినిధి (నినాదం) :**


## Canara Bank
రీజనల్ ఆఫీస్: హైదరాబాద్ సౌత్, బ్రాంచ్ పేరు: మౌలాలి, ఫోన్: 9440905203/8332940061
### అమ్మకపు ప్రకటన
...
మరియు సెక్యూర్డ్ క్రెడిటార్ /అధీకృత అధికారి ఆమోదమునకు ఆస్తికి ధరావత్తును ఒకే ఒక బిడ్డరు దాఖలు చేసినచో సదరు ... బిడ్డు దాఖలు చేసినచో హెచ్1 బిడ్డరు విజేత బిడ్డరుగా ... సదరు అమ్మకమును విజేత బిడ్డరు పేరున ఖరారు ... (ధరావత్తు సొమ్ము కాకుండా) విజేత బిడ్డరు ద్వారా కెనరా బ్యాంక్, ... 434కు RTGS/NEFT ద్వారా డిపాజిట్ చేయవలెను.
... ఎలక్ట్రానిక్ బిడ్డింగ్
... పిఎస్‌బి అలయన్స్ (baanknet)
...et@psballiance.com, వెబ్‌సైట్: www.baanknet.com
తేది: 07.11.2025, ప్రదేశం: హైదరాబాద్
అధీకృత అధికారి, కెనరా బ్యాంక్



## VEHICLE FOR SALE
Commercial Vehicle for Sale ASHOK LEYLAND UE 2820 Model: 2022 Vehicle Registration No: TS 05 UE9613.Engine no: NJHZ410993 Chasis no: MB1H3LHD4NRJW9226 Contact no:9550119022. INDUSIND BANK -IInd floor, plot no:58,59 Reddy colony Miryalaguda - 508207

## పెండింగ్ వేతనాలు వెంటనే చెల్లించాలి



**పాలేరు, నవంబర్15(నినాదం):** నేలకొండపల్లి,(టియుసిఐ,) జిల్లా సహాయ కార్యదర్శి పగిడికత్తుల రామదాస్.గత మూడు నెలల నుండి ప్రభుత్వ హాస్పిటల్ పని చేస్తున్న కాంట్రాక్టు అండ్ అవుట్ సోర్సింగ్ కార్మికులకు పెండింగ్ వేతనాలు ఇవ్వాలిని హెల్త్ కమ్యూనిటీ కేర్ సెంటర్ మెడికల్ ఆఫీసర్ మంగళ కు సమస్యలతో కూడిన వినతి పత్రం అందజేయడం జరిగింది.అనంతరం కార్మికులను ఉద్దేశించి ట్రేడ్ యూనియన్ సెంటర్ అఫ్ ఇండియా,( టియుసిఐ ) జిల్లా సహాయ కార్యదర్శి పగిడికత్తుల రామదాస్ మాట్లాడుతు హాస్పిటల్ పని చేసే కార్మికులకు మూడు నెలల నుండి వేతనాలు ఇవ్వాకపోవడం సిగ్గుచేటు అన్నారు రేవంత్ సర్కార్ ఏర్పడిన దగ్గర నుండి ప్రజా పాలనా అందిస్తాం అని గొప్పలు చెపుతూ ఖజానా కాళీ అంటూ ప్రభుత్వ హాస్పిటల్ పని చేస్తూ డెంగ్యూ, మలేరియా,టైఫాయిడ్ వంటి విష జ్వరాల రోగులకు సేవలాందిస్తున్న కార్మికుల కు మాత్రం నెలలలు,కొద్దీవేతనాలు చెల్లించకుండా వారిని ఆర్థిక ఇబ్బందులకు గురిచేస్తున్నాడు ఇప్పటికైనా హాస్పిటల్ లో పని చేసే కార్మికుల పెండింగ్ వేతనాలు చెల్లించి వారికీ కనీస వేతనం 26,000,రూపాయలు చెల్లించాలని వాళ్ళందరిని పర్మినెంట్ చేసి ఉద్యోగభద్రత కల్పించాలని డిమాండ్ చేసినారు ఈ కార్యక్రమంలో (టియుసిఐ),పాలేరు ఏరియా నాయుకులు నామాల ఆజాద్,యూనియన్ నాయుకులు,హీరోలాల్, సుజాత కమలమ్మ, రంగమ్మ,యశోద తదితరులు పాల్గొన్నారు.

## రాష్ట్రస్థాయి చిత్రలేఖనంలో నారాయణ పాఠశాల విద్యార్థిని ఎంపిక



**నిజామాబాద్ ప్రతినిధి, నవంబర్ 15 (నినాదం) :** కామారెడ్డిలోని నారాయణ ఈ-టెక్నో పాఠశాల విద్యార్థిని సహర్షిత రాష్ట్రస్థాయి చిత్రలేఖనం పోటీలకు ఎంపికైనట్లు ఏజీఎం శివాజి పటేల్ తెలిపారు. నారాయణ ఈ-టెక్నో పాఠశాలలో 7వ తరగతి చదువుతున్న విద్యార్థిని సహర్షిత ప్రభుత్వ రంగ సంస్థ మినిస్ట్రీ ఆఫ్ పవర్ ప్రతిష్ఠాత్మకంగా నిర్వహిస్తున్న నేషనల్ పెయింటింగ్ కాంపిటీషన్ ఆన్ జవాబు పవర్ కన్జర్వేషన్ -2025 పోటీల్లో రాష్ట్రస్థాయి చిత్రలేఖనం పోటీలకు ఎంపికైందన్నారు. ఈ సందర్భంగా విద్యార్థిని సహర్షితను ఏజీఎం శివాజి పటేల్, ప్రిన్సిపల్ కిషోర్ తో పాటు నారాయణ విద్యాసంస్థల డైరెక్టర్ తపొంగూరు రమాదేవి, ఆర్అండ్ హెడ్ అశోక్, కోఆర్డినేటర్ ఉపాధ్యాయులు, విద్యార్థినిని అభినందించారు.

## తూంపల్లి ప్రాథమిక పాఠశాలను ఆకస్మిక తనిఖీచేసిన రూరల్ ఎమ్మెల్యే భూపతి రెడ్డి



**నిజామాబాద్ ప్రతినిధి, నవంబర్ 15 (నినాదం) :** సిరికొండ మండలంలోని తూంపల్లి గ్రామంలో మండల పరిషత్ ప్రాథమిక పాఠశాలను శనివారం నిజామాబాద్ రూరల్ ఎమ్మెల్యే డాక్టర్ రేకులపల్లి భూపతిరెడ్డి ఆకస్మిక తనిఖీ చేశారు. ప్రైవేట్ పాఠశాలలకు వెళ్లే యూకేజీ పిల్లలను గ్రామస్తులు కట్టుబడి చేసి గవర్నమెంట్ పాఠశాలకు పంపాలని నిర్ణయించడం జరిగిందన్నారు. ప్రాథమిక పాఠశాలలో సరైన గదులు లేకపోవడంతో విద్యార్థులు నేలపైన కూర్చుంటున్నారని జిల్లా విద్యాశాఖ అధికారితో రూరల్ ఎమ్మెల్యే భూపతి రెడ్డి ఫోన్ లో మాట్లాడారు. వెంటనే తగు చర్యలు తీసుకొని విద్యార్థులకు తరగతి గదిని కేటాయించాలని ఆదేశించారు. ఎమ్మెల్యే వెంట సిరికొండ మండల అధ్యక్షులు బాకారం రవి, డిసిసి కార్యదర్శి భాస్కర్ రెడ్డి, నాయకుడు ఎర్రన్న, నిజామాబాద్ రూరల్ యూత్ కాంగ్రెస్ అధ్యక్షులు మహేందర్, కాంగ్రెస్ కార్యకర్తలు తదితరులు ఉన్నారు.

# లబ్ధిదారుల ఎంపిక పారదర్శకంగా చేపట్టాలి

### కలెక్టర్ అనుదీప్ దురిశెట్టి

### ఇందిరా మహిళా డెయిరీ లబ్ధిదారుల ఎంపిక, నిర్వహణపై సమీక్షించిన కలెక్టర్





**ఖమ్మం ప్రతినిధి, నవంబర్ 15 (నినాదం):** ఇందిరా మహిళా డెయిరీ నిర్వహణకు లబ్ధిదారుల ఎంపిక పూర్తి పారదర్శకంగా చేపట్టాలని జిల్లా కలెక్టర్ అనుదీప్ దురిశెట్టి అన్నారు.జిల్లా కలెక్టర్, కలెక్టరేట్ లోని కాన్ఫరెన్స్ హాల్లో ఇందిరా మహిళా డెయిరీ రెండవ విడత లబ్ధిదారుల ఎంపిక నిర్వహణపై స్థానిక సంస్థల అదనపు కలెక్టర్ డాక్టర్ పి. శ్రీజ తో కలిసి అధికా రులతో సమీక్షించారు. ఈ సంద ర్భంగా జిల్లా కలెక్టర్ అనుదీప్ దురిశెట్టి మాట్లాడుతూ మహిళా డెయిరీ మెరుగ్గా నిర్వహించేందుకు మార్కెటింగ్ ఎగ్జిక్యూటివ్, మేనేజర్ లుగా ఎంబీఏ అభ్యర్థులను ఔట్ సోర్సింగ్ విధానంలో నియమిం చేందుకు వీలుగా అడ్మిన్ బడ్జెట్ ప్రతిపాదనలు తయారు చేయాలని అన్నారు. భవిష్యత్తులో 5 వేల మంది లబ్ధిదారులకు 2 పశువుల చొప్పున 10 వేల పశువులు పంపిణీ చేసే నేపథ్యంలో దానికి అనుగుణంగా పాల కొనుగోలు, విక్రయం వంటి పనులను పర్యవేక్షించేందుకు కట్టుదిట్టమైన మేనేజ్మెంట్ సిద్ధం చేయాలని అన్నారు. లబ్ధిదారుల ఎంపికలో ఎంపిడిఓలు జాగ్రత్తలు పాటించా లని, మనం సబ్సిడీ క్రింద అందించే పశువుల యూనిట్లు, ఇతర పరిక రాలు ఎట్టి పరిస్థితుల్లో అమ్ముకు నేందుకు, దుర్వినియోగంకు ఆస్కారం లేకుండా చర్యలు తీసుకోవాలని, ఎట్టి పరిస్థితుల్లో ఒత్తిడిలు పట్టించుకోవద్దని, నిబం ధనలు ఖచ్చితంగా పాటిం చాలని అన్నారు. ప్రస్తుతం పశువుల యూనిట్ల పంపిణీ ప్రతి మండల పరిధిలో 50 మంది లబ్ధిదారుల చొప్పున ముందుగా ఎంపిక చేయాలని, పాల వ్యాపారంలో అనుభవం ఉన్న వారిని ఎంపిక చేస్తే మెరుగైన ఫలితాలు వస్తాయ ని కలెక్టర్ తెలిపారు. పశువుల కొనుగోలులో ఎటువంటి తప్పులు జరిగిన చర్యలు తీసుకుంటామని కలెక్టర్ హెచ్చరించారు. ప్రతి క్లస్టర్ పరిధిలో అందించే వాహనాలు, సోలార్ షెడ్స్ పశువుల యూనిట్ లబ్ధిదారుల సంఖ్య సమానంగా ఉండేలా ప్రణాళిక సిద్ధం చేసుకో వాలని అన్నారు. లబ్ధిదారులకు శిక్షణ కార్యక్రమం సైతం క్లస్టర్ వారీగా నిర్వహించాలని అన్నారు.

పారదర్శకంగా నాణ్యమైన పశువు లను కొనుగోలు చేసి ప్రాజెక్టు సక్సెస్ చేసి రాష్ట్రానికి ఆదర్శంగా నిలవాలని అన్నారు. పైరవీలకు తావు లేకుండా ఆసక్తి, అనుభవం ఉన్న లబ్ధిదారులను ముందుగా ఎంపిక చేసి పశువులు అప్పగిం చాలని, ఎట్టి పరిస్థితుల్లో లబ్ధిదా రులు పశువులు అమ్మడానికి వీలు లేదని అన్నారు. పాడి పశు వుల కోసం పశువుల షెడ్లు నిర్మించేలా చూడాలని, పశువుల షెడ్లు మీద సోలార్ ప్యానెల్ ఏర్పాటు చేయా లని, దీనికి పీఎం సూర్య ఘర్ ముఫ్త్ బిజిలి యోజన పథకం అనుసంధానం చేయాలని, దీనిపై లబ్ధిదారులకు అవగాహన కల్పించాలని అన్నారు.పాడి పశు వుల కొనుగోలులో లబ్ధిదా రులు కూడా భాగస్వామ్యం కావాలని, వారి అనుమతితోనే కొనుగోలు ఫైనల్ చేయాలని కలెక్టర్ తెలిపారు. పాడి పశువుల కొనుగోలు కు సంబంధించిన డాక్యుమెంటేషన్ పక్కాగా ఉండాలని, ప్రతి పశువుకు తప్పని సరిగా బీమా కల్పించాలని అన్నారు. పశువుల రవాణా నిబంధనల ప్రకారం జరగాలని అన్నారు.పాడి పశువుల ఆరోగ్య స్థితిగతులను వెటర్నరీ అధికా రులు పక్కాగా పర్యవేక్షించాలని, పశు వులకు అవసరమైన ఆహారం ముందుగానే సిద్ధం చేసుకోవాలని, ప్రతి పశువుకు ట్యాగ్ తప్పనిసరిగా ఉండాలని, ఎట్టి పరిస్థితుల్లో రీసైక్లింగ్ కు ఆస్కారం ఉండవద్దని అన్నారు. పాడి పశువులు కొను గోలు చేసే లబ్ధిదారులకు అందించిన తర్వాత జిల్లాలో ర్యాండంగా తనిఖీలు నిర్వహించి రిపోర్టు తెప్పించు కుంటానని, ఎటువంటి పొరపాట్లు జరిగిన చర్యలు తప్పవని కలెక్టర్ తెలిపారు.స్థానిక సంస్థల అదనపు కలెక్టర్ డాక్టర్ పి.శ్రీజ మాట్లాడుతూ.. ప్రతి వారం ఎక్కడి నుండి పాడి పశు వులు కొనుగోలు చేయాలి, ఏ లబ్ధిదారులకు అందించాలి పకడ్బందీ షెడ్యూల్ రూపొందిం చాలని అన్నారు. మనం కొనుగోలు చేసే ప్రతి పాడి పశువు ఆరోగ్య స్థితిగతులు ముందుగానే పరీక్షించాలని అదనపు కలెక్టర్ సూచించారు. పాడి పశువులకు అవసరమైన మేత కొరత రాకుండా చర్యలు తీసుకోవాలని, వీటి తయారీ కోసం నిరుపయోగంగా ఉన్న అసైన్డ్ ప్రభుత్వ భూములను గుర్తించి వాటిని పశువుల మేతకు అవసరమైన గడ్డి పెంపకానికి వినియోగించాలని అన్నారు. మన పరిసర ప్రాంతాలలో పాల డిమాం డ్ ఎంత ఉంది, ఎక్కడ సరఫరా చేయొచ్చు వంటి అంశాలను పరిశీలించి మార్కెటింగ్ ప్రణాళిక తయారు చేసుకోవాలని అదనపు కలెక్టర్ తెలిపారు. ఈ కార్యక్రమం లో డి.ఆర్.డి.ఓ. సన్యాసయ్య, జిల్లా పశు సంవర్ధక శాఖ అధికారి శ్రీనివాసరావు, ఈడి ఎస్సీ కార్పొ రేషన్ నవీన్ బాబు, మధిర నియోజకవర్గం ఎంపీడీఓలు, ఏపీఎంలు, డీపీఎంలు, డెయిరీ ఏపీఓ., అధికారులు, తదితరులు పాల్గొన్నారు.

## బాధిత విద్యార్థులకు మెరుగైన వైద్య సేవలు

### విద్యార్థులకు అండగా ఉంటాం

### నాగర్‌కర్నూలు కలెక్టర్ బాదావత్ సంతోష్




**నాగర్‌కర్నూల్ ప్రతినిధి, నవంబర్ 15 (నినాదం):** ప్రమాదానికి గురైన పెద్దకొత్తపల్లి మండలం సాతాపూర్ గ్రామ జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాల విద్యార్థులకు మెరుగైన వైద్య సేవలు అందుతు న్నాయని, వైద్య సేవలపై నిరంతరం వైద్యులతో పర్యవేక్షిస్తున్నట్లు జిల్లా కలెక్టర్ బాదావత్ సంతోష్ తెలిపారు. నాగర్ కర్నూల్ జిల్లా ఆస్పత్రిలో సాతాపూర్ జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాల విద్యార్థులు సర్జరీ అనంతరం చికిత్స పొందుతున్న నందు చరణ్, తేజ లను డీఈఓ రమేష్ కుమార్, డిఎంహెచ్ఓ రవి కుమార్ నాయక్ లతో కలిసి కలెక్టర్ శనివారం పరామర్శించి వారికి ధైర్యం కల్పించారు. ఎలాంటి ఇబ్బందులు ఉన్న నేరుగా తన దృష్టికి తీసుకురావాలని విద్యార్థులతో కలెక్టర్ అన్నారు. ప్రమాద వివరాలను విద్యార్థులతో అడిగి తెలుసుకున్నారు. పాఠ్యపుస్తకాలు తీసుకురావడానికి ఎవరు పంపారు, ఎవరెవరు వచ్చారు అనే సమాచారాన్ని కలెక్టర్ నేరుగా విద్యార్థులతో అడిగి తెలుసుకున్నారు. జిల్లా ఆసుపత్రి వైద్యులతో విద్యార్థుల ఆరోగ్య పరిస్థితి విషయాలను తెలుసుకున్నారు. చికిత్స అనంతరం డిస్చార్జ్ అయిన తర్వాత విద్యార్థులకు ప్రత్యేక బోధనలను అందించాలని డిఈఓ రమేష్ కుమార్ ను కలెక్టర్ ఆదేశించారు. విద్యార్థుల ఆరోగ్య పరిస్థితిని ఎప్పటికప్పుడు తన దృష్టికి తేవాలన్నారు. హైదరాబాద్ నిమ్స్ ఆస్పత్రిలో చికిత్స పొందుతున్న శివ అనే విద్యార్థి ఆరోగ్య పరిస్థితి కలెక్టర్ ఆరా తీశారు. విద్యార్థుల ఆరోగ్యం పై ఎప్పటికప్పుడు పరివేక్షించాలని డిఈఓ, డిఎంహెచ్ఓ ను కలెక్టర్ ఆదేశించారు. జిల్లా కలెక్టర్ వెంట జిల్లా విద్యాశాఖ అధికారి రమేష్ కుమార్, డిఎంహెచ్ఓ రవి నాయక్, జిల్లా ఆసుపత్రి వైద్యులు రోహిత్ ఇతర వైద్యులు తదితరులు ఉన్నారు.

## రాష్ట్ర ప్రభుత్వ సలహాదారులు సుదర్శన్ రెడ్డిని సన్మానించిన టీఎన్జీవో



**నిజామాబాద్ ప్రతినిధి, నవంబర్ 15 (నినాదం) :** రాష్ట్ర ప్రభుత్వ అభివృద్ధి, సంక్షేమ పథకాల సలహాదారుగా నియమితులైన బోధన్ శాసనసభ్యులు పి.సుదర్శన్ రెడ్డిని జేఏసీ జిల్లా చైర్మన్, టీఎన్జీవో జిల్లా అధ్యక్షులు నాశెట్టి సుమన్ కుమార్ ఆధ్వర్యంలో శాలువా,పూలమాలతో ఘనంగా సన్మానించి శుభాకాంక్షలు తెలిపారు. ఈ కార్యక్రమంలో జిల్లా కార్యదర్శి నేతికుంట శేఖర్, జిల్లా సహాధ్యక్షులు చిట్టి నారాయణరెడ్డి , జిల్లా ఉపాధ్యక్షులు శివకుమార్, సంయుక్త కార్యదర్శి జాఫర్ హుస్సేన్, అర్బన్ యూనిట్ అధ్యక్ష కార్యదర్శులు జాకీర్ హుస్సేన్, మారుతి, జిల్లా కార్యవర్గ సభ్యులు ప్రకాష్, స్వామి, శ్రీవేణి, టిఎన్జీవో సలహాదారులు వనమాల సుధాకర్, వివిధ శాఖల మహిళా ఉద్యోగ సోదరీమణులు, ఉద్యోగులు పాల్గొన్నారు.

## మాలవత్ పూర్ణ కుటుంబాన్ని పరామర్శించిన ఎమ్మెల్యే భూపతిరెడ్డి



**నిజామాబాద్ ప్రతినిధి, నవంబర్ 15 (నినాదం) :** సిరికొండ మండలంలోని పాకాల గ్రామానికి చెందిన ఎవరెస్ట్ అధిరోహిణి మాలవత్ పూర్ణ తండ్రి మాలవత్ దేవదాస్ నాయక్ ఇటీవల అనారోగ్యంతో మరణించడంతో రూరల్ ఎమ్మెల్యే డాక్టర్ రేకులపల్లి భూపతిరెడ్డి శనివారం పూర్ణ కుటుంబాన్ని కలిసి పరామర్శించారు. మాలవత్ దేవదాస్ నాయక్ చిత్రపటానికి నివాళులు అర్పించిన ఎమ్మెల్యే పూర్ణతో పాటు కుటుంబ సభ్యులకు ప్రగాఢ సానుభూతి తెలియజేశారు. కుటుంబానికి అన్ని విధాలుగా అండగా ఉంటామని, పూర్ణ కుటుంబానికి ప్రభుత్వ ఉద్యోగం వచ్చేలా కృషి చేస్తానని, అలాగే దేవదాస్ నాయక్ ఆసుపత్రి చికిత్సకు సంబంధించిన ఖర్చులు ప్రభుత్వం ద్వారా పొందేలా చర్యలు తీసుకుంటానని హామీ ఇచ్చారు. ఈ కార్యక్రమంలో జిల్లా నాయకులు గొల్ల ఎర్రన్న,భాస్కర్ రెడ్డి, ఉమ్మాజీ నరేష్, మండల అధ్యక్షుడు బాకారం రవి,శివాజీ నాయక్, ప్రవీణ్, దేగాం సాయిలు, మహేందర్, బాకారం సంతోష్, జీవన్ తదితరులు పాల్గొన్నారు.

## డ్రంక్ అండ్ డ్రైవ్‌లో పట్టుబడ్డ 8 మందికి జైలు శిక్ష

**నిజామాబాద్ ప్రతినిధి, నవంబర్ 15 (నినాదం) :** మద్యం తాగి వాహనాలు నడిపిన 40 మందిలో సెకండ్ క్లాస్ మెజిస్ట్రేట్ 8 మందికి జైలు శిక్ష, 32 మందికి జరిమానా విధించినట్లు ట్రాఫిక్ సీఐ ప్రసాద్ తెలిపారు. డ్రంక్ అండ్ డ్రైవ్ లో పట్టుబడిన 40 మందికి ట్రాఫిక్ ఏసీపీ ఆదేశాల మేరకు ట్రాఫిక్ సిఐ పబ్బ ప్రసాద్ కౌన్సిలింగ్ నిర్వహించి సెకండ్ క్లాస్ మెజిస్ట్రేట్ ఎదుట హాజరుపరిచగా వారిలో 8 దికి వారం రోజుల జైలు శిక్ష,32 మందికి ఒక్కొక్కరికి రూ.10వేల చొప్పున రూ.3,20,000 జరిమానా విధించినట్లు తెలిపారు.



## సాధన సంస్థ ఆధ్వర్యంలో బాలల దినోత్సవ ఉత్సవాలు



**నిజామాబాద్ ప్రతినిధి, నవంబర్ 15 (నినాదం) :** అంతర్జాతీయ బాలోత్సవాల సందర్భంగా సాధన సంస్థ ఆధ్వర్యంలో నిజామాబాద్ నగరంలోని కుమార్ గల్లీ ప్రభుత్వ పాఠశాలలో సక్సెస్ టూ జస్టిస్ ప్రాజెక్టులో భాగంగా విద్యార్థులకు అవగాహన కార్యక్రమం నిర్వహించారు. సాధన సంస్థ నగర కోఆర్డినేటర్ మధుసూదన్ ఆధ్వర్యంలో విద్యార్థులకు బాల కార్మికులు లేని, బాల్యవివాహాలు లేని, బాలల అక్రమ రవాణా లేని నిజామాబాద్ జిల్లాగా, రాష్ట్రంగా దేశంగా రూపుదిద్దుదామన్నారు. అనంతరం పిల్లలకు బహుమతులను అందజేశారు. ఈ కార్యక్రమంలో పాఠశాల సిబ్బంది, సాధన సంస్థ సభ్యులు తదితరులు పాల్గొన్నారు.

## పేద ప్రజల సొంతింటి కలను నిజం చేసిన కాంగ్రెస్ ప్రభుత్వం





### ఎమ్మెల్యే కసిరెడ్డి నారాయణరెడ్డి

### ఎల్లికట్టలో ఇందిరమ్మ ఇంటిని ప్రారంభించిన ఎమ్మెల్యే

**కల్వకుర్తి, నవంబర్ 15 (నినాదం) :** పేద ప్రజల సొంతింటి కలను కాంగ్రెస్ ప్రజా ప్రభుత్వం నిజం చేసిందని స్థానిక ఎమ్మెల్యే కసిరెడ్డి నారాయణరెడ్డి అన్నారు. రాష్ట్ర వ్యాప్తంగా ప్రజా ప్రభుత్వం ఇల్లు లేని నిరుపేదలకు ఇందిరమ్మ ఇండ్లు మంజూరు చేసింది. అందులో భాగంగా కల్వకుర్తి మండల పరిధిలోని ఎల్లికట్ట గ్రామానికి చెందిన పోలేమోని అనిత శంకర్ దంపతులకు మంజూరైన ఇందిరమ్మ ఇల్లు నిర్మాణం పూర్తయింది. శనివారం లబ్ధిదారులు కాంగ్రెస్ ప్రభుత్వం ద్వారా మంజూరైన ఇందిరమ్మ ఇల్లు గృహప్రవేశానికి స్థానిక ఎమ్మెల్యే కసిరెడ్డి నారాయణరెడ్డిని ఆహ్వానించారు. ఎమ్మెల్యే కసిరెడ్డి నారాయణరెడ్డి వారి ఆహ్వానం మేరకు ఇందిరమ్మ ఇల్లును ప్రారంభించాడంతో లబ్ధిదారులు సంతోషం వ్యక్తం చేశారు. అనంతరం ఎమ్మెల్యేవారిని శాలువాతో సన్మానించారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే మాట్లాడుతూ పేదల సంక్షేమం లక్ష్యంగా కాంగ్రెస్ ప్రభుత్వం, ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి పెద్దపీట వేస్తున్నారన్నారు. ప్రతి నిరుపేద కుటుంబానికి కాంగ్రెస్ పార్టీ ప్రవేశపెట్టిన సంక్షేమ పథకాలు సద్వినియోగం చేసుకోవాలని అన్నారు. ప్రజలకు ఇచ్చిన హామీలను దశలవారీగా నెరవేరుస్తూ ప్రభుత్వము ముందుకు సాగుతుందన్నారు అర్హులైన ప్రతి ఒక్కరికి ప్రభుత్వ సంక్షేమ పథకాలు అందేలా కృషి చేస్తామన్నారు ఈ కార్యక్రమంలో మాజీ జడ్పీ వైస్ చైర్మన్ ఠాగూర్ బాలాజీ సింగ్, మాజీ సర్పంచ్ బృంగి ఆనంద్ కుమార్, జిల్లా ఎస్సీ ఎస్టీ మానిటరింగ్ కమిటీ మెంబర్ జిల్లా రాములు, నాయకులు సంజీవ్ యాదవ్, మాజీ సర్పంచ్ రాకేష్ కుమార్, ఎంపీడీవో వెంకట రాములు, హౌసింగ్ డిఇ కేదార్, పంచాయతీ కార్యదర్శి స్వర్ణలత, నాయకులు మట్ట నాగయ్య, భూపాల్ రెడ్డి, వెంకట్ రెడ్డి, మల్లేష్ కాంగ్రెస్ పార్టీ నాయకులు తదితరులు పాల్గొన్నారు.

## మృతుల కుటుంబాలకు బీ.ఆర్.ఎస్ నాయకుల నివాళి



**ఖమ్మం, నవంబర్ 15(నినాదం):** వృద్ధుల కుటుంబాలకు బి.ఆర్.ఎస్ నాయకులు నివాళులర్పించారు. శనివారం ఖమ్మం 49వ డివిజన్ బిఆర్ఎస్ నాయకులు మేడి పవన్ గారి తండ్రి ప్రసాద్ రావు అనారోగ్యంతో మరణించారు.వారి మృతికి నివాళులు అర్పించిన మాజీ మంత్రి పువ్వాడ అజయ్ కుమార్ వ్యక్తిగత సహాయకులు రవికిరణ్,మాజీ సుడా చైర్మన్ బచ్చు విజయ్ కుమార్, డివిజన్ అధ్యక్షులు మన్నే వెంకటరమణ,నల్లమోతు కోటేశ్వరరావు, రజనీకాంత్,శ్రీను తదితరులు పాల్గొన్నారు. అదేవిధంగా ఖమ్మం %=ఒదీ% శాఖ %జుజు% ఉయ్యూరు యుగంధర్ తండ్రి సత్యనారాయణ, అనారోగ్యంతో మరణించారు.వారి మృతికి నివాళులు అర్పించిన మాజీ మంత్రి పువ్వాడ అజయ్ కుమార్ వ్యక్తిగత సహాయకులు రవికిరణ్,మాజీ సుడా చైర్మన్ బచ్చు విజయ్ కుమార్..

## మెగా జాబ్‌మేళాను సద్వినియోగం చేసుకోండి

### సింగరేణి అధికారులతో కలిసి ఏర్పాట్లు పరిశీలన



**భద్రాద్రి కొత్తగూడెం ప్రతినిధి, నవంబర్15(నినాదం):** ఈ ప్రాంత నిరుద్యోగులకు ఉపాధి అవకాశాలు కల్పించేందుకు కొత్తగూడెం మెగా జాబ్ మేళాను తీర్చిదిద్దుతున్నామని, నిరుద్యోగ యువతీ యువకులు ఈ మెగా జాబ్ మేళాను సద్వినియోగం చేసుకోవాలని సిపిఐ జిల్లా కార్యదర్శి ఎస్కే సాబీర్ పాషా అన్నారు. స్థానిక కొత్తగూడెం క్లబ్లో ఆదివారం జరిగే మెగా జాబ్మేళా ఏర్పాట్లను సింగరేణి డైరెక్టర్ పిఆడ్పి కె వెంకటేశ్వర్లు, కొత్తగూడెం ఏరియా మేనేజర్ షాలేమ్ రాజ్ తదితర అధికారులతో కలిసి ఆయన శనివారం పరిశీలించారు. ఈ సందర్భంగా పాషా మాట్లాడుతూ యువతకు ఉద్యోగ అవకాశాలు కల్పించేందుకు దాదాపు 65కి పైగా కంపెనీలు తరలివస్తున్నాయని, ఇప్పటికే సమారు 5 వేల మంది తమ పేర్లను నమోదు చేసుకున్నారని చెప్పారు. కొత్తగూడెం శాసన సభ్యులు కూనంనేని సాంబశివరావు ప్రత్యేక శ్రద్ధ తీసుకుని సింగరేణి యాజమాన్యం సహకారంతో జాబ్మేళాను ఏర్పాటు చేసినట్లు చెప్పారు. భారీస్థాయిలో జరగనున్న ఈజాబ్ మేళాతో ఈ ప్రాంత ప్రజలకు మేలు కలుగుతుందన్నారు. ఇప్పటికే పలువురు రిజిష్టన్ చేసుకున్నారని, పేర్లు నమోదు చేసుకోని వారి కోసం క్లబ్ ఆవరణలో నేరుగా రిజిస్ట్రేషన్ చేసుకునే వెసులుబాటు ఉందని తెలిపారు. సింగరేణి ఎస్ఓ 2 జిఎం కోటిరెడ్డి, ఏజిఎం సివిల్ రామకృష్ణ, డిజిఎం పర్సనల్ మోహన్ రావు, ఎస్టేట్ ఆఫీసర్ తావుర్య, గుర్తింపు సంఘ నాయకులు వట్టికొండ మల్లిఖార్జునరావు, నాయకులు కంచర్ల జమలయ్య, సలిగంటి శ్రీనివాస్, ఎండి యూసుఫ్, ధర్మరాజు, గుత్తుల శ్రీనివాస్, వంగా వెంకట్, సింగరేణి అధికారులు తదితరులు పాల్గొన్నారు.

## కూనంనేని నేతృత్వంలో నిరుద్యోగులకు వరం


### కొత్తగూడెం క్లబ్లో నేడే మెగా జాబ్ మేళా

### తరలివస్తున్న 65కి పైగా కంపెనీలు

### మూడు వేల ఉద్యోగాల కల్పనే ధ్యేయం

### ఇప్పటికే రిజిస్ట్రేషన్ చేసుకున్న ఐదు వేల మంది

### హాజరుకానున్న ఉప ముఖ్యమంత్రి భట్టి విక్రమార్క



**భద్రాద్రికొత్తగూడెం ప్రతినిధి, నవంబర్15 (నినాదం):** సింగరేణి సంస్థ సౌజన్యం, శాసన సభ్యులు కూనంనేని సాంబశివరావు నేతృత్వంలో కొత్తగూడెం క్లబ్ వేదికగా నేడు జరిగే మెగా జాబ్ మేళా నిరుద్యోగుల వర వేదిక కానుంది. ఇప్పటికే ఇందుకు సంబంధించిన ఏర్పాట్లు పూర్తి చేశారు. జాబ్ మైళాకు రిజిష్టేన్ ప్రక్రియ వేగవంతంగా సాగుతోంది. ఈ ఆన్లైన్ రిజిస్ట్రేషన్ కోసం క్యూర్ కోడ్ కూడా రూపొందించారు. ఈ కోడ్ను స్కాన్ చేయడం ద్వారా రిజిస్ట్రేషన్ ఫామ్ ఓపెన్ అవుతుంది. తద్వారా నిరుద్యోగులు పూర్తి వివరాలతో నమోదు చేసుకోవచ్చు. ఆన్లైన్ సౌకర్యమే కాకుండా ఆన్లైన్లో పేర్లు నమోదు చేసుకునేందుకు కొత్తగూడెం క్లబ్ వద్ద వేర్వేరుగా రెండు కౌంటర్లను ఏర్పాటు చేశారు. అప్పటికప్పుడు తమ పేర్లను నమోదు చేసుకున్న వారు కూడా జాబ్మేళాలో పాల్గొనేందుకు వెసులుబాటు కల్పించారు. ఈ జాబ్మేళాకు దిగ్గజ సాఫ్ట్వేర్, మోటార్ రంగ సంస్థలతో పాటు సుమారు 65కి పైగా కంపెనీలు నిరుద్యోగులకు ఉద్యోగ అవకాశాలు కల్పించేందుకు తరలివస్తున్నాయి. ఒక్కొక్క అభ్యర్థి ఐదు కంపెనీల్లో ఇంటర్వ్యూకు హాజరయ్యేందుకు ప్రాంగణంలో పాస్ సౌకర్యం కల్పించారు. రిజిష్టేన్ చేసుకున్న ప్రతీ ఒక్కరికీ పాస్ ఇవ్వనున్నారు. ఉద్యోగాలకు ఎంపికైనా వారికి అక్కడక్కడి జాయినింగ్ లెటర్లు ఇచ్చే ఏర్పాట్లు కూడా చేశారు. కొత్తగూడెం లో నిర్వహించే జాబ్ మేళా నిరుద్యోకులకు వరంగా మారనుంది. సుమారు మూడు వేల మందికి ఉద్యోగాలు కల్పించడమే లక్ష్యంగా ఎంఎల్ఎ కూనంనేని సాంబశిరావు నేతృత్వంలో కార్యచరణ రూపొందించారు. ఇప్పటికే జాబ్ మేళా కోసం సుమారు 5 వేల మందికి పైగా తమ పేర్లను నమోదు చేసుకున్నారు. ఆదివారం నాటికి ఆ సంఖ్య మరింతగా పెరిగే అవకాశం ఉంది. ప్రతిష్ఠాత్మకంగా నిర్వహించే జాబ్మేళాకు రాష్ట్ర ఉప ముఖ్యమంత్రి మల్లు భట్టి విక్రమార్క హాజరై ప్రారంభిస్తారు. జాబ్మేళాపై విస్తృత ప్రచారంలో భాగంగా ఆటోల ద్వారా ప్రచారం చేస్తున్నారు. మరో ప్రక్క సోషల్ మీడియాలో పెద్ద ఎత్తున ప్రచారం సాగుతోంది. జాబ్మేళా కోసం కొత్తగూడెం క్లబ్లో అన్ని ఏర్పాట్లు పూర్తి చేశారు. కంపెనీల ప్రతినిధులు ఇంటర్వ్యూలు నిర్వహించేందుకు సుమారు 60కి పైగా కౌంటర్లు ఏర్పాటు చేశారు. జిల్లా నలుమూలల నుండి వచ్చే వారి కోసం సదుపాయాలు కల్పించారు. హైదరాబాద్ వంటి మహానగరాలకు ఉద్యోగాల వేట కోసం వెళ్లి కంపెనీల చుట్టూ తిరిగి అలిసిపోయే పని లేకుండా కొత్తగూడెం కేంద్రంగా సింగరేణి సంస్థ సౌజన్యంతో కొత్తగూడెం ఎంఎల్ఎ కూనంనేని సాంబశివరావు నేతృత్వంలో జరిగే ఈ మెగాజాబ్ మేళా ఓ సువర్ణ అధ్యాయంగా మిగిలిపోతుందని పలువురు అభిప్రాయపడుతున్నారు. సిపిఐ జిల్లా కార్యదర్శి ఎస్కే సాబీర్ పాషా సింగరేణి కొత్తగూడెం ఏరియా జిఎం షాలేమ్ రాజ్ తో కలిసి జాబ్మేళా ఏర్పాట్లు దగ్గరుండి పర్యవేక్షిస్తున్నారు.

# సీఐఐ సదస్సుకు మంచి స్పందన

## అంచనాలకు మించి పెట్టుబడుల వెల్లువ



**విశాఖపట్నం, నవంబర్15(నినాదం):** విశాఖ సీఐఐ సదస్సు సూపర్ సక్సెస్ అయిందంటే.. దానికి కొన్ని నెలలపాటు ఆంధ్రప్రదేశ్ ప్రభుత్వం చేసిన కృషే కారణం. ముఖ్యమంత్రి నారా చంద్రబాబు నాయుడు, మంత్రి లోకేష్‌తో పాటు మిగిలిన మంత్రులు పట్టువదలకుండా చేసిన ప్రయత్నాలు.. దేశ విదేశాలు తిరిగి పారిశ్రామికవేత్తలను ఆకట్టుకోవడంతోనే ఇది సాధ్యమైంది. అన్నింటికీ మించి.. ప్రభుత్వం తీసుకొచ్చిన పాలసీలు, పరిశ్రమలకు ఇస్తున్న ప్రోత్సాహకాల కారణంగా.. అసాధ్యం, సుసాధ్యమైంది.`ంద్రబాబు నాయుడు, మంత్రి లోకేష్‌తో పాటు మిగిలిన మంత్రులు పట్టువదలకుండా చేసిన ప్రయత్నాలు.. దేశ విదేశాలు తిరిగి పారిశ్రామికవేత్తలను ఆకట్టుకోవడంతోనే ఇది సాధ్యమైంది. అన్నింటికీ మించి.. ప్రభుత్వం తీసుకొచ్చిన పాలసీలు, పరిశ్రమలకు ఇస్తున్న ప్రోత్సాహకాల కారణంగా.. అసాధ్యం, సుసాధ్యమైంది. కంపెనీలను తీసుకురావాలి, యువతకు ఉద్యోగావకాశాలు కల్పించాలి. రాష్ట్రాన్ని డబుల్ ఇంజన్ స్పీడ్‌తో అభివృద్ధి చేయాలనే లక్ష్యంతో పెట్టుబడుల సదస్సు ఏర్పాటు చేసింది ఏపీ ప్రభుత్వం. ఈ సదస్సులో పారిశ్రామికవేత్తల నుంచి ఓ రేంజ్‌లో స్పందన వచ్చింది. పెట్టుబడులు వెల్లువలా వచ్చాయి. పెద్ద ఎత్తున క్యూ కట్టిన కంపెనీలు.. అంచనాలకు మించి పెట్టుబడులు పెట్టేందుకు ముందుకు వచ్చాయి. సదస్సు ప్రారంభానికి ముందే సీఎంతో పాటు మంత్రులను కలిసి ఒప్పందాలు చేసుకున్నాయి.. పలు జాతీయ, అంతర్జాతీయ కంపెనీలు. విశాఖ భాగస్వామ్య సదస్సులో భాగంగా తొలిరోజే 400 కంపెనీలతో ప్రభుత్వానికి ఒప్పందం కుదిరింది. ఆయా కంపెనీలు పెట్టబోతున్న పెట్టుబడుల విలువ ఎంతో తెలుసా.? అక్షరాలా.. 11లక్షల 91 వేల 972 కోట్ల రూపాయలు. ఈ పెట్టుబడుల ద్వారా 13లక్షల 32వేల 445 మందికి ఉపాధి లభించబోతోంది. వాస్తవానికి శుక్రవారం (నవంబర్ 14) నుంచి సీఐఐ సదస్సు. కానీ.. ఒకరోజు ముందే.. అంటే గురువారమే రూ. 3లక్షల కోట్లకు పైగా పెట్టుబడులకు ప్రభుత్వం ఎంవోయూ కుదుర్చుకుంది. శుక్రవారం ఒక్కరోజే 365 కంపెనీలతో 8లక్షల 26 వేల 668 కోట్ల రూపాయల పెట్టుబడుల కోసం అవగాహనా ఒప్పందాలు చేసుకుంది ప్రభుత్వం. ముఖ్యమంత్రి చంద్రబాబు సమక్షంలో 41 ఒప్పందాలు జరగ్గా, మంత్రుల ఆధ్వర్యంలో మరో 324 ఒప్పందాలు కుదిరాయి. మంత్రి నారా లోకేశ్ లక్షా 38 వేల 752 కోట్ల రూపాయల విలువైన ఒప్పందాలు చేసుకోగా.. మిగిలిన మంత్రులు కూడా భారీ ఎత్తున ఎంఓయూలు కుదుర్చుకున్నారు. వీటి ద్వారా 12 లక్షల మందికి పైగా ఉపాధి లభిస్తుంది. గురువారం, శుక్రవారం జరిగిన ఒప్పందాల్లో మొత్తం ఏడు రంగాల్లో పెట్టుబడులు వచ్చాయి. అత్యధికంగా వాణిజ్యం, పరిశ్రమల రంగంలో 121 ఒప్పందాలు జరిగాయి. ఐటీ అండ్ ఎలక్ట్రానిక్స్‌లో 95 ఒప్పందాలు.. విద్యుత్ రంగంలో 44 ఒప్పందాలు కుదిరాయి. విద్యుత్ రంగంలో రాబోతోన్న 5లక్షల 11వేల 502 కోట్ల పెట్టుబడులతో 2లక్షల 45వేల 222 మందికి ఉద్యోగాలు రాబోతున్నాయి. ఐఅండ్ఐ విభాగంలో 2 లక్షల 5 వేల 8 కోట్ల పెట్టుబడులతో 3 లక్షల 5 వేల 574 మందికి ఉద్యోగాలు వస్తాయి. %జ=ణూ%లో 50 వేల 511 కోట్ల పెట్టుబడులతో 42వేల 225 మందికి ఉద్యోగాలు.. మున్సిపల్‌శాఖలో 4వేల 944 కోట్ల పెట్టుబడులతో 12 వేల 150 మందికి ఉద్యోగాలు.. ఫుడ్ ప్రాసెసింగ్‌లో 13 వేల 9 కోట్ల పెట్టుబడులతో 47 వేల 390 మందికి ఉద్యోగాలు.. పరిశ్రమలు మరియు వాణిజ్యంలో 2లక్షల 68వేల 248 కోట్ల పెట్టుబడులతో 4లక్షల 23వేల 869 మందికి ఉద్యోగాలు..లక్షా 38వేల 752 కోట్ల పెట్టుబడులతో 2లక్షల 56వేల 15 మందికి ఉద్యోగాలు రాబోతున్నాయి. లక్షా పది వేల కోట్లతో వెయ్యి మెగావాట్ల సామర్థ్యంతో రిలయన్స్ డేటా సెంటర్ ఏర్పాటు చేయబోతోంది. రెండు లక్షల 16 కోట్ల పెట్టుబడులకు బ్రూక్‌ఫీల్డ్ ఒప్పందం చేసుకుంది. వెయ్యి మెగావాట్ల సామర్థ్యంతో డేటా సెంటర్ ఏర్పాటుతో పాటు లక్షా 10 వేల కోట్లతో పునరుత్పాదక ఇంధన ప్రాజెక్టు ఏర్పాటుకు ముందుకొచ్చింది. పోర్టులు, లాజిస్టిక్స్, పునరుత్పాదక విద్యుత్తు రంగాల్లో అదానీ సంస్థ ఇప్పటికే 40 వేల కోట్ల పెట్టుబడి పెట్టింది. లక్ష ఉద్యోగాలు కల్పించింది. రాబోయే పదేళ్లలో పోర్టులు, డేటా సెంటర్, సిమెంట్ రంగాల్లో మరో లక్ష కోట్ల పెట్టుబడి పెట్టాలని భావిస్తున్నట్టు అదానీ సంస్థ ప్రకటించింది. విమానయాన రంగంలోనూ లక్షా 91వేల కోట్ల పెట్టుబడులు వచ్చాయి. తిరుపతి, శ్రీసత్యసాయి జిల్లాల్లో స్పేస్‌సిటీతో పాటు కర్నూలు జిల్లా ఓర్వకల్లులో డ్రోన్‌సిటీకి వర్చువల్‌గా చంద్రబాబు శంకుస్థాపన చేశారు. స్పేస్ సిటీలో వచ్చే పదేళ్లలో 25 వేల కోట్ల పెట్టుబడులు, 35 వేల మందికి ఉద్యోగావకాశాలు లభిస్తాయి. ఓర్వకల్లులో 300 ఎకరాల్లో ఏర్పాటు చేసే డ్రోన్‌సిటీలో అధునాతన తయారీ పార్కులు, టెస్టింగ్, సర్టిఫికేషన్ ద్వారా 25 వేల మందికి శిక్షణ అందించబోతోంది ప్రభుత్వం. దీని ద్వారా ప్రత్యక్షంగా, పరోక్షంగా 40 వేల మందికి ఉపాధి లభిస్తుంది. ఏఎం గ్రీన్ మెటల్స్ , మెటీరియల్స్ 40 వేల కోట్ల పెట్టుబడులు పెడుతోంది. కాకినాడ జిల్లా, పిఠాపురం నియోజకవర్గంలోని ఉప్పాడలో గ్రీన్ అల్యూమినియం కాంప్లెక్స్ ఏర్పాటు చేస్తుందీ సంస్థ. మరో పది వేల కోట్లతో శ్రీకాకుళం, విజయనగరం, అనకాపల్లి జిల్లాల్లో సెకండ్ జనరేషన్ ఇథనాల్ బయో రిఫైనరీ పరిశ్రమలు పెట్టేందుకు ఈ సంస్థ సిద్ధమైంది. రిలయన్స్, టాటా పవర్, ఎస్సార్ రెన్యువబుల్స్, జీఎంఆర్ ఎనర్జీ, జాక్సన్ గ్రీన్, ఎకోరెన్ ఎనర్జీ వంటి దిగ్గజ సంస్థలతో భారీ ఒప్పందాలు కుదిరాయి.

గోద్రెజ్ ఆగ్రో వెట్.. 70 కోట్లతో పాడి పరిశ్రమ విస్తరణ, ఆయిల్‌పామ్ రైతులకు మేలు చేసేలా రాష్ట్రంలో ఐదు సమాధాన్ కేంద్రాలు ఏర్పాటు చేయబోతోంది. సిప్సా టెక్ ఇండియా ప్రైవేటు లిమిటెడ్ 11 వందల 40 కోట్లతో తిరుపతికి దగ్గరలో ప్రింటెడ్ సర్క్యూట్ బోర్డుల తయారీ పరిశ్రమను ఏర్పాటు చేయనుంది. దీని ద్వారా 15 వందల మందికి ప్రత్యక్షంగా ఉద్యోగాలు లభిస్తాయి. 2027 నాటికి ఉత్పత్తి ప్రారంభం ఈ సంస్థ లక్ష్యం. ఇలా చెప్పుకుంటూ పోతే మరెన్నో సంస్థలు ఏపీకి క్యూ కట్టాయి. వాటిల్లో చాలా సంస్థలు రెండు నుంచి మూడేళ్లలో మొదటి దశ పూర్తి చేసి కార్యకలాపాలు ప్రారంభించేందుకు సిద్ధమవుతున్నాయి. ఇవన్నీ కార్యరూపం దాల్చితే.. ఎన్నికల్లో చెప్పిన సంపద సృష్టి, 20లక్షల ఉద్యోగాల లక్ష్యం నెరవేరినట్టేనని ప్రభుత్వం భావిస్తోంది.

## ఎమ్మెల్యేలను గాడిలో పెట్టాల్సిన బాధ్యత మంత్రులదే

### మంత్రులతో మంత్రి నారా లోకేష్



**అమరావతి, నవంబర్15(నినాదం):** టీడీపీలో నెలకొన్న వివాదాలకు అంతుదరి లేకుండా పోయిందన్నది వాస్తవం. ఎమ్మెల్యేలను కట్టడి చేసే బాధ్యతను మంత్రులకు, ఇంచార్జ్ మంత్రులకు చంద్రబాబు అప్పగించారు. అయితే.. ఇది సాధ్యమేనా? అనే ప్రశ్నలు తెరమీదికి వచ్చాయి. వాస్తవానికి ఇంచార్జ్ మంత్రుల మాటను కూడా ఎమ్మెల్యేలు పెద్దగా లక్ష్యం చేయడం లేదన్నది పార్టీలో అంతర్గతంగా జరుగుతున్న చర్చ. ఇంచార్జ్ మంత్రులు వస్తున్నారంటేనే ఎమ్మెల్యేలు వారికి అందుబాటులో ఉండడం లేదు. ఒకవేళ నియోజకవర్గంలోనే ఉన్నా.. ఆరోగ్య కారణాలు చూపించి సమావేశానికి డుమ్మా కొడుతున్నారు. ఇలా.. ఇంచార్జ్ మంత్రుల మాట కూడా.. నాయకులు వినిపించుకోవడం లేదు. ఈ విషయాన్ని సదరు మంత్రులు ఇటీవల మంత్రి నారా లోకేష్ దృష్టికితీసుకువెళ్లారు. "మేం ప్రయత్నం చేస్తున్నాం. కానీ, వారు మాట వినడం లేదు." అని తేల్చి చెప్పారు. దీనికి నారా లోకేష్ తనదైన శైలిలో మంత్రం వేశారు. ఎమ్మెల్యేలను గాడిలో పెట్టాల్సిన బాధ్యత మంత్రులదేనని ఆయన కూడా తేల్చి చెప్పారు. ఈ క్రమంలో ఎవరైతే.. ఎమ్మెల్యేలు మాట వినడం లేదో వారి వివరాలను రహస్యంగా తన డ్యాష్ బోర్డుకు ఎప్పటికప్పుడు అందించాలని సూచించారు. వారి విషయాన్ని తాను చూసుకుంటానన్నారు. అంతేకాదు.. ఏయే విషయాల్లో ఎమ్మెల్యేలు వినిపించుకోవడం లేదు? ఎక్కడ దారి తప్పుతున్నారన్న విషయాన్ని స్పష్టంగా పాయింట్ల వారీగా చెప్పాలని సూచించారు. వాటికి సంబంధించి ఆధారాలను కూడా మంత్రులు ప్రొవైడ్ చేయాలని తెలిపారు. అంతేకాదు.. మంత్రులు పర్యవేక్షిస్తున్న తీరును కూడా తనకు వివరించాలని సూచించారు. "మీరు ఏర్పాటు చేసే సమావేశానికి సంబంధించిన అజెండా.. ఎవరెవరిని ఆహ్వానించారు? ఎవరు రావడం లేదు. ఎందుకు రాలేదు.. వంటి వివరాలను స్పష్టంగా పేర్కొనాలి." అని తేల్చి చెప్పారు. దీంతో మంత్రులకు కొంత ఊపిరి పీల్చుకున్నట్టు అయింది. ఇప్పటి వరకు సూత్రం లేని గాలిపటంగా ఉన్న వ్యవస్థను గాడిలో పెట్టేందుకు ఈ ఫార్ములా ఉప యోగ పడుతుందని భావిస్తున్నారు. మరి ఎమ్మెల్యేలు ఇకనైనా దారిలోకి వస్తారో లేదో చూడాలి.

## పారిశ్రామిక ప్రతినిధులతో..
# సీఎం చంద్రబాబు బిజీ



**విశాఖపట్టణం, నవంబర్15(నినాదం):** విశాఖపట్టణంలో రేపు, ఎల్లుండి జరగనున్న 30వ సీఐఐ భాగస్వామ్య సదస్సు ఆంధ్రప్రదేశ్ ఆర్థికాభివృద్ధికి కీలక వేదికగా మారనుంది. సీఐఐ, రాష్ట్ర ప్రభుత్వం సంయుక్త ఆధ్వర్యంలో జరిగే ఈ సమావేశానికి ముందుగా, ఈ రోజు ముఖ్యమంత్రి చంద్రబాబు నాయుడు దేశంలోని ప్రముఖ కంపెనీల చైర్మన్లు, సీఈఓలు, విదేశీ రాయబారులతో భేటీ కానున్నారు. సాయంత్రం వివిధ కంపెనీలతో ఎంఓయూలు కుదుర్చుకోనున్నారు. ఈ కార్యక్రమం రాష్ట్రంలో పెట్టుబడులను ఆకర్షించి, ఉపాధి అవకాశాలను సృష్టించే లక్ష్యంతో జరుగుతుంది. విశాఖ ఆర్థిక ప్రాంతంలో పారిశ్రామిక వృద్ధికి ఈ సదస్సు ఊతమిస్తుంది. ఉదయం 10 గంటలకు నోవోటెల్ హోటల్‌లో ఇండియా-యూరప్ బిజినెస్ రౌండ్ టేబుల్ సమావేశం జరుగుతుంది. ఈ సమావేశంలో సీఎం చంద్రబాబు గ్రీన్ షిఫ్ట్, సస్టైనబుల్ ఇన్నోవేషన్, యూరోపియన్ పెట్టుబడులపై పారిశ్రామిక ప్రతినిధులతో చర్చిస్తారు. "పార్టనర్స్ ఇన్ ప్రోగ్రెస్: ఇండియా-యూరప్ కోఆపరేషన్ ఫర్ సస్టైనబుల్ గ్రోత్" అనే అంశంపై ఈ చర్చలు రాష్ట్రంలో పర్యావరణ హిత పరిశ్రమల అభివృద్ధికి దోహదపడతాయి. మధ్యాహ్నం తైవాన్, ఇటలీ, స్వీడన్, నెదర్లాండ్స్ ప్రతినిధులతో భేటీలు రాష్ట్రంలో విదేశీ పెట్టుబడులను పెంచే అవకాశం కల్పిస్తాయి. సీఎం చంద్రబాబు ఎస్పీపీ పంప్స్ ఎండీ అలోక్ కిర్లోస్కర్, రెన్యూ పవర్ చైర్మన్ సుమిత్ సిన్హా, మురుగప్ప గ్రూప్ చైర్మన్ అరుణ్ అలగప్పన్, హీరో ఫ్యూచర్ ఎనర్జీస్ చైర్మన్ రాహుల్ ముంజాల్ వంటి ప్రముఖులతో సమావేశమవుతారు. ఈ భేటీలు రాష్ట్రంలో ఇన్‌ఫ్రాస్ట్రక్చర్, రిన్యూవబుల్ ఎనర్జీ, టెక్నాలజీ రంగాల్లో సహకారాన్ని బలోపేతం చేస్తాయి. సాయంత్రం 'వైజాగ్ ఎకనమిక్ రీజియన్' కార్యక్రమంలో చంద్రబాబు పాల్గొని, విశాఖ ఆర్థిక కేంద్రంగా అభివృద్ధి చెందే అవకాశాలను వివరిస్తారు. ఈ కార్యక్రమం రాష్ట్ర ఆర్థిక వృద్ధికి దిశానిర్దేశం చేస్తుంది. సీఐఐ నేషనల్ కౌన్సిల్ ప్రత్యేక సమావేశంలో చంద్రబాబు హాజరై, రాష్ట్ర పారిశ్రామిక విధానాలను ప్రముఖులతో చర్చిస్తారు. ఈ సదస్సు ఆంధ్రప్రదేశ్‌ను పెట్టుబడులకు ఆకర్షణీయ గమ్యస్థానంగా చేయడంలో కీలక పాత్ర పోషిస్తుంది. విశాఖలో జరిగే ఈ కార్యక్రమాలు రాష్ట్ర ఆర్థిక, పారిశ్రామిక రంగాల్లో కొత్త అధ్యాయాన్ని తెరుస్తాయి.

## తప్పిన మరో ప్రైవేట్
# బస్సు ప్రమాదం

### ఊపిరి పీల్చుకున్న ప్రయాణికులు



**అమరావతి, నవంబర్15(నినాదం):** ఆంధ్రప్రదేశ్‌లోని అనంతపురం జిల్లాలో ఓ ప్రైవేట్ బస్సు ప్రమాదానికి గురయ్యింది. ఈ ఘటనలో ప్రయాణికులు సురక్షితంగా బయటపడడంతో అందరూ ఊపిరి పీల్చుకున్నారు. హైదరాబాద్ నుంచి బెంగళూరు వెళ్తున్న ప్రైవేట్ బస్సు అనంతపురం జిల్లా పెద్దవడుగూరు మండలం మిడుతూరు గ్రామ సమీపంలో అర్ధరాత్రి రోడ్డుపై నిలబడ్డ లారీని ఢీ కొట్టింది. ఈ సమయంలో పదుల సంఖ్యలో ప్రయాణికులు బస్సులో ఉన్నారు. ప్రమాదంలో ఎవరికి ఎలాంటి గాయాలు కాకపోవడంతో అందరూ ఊపిరి పీల్చుకున్నారు . అయితే ప్రమాదం వల్ల ట్రాఫిక్ నిలిచిపోయింది. విషయం తెలుసుకున్న పోలీసులు ఘటనా స్థలానికి చేరుకుని బస్సును. లారీని అక్కడి నుంచి తొలగించి ట్రాఫిక్‌ను క్లియర్ చేశారు. ముందు ఆగి ఉన్న లారీని బస్సు డ్రైవర్ గమనించకపోవడం, లారీని రహదారిపై నిలిచి ఉంచడంతో లారీ డ్రైవర్‌ను అదుపులోకి తీసుకున్నట్లు సమాచారం. గత కొద్ది రోజుల క్రితం హైదరాబాద్- బెంగళూరు జాతీయ రహదారిపై కర్నూలు జిల్లాలో జరిగిన ఘోర రోడ్డు ప్రమాదంలో 19 మంది సజీవ దహనమైన విషయం తెలిసిందే. ఈ ఘటనతో రెండు తెలుగు రాష్ట్రాల్లో విషాదఛాయలు నెలకొన్నాయి.

# పరకామణి మృతిపై ఫిర్యాదు


## అనుమానస్పద మృతిపై సీఐడీ ముమ్మర దర్యాప్తు



**అమరావతి, నవంబర్15(నినాదం):** తిరుమల వేంకటేశ్వర సన్నిధిలో హుండీ లెక్కింపు జరిగే పరకామణి చోరీ కేసులో ఫిర్యాదుదారు సతీష్‌కుమార్ అనుమాన స్పదంగా మృతి సీఐడీ అధికారులు ముమ్మర దర్యాప్తు ప్రారంభించారు. శుక్రవారం తెల్లవారుజామున తాడిపత్రి రైల్వే ట్రాక్‌పై సతీష్‌కుమార్ మృతదేహం పడి ఉండడం సంచలనంగా మారిన విషయం తెలిసిందే. ఈ సందర్భంగా సీఐడీ విభాగం డీజీ రవిశంకర్ అయ్యన్నార్ శనివారం అనంతపురం ఆర్‌అండ్‌బీ అతిథిగృహంలో పోలీసు ఉన్నతాధికారులతో భేటీ అయ్యారు. ప్రస్తుతం గుంతకల్లు రైల్వేలో జీఆర్పీ ఇన్‌స్పెక్టర్‌గా పనిచేస్తున్న సతీష్‌కుమార్ మరణం హత్యకు నిర్ధారించిన నేపథ్యంలో మృతిపై దర్యాప్తు చేయాల్సిన కోణాలపై డీజీ అధికారులకు వివరించారు. డీజీ రవిశంకర్ అయ్యన్నార్, జిల్లా ఎస్పీ సతీష్‌కుమార్ హత్య ఘటనాస్థలాన్ని వెళ్లారు. తిరుపతిలో ఫోరెన్సిక్ వైద్యులను పిలిపించారు. శవపరీక్ష నిర్వహించిన వైద్యులు న్యూరాలజీ, కార్డియాలజీ, ఆర్థోపెడిక్ విభాగాల స్పెషలిస్టులతో సమావేశమై కేసును లోతుగా విచారించారు. రేడియాలజిస్టుల నుంచి కూడా సమాచారం తీసుకున్నారు. గుంతకల్లులో రాయలసీమ ఎక్స్‌ప్రెస్‌లో వెళ్లిన సతీష్‌కుమార్ రైల్వేట్రాక్ పక్కన పడిఉండడాన్ని గమనించి ఆ దిశగా వివరాలు సేకరించారు. రైలు లోకో పైలట్, గార్డు, ఏ1 బోగి టీటీ పాపారావును, రైలు షెడ్డుకు చేరాక శుభ్రం చేసిన ఉద్యోగులను పోలీసులు విచారించాలని డీజీ ఆదేశాలు జారీ చేశారు. డాలర్ల చోరీ కేసు నిందితులే హత్య చేసినట్లు కుటుంబ సభ్యుల ఫిర్యాదు మేరకు కేసు నమోదు చేసిన పోలీసులు నిందితులను పట్టుకునేందుకు విచారణ ప్రారంభించారు.

**పరాకమణి కేసు..**

2023 ఏప్రిల్‌లో హుండీ సొమ్ము లెక్కింపు సమయంలో సీనియర్ అసిస్టెంట్ రవికుమార్ చోరీ చేస్తుండగా అప్పటి విజిలెన్స్ ఎస్సైగా ఉన్న సతీష్‌కుమార్ పట్టుకుని పోలీసులకు ఫిర్యాదు చేశారు. అనంతరం అదే సంవత్సరం మే 30న రవికుమార్‌పై విజిలెన్స్ అధికారులు చార్జ్‌షీట్ ఫైల్ దాఖలు చేశారు. కేసు నుంచి తప్పిస్తే తన ఆస్తులు టీటీడీకి ఇస్తానని రవికుమార్ ప్రతిపాదనతో అతని ఆస్తులపై వైసీపీ నాయకులు కన్నేసారని ఆరోపణలు ఉన్నాయి. 2023 సెప్టెంబర్ 9న లోక్ అదాలత్‌లో కేసును వైసీపీ నాయకులు రాజీ చేయించి కేసును మూసివేశారు. అనంతరం ఏపీలో జరిగిన ఎన్నికల్లో కూటమి ప్రభుత్వం మరోసారి అధికారంలోకి రావడంతో పరకామణి వ్యవహారాన్ని బయటకు తీశారు. ఈకేసును సీరియస్‌గా తీసుకున్న హైకోర్టు సీఐడీ విచారణకు ఆదేశించడంతో అధికారులు ఇటీవల విచారణను వేగవంతం చేశారు. దీంట్లో భాగంగా మాజీ ఏవీఎస్వో సతీష్‌కుమార్ విచారణకు హాజరయ్యేందుకు రైలులో వస్తుండగా అనుమానస్పదంగా మృతి చెందడం అనుమానాలకు తావిస్తోంది.




# ఏపీ సీఎంను కలిసిన ఇఫ్కో చైర్మన్ దిలీప్ సంఘని






**అమరావతి, నవంబర్15(నినాదం):** ఆంధ్రప్రదేశ్ ముఖ్యమంత్రి ఎన్. చంద్రబాబు నాయుడును ఇఫ్కో చైర్మన్ దిలీప్ సంఘని శనివారం మర్యాద పూర్వకంగా కలిశారు. ఇఫ్కో కిసాన్ సెజ్ అభివృద్ధి కార్యకలాపాలను మరింత ముందుకు తీసుకెళ్లడానికి చాలా అర్థవంతమైన చర్చలు జరిపామనీ, ఈ సందర్భంగా ఇఫ్కో కిసాన్ సెజ్ అభివృద్ధిపై లోతైన చర్చ జరిగిందని దిలీప్ సంఘని తెలిపారు. ముఖ్యమంత్రి సానుకూల దృక్పథం మరియు సత్వర మద్దతు ఇచ్చినందుకు దిలీప్ సంఘని ముఖ్యమంత్రికి హృదయపూర్వక కృతజ్ఞతలు తెలిపారు. ఈ సమావేశంలో ప్రాజెక్టు ప్రస్తుత పురోగతి మరియు భవిష్యత్తు అవకాశాలతో పాటు రాష్ట్ర ప్రభుత్వం నుండి సహకారం బలోపేతం చేయడంపై కూడా సమగ్ర చర్చలు జరిగాయని ఆయన వివరించారు. ఇఫ్కో కిసాన్ సెజ్ ప్రాజెక్టు రాష్ట్ర పారిశ్రామిక అభివృద్ధికి కీలకమైనదని ముఖ్యమంత్రి చంద్రబాబు నాయుడు అభివర్ణించారు మరియు తక్షణ మద్దతు మరియు అవసరమైన చర్యల కోసం సంబంధిత అధికారులకు సూచనలు చేశారు. రాష్ట్ర ప్రభుత్వ సహకారం ఈ ప్రాజెక్టుకు కొత్త ఊపునిస్తుందని మరియు రాష్ట్ర పారిశ్రామిక మరియు ఆర్థిక అభివృద్ధికి బలమైన పునాదిని అందిస్తుందని దిలీప్ సంఘని అన్నారు. ఈ సమావేశంలో ఆంధ్రప్రదేశ్ పరిశ్రమల మంత్రి టి.జి. భరత్, పరిశ్రమల శాఖ కార్యదర్శి డాక్టర్ ఎన్. యువరాజా (ఐఏఎస్), ఇఫ్కో మేనేజింగ్ డైరెక్టర్ కె.జె. పటేల్, జాయింట్ మేనేజింగ్ డైరెక్టర్ రాకేష్ కపూర్, ఇఫ్కో కిసాన్ సెజ్ మేనేజింగ్ డైరెక్టర్ టి. సుధాకర్ మరియు నెల్లూరు కలెక్టర్ హిమాన్షు శుక్లా (ఐఏఎస్) కూడా పాల్గొన్నారు.

# సీఐఐ సమ్మిట్ సూపర్‌హిట్..

## రాష్ట్రంలో 16 లక్షల మందికి ఉద్యోగాలు

### సీఎం చంద్రబాబు




**అమరావతి, నవంబర్15(నినాదం):** 2019-24 మధ్య కాలం రాష్ట్రానికి గడ్డుకాలమని, ఆ సమయంలో రాష్ట్రంలోని ఇండస్ట్రీలను విధ్వంసం చేశారని సీఎం చంద్రబాబు నాయుడు అన్నారు. 17 నెలల తమ పాలనలో రాష్ట్రానికి రూ.20 లక్షల కోట్ల పెట్టుబడులను ఆకర్షించామని చెప్పారు. విశాఖలో రెండ్రోజుల సీఐఐ సమ్మిట్ లో రాష్ట్రానికి వచ్చిన పెట్టుబడుల గురించిన వివరాలను సీఎం వెల్లడించారు. విశాఖ సీఐఐ సమ్మిట్ సూపర్ హిట్ అయిందని, దీనిని ఎంతో చారిత్రాత్మకంగా నిర్వహించామన్నారు. సదస్సులో పెట్టుబడులతో పాటు చర్చలకూ ప్రాధాన్యమిచ్చినట్లు పేర్కొన్నారు. 4,975 మంది ఈ సమ్మిట్ లో భాగస్వామ్యం అయ్యారని, 630 మంది విదేశీ ప్రతినిధులు వచ్చారని సీఎం తెలిపారు. ఈ సమ్మిట్ లో 613 ఎంఓయూలు జరగ్గా.. రాష్ట్రానికి కొత్తగా రూ.13.25 లక్షల కోట్ల పెట్టుబడులు వచ్చాయని వెల్లడించారు. వీటి ద్వారారాష్ట్రంలో 16.31 లక్షల మందికి ఉపాధి అవకాశాలు కలగనున్నాయని చెప్పారు. రెండేళ్లలో రాజధాని అమరావతి నుంచి క్వాంటం కంప్యూటర్స్ తయారు చేస్తామన్నారు. అమరావతి క్వాంటం వ్యాలీకి ఈ సదస్సులో రూ.1980 కోట్ల ఒప్పందం కుదుర్చుకున్నట్లు సీఎం చంద్రబాబు నాయుడు వివరించారు. ఇవాళ ఒక్కరోజే సీఎం సమక్షంలో 48 ఎంఓయూలు జరగ్గా.. రాష్ట్రానికి రూ.48,430 కోట్ల పెట్టుబడులు వచ్చాయి. వీటి ద్వారా 94,155 మంది ఉద్యోగ అవకాశాలు రానున్నాయి. ఇక శ్రీసిటీలో కొన్ని కంపెనీలను వర్చువల్ గా ప్రారంభించారు. 12 ప్రాజెక్టుల ఏర్పాటుకు ఒప్పందాలు చేసుకోగా.. ఆ పెట్టుబడులతో 12,365 మందికి ఉద్యోగ అవకాశాలు రానున్నాయి. అలాగే రేమాండ్ ప్రాజెక్టులకూ వర్చువల్ గా శంకుస్థాపన చేశారు. రూ.1201 కోట్ల పెట్టుబడులతో రాష్ట్రంలో రేమాండ్ 3 ప్రాజెక్టులను ఏర్పాటు చేయనుంది.

# పరిశుభ్రతకు ప్రాధాన్యం ఇవ్వాలి

### • ఎమ్మెల్యే ఆదిరెడ్డి శ్రీనివాస్



**రాజమండ్రి, నవంబర్15(నినాదం):** ప్రతిఒక్కరూ పరిశుభ్రతకు ప్రాధాన్యం ఇవ్వాలని రాజమండ్రి అర్బన్ ఎమ్మెల్యే ఆదిరెడ్డి శ్రీనివాస్ అన్నారు. స్వచ్ఛ ఆంధ్ర, స్వర్ణ ఆంధ్ర కార్యక్రమంలో భాగంగా రాజమండ్రిలోని జీ అండ్ టీ రోడ్డులో పరిశుభ్రత ఫోటో ఎగ్జిబిషన్ నిర్వహించారు. ఈట్ స్ట్రీట్ వద్ద శనివారం నిర్వహించిన ఈ ఎగ్జిబిషన్ కు ఎమ్మెల్యే ఆదిరెడ్డి శ్రీనివాస్ హాజరయ్యారు. ఎగ్జిబిషన్ లో ప్రదర్శించిన చిత్రాలను ఆసక్తిగా తిలకించారు. అనంతరం ప్రదర్శనలో చిత్రాలను ప్రదర్శించిన విద్యార్థులకు ప్రశంసా పత్రాలను అందజేశారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే శ్రీనివాస్ మాట్లాడుతూ ప్రతిఒక్కరూ వ్యక్తిగత పరిశుభ్రతతో పాటు పరిసరాల పరిశుభ్రతకు ప్రాధాన్యం ఇవ్వాలన్నారు. వ్యక్తిగత పరిశుభ్రత ఆరోగ్య సంరక్షణకు ఎంతో ముఖ్యమన్నారు. అందులోనూ చేతులను మరింత పరిశుభ్రంగా ఉంచుకోవాలన్నారు. తద్వారా 80శాతం వ్యాధులను నివారించవచ్చని తెలిపారు. ప్రతి నెల మూడో శనివారాన్ని 'స్వచ్ఛాంధ్ర-స్వర్ణాంధ్ర'దినోత్సవంగా నిర్వహించుకుంటున్నామని అన్నారు. రాష్ట్రాన్ని దేశంలోనే అత్యంత పరిశుభ్రమైన రాష్ట్రంగా మార్చే దిశగా ముఖ్యమంత్రి నారా చంద్రబాబు నాయుడు కృషి చేస్తున్నారని తెలియజేశారు.

# గ్లోబల్ హాస్పిటల్ కిడ్నీ రాకెట్ కేసు..

### • ఆరుగురు అరెస్ట్



**అమరావతి, నవంబర్15(నినాదం):** రాష్ట్రంలో సంచలనం రేపిన మదనపల్లె కిడ్నీ రాకెట్ కేసులో పోలీసులు ఆరుగురిని అరెస్ట్ చేశారు. వారిని శనివారం సాయంత్రం మదనపల్లె డీఎస్పీ మహేంద్ర.. మీడియా ముందు ప్రవేశపెట్టారు. గ్లోబల్ మల్టీ స్పెషాలిటీ హాస్పిటల్ కిడ్నీ రాకెట్ కేసులో ఇప్పటికి ఆరుగురిని అరెస్ట్ చేశామని, మరో 8 మంది నిందితులు పరారీలో ఉన్నారని తెలిపారు. వారిని పట్టుకునేందుకు నాలుగు బృందాలను ఏర్పాటు చేశామని.. గోవా, కర్ణాటక, తెలంగాణలో తనిఖీలు చేస్తున్నామని వివరించారు. నవంబర్ 9వ తేదీన గ్లోబల్ మల్టీస్పెషాలిటీ హాస్పిటల్ లో బెంగళూరుకు చెందిన డాక్టర్, ఆయన టీమ్ కలిసి చట్ట వ్యతిరేకంగా వైజాగ్ కు చెందిన ఇద్దరు మహిళలకు కిడ్నీ మార్పిడి చికిత్స నిర్వహించగా.. యమున అనే మహిళ మరణించిందని స్పష్టం చేశారు. ఆమె తల్లి సూరమ్మ ఫిర్యాదు మేరకు కేసు నమోదు చేసిన మదనపల్లె పోలీసులు.. డాక్టర్ కంప ఆంజనేయులు, బాలరంగడు, మెహరాజ్, పిల్లి, పద్మ, సత్య, సూరిబాబులను అరెస్ట్ చేసి, వారి నుంచి ఆరు మొబైల్స్ ను స్వాధీనం చేసుకున్నారు. కిడ్నీ రాకెట్లో ఎంతమంది హస్తం ఉంది? ఇప్పటి వరకూ ఎన్ని కిడ్నీ మార్పిడులు చేశారు? అన్న కోణంలో పోలీసుల విచారణ కొనసాగుతున్నట్లు డీఎస్పీ మహేంద్ర తెలిపారు.

# పరిటాల శ్రీరామ్‌ను కలిసిన దూదేకుల కార్పొరేషన్ డైరెక్టర్



**అమరావతి, నవంబర్15(నినాదం):** ధర్మవరం నియోజకవర్గానికి చెందిన తెలుగు దేశం పార్టీ నాయకుడు షరీఫ్ రాష్ట్ర దూదేకుల కార్పొరేషన్ డైరెక్టరుగా నియమితులయ్యారు. తన ప్రమాణ స్వీకారం అనంతరం పార్టీ యువ నాయుడు పరిటాల శ్రీరామ్‌ను మర్యాదపూర్వకంగా కలిశారు. ఈ సందర్భంగా షరీఫ్‌ను పరిటాల శ్రీరామ్ అభినందించి శుభాకాంక్షలు తెలియజేశారు. దూదేకుల సంక్షేమానికి, వారి అభ్యున్నతికి శక్తి వంచన లేకుండా పనిచేయాలని సూచించారు. అనంతరం మైనారిటీ నేతలతో కలిసి ముఖ్యమంత్రి చంద్రబాబు నాయుడు చిత్రపటానికి పాలాభిషేకం చేశారు. ఇమాంలు, మౌజాన్ల వేతనాల కోసం ముఖ్యమంత్రి రూ.90కోట్లను విడుదల చేశారని శ్రీరామ్ తెలిపారు. హామీనిచ్చిన 24 గంటల్లోనే మాట నిలబెట్టుకున్న ముఖ్యమంత్రి చంద్రబాబుకు ధన్యవాదాలు తెలియజేశారు. ఒక్క ధర్మవరం నియోజకవర్గంలోనే రూ.1.4కోట్ల రూపాయల నిధులను ప్రభుత్వం విడుదల చేసిందన్నారు. ముస్లింల సంక్షేమానికి కూటమి ప్రభుత్వం చేస్తున్న కృషికి ఇదే నిదర్శనం అని శ్రీరామ్ తెలిపారు.

## రాహుల్ రాజకీయ అపరిపక్వత

సంపాదకీయం

బిహార్ అసెంబ్లీ ఎన్నికలలో ప్రజలు ఇచ్చిన తీర్పులో విపక్షం పట్ల విముఖత ప్రతిబింబించింది. అధికార కూటమికి 202 సీట్లు లభించడం అన్నది లాలూ కుటుంబంతో పాటు, రాహుల్ తీరుపై అంటే కాంగ్రెస్‌పై ఉన్న వ్యతిరేకత స్పష్టంగా ప్రతిబింబించింది. ప్రతిపక్ష కూటమి మహాగఠ్ బంధన్‌కు కేవలం 35 సీట్లు మాత్రమే లభించం ఇందుకు ఉదాహరణగా చూడాలి. ఈ ప్రజాతీర్పును ప్రజలంతా అంగీకరించినా, రాహుల్ మాత్రం అంగీకరించడం లేదు. ఓట్ చోరీ మాయలో పడ్డ ఆయన మొత్తం ఎన్నికల తీరునే తప్పు పట్టారు. ప్రక్రియ మొత్తం తప్పుగా సాగిందన్నారు. బిహార్ ఎన్నికల వార్తలు, ఎన్నికల పరిణామాల విశ్లేషణలు, కథనాలు నివేదించడంలో మీడియా ఎప్పటికప్పుడు వివరిస్తున్నా రాహుల్ మాత్రం మాయలోన ఉంచి బయటపడడం లేదు. కులాభిమానాల ప్రాతిపదికన ప్రజలు ఓటు వేస్తారనడానికి లేదు. నితీశ్ కుమార్‌కు నష్టదాయకమయ్యేలా ప్రభుత్వ వ్యతిరేకత కనిపించలేదు. జన్ సురాజ్ నాయకుడు ప్రశాంత్ కిశోర్ ప్రయత్నాలు కూడా ఫలించలేదు. అయితే ఓటర్లు ఆయన్ను కొత్తగా రంగంలోకి వచ్చిన నాయకుడు గా మాత్రమే పరిగణించారు. రాహుల్‌గాంధీ ఎంతకూ ఓట్ చోరీ, నిరుద్యోగిత అంశాలకే పరిమితమయ్యారు. అంతే తప్ప సమస్యలు లేదా ప్రజల విషయాలను ప్రస్తావించడంలో కరాహుల్ విఫలం అయ్యారు. ఇరవై సంవత్సరాల నితీశ్ కుమార్ ప్రభుత్వ పాలనను కూడా గుర్తు చేసుకున్నారు. అయితే అనేక రంగాలలో నితీశ్ పాలనా తీరును కూడా ప్రజలు గుర్తు చేసుకున్నారు. అసెంబ్లీ ఎన్నికలలో బిహారీలు ఓటు వేసిన తీరుతెన్నులకు ఎవరూ సహేతుకమైన వివరణ ఇవ్వలేకపోతున్నారు. బిహార్ ప్రజలను ఒక ప్రత్యామ్నాయ దార్శనికతతో ఉత్తేజితులను చేయడంలోను, మార్పునకై ఒక ప్రగాఢ ఆకాంక్షను వారి మనసుల్లో నెలకొల్పడంలోనూ ప్రతిపక్ష రాజకీయ పార్టీలు విఫలమయ్యాయి. ఓటర్లను పోలింగ్ బూత్‌కు తీసుకువచ్చేలా కార్యకర్తలను పురిగొల్పకపోతే ప్రయోజనమేముంది. బిహార్‌లో భారతీయ జనతాపార్టీకి, జనతాదళ్ (యునైటెడ్) పార్టీకి అటువంటి సంస్థాగత దన్ను ఉన్నదని అసెంబ్లీ ఎన్నికల ఫలితాలు తిరుగులేని రీతిలో రుజువు చేశాయి. ఎన్నికలు సమీపించిన తరుణంలో బిహార్‌లో మాత్రమే ఓటర్ జాబితాల ప్రత్యేక సమగ్ర సవరణ (సర్) కార్యక్రమాన్ని చేపట్టింది. ఇకపోతే హామీలు కూడా బాగా పనిచేశాయి. రూ.10వేల నగదు బదిలీ ఓటర్లకు లంచంగా ఇవ్వడమే, సందేహం లేదు. అధికార కూటమి అనేక హామీలు ఇచ్చింది. కొత్త ప్రభుత్వం ఆ వాగ్దానాలు అన్నిటినీ నెరవేరుస్తుందా? చూడాలి. ఈ ఎన్నికల్లో ఎన్డీయే కూటమికి మహిళలు, అత్యంత వెనుకబడిన వర్గాల ఓట్లు పెద్ద ఎత్తున పడ్డాయి. రాష్ట్రవ్యాప్తంగా చూస్తే ఈ ఎన్నికల్లో పురుషులతో (62.8) పోలిస్తే ఓటేసిన మహిళల శాతం (71.6) దాదాపు 9 శాతం ఎక్కువ. ఏవీటిలో ఎక్కువ శాతం ఎన్డీయే కూటమి అభ్యర్థులకే పడ్డాయి. ముఖ్యంగా.. ఎన్నికలకు ముందు ఆగస్టు 29న నితీశ్ సర్కారు ప్రకటించిన 'ముఖ్యమంత్రి మహిళా రోజ్‌గార్ యోజన'ను గేమ్ చేంజర్‌గా చెప్పొచ్చు. ఆ పథకం కింద.. ప్రతి కుటుంబంలో ఒక మహిళకు వ్యాపారం చేసుకోవడానికి సీడ్‌మనీ కింద రూ.10 వేలు చొప్పున పంపిణీ చేశారు. 1.4 కోట్ల మంది బిహారీ మహిళలకు ఈ సొమ్ము సరిగ్గా ఎన్నికలకు ముందు అందింది. అలాగే.. బాలికలకు ఉచిత విద్య, సైకిళ్లు, యూనిఫారాల వంటి పథకాలు, వితంతు పింఛన్ల పెంపు వంటి పథకాలతో మహిళల ఓట్లు పెద్ద ఎత్తున ఎన్డీయేకిపడ్డాయి. ముస్లింలు, యాదవుల(ఎంవై) ఓట్లపై కాంగ్రెస్, ఆర్జేడీ కూటమి గట్టిగా నమ్మకం పెట్టుకుంటే.. వారికి దీటుగా ఎన్డీయే కూటమి మహిళలు–ఈబీసీలు మంత్రాన్ని పఠించింది. బీజేపీ ఒకవైపు సంప్రదాయ అగ్రకులాలవారి ఓట్లపై దృష్టి సారించగా.. జేడీయూ కుర్మీలు, ఈబీసీల ఓట్లపై దృష్టి సారించిందిమరోవైపు.. కూటమిలోని లోక్‌జనశక్తి, రాష్ట్రీయ లోక్ మోర్చా, హిందుస్తానీ అవామ్ మోర్చా పార్టీలు దళితులు, వెనుకబడిన వర్గాల ఓట్లను రాబట్టడంలో కీలకపాత్ర పోషించాయి. సీమాంచల్ ప్రాంతంలో ముస్లింల ఓట్లు అత్యధికంగా మజ్లిస్ పార్టీకే పడ్డాయి. ముస్లిం ఓట్లలో చీలిక.. మహాగఠ్‌బంధన్ కు బలమైన పట్టున్న ప్రాంతాల్లో కూడా ఓటమికి కారణమైంది. ఆర్జేడీకి కోర్ ఓట్ బ్యాంకు అయిన యాదవుల ఓట్లు సైతం ఈసారి చీలి.. కొందరు ఎన్డీయేవైపు మొగ్గుచూపినట్లు సమాచారం. తొలగని జంగిల్‌రాజ్ భయం: బిహార్ ఓటర్లలో చాలామందికి.. ఒకప్పటి జంగిల్ రాజ్ భయం ఇంకా తొలగిపోలేదు. బిహారీలనగానే ఇతరప్రాంతాల్లో ఒకప్పుడు చిన్నచూపు చూసే పరిస్థితి ఉండేదని.. నితీశ్ పాలనతో ఆ మరక పోయి, బిహార్‌ను గౌరవంగా చూస్తున్నారనే భావన చాలా మంది బిహారీల్లో ఉంది. ఎప్పటిలాగానే ఈసారి కూడా బిహార్‌లో మోదీ మ్యాజిక్ కొనసాగింది. ఆయన సభలు, సంక్షేమ పథకాలు.. తటస్థంగా ఉన్న ఓటర్లను ఎన్డీయే వైపు సంఘటితం చేయడంలో కీలకపాత్ర పోషించాయి. బిహార్ ఎన్నికల ప్రచారంలో భాగంగా ఆయన 13 బహిరంగ సభల్లో పాల్గొన్నారు. పట్నాలో భారీ రోడ్‌షో నిర్వహించారు. చొరబాటుదారులకు ఆర్జేడీ–కాంగ్రెస్ మద్దతు ఉందని.. ఆ పార్టీలు అధికారంలో ఉన్నప్పుడు ప్రజాధనాన్ని దోచుకుతిన్నాయని, ఆటవిక పాలన కొనసాగించాయని పదేపదే గుర్తుచేశారు. రాష్ట్రంలోని పెద్దలందరూ ఆర్జేడీ పాలనలో సాగిన అరాచకాల గురించి ఈ తరం యువతకు తెలపాలని పిలుపునిచ్చారు. దీనిపై విస్తృతంగా జరిగిన చర్చ ఓటర్లపై బాగా ప్రభావం చూపింది. ఇవన్నీ విశ్లేషించని రాహుల్ తనదైన ర ఈతిలో విమర్శలు చేయడం ఆయన రాజకీయ అపరిపక్వతను సూచించింది.

# కానరాని మీడియా స్వేచ్ఛ

నవంబర్ 16... జాతీయ పత్రికా దినోత్సవం

**ప్రజాస్వామ్యంలో నాలుగో స్థంభమైన మీడియా రంగానికి కష్టకాలంలో ఉంది. భారత దేశంలో ప్రతి సంవత్సరం నవంబరు 16 వ తేదిన జాతీయ పత్రికా దినోత్సవం జరుపుకుంటారు. 1956లో భారత తొలి ప్రెస్ కమిషన్ సిఫార్స్ మేరకు 1966 నవంబర్ 16 వ తేదిన ప్రెస్ కౌన్సిల్ ఆఫ్ ఇండియాను ఏర్పాటు చేయడం జరిగింది. అప్పటి నుంచి ప్రతి సంవత్సరం నవంబర్ 16వ తేదిన జాతీ య పత్రికా దినోత్సవాన్ని జరుపు కోవ డం జరుగుతుంది. భారత దేశంలోనే కాకుండా చాలా ప్రపంచ దేశాలలో ప్రెస్ కౌన్సిళ్ళు ఉన్నాయి.**




అయితే భారతదేశ కౌన్సిల్లు ఉన్న ప్రత్యేకత, గుర్తింపు ఏమంటే ప్రభుత్వ శాఖలపై కూడా తన అధికారాన్ని వినియోగించే అవకాశం లభించడమే. అనేక సంవత్సరాలుగా ప్రెస్ కౌన్సిల్ పత్రికా రంగానికి ఎదుర య్యే సవాళ్ళు, సమస్యల గురించి ప్రతి నవంబరు 16న సెమినార్లు నిర్వ హించ డం జరుగుతుంది. ఇక అంతర్జా తీయ మానవ హక్కుల ప్రకటనలోని 19 ఆర్టిక లు అనుగుణంగా పాలకులు పత్రికా స్వేచ్ఛను కాపాడాలని, వారికి పత్రికా స్వేచ్ఛ ప్రాధాన్యతను గుర్తు చేస్తూ ఐక్య రాజ్య సమితి అంతర్జాతీయ పత్రికా స్వేచ్ఛ దినంగా మే 3వ తేదిని ప్రకటిం చడం కూడా జరిగింది. మీడియాకు స్వేచ్ఛ ఎంత మాత్రం ఉందో అవుతున్నది. మే 3వ తేదీ "ప్రపంచ పత్రికా స్వేచ్ఛాదినం", నవంబరు 16న "భారత పత్రికా దినం". ఇలా ఎన్ని దినోత్స వాలు జరిపినా పరిస్థితులలో మార్పు రాక పోవడం విచారకరం. స్వాతంత్ర్యానికి ముందు కూడా మీడియాలో రెండు తరగతులు వుండేవి. ఒకటి స్వాతంత్ర్య లక్ష్యం కోసం ప్రధానంగా పని చేసేవి, రెండవ తరగతి బ్రిటీష్ సామ్రాజ్య వాదులతో ఘర్షణ పడకుండా సామరస్యం, సహకారం నెరవేర్చుకొనేవి. తరువాత దేశ మీడియాలో అనేక మార్పులు చోటు చేసుకున్నాయి. ప్రజల కోసం, ప్రజల సమస్యల మీద కేంద్రీకరణ లేదు. ఎవరు అధికారంలో వుంటే వారికి అనుకూలంగా, పెట్టుబ డిపై లాభాలను ఆర్జించే వ్యాపకంగా మారింది. అందుకోసం వార్తను, దృశ్యాన్ని వ్యాపార సరకులుగా మార్చి వేశారు. స్వాతంత్ర్యానికి ముందు బ్రిటిష్ వారిని వ్యతిరేకిస్తూ పత్రికలు పెట్టిన ఎందరో తమ ఆస్తులను ఫణంగా పెట్టారు. ప్రస్తుతం అధిక సంఖ్యాక పత్రికలు, చానళ్ల లాభాల కోసం నడుస్తున్నవే. మా పత్రిక ధర మీరు కొనే సమోసా కంటే తక్కువే అని గతంలో ఒక మీడియా సంస్థ ప్రచారం చేసుకుంది. ఇప్పటికీ పత్రికలు సమోసా కంటే తక్కువ ధరలకే లభిస్తున్నాయి. ఒక్క పత్రి కలు తప్ప ప్రపంచంలో ఏ వస్తువు తయారీ ధరకంటే తక్కువకు అమ్మడం కావ టం లేదు. దీని అర్థం వాటి నిర్వాహకు లు తమకు తగిన ఆదాయం, లాభాలు లేకుండా నడుపు తున్నారా? టీవీ ఛానెళ్ళు కూడా అంతే, కొన్ని పార్టీలు, వాటి నేతలు, వ్యాపార సంస్థల వార్తలను ఇవ్వడమే పనిగా పెట్టుకున్నాయి. అందుకే కొన్ని సార్లు తెంపే తొమ్మిది సంస్థలు మాకే ఛానళ్లు అన్నట్టుగా వ్యవహరిస్తున్నాయి. అలాంటి వాటికి భావ ప్రకటనా స్వేచ్ఛ ఎంతవరకు ఉంటుందో చెప్పలేము. పెద్ద మీడియా సంస్థల్లో పని చేసే సంపాదకులకు ఎలాంటి స్వేచ్ఛ లేకుండా పోతోంది. సంపాదన, అధికారం ధ్యేయం లైన మీడియా నిర్వాహకుల వార్తలను అమ్మ కోవటానికి ఏమాత్రం వెనకా డటం లేదు. ఈ కారణంగానే గతంలో, ప్రస్తుతం ఎవరు అధికారంలో వున్నా మీడియాను పూర్తిగా తమ చెప్పుచేతల్లోకి తీసుకొనేందుకు ప్రయత్నించడం కొనసా గుతున్నది. లొంగని వాటి ఆర్థిక మూలాలను దెబ్బ తీసేందుకు, తరహా వాటిపై దాడులకు ప్రయత్నాలు జరుగడం నిత్య కృత్యమే. మీడియా స్వేచ్ఛకు కలుగుతు న్న హాని గురించి ఒక్క మాట కూడా రాయలేని నిస్సహాయ సంపాదకులను నేడు మనం చూస్తున్నాం. ఫోర్త్ ఎస్టేట్‌గా మన్ననలను పొందిన మీడియా రియల్‌ఎస్టేట్‌గా మారిపోయిందనే ఆరోప ణలు నిత్యం వినాల్సి వస్తోంది. మీడియా యజమానులు, రాజకీయ నేతలకు మధ్య వున్న గీత దాదాపుగా చెరిగి పోయింది. ఒకరి ప్రయోజనాలను ఇంకొకరు కాపాడు కుంటున్నారు. కొందరు రాజకీయ నేతలు స్వయంగా మీడియా సంస్థలను ఏర్పాటు చేసుకు న్నారు. అధికారంలో వున్నపుడు దానిని అడ్డు పెట్టుకొని లాభాలు సంపాదించ డం, ప్రతిపక్షంలో వున్నపుడు వాటినే పెట్టుబడిగా పెట్టి నిలుపుకోవటం గతం లో జరుగుతున్నది. ఇప్పుడు రాజకీయ నేతలు, వారి కనుసన్నలలో మెలిగే మీడి యా సంస్థలు ఎక్కడ అధికార పంచన ఆశ్రయం పొందుతున్నాయి. దేశంలోని గుత్త పెట్టుబడిదారీ సంస్థలు మీడియా రంగంలో ప్రవేశించటంతో పత్రికా స్వేచ్ఛ హరించుకు పోతున్నది. పాలక పక్షాల కనుసన్నల్లో పరిమార్గంగా వ్యవహరిస్తున్నాయి. గతంలో కాంగ్రెస్ అత్యవసర పరిస్థితిని ప్రకటించి మీడియా వార్తలపై ప్రత్యక్ష సెన్సార్‌షిప్ విధించింది. ఇప్పుడు అదే కాంగ్రెస్ లేదా బీజేపీ వాటితో జట్టుకట్టే ప్రాంతీయ పార్టీలు మీడియా మీద పరోక్ష సెన్సార్‌షిప్ అమలు జరుపు తున్నాయి. వారికి ఇష్టం లేని వార్త అం టూ రాక పోవటం లేదా కనిపించకుండా చేయడం ఒక మూలన పడవేయటమో జరుగుతోంది. తమ విధానాలను ప్రశ్నిం చిన మీడియా సంస్థలకు ప్రకటనలు నిలిపి వేయటం, టీవీ ఛానళ్ళ ప్రసారాలను కేబుల్ నిర్వాహకులను బెదిరించి ఛానళ్ల ప్రసారాలను అడ్డు కోవటాన్ని చూస్తు న్నాం. మన దేశంలో గత కొన్నేళ్లుగా కుహనా వార్తలు సామాజిక మాధ్యమాన్ని ముంచెత్తు తున్నాయి. నిజం మూడు అడుగులు వేసే లోగా అబద్దం ముప్పై అడుగుల ముందు వుంటోంది. అవన్నీ ఒక పద్ధతి ప్రకారమే వెలువడు తున్నా యి. ఏది నిజమో ఏది కాదో తెలుసు కోలేని గందరగోళంలో జనాన్ని పడ వేసేందుకు, నిజాన్ని కూడా ఒక పట్టాన నమ్మకుండా చేసేందుకు దీనిలో వుంది. రెండవ ప్రపంచ యుద్ధంలో హిట్లర్ ప్రభుత్వంలో మంత్రిగా వున్న గోబెల్స్ ఒక అబద్దాన్ని వందసార్లు చెబితే నిజమై కూర్చుంటుందని అన్న సూత్రంతో పని చేశాడు. ఇప్పుడు మనిషి మనిషికి ఇంటర్నెట్ అందుబాటు లోకి రావటంతో గోబెల్స్ వికటాట్టహాసం చేస్తున్నారు. వెనుకా ముందూ చూడకుండా వాట్సాప్, ఫేస్‌బుక్ వంటి సామాజిక మాధ్యమాల్లో వచ్చిన సమాచారాన్ని ప్రతి ఒక్కరూ ఇత రుల మీద ప్రతిపోస్తున్నారు. అవాస్తవా లు, వక్రీకరణలు ప్రచారం చేస్తూ. నకిలీలను నివారించవచ్చు కానీ ప్రధాన స్రవంతి మీడియా సంస్థలు కూడా ఇం దుకు తమవంతు తోడ్పడుతూ ఉండడం విషాదం. అందుకనే నేటి వార్తలు, నిజమైన పత్రికా, మీడియా స్వేచ్ఛ అంటే జనం కూడా గందరగోళ గురి అవుతున్నారు. మన దేశంలో 1956లో ఏర్పాటు చేసిన తొలి ప్రెస్ కమిషన్ సిఫార్సుల మేరకు 1966 నవంబరు 16న ప్రెస్ కౌన్సిల్ ఏర్పడింది. ఆ రోజును జాతీయ పత్రికా దినంగా పాటి స్తూ 1997 నుంచి ప్రెస్ కౌన్సిల్ ప్రతి ఏటా కార్యక్రమాలు నిర్వహిస్తున్నది. స్వేచ్ఛాయుత పత్రికా వ్యవస్థ ఉండాలన్నదే దాని లక్ష్యం. లక్ష్య సాధనకు ప్రె స్ కౌన్సిల్‌పూర్తిగా అంకితం కావాలని ఆశిద్దాం. **-రామ కిష్టయ్య సంగన భట్ల 9440595494**

## ఫరీదాబాద్‌లో అర్ధరాత్రి పేలుడు

**శ్రీనగర్, నవంబర్ 15(నినాదం):** జమ్మూకశ్మీర్ ఫరీదాబాద్‌లో శుక్రవారం అర్ధరాత్రి భారీ పేలుడు సంభవించింది. ఈ ఘటనలో మొత్తం తొమ్మండుగురు మృతి చెందగా 27 మందికి తీవ్రగాయాలయ్యాయి. పేలుడు దాటికి పోలీస్ స్టేషన్‌లో పలు వాహనాలు ధ్వంసమయ్యాయి. పోలీసులు సంఘటన స్థలాన్ని పరిశీలించి, క్షతగాత్రులను చికిత్స నిమిత్తం ఆస్పత్రికి తరలించారు. ఫరీదాబాద్‌లో ఇటీవల స్వాధీనం చేసుకున్న అమ్మోనియం నైట్రేట్ నిల్వల శాంపిల్స్‌ను పరిశీలిస్తుండగా పేలుడు జరిగినట్లు తెలుస్తోంది. ఢిల్లీ ఉగ్రదాడిపై దేశవ్యాప్తంగా జరుగుతున్న దర్యాప్తులో నౌగామ్ పోలీసులు అనుమానిత ప్రాంతాల్లో సోదాలు నిర్వహించారు. ఈ క్రమంలో ఫరీదాబాద్‌లోని ఓ ఇంట్లో ఇటీవల సోదాలు నిర్వహించిన పోలీసులు.. 360 కిలోల పేలుడు పదార్థాలను గుర్తించారు. అలాగే పలు ఆయుధాలు కూడా బయటపడడంతో అన్నింటినీ స్వాధీనం చేసుకుని, నౌగామ్ పోలీస్ స్టేషన్‌కు తరలించారు. అయితే శుక్రవారం అర్ధరాత్రి పేలుడు పదార్థాల నుంచి నమూనాలను సేకరిస్తుండగా.. ప్రమాదవశాత్తు పేలుడు సంభవించింది. పేలుడు దాటికి మృతదేహాల విడిభాగాలు. సుమారు 300 మీటర్ల దూరం వరకూ ఎగిరి పడ్డాయి. చనిపోయిన వారి వివరాలు తెలియాల్సి ఉందని పోలీసులు చెబుతున్నారు. ఈ ఘటనలో మొత్తం 24 మంది పోలీసులు, ముగ్గురు స్థానికులు గాయపడినట్లు తెలిపారు. వారంతా ప్రస్తుతం ఆస్పత్రిలో చికిత్స పొందుతున్నారు. ఈ ఘటనపై సమగ్ర దర్యాప్తు చేస్తున్నట్లు ఉన్నతాధికారులు చెబుతున్నారు.

## నౌగాం పేలుడు దురదృష్టకరం



**శ్రీనగర్,నవంబర్15(నినాదం):** జమ్ము కాశ్మీర్ ఫరీదాబాద్ లో శుక్రవారం అర్ధ రాత్రి భారీ పేలుడు సంభవించింది. ఈ ఘటనలో మొత్తం 9 మంది దుర్మరణం చెందగా.. 27 మందికి తీవ్రగాయాలయ్యా యి. నౌగామ్ పోలీస్ స్టేషన్ సమీపంలో ఈ పేలుడు సంభవించింది. ఫరీదాబా ద్‌లో ఇటీవల స్వాధీనం చేసుకున్న అమ్మో నియం నైట్రేట్ నిల్వల శాంపిల్స్‌ను పరిశీలిస్తుండగా పేలుడు జరిగింది. ఈ ఘటనపై జమ్ము కాశ్మీర్ డీజీపీ నలిన్ ప్రభాత్ స్పందించారు. ప్రమాదానికి సంబంధించి పలు విషయాలను వెల్లడిం చారు. జమ్ము కాశ్మీర్ డీజీపీ నలిన్ ప్రభాత్ మీడియాతో మాట్లాడుతూ... 'నౌగాం పోలీస్ స్టేషన్‌లో పేలుడు సంభవించింది. ఇదొక దురదృష్ట ఘటన. దీనిపై ఎలాంటి ఊహగానాలు చేయవద్దు. నౌగాం పోలీస్ స్టేషన్ ఓపెన్ ఏరియాలో పేలుడు పదార్థాలు ఉంచాము. ప్రొసీజర్ ప్రకారం ఫోరెన్సిక్ నిపుణులకు అప్పగించాము. గత రెండు రోజుల నుంచి స్వాధీనం చేసుకున్న పేలుడు పదార్థాల ప్రొసీజర్ కొనసాగు తోంది. మా పోలీస్ సిబ్బంది శాంపిల్ ప్రా సెసింగ్ చాలా జాగ్రత్తగా నిర్వహించారు. అయినప్పటికీ దురదృష్టవశాత్తు శుక్రవారం రాత్రి 11. 20 గంటలకు యాక్సి డెంట్ జరిగింది. ఈ ఘటనపై ఎలాంటి ఊహగణాలు వద్దు. ఇది ఒక దురదృష్టకర సంఘటన మాత్రమే. ఈ ప్రమాదంలో 9 మంది మరణించారు. మృతుల్లో ముగ్గురు ఎఫ్‌ఎస్‌ఎల్ నిపుణులు కూడా ఉన్నారు. 27 మంది పోలీసులు గాయపడ్డారు. ప్ర స్తుతం వారికి ఆస్పత్రిలో చికిత్స అందిస్తు న్నాము. ఈ ఘటనకు సంబంధించి పూర్తి స్థాయిలో దర్యాప్తు చేస్తున్నాము' అని డీజీపీ నలిన్ ప్రభాత్ వెల్లడించారు.

## సాంస్కృతిక పునరుజ్జీవానికి అంకితమైన ఆదిరాజు

**నవంబర్ 16..ఆదిరాజు వీరభద్రరావు జయంతి**

**తెలంగాణలో విద్యావైజ్ఞానిక రంగాల అభి వృద్ధికీ, సాంస్కృ తిక పునరుజ్జీవనానికి నిరంతరం కృషి చేసిన వైతాళి కుడు, ప్రసిద్ధ రచయిత, చరిత్రకారుడు ఆదిరాజు వీరభద్రరావు. తెలంగాణ ప్రాంతపు చరిత్ర, సంస్కృతిపై విశేష పరిశోధన చేసిన గొప్ప బాషా శాస్త్రవేత్త. ఆయన సంగ్రహాంధ్ర విజ్ఞానకోశ నిర్మాతగా, శాసన పరిశీల కునిగా, బాలవాఙ్మయ కర్తగా, ఉత్తమ అధ్యాపకునిగా, తెలంగాణ సాంస్కృతిక వికాస చరిత్రలో సుస్థిర స్థానం సంపాదించు కున్నారు. శ్రీ కృష్ణ దేవరాయాంధ్ర భాషా నిలయంలో గ్రంధాలయ అధికారిగా, కార్యదర్శిగా, అధ్యక్షులుగా పనిచేశారు.**



విజ్ఞాన చంద్రిగా గ్రంథమాల కార్యాలయ ప్రముఖులుగా, ఆంధ్ర జనసంఘ కార్యవర్గ సభ్యులుగా, లక్ష్మణరాయ పరిశోధకమండలి కార్యదర్శిగా, ఆంధ్ర సారస్వతపరిషత్తు స్థాపక సభ్యులుగా, ఆంధ్ర చంద్రికా గ్రంథమాల ప్రధాన సంపాదకులుగా, విజ్ఞానవర్ధినీ పరిషత్తు సభ్యులుగా, సంగ్రహాంధ్ర విజ్ఞానకోశ ప్రధాన సంగ్రాహకులుగా, ఆంధ్రప్రదేశ్ సాహిత్య అకాడమీ విశిష్ట సభ్యులుగా. బహుముఖ సేవలను అందించారు. ఆదిరాజు వీరభద్రరావు (16.11.1892 – 28.9.1973) 1892 నవంబర్ 16న ఖమ్మం జిల్లా దెందుకూరులో వెంకమ్మ, లింగయ్య పంతులకు జన్మించారు. తల్లి దండ్రులు చిరుప్రాయం లోనే మరణించగా, శ్రీకృష్ణ దేవరాయాంధ్ర భాషా నిలయం వ్యవ స్థాపకులైన రావిచెట్టు రంగారావు ఆదిరాజును చేరదీశారు. దాంతో హైదరా బాదులోని చాదర్‌ఘాట్ హైస్కూలులో మెట్రిక్ చదివారు. 1901లో కొత్తగా స్థాపించిన శ్రీకృష్ణ దేవరాయాంధ్ర భాషానిలయం నిర్వహణలో భాగస్వామ్యం వహించే అవకాశం వీరభద్రరావు లభించింది. శ్రీ కృష్ణ దేవరాయాంధ్ర భాషా నిలయం గ్రంథాలయానికి తొలి గ్రంథపాలకులుగా ఆదిరాజు వీరభద్రరావు నియమితులైనారు. విఖ్యాత పరిశోధకులు కొమర్రాజు వెంకటలక్ష్మణ రావు హైదరా బాదులో 1905లో విజ్ఞాన చంద్రికా గ్రంథమాలను స్థాపించారు. ఆదిరాజు దానిలో సహాయకునిగా చేరారు. స్థానిక అననుకూల పరిస్థితుల వల్ల కొమర్రాజు విజ్ఞాన చంద్రికా గ్రంథమాలను 1908లో బ్రిటీషాంధ్ర రాజధాని మద్రాసు (నేటిచెన్నై)లు తరలించిన తరుణంలో, లక్ష్మణరావు విజ్ఞప్తి మేరకు వీరభద్రరావు కూడా మండలిలో పనిచేయటానికి మద్రాసు వెళ్ళారు. 1914లో విజ్ఞాన చంద్రికా గ్రంథమాల హైదరాబాదుకు మారడంతో ఆదిరాజు వారు తిరిగి హైదరాబాదుకు చేరుకున్నారు. 1914లో హైదరాబాదుకు తిరిగివచ్చి మహబూబ్ కళాశాలలో తెలుగు ఆచార్యునిగా నియమితుడయ్యారు. ఆ తరువాత ఛాదర్‌ఘాట్ ఉన్నత పాఠశాలలోనూ, నారాయణ గూడలోని బాలికోన్నత పాఠశాలలోనూ తెలుగు పండితులుగా పనిచేశారు. మర్రి చెన్నారెడ్డి ఇతని శిష్యులలో ప్రముఖుడు. 1914 నుండి 1921 దాకా చాదర్‌ఘాట్ హైస్కూలులో ఆతర్వాత 1949 నుండి 1953 దాక నారాయణ గూడా బాలికోన్నత పాఠశాలలో పనిచేశారు. ఆ తర్వాత సంగ్రహాంధ్ర విజ్ఞాన కోశానికి ప్రధాన సంగ్రాహకులుగా వ్యవహరించారు. 1921లో తెలంగాణ సాహితీ సాంస్కృతిక వికాసానికై ఆంధ్ర పరిశోధక మండలి స్థాపించి నప్పుడు దానికి కార్యదర్శిగా ఆదిరాజు పనిచేశారు. ఆ సంస్థ తెలంగాణ లోని పలు చారిత్రక ప్రదేశాలు, శిలా శాసనాలు, తాళ పత్ర గ్రంథాలు సేకరించి "తెలంగాణ శాసనాలు" పేరిట పెద్ద గ్రంథాన్ని ప్రచురించుటలో ఆదిరాజు కృషి అసమానమైనది. ఆదిరాజుకు బాగా పేరు తెచ్చిన గ్రంథాల్లో ప్రాచీనాంధ్ర నగరములు , మన తెలంగాణా అనేవి ప్రధానమైనవి. అలంపురం, ఆనెగొంది, కళ్యాణి, కొండాపురం, కొలనుపాక, గోలకొండ,పానుగల్లు, ప్రతిష్ఠానం, బోనగిరి, రాచకొండ, వరంగల్లు, వేల్పుగొండ అనే ప్రసిద్ధ నగరాలకు సంబంధించిన పూర్వరాజుల, రాణుల, మంత్రుల, శిల్పుల, గాయకుల, కవుల జీవిత చారిత్రక విశేషాలతో పాటు భౌగోళిక, సాంఘిక ఆర్థిక మత విషయాలను, ఆ పట్టణాల పతన హేతువులను నిష్పక్షపాతంగా వివేచించి ఎన్నో అపూర్వ విషయాలను వెలుగులోనికి తెచ్చారు. నాణెములను గురించి, చరిత్ర పునర్నిర్మాణంలో వాటి పాత్ర గురించి వివరిస్తూ భారతదేశంలో అతి ప్రాచీన నాణేలు తొలిసారిగా తెలంగాణ ప్రాంతమైన కరీంనగర్ లో దొరికాయని, నాణేలు ముద్రించే టంకసాలలు సైతం తెలంగాణలో ఉండేవని ఒకటి కొండాపూర్‌లో, రెండవది కోయిలకొండలో ఉండేదని చారిత్రకాధారాలతో నిరూపించారు. ఆదిరాజు ఆనాడు పేర్కొన్న కొన్ని తాళపత్రగ్రంథాలు – శ్రీకృష్ణ శతానందీయం, తాలాంక నందినీ పరిణయం, దశరథరాజ నందినీ పరిణయం లాంటి కావ్యాలు పండిత పరిష్కృతాలయి వెలుగులోకి వచ్చాయి. తెలంగాణకు సంబంధించిన విభిన్న అంశాలను సత్య దృష్టితో పరిశీలిస్తూ వెలువరించిన గ్రంథం "మన తెలంగాణం". ఆదిరాజు వారికి బాగా పేరు తెచ్చిన మరో గ్రంథం "షితాబుఖాన్ లేక సీతాపతి రాజు" చరిత్ర. 68 గ్రీకు పురాణ దేవతలకు సంబంధించిన కథలను, హిందూ దేవతలతో పోల్చి బాలురకీ అర్థమయ్యే రీతిలో సులభ వ్యావహారిక శైలిలో "గ్రీకు పురాణ కథలు" పేరుతో ప్రచురించారు. విద్యార్థుల కోసం రఘునాథ నాయకుడు, మార్కోపోలో, మీరాబాయి, శ్రీహర్షుల సంక్షిప్త జీవిత చరిత్రలు ప్రచురించారు. జానపద సాహిత్యం, గ్రామనామాలు, వ్యక్తి చరిత్రలు, శాసనాలు, చరిత్రలు, దర్శనీయ స్థలాలు, సంస్కృతి సంబంధాలు, ఆచార వ్యవహారాలు, సామెతల జాతీయాల వివరణ, మహబూబనగర్, మెదక్, నల్లగొండ లాంటి వివిధ జిల్లాల స్వరూప స్వభావాల గురించిన వ్యాసాలు, వంటి ఎన్నో పరిశోధనాత్మక విశ్లేషణలు చేసారు. దక్కన్ రేడియోలో మొదటి సారి తెలుగులో ప్రసంగించిన వ్యక్తి ఆదిరాజు కావడం విశేషం. దాదాపు నూట యాభై రేడియో ప్రసంగాలు చేశారు. హైదరాబాదులో ఆ కాలంలో వెలసిన ప్రతీ సాహిత్య సాంస్కృతిక సంస్థకు వెన్నుదన్నుగా నిలిచిన ఆదిరాజు 1973 సెప్టెంబర్ 28న ఈ లోకాన్ని వదిలి వెళ్లారు.

**-రామ కిష్టయ్య సంగన భట్ల,**
**సీనియర్ ఇండిపెండెంట్ జర్నలిస్ట్ కాలమిస్ట్**
**9440595494**

## జానపద సినీ కథా నాయకుడు కాంతారావు



తెలుగు సినీరంగంలో నందమూరి, అక్కినేనిల హవా నడుస్తున్న రోజుల్లో, సినిమాలు పరిమితంగా నిర్మిస్తున్న కాలంలో మరో హీరోకి అవసరం ఉందన్న ఆలోచన సినీ పరిశ్రమ చెయ్యని వేళ ఆ టాప్ హీరోల తర్వాత హీరోగా గుర్తింపు పొందిన అందాల నటుడు, జానపద హీరో, నాటి యువతుల కలల రాకుమారుడు కాంతారావు. తాడేపల్లి లక్ష్మీ కాంతారావు అంటే వెంటనే స్ఫురణకు రాక పోవచ్చు. కానీ కత్తి కాంతారావంటే తెలుగు నాట తెలియని వారుండరు. వెండి తెరపై జానపద కథా నాయకుడిగా టి.ఎల్.కాంతారావు వేసిన ముద్ర అలాంటిది. కత్తి పట్టిన జానపద వీరుడు అంటే ఇప్పటికీ కూడా మొదటగా గుర్తుకు వచ్చేది కాంతారావే. విఠలాచార్య, కాంతా రావుల కలయిక అపూర్వం. ప్రేక్షకులకు గుర్తుండి పోయినప్పటికీ ఆయన పౌరాణిక, సాంఘిక చిత్రాల్లో సైతం మంచి పాత్రల ద్వారా అరుదైన అభినయాన్ని చూపించారు. నారదుడిగా, కృష్ణుడిగా, అర్జునుడిగా కూడా నటించారు. ఎన్టీఆర్ రాముడిగా నటించిన 'లవకుశ' సినిమాలో లక్ష్మణుడిగా నటించిన కాంతా రావు, రాష్ట్రపతి అవార్డును కూడా అందుకున్నారు. ఆయన సినిమా రంగానికి చేసిన సేవలకు గాను ఆంధ్ర ప్రదేశ్ ప్రభుత్వము 2000లో రఘుపతి వెంకయ్య అవార్డు ప్రదానం చేసి సత్కరించింది. ఆయన స్వీయ చరిత్ర "అనగనగా ఒక రాకుమారుడు". తెలంగాణలోని నల్గొండ జిల్లా కోదాడ ప్రాంతంలో గుడిబండ గ్రామములో 1923లో ఒక కరణీకపు కుటుంబంలో పుట్టి, వంశపారంపర్య పట్వారీ వృత్తిమీద కన్నా ముఖానికి రంగువేసుకుని నటించటం మీద మక్కువ పెంచు కున్నాడు కాంతారావు. ఏడాది వయసులోనే తండ్రిని కోల్పో యారు. చదువుకునే రోజుల్లోనే నాటకాల పట్ల ఆకర్షితులయ్యారు. ఆపై వెండితెరపైకి వచ్చి నటుడిగా, నిర్మాతగా కూడా మరపురాని సినిమాలను అందించారు. తెలుగు సినిమా రంగములో అనేక సాంఘిక, జానపద, పౌరాణిక పాత్రలు ధరించిన కాంతారావు నిర్దోషి చిత్రం ద్వారా సినీరంగ ప్రవేశం చేశాడు. హెచ్.ఎం. రెడ్డి తీసిన 'నిర్దోషి' (1951), 'ప్రతిజ్ఞ' (1953) మొదలుకుని 450కి పైగా సినిమాల్లో నటించారు. విఠలాచార్య దర్శకత్వంలో వచ్చిన జానపద చిత్రాల్లో కథానాయ కుడిగా ధీరోదాత్తంగా నటించి పేరు సంపాదించారు. నిర్మాతగా 'సప్త స్వరాలు', 'గండర గండడు', 'ప్రేమ జీవులు', 'గుండెలు తీసిన మొనగాడు' సినిమాలు తీశారు. రామారావు, నాగేశ్వరరావులకు సమకాలికులుగా కొన్ని సందర్భాలలో వారితో సమానమైన గుర్తింపు పొందారు. దాసరి నారాయణరావు మాటల్లో "తెలుగు చలనచిత్ర సీమకు రామారావు నాగేశ్వరరావులు రెండు కళ్ళైతే , వాటి మధ్య తిలకం వంటివారు కాంతారావు. ధరించిన కాంతారావు నిర్దోషి చిత్రం ద్వారా సినీరంగ ప్రవేశం చేశారు. ఈయన సినిమా రంగానికి చేసిన సేవలకు గాను ఆంధ్రప్రదేశ్ ప్రభుత్వము 2000 లో రఘుపతి వెంకయ్య పురస్కారంతో సత్కరించింది. ఆయన మొత్తం 400 పైగా చిత్రాలలో నటించాడు. ఒక దశాబ్దంపాటు హీరోగా రెండవ హీరోగా ఎన్నెన్నో పాత్రలు పోషించారు. 'నారదుడి' పాత్రకు కాంతారావును తప్పించి మరెవరినీ ఊహించుకోలేనంతగా మెప్పించాడు. పౌరాణిక పాత్రలైన రాముడు, కృష్ణుడు పాత్ర ల్లోనూ ఎన్టీఆర్ తరువాత కాంతారావుగా గుర్తింపు జానపద హీరోగా కాంతారావుకు తిరుగులేదు. కాంతారావు కుమారుడు రాజా, సుడిగుండాలు సినిమాలో నటించాడు. ఆ చిత్రానికి ఉత్తమ బాల నటుడిగా నంది అవార్డు అందుకున్నాడు. యువ నటులు రావడం, జానపద చిత్రాలు తగ్గిన క్రమంలో, స్వయంగా సప్త స్వరాలు (1969)బీ గండర గండడు (1969)బీ ప్రేమ జీవులు (1971)బీ గుండెలు తీసిన మొనగాడు (1974)బీ స్వాతి చినుకులు (1989) తదితర చిత్రాలకు నిర్మాతగా వ్యవహ రించారు. సినీ ప్రొడక్షన్ లో ఏ మాత్రం అనుభవం లేని కాంతా రావు స్వయంగా సినిమాలు తీసిన సమయాన 1969 నాటికి తెలంగాణ రాష్ట్ర సాధన తొలిదశ ఉద్యమం సాగుతోంది. సినిమాలు ఆడే పరిస్థితి లేదు. 'సప్త స్వరాలు' 'గండర గండడు' వంటి సినిమాలు బాగున్నా ఆయన్ని ఆర్థికంగా ఆదుకోలేక పోయాయి. 'ప్రేమ జీవులు' సినిమా ఫ్లాప్. భారీ నష్టం. అయినా సినీ రంగంలోనే వెతుక్కోవాలని ఆ తర్వాత తీసిన మరో రెండు సినిమాలు కూడా లాభాలను చేతికి అందివ్వలేదు. ఫైనాన్షియర్లకు వడ్డీలు కట్టటంతో సరిపోయింది. క్యారక్టర్ ఆర్టిస్ట్ గా కొత్త అవతారం ఎత్తాల్సి వచ్చింది. ఈ లోగా తెలుగు సినీ పరిశ్రమ హైదరాబాద్ కు తరలింది. పెరిగిన అప్పుల వల్ల చివరికి కట్టు కున్న ఇల్లును అమ్ముకుని, అప్పులు తీర్చి, ఒక చిన్న పెట్టెతో హైదరాబాద్ చేరారు. చిరుపాత్రలు, టి.వి. సీరియళ్ళు చేశారు. నటుడిగా కాక, వ్యక్తిగతంగా చాలా ఇబ్బందులు పడ్డారు. ఏవయినా సభలకు పిలిస్తే ఇచ్చే డబ్బులు, సన్మానాలు చేసి ఇచ్చే డబ్బుల కోసం ఆశగా ఎదురుచూసే పరిస్థితి. ప్రభుత్వ పరంగా గుర్తింపు లేదు. అతికష్టం మీద ఇచ్చిన రఘుపతి వెంకయ్య అవార్డు తప్పించి మరేమీ లేదు. అన్నీ నిరాశలే. చిట్టచివరి వరకు సొంత ఇంటికల కంటూనేవున్నారు. అడపాదడపా సినీ పెద్దలు ఎవరయినా సహాయం అందించినా అది ఇంటికి సరిపోయేంత కాదు. ఇల్లు గడవటానికి సరిపోయేంత మాత్రమే. చివరికి క్యాన్సర్ బారిన పడ్డారు. అదీ ఆలస్యంగా గుర్తింపు. ఏ దురలవాట్లూ లేక, ఎవరికీ హాని చేయని మనిషి ఒక్క సంవత్సరంలో శరీరాన్ని తినేసిన క్యాన్సర్ దెబ్బకు మరణించారు. సినీరంగానికి వెలుపల స్నేహితులు ఉన్న వాడు కాదు కాంతారావు. తాను పుట్టి పెరిగిన సముద్రమే చేపను ఎత్తి అవతల వేస్తే అది ఎలా విలవిలా కొట్టుకుంటుందో, అలా సినీరంగమనే సముద్రపు ఆటు పోట్లకు బలైన రాకుమారుడు కాంతారావు. ప్రేక్షకుల మనసులో చెరగిపోని ముద్ర వేసిన కాంతారావు, తన 85వ ఏట, 2009 మార్చి 22నక్యాన్సర్ వ్యాధి మూలంగా హైదరాబాద్‌లో మరణించారు.

**-రామ కిష్టయ్య సంగన భట్ల**
**9440595494**

## వేగం కన్న ప్రాణం మిన్న!



**16 నవంబర్ "ప్రపంచ రోడ్డు ప్రమాద బాధితుల జ్ఞాపకార్థ దినం" సందర్భంగా)**

రోడ్డు ప్రయాణాలు ప్రమాదకరంగా, ప్రాణాంతకంగా మారుతూ మృత్యు ఘంటికలు మోగిస్తున్నాయి. బయటకు వెళితే ఇంటికి సురక్షితంగా చేరతామనే గ్యారంటీ ఉండడం లేదు. మనం ఏ తప్పు చేయకపోయినా ఎదుటి వారి నిర్లక్ష్యం మన ప్రాణాలను హరిస్తున్నది. రోడ్డు ప్రమాదాల గూర్చి వార్తల్లో వినని లేదా పత్రికల్లో చదవని రోజు లేదంటే అతిశయోక్తి లేదు. రోడ్డు ప్రయాణాలు నరకానికి నకళ్లుగా మారుతున్నాయి. వాహన/రోడ్డు యూజర్స్ రద్దీ, ట్రాఫిక్ నిబంధనలను తుంగలో తొక్కడం, అతి వేగంగా నడపడం, రోడ్లపై సైన్ బోర్డులు/స్పీడ్ బ్రేకర్స్ లేకపోవడం, ట్రాఫిక్ పోలీసుల కొరత, గుంతలతో కూడిన వంకరటింకర రోడ్లు, వాహన చోదకుల నిర్లక్ష్యపు పోకడలు, వాహనాల అధ్వాన్న దుస్థితులు రోడ్డు ప్రమాదాలకు ప్రధాన కారణాలుగా నిలుస్తున్నాయి. రోడ్డు ప్రమాదాల్లో ప్రాణాలు కోల్పోవడం, తీవ్రంగా గాయపడడం, శాశ్వతంగా అంగవైకల్యం రావడం అత్యంత బాధాకరం, ఆక్షేపణీయం.

**రోడ్డు ప్రమాదాల పట్ల అవగాహన :**
రోడ్డు ప్రమాద బాధితుల జ్ఞాపకార్థం "రోడ్‌పీస్" అనే స్వచ్ఛంద సంస్థ 1993లో ప్రారంభించిన "ప్రపంచ రోడ్డు ప్రమాద బాధితుల జ్ఞాపకార్థ దినం" లేదా "వరల్డ్ రోడ్ ట్రాఫిక్ విక్టిమ్స్ రిమెంబరెన్స్ డే" వేదికను 2005లో ఐరాస కూడా తీర్మానించడంతో ప్రతి ఏట నవంబర్ మాసం మూడవ ఆదివారం రోజు, అనగా 16 నవంబర్ 2025న నిర్వహించబడుతుంది. ఈ వేదిక గుండా రోడ్డు ప్రమాదాల నివారణ చర్యలు చర్చించడం, బాధితులు వారి కుటుంబాలకు సానుభూతి తెలియజేయడం, ప్రాణాలు కోల్పోయిన అభాగ్యులకు నివాళులు అర్పించడం, ప్రభుత్వాలు/స్వచ్ఛంద సంస్థలకు చేయూత/ సూచనలు ఇవ్వడం లాంటి కారణాలను చర్చించడానికి, అవగాహన కల్పించడానికి ఉద్దేశించబడింది. ఐరాస అంచనాల ప్రకారం 2018లో ప్రపంచవ్యాప్తంగా 1.35 మిలియన్ల ప్రజలు రోడ్డు ప్రమాదాల్లో ప్రాణాలు కోల్పోయారని, వీరిలో 5 – 29 ఏండ్ల పిల్లలు/యువత అధికంగా ఉన్నారని తేలింది. పాదచారులు, సైకిల్/ బైక్/ఆటోల్లో ప్రయాణించే వారు అధిక శాతం రోడ్డు ప్రమాదాల బారిన పడుతున్నారు. ఐరాస సుస్థిరాభివృద్ధి లక్ష్యాల్లో భాగంగా 2020 వరకు రోడ్డు ప్రమాదాలను 50 శాతం వరకు తగ్గించాలని నిర్ణయం తీసుకున్నప్పటికీ ఆ లక్ష్యాలను నాటికి చేరడంలో విఫలం కావడం శోచనీయం. 2021–30 దశాబ్దాన్ని "గ్లోబల్ ప్లాన్ ఫర్ ది డికేడ్ ఆఫ్ ఆక్షన్ ఫర్ రోడ్ యూజర్స్"గా కూడా ప్రకటించడం గమనార్హం.

**భారత్‌లో రోడ్డు ప్రమాదాల దుస్థితి:**
రోడ్డు ప్రమాదాలు అభివృద్ధి చెందుతున్న భారత్ లాంటి దేశాల్లో అధికంగా నమోదు అవుతున్నాయి. దేశవ్యాప్తంగా 2022లో రోడ్డు ప్రమాదాల్లో 74 వేల మంది స్త్రీలు, 355 వేల మంది పురుషులు ప్రాణాలు కోల్పోవడం జరిగింది. మన దేశంలో సగటున రోజుకు 1,264 రోడ్డు ప్రమాదాలు జరుగుతున్నాయని, అందులో 462 మంది ప్రాణాలు కోల్పోతున్నారని తెలుస్తున్నది. ప్రతి గంటకు 53 ప్రమాదాలు, 19 మరణాలు నమోదు అవుతున్నాయి. ప్రపంచ వాహనాల్లో ఒక శాతం వాహనాలను వినియోగిస్తున్న భారతంలో రోడ్డు ప్రమాదాల్లో మాత్రం 6 శాతం నమోదు అవుతున్నాయి. దాదాపు 70 శాతం రోడ్డు ప్రమాద బాధితులు యువకులే కావడం బాధాకరం. గత దశాబ్దంలో 15.3 లక్షల మంది రోడ్డు ప్రమాదాల్లో ప్రాణాలు విడిచారు. 2023లో 1.7 లక్షల మంది చనిపోగా, 4.63 లక్షలు గాయపడ్డారు. ఒక్క ఏపీలోని సగటున నెలకు 1,600 ప్రమాదాలు నమోదు కాగా 680 మంది ప్రాణాలు కోల్పోతున్నారని అధికారిక గణాంకాలు తెలుపుతున్నాయి.

**రోడ్డు ప్రమాదాలను తగ్గించే మార్గాలు:**
ట్రాఫిక్ నిబంధనలు పాటించడం, సురక్షితంగా డ్రైవింగ్ చేయడం, డ్రైవర్లు మద్యానికి/డ్రగ్స్‌కు దూరంగా ఉండడం, వేగాన్ని అందులో ఉంచడం, ప్రమాదకర మలుపుల వద్ద జాగ్రత్తగా ప్రవర్తించడం, ప్రతికూల వాతావరణంలో నెమ్మదిగా నడపడం, వాహనాలను కండీషన్లో ఉంచడం, మౌళిక వసతులను కల్పించడం, ఆధునిక టెక్నాలజీని వినియోగించడం, రోడ్డు సెఫ్టీని ప్రచారం చేయడం, నిబంధనలు ఉల్లంఘించిన వారితో కఠినంగా వ్యవహరించడం, రోడ్డు నిబంధనలను తెలుసు కోవడం, ప్రజారవాణాలను బలోపేతం చేయడం, అవసరమైన చోట సైన్ బోర్డులు ఏర్పాటు చేయడం, నిరంతర నిఘా ఏర్పాటు చేయడం, సీటు బెల్టులు/హెల్మెట్లు విధిగా వాడడం, రాత్రి డ్రైవింగ్‌ను తగ్గించడం, ప్యాసెంజర్లను పరిమితులకు లోబడి తీసుకోవడం, డ్రైవింగ్ లైసెన్స్ తీసుకోవడం లాంటి చర్యలు రోడ్డు ప్రమాదాలను తగ్గిస్తాయి. వేగం కన్న ప్రాణం మిన్న, స్పీడ్ థ్రిల్స్ బట్ కిల్స్ అనే నినాదాలకు కట్టుబడి సురక్షిత ప్రయాణంతో విలువైన ప్రాణాలను కాపాడుకుందాం. ప్రయాణం ప్రమోదదాయకం కావాలే కాని ప్రాణాంతకం కారాదు. ప్రయాణం గంటలు, నిమిషాలే, కాని జీవితం నిండు నూరేళ్లు. క్షణ కాలపు మన నిర్లక్ష్యం నూరేళ్ల జీవితాన్ని బుగ్గిపాలు చేస్తుంది. రోడ్డుపై నడిచినా, వాహనం నడిపినా మన జాగ్రత్తల్లో మనం ఉంటూ అందరం సురక్షితంగా ఇంటికి చేరుదాం, విలువైన జీవితాలను సుసంపన్నం చేసుకుందాం.

**-ఆచార్య బుర్ర మధుసూదన్ రెడ్డి**
**9949700037**

అబ్బా అప్పుడే ఎండలు ముదిరినయి. మొన్ననే హోళీ పొంగ అడితిమి అని అన్నడు బాలోజీ. గింతల్నే ఎండల్ ముదిరినయి. జీతగాన్లకు పని చేస్నోకుండా పొద్దుగాల్నే అందరికీ బంగారం పంచుత అనే యిదంగా బయిలుదేరినట్టుంది సూరీడు. పొద్దుగాల ఏడైతే శాలు భగభగ మండుతాండు సూరీడు. నిన్న రాత్రి పొకెట్ల సార తాగిన్లు. యాడి (అమ్మ) రాత్రి జొరేన్ దళియా (పచ్చ జొన్న గటక) గాని, బాటి (రొట్టె)గాని పెట్టె. ఈ దావ్ (రోజు)ఏమో ఎర్రటి కొలిమి పట్టుకొని భూమ్మీదికి అస్తుండే అని అన్నడు బాలోజీ. ఎందుకు చూసి జీతగాళ్లందరు భయపడ్తన్లు ఎండకు కాళ్లు సుర్రు సుర్రుమని కాల్తనయని. మొన్న మంగ్లారం చిన్నక్కొండ అంగ్డి యాడి,(అమ్మ)బా (నాన్న)తో పోయి దూగ్గర్ లోకడ (అంగి గుడ్డ), ధోతి, ఖ్యాళ్(పెళ్లికొడుకు కప్పుకునే ముసుగు)తువ్వాల, కోళ్లి, (పెళ్లికొడుకు పొగాకు మోత్కాకులు పెట్టుకునే సంచి) గుడ్డ కొనుక్కొచ్చిన్లు. ఐల్నీ, ఖాల్టో లోక్ల కొనుక్కొచ్చిన్లు. అంగి మెర సినివాస్ దగ్గర కుట్టిచ్చిన్లు. అంతల్నే ఆదివారం రానే అచ్చింది. ససరో (మామ) ఫురేన్(ఇంటికి) వ్యత్తు(పెళ్లికొడుకు) వెన్ జావతో (తయారై పోవాలి). ఉగాది దగ్గరి కొత్తాంది కొత్త జీతం మాట్లాడుకున్నరు. ఆ దొర సరీగ పనికి పోకుంటే నాగాలకు పైసలు కట్ చెత్తడు ఈ వాయా(పెండ్లి)ఏమో మూడు నెల్లు సేయ్యాలె అని అంటాండు బాలోజీ.

# గ్వార్ వ్యత్తు

## లంబాడీ పెళ్లి కొడుకు



కథ

సంక్రాంతప్పుడే వచ్చే యేదుకి కొత్త జీతం మాట్లాడుకున్నరు యేదాదికి నాల్లు వేలు జీతం. బయాన రెండు వేలు తీసుకున్నరు. బయాన ఇచ్చిన పైసలు సంక్రాంత్తప్పుడే తీసుకొని చిన్నక్కొండ అంగ్డి, యాడి (అమ్మ) పోయి బలియ (చేతులకు గాజులు), వాంక్లి (కాళ్లకు తోడిగేది)ఫేటీయ (స్త్రీలు కట్టుకునే లంగా), కాంచ్లి (రైక)గుడ్డలు, టుక్రీ(ముసుగు), కాచే, (అద్దాలు) కుట్టేదాన్ని దోరా(దారం) కొన్నది. బా(నాన్న)ధోతి, అంగి గుడ్డ, తువ్వాల, ఎర్ర రుమాలు కొన్నడు. సెల్లెకు తమ్ముల్లకు కొత్త గుడ్డలు కొన్నరు. వాయా (పెళ్లి) ఖర్చులకే జీతం పైసలు అయిపోతానయి. సేతిలో పైసల్లేవు ఈ యేడు ఎట్లా గడిసేదే. పోయినేడు ఊళ్లో గత్తరొచ్చి శానామందిని సంపింది. పైసలున్నోల్లు దవాఖానాకి పోయి సుపించుకున్నరు. కొందరు బతికిన్లు అటువంటి రోగమే మల్లోత్తే ఎట్లా అని బాలోజీ ఆలోసిత్తాండు. గుడిసే వానొత్తే కురుస్తాంది. గుడిసే కప్పేదానికి గడ్డి కొనాలే పైసల్లేవు, నాయినకే కల్లు వాడిక ఇంకా మాట్లాడనే లేదు. ఇదంతా ఆలోసిత్తాండు బాలోజీ.

ఆరోజు ఆదివారం సాయంత్రం సుట్ట పోల్లందరు సోమ్లా నాయక్ ఇంటికి అచ్చిన్లు. జన్నపురం పోయి బాలోజీ నాయిన, తాత, సుట్టపోల్లు అందరు కలిసి పదిబుడ్ల కల్లు తీసుకొని తాగి ఇంటికి అచ్చిన్లు. ఇంటికాడ బాలోజీ యాడి, (అమ్మ) బాయి, (అక్క) మామీ, (మేనత్త) నాని, (అమ్మమ్మ) దాది, (నానమ్మ)అందరు కలిసి వ్యాంగణేరో లోగాళ్, (వంకాయ కూర)ధాన్, (అన్నం) ఫల్యా, (పచ్చి పులుసు) టోకానేమా (బిందెలో)అందిన్లు. ఆరోజు చాండేర్ రాత్ (పున్నమి రాత్రి) సరియ, సర్వణ్ డబడ (డప్పు)కట్టుకొని సోమ్లా నాయక్ ఇంటికి అచ్చిన్లు. డబడ ఖాటీ(డప్పు కొట్టే కర్ర పేరు) వాజతే కమజ (శబ్దం ఐనపడగానే) తండలో ఖోరీ సే అమ్మాయిలందరూ) ఘుగ్రా(గజ్జెలు) గోడేలను (మోకాలు వరకు)కట్టుకొని నాచేకే(డాన్సు) సోమ్లా నాయక్ ఇంటికి అచ్చిన్లు. సోమ్లా నాయక్ ఇంట్లో వ్యత్తును (పెళ్లి కొడుకును) తయారు చేసే కార్యక్రమం సుద్దామన్నట్లుగా ఆకాశంలో షంద్రుడు, సుక్కలు ఎదురు సూస్తున్నయి. సోమ్లా నాయక్ కేర్ ఫురేమా(ఇంటిలో) బేలో(కార్యక్రమం)కుసున్నరు. మగోళ్లకి తలా ఒక పాన్ సార పోసిన్లు, ఆడోళ్లకి తలా ఒక టోపో (కుడక) ఇచ్చిన్లు. అందర్నీ బంతిలా కుసోపెట్టి బువ్వ వడ్డిచ్చిన్లు. భోజనాలైతావుంటే కొంత మంది ఆడోల్లు సోమ్లా నాయక్ కుటుంబాన్ని, ఆల్ల (అంశ)వంశం గురించి గీద్ (పాటలు)పాడ్తాన్లు. బాలోజీని మరదలు వరసైనోళ్లు కొందరు శంగార పాటలు పాడ్తాన్లు. భోజనాలైనంక అందరూ డబడ తాళె వేస్తే ఉంటే అందరూ నాచేకే (నృత్యం చేసేకి) సురు అయ్యిన్లు. గుండ్రంగా తిరిగి దాన్సు చెత్తా ఉంటే మధ్యలో ఇద్దరు సరియా, సర్వణ్లు వారితో కాళ్లలో కాళ్లు కలుపుతూ దాన్సు చెత్తా ఉంటే భూమి అదురుతున్నట్టుంది. ఆల్లు ఎన్ని రకాల దాన్సులు, ఎన్ని రకాల డబడ కొట్టవచ్చునో అన్ని యిదాల కొడుతూ దాన్సులు చెత్తు మధ్య మధ్యలో చేతుల్లో చిరుతలు అయిన్నూ ఉంటే ఆయాల ఉండే జనమంతే ఏరియా ఆగిపోయింది. డప్పు శబ్దం ఐనబడగానే తండాలోని పిల్లా, జెల్లా, పెద్దోల్లు, సిన్నోల్లు, ముసలోళ్లు అందరూ ఉర్కొచ్చిన్లు. మోగోలందరూ ఒకర్నోకరు రామ్ రామ్ (నమస్కారం) అని అనుకున్నరు. సోమ్లా నాయక్ తన పెద్ద కొడుకు బాలోజీని పెళ్లికొడుకుని సేస్తాన్లు. బాలోజీకి వరసైన ఆడోళ్లు ఆట పట్టిస్తాన్లు. బాలోజీ మరదలు బామ్మర్దులు కేసుల రంగ్(మొత్తు పు రంగు)నీళ్లు పోస్తాన్లు. బాలోజీ అందర్నీ నీల్లు పోయొద్దని బతిమల్తాండు. బాలోజీ సెల్లె పార్వతి, బాలోజీ అమ్మ లచ్మి ఇద్దరు బాలోజీ గొడెడి (మెడ) పట్టుకొని ఏడుస్తాన్లు. పార్వతికి ఏడవడం రావట్లేదు. లచ్మి అయితే కొడుకును పుట్టినప్పటి నుండి ఇప్పటిదాకా పెంచిన ఇదానం గుర్తు సెస్తుని, ఏడుపు లోని ప్రతి కదిలో(పదంలో) ఆలుపడ్డ కట్టం గుర్తు సేస్కోని ఏడుస్తావుంది. లచ్మి ఏడుస్తున్న ఇదానం అక్కడ ఇంటున్న అల్లకు, అక్కలకు, వదినలకు అందరి కల్లల్లో నీల్లోచ్చినయ్. ఈయాల నుండి నా బిడ్డకు రెండు కాళ్లకి నాలుగు కాళ్లు అస్తున్నయి. నా బిడ్డ కష్టాల పాలైతడేమో, బతుకు ఎట్లుంటదో ఏమో అని లచ్మి మళ్తాంది (ఏడుస్తుంది). తండా నాయక్ మొగుళ్ళు ఒక వైపున కూకోని ముచ్చట్లు పెడ్తాన్లు. సాకీలు(సామెతలు, కథలు, పొడుపు కథలు, జాతీయాలు) వేసుకుంటాన్లు. లంబాడీల కథలు రాంలచ్మణేర్ సాకీ, భాయి భీయార్(తమ్ముడు అన్న) సాకీ, భ్యాన్,(అక్కాచెల్లెళ్లు) భనోయిర్,(బావ) భ్యాన్ భీయార్ (అక్క, అన్నల) సాకీ(కథ) చెప్పుకుంటాన్లు. ఇంకోవైపు డప్పు వాయిస్తా ఉంటే ప్రతి దెబ్బకు ఆడోళ్ల కాళ్లకు గజ్జెలు ఘల్లు ఘల్లు శబ్దంతో పాటలు పాడుకుంటూ ఎగురుతాన్లు. తండా నాయకుడు మాట్లాడుతున్నడు. బాలోజిని యాడి, అక్క, చెల్లె, నాయిన, పెద్దమ్మ, చిన్నమ్మ, ఇతర పాలోలందరూ కౌగిలించుకుని ఏడుస్తాన్లు. అందరూ భోజనాలు సేసినంక బాలోజిని వ్యత్తు హుబ్ రకాడేర్(పెళ్లికొడుకుని నిలబెట్టడం) తయారు సేయడానికి సురుఅయ్యిన్లు. బాలోజీ తానం సేసి అచ్చిండు. బాలోజీకి ఎడమసెతికి, సూదిని దీపం మీద వేడి సేసి వదాయిర్ దాగ్(సూదితో సెతికి వాత పెట్టడం)పెట్టిన్లు. బాలోజీ కొత్తధోతి కట్టుకొని అమ్మకు, నాయినకు, తాతకు, నానమ్మకు, అమ్మమ్మకు పెద్దోళ్లకు దండం పెట్టుకున్నడు.

ఎడ్ల బండికి తుర్రాలనాడే, బండి గిర్రలకు నారబెట్టి, రంగులేసిన్లు. ఆదివారం పొద్దుగాల్నే ఎడ్లను కడిగి, ఎద్దు కొమ్ములకు రంగుపూసిన్లు. సోమ్లా నాయక్ బండిలోపలి అట్ల ఆళ్ల అన్న బందెద్దుల తయారు సేసిన్లు. కల్లు యాల్ల పుడే ఎడ్లబండి వరిగడ్డి ఎసిన్లు. గోజ్(ఎడ్లబండలో పరిచే జనపనారతో తయారుచేసిన సంచి లాంటిది) లోపల పర్చిన్రు. ఆ రోజు సాయంత్రమే మోత్కాకులు తెంపుకొచ్చినాని మొత్కుసెట్లు కాడికి పోయిండు. ఆ సెట్లు లేత ఎరుపు రంగుల పూలు పట్టుకొని నిలబడ్డట్లు కనిపించింది. దగ్గరికి పోగానే ఒక్కసారిగా కాబోయే వ్యత్తు మీద పూలు సల్లింది? ఆసెట్లు అన్నట్లు పూలు బాలోజీ మీద పడ్డయి. బాలోజీ ఆకులు తెంపుకొని ఇంటికొచ్చిండు.

వ్యతుదాని దాదా(తాత) జగ్గియ నాయక్ రతడో (ఎర్రటి )రుమాల్, ఘర్రి ధోతి (ధోతిని అందంగా కట్టుకో వడం), ఎడమ మోచేతికి ఎండికోల్ల (వెండి కడియం) పెట్టుకుంటడు. ఖాది అంగి తొడుక్కుంటడు. భుజంపైన తెల్లటి తువ్వాల ఏసుకుంటడు. బువ్వతిని అచ్చి మంచంల కూకొని చక్మక్‌తో సుట్ట ముట్టించుకున్నడు. తండా నాయకు లంద రచ్చి ఆయనతో రామ్ రామ్ సెప్పి అందరూ మంచంలో కూస్సున్నారు. బాలోజి దాది(నానమ్మ)కొమ్మి పోతేరో (మనవడు) వాయ(పెళ్లి)అయితాందనే సంబురంతో అచ్చింది. కొమ్మి కొడుకు సోమ్లా నాయక్‌ని, కోడలు లచ్మిని, బాలోజి కాందో (మెడ)పట్టుకొని ఏడుస్తున్నోళ్లందర్నీ ఓదార్చి ధైర్యం సెప్పి ఏడుపు మాన్పించింది. కొమ్మి అప్పటిదాకా ఆపుకున్న దుఃఖాన్ని ఒక్కసారిగా కట్టలు తెంచుకుని మనవణ్ణి కౌగిలించుకొని ఏడవడం సురుజేసింది. బాలోజి అవ్వ, సెల్లీ, సిన్నమ్మ, మిగతా ఆడోళ్ళం దరూకొమ్మిని ఓదార్చిన్లు. రాత్రి పొద్దు గుంకుతాంది.

రాత్రి తొమ్మిదయి తాందేమో. అప్పటికే వ్యత్తురా సాళో(బావమర్ది) తన భానోయి (బావ)ని తీసుకుపోయేకి అచ్చిండు. అందరూ అతని దగ్గర గుమ్మి గుడి మంచిషెడ్డ మాట్లాడి భోజనం పెట్టిన్లు. ఆయన బువ్వ తింటుంటే పెళ్లి కొడుకు వాళ్ళందరూ అతని మీద పాటలు పాడిన్లు. వ్యత్తుని తరగా తయర్జేసి పంపాలని, బాలోజి తాత, దాది, బా, యాడి అందరూ కలిసి పెళ్లి పిల్లగానికి తయారు సేస్తానికి సురు అయ్యిన్లు.

బాలోజికి అంగి తొడిగిన్లు, తలకి రుమాల్ సుట్టిన్లు. కాళ్లకు మదారేరో (ఎరుపు రంగు లాంటి) జాంగియా తొడిగిన్లు. పాదాలకు అడ్డంగా ఎర్ర గుడ్డతో (ఖాల్డో) పట్టి ఏసిన్లు. పైన గుడ్డకి సూది గుచ్చిన్లు. కడుపు దగ్గర ఛర్రి(కత్తి)పెట్టిన్లు. గోలాల్ రంగేర్ ఖ్యాళ్ (గులాబి రంగు ముసుగు) వ్యత్తుకి కప్పిన్లు. రాత్డో రంగేర్ (ఎరుపు రంగు) సుట్ట సేసేకి కోత్లిలో పొగాకు మోత్కాకులు పెట్టిన్లు. రాత్డో రంగేర్ బార్చి (మెడ మీద పెట్టుకునే వస్త్రం)లో కాచే, క్వాడి, సుపారి(అద్దాలు గవ్వలు, సుపారి)పెట్టి కాందే మీద పెట్టిన్లు. వ్యత్తు రెండు మీటర్ల పొడవు ముల్లుకర్ర తీసుకొని దానికి కోత్లిని సుత్లితో కట్టి భుజం మీద పెట్టిన్లు. కొత్లిని రెండు వైపులా అద్దం లాల్డితో అందంగా కుట్టిన్లు. వ్యత్తు బయల్దేరేకి షురూ ఐతాండు. రాత్రి పది అయితాందేమో గాలి దుమారం సురువైంది. ఇంట్లో ఉన్న గుడ్డి దీపం గాలి దెబ్బకు ఆరిపోయింది. ఈ తతం గమంతా సూస్తున్న షంద్రుడు గబుక్కున గప్పుడే మాయమైండు. సిమ్మ సీకటైంది. గడ్డి వామి దగ్గర సలికాలంలో మంట కాసుకొంగ మిగిలిన కొన్ని నుల్ కర్రలున్నై (నువ్వుల కర్రలు). అట్ని తండ పోరగాన్లు ఉర్కిపోయి గడ్డి వామి దగ్గర నుండి ఆట్ని ఎత్తుకొచ్చి వాటితో మంట పెట్టిన్లు. ఆ మంట గాలికి, మనిషికి అమ్మోరు పూనకం అస్తే ఊగినట్లుగా అటు ఇటు ఊగుతాంది. ఆ మంట కాడికి సరియ, సర్వణ్లు డప్పులు పట్టుకొని అచ్చిన్లు. ఆ గాలికి డప్పులు కాస్త మెత్తబడినట్లున్నయి. ఆ మంటకు డప్పులను కాపుకున్నరు. డప్పుల మీద థాళి వాయిస్తుంటే, డప్పుల మీదనే, డప్పు కొట్టెటొల సేతులు డాన్సులు సెస్తున్నట్లుగా ఉంది. వ్యత్తు వదిన మరదలు సరియా సర్వణలతో సిల్మారొ (డాన్స్ రకం పేరు)డబడా కొట్టండని అడిగిన్లు. అందరూ డాన్సులు సేయడం సురు సెసిన్లు.

వ్యత్తు ఇంట్లో ఉన్న భవాని మాత సంచిలో రెండు రూపాయలు వేసి దండం పెట్టుకున్నడు. అట్లనే తమ కుల దేవుల్లందరిని దండం పెట్టుకున్నడు. వ్యత్తు నాయిన, తాత, అమ్మ, దాది, అందరూ ఇంట్లో వ్యత్తు దగ్గర నిల్చోనున్నరు. బైట అందరూ పాటలు పాడుతాన్లు. వ్యత్తు సెల్లి దీపం పట్టుకొని, ఇంట్లోకి వ్యత్తు ముందుకొచ్చింది. తండా నాయకుడు పెళ్ళికొడుకుని ఇంట్లో నుండి బయటకి తీసేకి పితళేర్ థాళి(ఇత్తడి పళ్లెం) పట్టుకొని సేతి వేలికి ఛల్లా(బలమైన ఉంగరం) పెట్టుకొని వీళ్ళ ముందుకొచ్చిండు. పితలేరు తాళి వాయించుకుంటూ దేవుని పాటలు పాడుకుంటూ వ్యత్తుని ఇంట్లో నుండి మెల్లగా గడప దాటిచ్చిన్లు. వ్యత్తు సిన్నాయిన, వ్యత్తు తమ్ముడు సెరోక బండిని కట్టి నిలబెట్టిన్లు. డబ్బు సప్పులతో వ్యత్తుని బండి ఎక్కిచ్చిన్లు. బండ్లోకి కొత్త సాద్రి(చాప)పెట్టిన్లు. తండా ఆడోళ్ళందరూ బండి ముందట డాన్సు సేసిన్లు. డప్పు సప్పుళ్ళతోటి, డాన్సులతోటి బండ్లు బండ్లబాట పట్టినయి. బండ్లు కొంత దూరం పోయే వరకు తండా వాళ్ళు సాగనమ్పిన్లు. ఎడ్లబండ్లు వేగం పుంజుకున్నై. రెడ్లవాడలో ఉండే నల్వేరీ(పెళ్లి కూతురు) తండ దగ్గరికి సేరుకున్నరు. నల్వేరీ ఇంటికి ఓ వంద మీటర్ల దూరంలో వ్యత్తు తనతో పాటు తెచ్చుకున్న సాద్రి మీద కుస్సున్నడు. వ్యత్తు బామ్మర్ది తన ఇంటికి పోయి తన వాళ్లకి వ్యత్తు అచ్చిండని సెప్పిండు.

సగాయి (వరపూజ) దసరాప్పుడు సేసుకున్నరు. అప్పటినుండి నల్వేరీకి ధవ్లో (ఏడ్వడం) నేర్పుతాన్లు. పెళ్లి కూతురు దసరా నుండి కాళ్ళకు, మోకాల వరకు ఘూఘురా కట్టుకొని ఉన్నది. భీయ(అన్న) బావాను తీసుకోచ్చిన అని సెప్పగానే నల్వేరీ అన్న కాందో(మెడ) పట్టుకొని ఏడ్సింది. అంతల్నే పెళ్లి కూతురు యాడి, (అమ్మ) దాది, దాదా బా, సుట్టపోల్లందరూ నల్వేరీ కాందో పట్టుకొని ఏడ్సిన్లు. అందరి ఏడ్పు మాన్పిచ్చిన్లు. అప్పటికే వ్యత్తు కోసం ఎదురుసూస్తున్న తండోలందరూ బుడ్డి దీపాలు పట్టుకొని డప్పులు ఆయించుకుంటూ, నీళ్ల బిందేలు ఎత్తుకొని షంభులు, గిలాసలు తీసుకొని వ్యత్తు దగ్గరికి పాటలు పాడుకుంటూ అచ్చిన్లు. వ్యత్తు దగ్గరికి రాగానే వ్యత్తు అప్పటి దాక సాప మీద కుస్సున్నతను గబక్కున ఖ్యాళ్ కప్పుకొని లేసి నిలబడ్డడు. రామ్ రామ్ సాజ్య ఛగె అని (రామ్ రామ్ అందరు బాగున్నారా) అచ్చినోళ్ళ అందరూ ఒకరికొకరు సెప్పుకున్నరు. పయనం బాగ జరిగిందా అని అడిగి తెలుసుకున్నరు.

బాలోజి కోత్లిలో ఉన్న మోత్కాకులను తీసి సుట్టలు సుట్టి, పొగాకు నింపి తండా నాయకునికి ముందు ఇచ్చి, మిగతా మగొళ్లకందరికీ సుట్టలు తర్వత ఇచ్చిండు. అందరూ సుట్టలు తీసుకొని సుట్టకు నిప్పంటించుకొని, సుట్ట తాగ్కుంటూ డప్పుసప్పులతో, ఆడోళ్ళు నాచుకుంటూ, పాటలు పాడుకుంటూ పెళ్ళికొడుకును పెళ్లికూతురు ఇంటి వాకిట్లోకి తీసుకుపోయి సాపేసి వ్యత్తుని కూసోబెట్టిన్లు. పెళ్ళికొడుకు ఎంట అచ్చినొళ్ళందర్కీ బువ్వ పెట్టిన్లు . బువ్వ తింటా ఉంటే ఒకవైపు ఆడోళ్ళు డ్యాన్సులు సేస్తాన్లు. డప్పు సప్పుళ్ళు వాయిస్తూ ఉంటే, కొంతమంది ఆడోళ్ళు పాటలు పాడ్తాన్లు. మరి కొంతమంది ఆడోళ్ళు శుంగార పాటలు పాడ్తాన్లు. భోజనాలన్నీ అయినంక వ్యత్తుని సప్పులతో తండా నాయకుడు, వ్యత్తు ససరో(మామ), బామ్మర్దులు ఇంట్లోకి తీస్కపోయిన్లు.

పెళ్ళికొడుకు ఇంట్లోకి పోగానే గుడ్డిదీపం కన్నుమూసింది. నల్వేరీతో పాటు గుడిసేలో అందరు నిద్ర పోయిన్లు. వ్యత్తు మావకు తెల్లారగట్ల నల్గంట్లకు కడుపులో కదిలినట్లయింది. లేసి కుసున్నడు ఎడమ కన్ను అదురుతాందని కళ్ళు నలుపుకున్నడు. నిద్రమత్తు ఇచ్చకపోయింది. సికట్లో మెల్లగా సుట్ట ముట్టించుకున్నడు. మెలమేల్లగా గుడిసంతా తిరిగిండు. మనసులో అనుమానం మొదలైంది. భార్యను మెల్లగా లేపిండు. ఇషయం ఎవరికీ ఇనబడకుండ సేవులో ఏసిండు. ఆమేకు ఏడుపోచ్చింది. ఆమే పెనిమిటి ఏడవద్దని సెప్తే కళ్ళల నీళ్ళు కళ్ళల్లనే ఇంకిపోయినయి. నొట్లోమాట రావట్లేదు. ఇద్దర్గల్సి మల్లో సారి గుడేసంతా ఎతికిన్లు. ఏం ఆనవాలు కనపడలేదు. ఇద్దరికీ భయ మేసింది. ఇంతల్నే తెల్లరింది. ఎలుగు సికటిని సిల్చుకొని బలం పుంజుకొని బయటిక చ్చిండు. అందరూ లేసిన్లు. వ్యత్తు తోని అచ్చినోలందరూ సెలకలకు పోయి అక్కడ్నే పండ్లపుల్ల ఏసుకొని మోట బయికాడ మొగం కడుక్కొని అందరు తానాలు సేసీ ఇంటికొచ్చిన్లు. పోయిల మంట మూగబోయింది సోమ్లా నాయాక్ పానంలో అనుమానం మొలకెత్తింది.

వ్యత్తువోల్లందరూ ఒగరి మోగాలు ఒగరు సుత్తాన్లు. మెల్లమెల్లగా పొద్దేక్కుత్తాంది. సోమ్లనాయాక్ తనోల్లందరితో పక్కకు పిల్సి మాట్లాడిండు. అందరు తల ఉపిన్లు. వ్యత్తు మావతో సోమ్లా నాయాక్ మాట్లాడిండు. ఆయన సోమ్లా నాయాక్ కాళ్ళ మీద పడి వేడుకుంటాండు. సోమ్లా నాయాక్ ఇన్లె. ఎడ్లబండి కట్టిన్లు. బాగా పొద్దెక్కింది. పెళ్లి కొడుకువాళ్ళ గొంతులు ముగబోయినై. ఎడ్లబండ్లు బండ్ల బాట పట్టినై. ఇళ్ళను ఎనకనుంచి సూరీడు ఎర్రటి కొలిమితో తర్మతాండు. ఎంత తొందరగా పోయినా జాన్కపురం ఇంకా అత్తలేదు. కల్లు యల్లకు తిండి తినక దూప అయినా ఒర్సుకుంటూ మెల్లగా జాన్కపురం సేరిన్లు. అడ తెలిసిన్నోల్లకు ఎవరికీ ఏమి సెప్పకుండా ఓ పది బుడ్ల కల్లు తీసుకొని, తాగి ఇంటికి సేరుకున్నరు. పోద్దుగుంకింది ఎలుగును సీకటి అమాంతంగా మింగేసింది. సోమ్లా నాయక్ సిన్న కొడుకు ఇంట్లో గుడ్డి దీపం ముట్టిచ్చిండు. తండోల్లకు జరిగిన ఇషయం తెలిసింది. అందరూ పరిగెత్తుకొని అచ్చిన్లు. అందరూ ఏం జరిగిందో అడిగి తెలుసుకుంటాన్లు. వ్యత్తు గుడిసే ముందు ఏసినా పందిరికేలి నులక మంచంల కుసోని సుత్తాండు ఆ గుడ్డిదీపం ఎలుగులో. ఆ పందిరి యేసేకి తనుపడ్డ కట్టం గుర్తుకొచ్చింది. పందిరికి కావాల్సిన గుంజలు దొంగతనంగా దోరోరి కంచేలా కొట్టుకోచ్చిండు. ఓ రోజు కంచేకావలిదారు దొర్క బట్టి ఇపు పగిలేలాగా సింత బరిగేతో కొట్టిండు వొళ్ళంతా పచ్చిపుల్లైంది. వొళ్ళంతా బాగా వాసింది. ఓ నాలుగు దినాలు ఒళ్ళంతా నొప్పులే. ఈ బాద ఇంట్లోల్లకి సెప్పలే. పందిరికి బడితె కర్రలు ఆడడా నరుక్కోచ్చిండు, పందిరి మీద పెట్టడానికి తాటి కమ్మలు గౌండ్ల సాయిలును బతిమాలి తీసుకొచ్చిండు. ఇప్పుడే కోసిన పునాస సొప్ప కట్టలు కలిపి పందిరి మీదా అందంగా కప్పిండు. పందిరి కింద కుసున్నోలందరూ సల్లగుందని అంటాంటే సేసిన కట్టం మరిసిపోయిండు బాలోజీ. ఆ పందిరి గుంజలకు, పట్టేలకు అందంగా కత్తిరించుకోచ్చిన కలర్ పేపర్లు అంటించిండు. ఆ పేపర్లు గాలోచ్చినప్పుడు రపరపమని కొట్టుకుంటుంటే సుసేకి, వినేకి హాయిగున్నది. బాలోజీ ఇన్నాలకైనా పెళ్లి అయితాందనే సంబురంలో ఉన్నడు. కానీ ఇయ్యాల పందిరి ఏడుపు మొగం పెట్టుకొని దినంగా బాలోజిని సూస్తున్నట్లుగా అనిపించింది. బాలోజి పెళ్లి కోసం పడ్డ కట్టాలన్నీ గుర్తుసేసుకున్నడు. పున్నమి రాత్రి అయి నా ఆకాశంలో సుక్కలు కనపడుతున్నై కాని షంద్రుడు కనిపిస్థలేదు. సోమ్లా నాయక్ పెద్దోల్లతో బాదనంతా దిగమింగుకుంటూ మెల్లగా సేప్తాండు. నల్వేరికి తన మేనత్త కొడుకంటే ఇష్టమంటా. తెల్లారే సరికీ ఇద్దరు లేరని సేప్ప బోయిండు. బాలోజి కుసున్న నులక మంచం పట్టే పట్టుక్కుమన్నది.

ఆచార్య భూక్య తిరుపతి
హైదరాబాద్ విశ్వవిద్యాలయం
సెల్: 94413 35123



# మార్కెట్



## 27 నెలల కనిష్ఠానికి టోకు ద్రవ్యోల్బణం

అక్టోబరులో టోకు ద్రవ్యోల్బణం 27 నెలల కనిష్ఠమైన -1.21 శాతంగా నమోదైంది. పప్పులు, కూరగాయలు వంటి ఆహార వస్తువుల ధరలు భారీగా దిగిరావడం, చమురు-గ్యాస్, విద్యుత్తు వ్యయాలు, తయారీ వస్తువుల ధరలు తగ్గడం ఇందుకు కారణమైంది. 2024 అక్టోబరులో టోకు ధరల సూచీ (డబ్ల్యూపీఐ) ఆధారిత ద్రవ్యోల్బణం 2.75 శాతంగా ఉంది. ప్రభుత్వం విడుదల చేసిన అధికారిక గణాంకాల ప్రకారం.. ఆహార వస్తువుల ప్రతి ద్రవ్యోల్బణం 8.31 శాతంగా నమోదైంది. సెప్టెంబరులో ఇది 5.22 శాతంగా ఉంది. కూరగాయల ద్రవ్యోల్బణం -24.41% నుంచి -34.97 శాతానికి చేరింది. పప్పులు, బంగాళదుంపలు, ఉల్లిపాయల ద్రవ్యోల్బణం వరుసగా -16.50%, -39.88%, -65.43 శాతంగా నమోదయ్యాయి. తయారీ వస్తువుల ద్రవ్యోల్బణం 2.33% నుంచి 1.54 శాతానికి తగ్గింది. మిగిలిన కాలంలోనూ: ప్రస్తుత ఆర్థిక సంవత్సరంలో మిగిలిన కాలంలోనూ టోకు ధరల్లో ప్రతి ద్రవ్యోల్బణ స్థితి కొనసాగొచ్చని ఇండియా రేటింగ్స్ పేర్కొంది. అక్టోబరులో రిటెయిల్ ద్రవ్యోల్బణం 0.25 శాతంగా నమోదవ్వడం, టోకు ధరల సూచీ ఆధారితంగా ప్రతి ద్రవ్యోల్బణం నమోదు కావడం వల్ల, వడ్డీరేట్ల తగ్గింపునకు రిజర్వ్‌బ్యాంకుపై ఒత్తిడి వస్తుందని వివరించింది. వృద్ధికి ఊతం ఇచ్చేలా డిసెంబరులో 0.25-0.50% మేర రేట్ల కోత ఉండొచ్చని అంచనా వేసింది.

# అరట్టైలో ఎన్‌క్రిప్షన్ ఫీచర్...

## జోహో సీఈవో కీలక అప్‌డేట్



దేశీయ టెక్ సంస్థ జోహో తమ మెసేజింగ్ యాప్ అరట్టైలో కీలక మార్పు తీసుకురానుంది. ఎండ్-టు-ఎండ్ ఎన్‌క్రిప్షన్‌ను త్వరలో ప్రవేశపెట్టేందుకు సిద్ధమైంది. ఆ దిశగా కీలక మార్పులు చేస్తోంది. దీనికి సంబంధించిన టెస్టింగ్ చివరి దశలో ఉంది. ఈ అప్‌డేట్‌ను కంపెనీ సీఈవో శ్రీధర్ వెంబు ఎక్స్‌లో వెల్లడించారు.

**ప్రస్తుతానికి అన్ని చాట్‌లకు...** ప్రస్తుతానికి 'ఆప్షన్-2' ఎన్‌క్రిప్షన్‌ను అమలుచేయనున్నట్లు వెంబు తెలిపారు. అంటే ప్రస్తుతానికి అన్ని చాట్‌లకు ఎన్‌క్రిప్షన్ ఆటోమేటిక్‌గా ఆన్ అవుతుంది. తర్వాత ప్రైవేట్ చాట్‌లు, గ్రూప్ చాట్‌లకు వేర్వేరుగా ఆన్ చేసుకునే విధానాన్ని అమల్లోకి తేనున్నారు. ఇది కీలక మార్పు అయిన నేపథ్యంలో విస్తృతస్థాయిలో పరీక్షించాల్సి వస్తోందని వెంబు చెప్పారు. టెస్టింగ్ ప్రక్రియలో కొన్ని సవాళ్లు ఎదురైనట్లు పేర్కొన్నారు. స్వయంగా 6,000 మంది జోహో ఉద్యోగులు పరీక్షించినట్లు వెల్లడించారు. ఈ క్రమంలో ఎదురైన అనేక సమస్యలను ఇప్పటికే దాదాపు అధిగమించేసినట్లు తెలిపారు.

**అప్‌గ్రేడ్ చేసుకోవాలి...** సమస్యలను సవరిస్తూ చేసిన మార్పులను మరోసారి పరీక్షిస్తున్నట్లు వెంబు తెలిపారు. అది సజావుగా పూర్తయితే ఎన్‌క్రిప్షన్ ఫీచర్ అందుబాటులోకి వస్తుందని వెల్లడించారు. దీన్ని పొందడానికి యూజర్లు యాప్‌ను అప్‌గ్రేడ్ చేసుకోవాల్సి ఉంటుందన్నారు. ఇప్పటికే ఫీచర్‌ను సోర్స్ కోడ్‌లో ఉంచామన్నారు. కానీ, దాన్ని ఎనేబుల్ చేయలేదన్నారు.

**యూజర్ల స్పందన...** ఈ కీలక మార్పు నేపథ్యంలో సోషల్ మీడియాలో యూజర్ల నుంచి భిన్నమైన స్పందనలు వస్తున్నాయి. ఎన్‌క్రిప్షన్‌ను ప్రైవసీ కోసం తీసుకొస్తున్నారా? లేక నియంత్రణ సంస్థల నిబంధనల్లో భాగమా అని ప్రశ్నిస్తున్నారు. అలాగే మరి పాత చాట్‌ల విషయంలో ఎలాంటి విధానాన్ని అమలుచేయనున్నారని మరికొందరు ఆరా తీశారు. అలాగే యాప్‌ను మరింత భారీస్థాయిలో ప్రమోట్ చేయాలని ఇంకొందరు సూచించారు. తొందరపడి ఎన్‌క్రిప్షన్ తీసుకురాకపోవడమే మంచిదని మరికొంతమంది సలహా.

# ఫాస్టాగ్‌లేని వాహనదారులకు గుడ్‌న్యూస్

ఫాస్టాగ్ లేకుండా జాతీయ రహదారుల పై ప్రయాణించే వాహనదారులకు కేంద్రం గుడ్‌న్యూస్ చెప్పింది. ఫాస్టాగ్‌లేనివారికి టోల్ ప్లాజాల వద్ద విధిస్తున్న రెట్టింపు ఛార్జీల నిబంధనను సడలించింది. ఇకపై కేవలం 25 శాతం అదనపు రుసుము చెల్లిస్తే సరిపోతుందని స్పష్టం చేసింది. ఈ కొత్త నిబంధన నేటి నుంచి అమల్లోకి వచ్చింది. జాతీయ రహదారులపై ప్రయాణించే వాహనదారులు ఫాస్టాగ్ తప్పనిసరిగా తీసుకుంటున్న విషయం తెలిసిందే. ఫాస్టాగ్ లేనివారు టోల్ రుసుముకు రెండింతలు చెస్తున్నారు. నగదు రూపంలో అయినా యూపీఐ ద్వారా చెల్లించినా ఇదే నిబంధన వర్తిస్తోంది. నేషనల్ హైవేలపై టోల్ ఫీజుగా రూ.100 చెల్లించాల్సి ఉంటే.. రూ.200 వరకూ వసూలు చేసే వారు. అయితే, ఆ నిబంధనలను కేంద్రం తాజాగా సడలించింది. తాజా నిబంధనల ప్రకారం.. ఫాస్టాగ్‌లేని వాహనదారులు యూపీఐ ద్వారా టోల్ ఛార్జీ చెల్లిస్తే 25 శాతం అదనంగా చెల్లిస్తే సరిపోతుంది. రూ.100కు 25 శాతం అదనంగా అంటే రూ.125 చెల్లించి వెళ్లొచ్చు. నగదు రూపంలో చెల్లిస్తే మాత్రం రెట్టింపు ఛార్జీ కట్టాల్సిందే. డిజిటల్ పేమెంట్స్‌ను ప్రోత్సహించేందుకే ఈ నిర్ణయం తీసుకున్నట్లు తెలుస్తోంది.




# యాపిల్ కొత్త సీఈవో?



**కాలిఫోర్నియా:** ప్రముఖ టెక్ కంపెనీ యాపిల్‌లో కీలక మార్పునకు రంగం సిద్ధమ వుతున్నట్లు తెలుస్తోంది. కంపెనీ సీఈవో టిమ్ కుక్ వచ్చే ఏడాది తన పదవి నుంచి తప్పుకోవడానికి సిద్ధమవుతున్నట్లు సమాచారం. కంపెనీ బోర్డు, సీని యర్ అధికారులు వారసు డిని ఎంపిక చేసే ప్రక్రియ ను వేగవంతం చేసినట్లు ఫైనాన్షియల్ టైమ్స్ పత్రిక ఓ కథనంలో పేర్కొంది. వారసుడు ఎవరు? సీఈవో హోదాలో కుక్ దాదాపు 14 ఏళ్లుగా కంపెనీని నడుపుతున్నారు. దీంతో ఆయన స్థానంలోకి ఎవరు వస్తారనే దానిపై చర్చ ప్రారంభమైంది. ప్రస్తుతం హార్డ్‌వేర్ ఇంజినీరింగ్‌లో సీని యర్ వైస్ ప్రెసిడెంట్‌గా ఉన్న జాన్ టర్నస్ పేరు ప్రముఖంగా వినిపిస్తోంది. ఆయనకే పగ్గాలు అప్పగించే అవకాశం ఉన్నట్లు కంపెనీ వర్గాలు చర్చించుకుంటున్నాయి. దీనిపై ఇంకా తుది నిర్ణయం తీసుకో లేదు. టర్నస్‌కు కంపెనీతో 24ఏళ్ల అనుబంధం ఉంది. ఈ కీలక మార్పుతో కంపెనీ పనితీరుకు ఎలాంటి సంబంధం లేదని కంపెనీ వర్గాలు అంటున్నాయి. ఈ ఏడాది చివరికి ఐఫోన్ విక్రయాలు అద్భు తంగా ఉంటాయని అంచనా వేస్తున్నారు. సాధారణంగా జనవరి చివరి లో యాపిల్ త్రైమాసిక ఫలితాలు వెల్లడిస్తుంటుంది. దీంట్లో పండగల సీజన్‌లో జరిగిన అమ్మకాలు ఉంటాయి. ఆ రిపోర్ట్ వచ్చిన తర్వాతే కొత్త సీఈవో పేరు ప్రకటించే అవకాశం ఉంది. జూన్‌లో కంపెనీ డెవలపర్ కాన్ఫరెన్స్, సెప్టెంబర్‌లో ఐఫోన్ లాంచ్ లాంటి పెద్ద కార్యక్ర మాలు ఉంటాయి. నాయకత్వ బదిలీ ఏడాది ఆరంభంలో జరిగితే ఈ కీలక కార్యక్రమాలకు సిద్ధం కావడానికి కొత్త సీఈవోకు సమయం దొరుకుతుంది. టిమ్ కుక్ వయసు 65 ఏళ్లు. ఆయన 2011 నుంచి సీఈవోగా పనిచేస్తున్నారు. సహ వ్యవస్థాపకుడు స్టీవ్ జాబ్స్ మరణిం చిన కొన్ని నెలలకే ఆయన బాధ్యతలు తీసుకున్నారు. కుక్ నాయక త్వంలో యాపిల్ కంపెనీ విలువ 350 బిలియన్ డాలర్ల నుంచి నాలుగు ట్రిలియన్ డాలర్లకు పెరిగింది. కంపెనీలో పనిచేస్తున్న వ్యక్తి సీఈవోగా రావాలని కోరుకుంటున్నట్లు కుక్ గతంలో చెప్పారు. వారస త్వ ప్రణాళికలు చాలా స్పష్టంగా ఉన్నాయని తెలిపారు. ఇతర టెక్ కంపెనీలతో పోలిస్తే ఆర్టిఫీషియల్ ఇంటెలిజెన్స్ విషయం లో యాపిల్ కాస్త వెనకబడింది. ఈ తరుణంలో హార్డ్‌వేర్ విభాగానికి చెందిన వ్యక్తిని నాయకుడిగా తీసుకురావడం కంపెనీ వ్యూహంలో భాగంగా తెలుస్తోంది.


# స్పీకర్ ప్రసాద్ కుమార్‌ను కలసిన ఏఎంసీ చైర్మన్



**వికారాబాద్, నవంబర్ 15(నినాదం):** రాష్ట్ర శాసన సభ స్పీకర్ గడ్డం ప్రసాద్ కుమార్ ను ఇటీవల నియాకమైన వికారాబాద్ ఏ ఎం సి చైర్మన్ శ్రీనివాస్ ముదిరాజ్ మర్యాద పూర్వకంగా కలిశారు. చైర్మన్‌గా నియమించినందుకు కృతజ్ఞతలు తెలిపారు. చిత్తశుద్ధితో పనిచేయాలని మార్కెట్ అభివృద్ధికి కృషి చేయాలని చైర్మన్ కు సూచించారు. ఈ కార్యక్రమం లో కాంగ్రెస్ పార్టీ పట్టణ అధ్యక్షుడు అర్ధ సుధాకర్ రెడ్డి, వైస్ చైర్మన్ మల్లేశం, తదితరులు పాల్గొన్నారు.

# ఆధ్యాత్మిక చింతన అలవర్చుకోవాలి

**ఎమ్మెల్యే టి ప్రకాష్ గౌడ్**



**రాజేంద్రనగర్ నవంబర్ 15 ( నినాదం) :** ప్రతి ఒక్కరు ఆధ్యాత్మిక చింతన అలవర్చుకోవాలని రాజేంద్రనగర్ ఎమ్మెల్యే టి ప్రకాష్ గౌడ్ అన్నారు. శనివారం నార్సింగి మున్సిపాలిటీ పరిధిలోని లక్ష్మమ్మ గుడి దగ్గర సత్యనారాయణ యాదవ్ గురుస్వామి, కాంగ్రెస్ మండల అధ్యక్షుడు క్యాతం అశోక్ యాదవ్ ఆధ్వర్యంలో అయ్యప్ప స్వామి 18వ మహా పడి పూజా నిర్వహిస్తున్న కార్యక్ర మానికి ముఖ్యఅతిథిగా ఎమ్మెల్యే ప్రకాష్ గౌడ్ హాజరయ్యారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ అయ్యప్ప స్వామిని దైవ భక్తిశ్రద్ధలతో పూజలు చేసి ఆదరించాలని అన్నారు. స్వామి అనుగ్రహంతో ప్రతి ఒక్కరూ సంతోషాలతో జీవించాలని ఆయన ఆకాంక్షించారు. ఈ కార్యక్రమంలో గుడిమల్కాపూర్ మార్కెట్ కమిటీ చైర్మన్ మల్లేష్ ,నార్సింగ్ మార్కెట్, కమిటీ చైర్మన్ వేణు గౌడ్ ,మాజీ కౌన్సిలర్లు పలువురు నాయకులు భక్తులు తదితరులు పాల్గొన్నారు.

# కాప్రా డివిజన్ బీఆర్ఎస్ పార్టీ అధ్యక్షులుగా బైరీ నవీన్ గౌడ్



**కాప్రా నవంబర్ 15 (నినాదం) :** ఉప్పల్ ఎమ్మెల్యే బండారి లక్ష్మారెడ్డి సమక్షంలో కాప్రా డివిజన్ కార్యకర్తలు, నాయకుల అందరి అభిప్రాయం మేరకు కాప్రా డివిజన్ బీఆర్ఎస్ పార్టీ అధ్యక్షులు గా బైరీ నవీన్ గౌడ్ ని ఏ ఎస్ రావు నగర్ డివిజన్ పరిధిలోని ఎమ్మెల్యే క్యాంపు కార్యాలయంలో బీఆర్ఎస్ పార్టీ నాయకులు, కార్యకర్తల సమక్షం లో నియమిస్తూ ఉత్తర్వులు జారీ చేయడం జరిగింది. ఈ నియామకం తక్షణమే అమలులోకి వస్తుందని ఎమ్మెల్యే తెలిపారు. ఈ కార్యక్రమంలో బీఆర్ఎస్ పార్టీ రాష్ట్ర నాయకులు బద్రుద్దీన్ తదితరులు పాల్గొన్నారు.

# ప్రజలకు మెరుగైన సేవలందించాలి

**వాక్ ఇంటర్వ్యూ ద్వారా పట్టణ ప్రాథమిక ఆరోగ్య కేంద్రాల్లో 10 డాక్టర్ ఫోస్టులు భర్తీ**

**నియామక పత్రాలను అందించిన డీఎంహెచ్వో లలితాదేవి**



**చేవెళ్ల నవంబర్15 (నవంబర్):** ఆసుపత్రికి వైద్యం కోసం వచ్చే ప్రజలకు మెరుగైన సేవలు అందించాలని జిల్లా వైద్యాధికారి డాక్టర్ లలితాదేవి అన్నారు. నేషనల్ అర్బన్ హెల్త్ మిషన్లో పట్టణ ప్రాథమిక ఆరోగ్య కేంద్రాల్లో ఖాళీగా ఉన్న ఎనమిది మెడికల్ ఆఫీసర్ పోసులను వాక్ ఇన్ ఇంటర్వ్యూ ద్వారా భర్తీ చేశారు. జిల్లా వైద్యాధికారి లలితాదేవి అభ్యర్థులకు శనివారం నియామక పత్రాలను అందజేశారు. ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతూ కొత్తగా విధుల్లోకి చేరిన వైద్యులు సేవా భావంతో రోగులకు మెరుగైన వైద్యం అందించాలని సూచించారు. ప్రతి రోజు విధులకు విధిగా హాజరు కావాలని తెలిపారు. అంకిత భావంతో పనిచేసి యుపీహెచ్సీలకు మంచి పేరు తీసుకు రావాలని, సీజనల్ వ్యాధుల పట్ల తీసుకోవాల్సిన జాగ్రత్తలపై ప్రజలకు అవగాహన కల్పించాలని ఆమె కోరారు. ఈ కార్యక్రమంలో జిల్లా వైద్యారోగ్యశాఖ అడ్మినిస్ట్రేషన్ అధికారి మహమ్మద్ షఫియోద్దీన్, సూపరిండెంట్ ఈశ్వర్, డీపీవో ఎన్హెచ్ఎం అక్రమ్, మాస్ మీడియా అధికారి శ్రీనివాస్, తదితరులు పాల్గొన్నారు.


# మల్లాపూర్ డివిజన్ అభివృద్ధికి కృషి

**మందముల పరమేశ్వర్ రెడ్డి**



**కాప్రా నవంబర్ 15 ( నినాదం ) :** ప్రజాపాలన కార్యక్రమంలో భాగంగా ఉప్పల్ నియోజకవర్గం ఉప్పల్ నియోజకవర్గం కాంగ్రెస్ పార్టీ ఇంచార్జి మందముల పరమేశ్వర్ రెడ్డిని గ్రేటర్ హైదరాబాద్ కాంగ్రెస్ పార్టీ సీనియర్ నాయకులు నెమలి అనిల్ కుమార్ కలిసి మల్లాపూర్ డివిజన్ లోని పలు సమస్యలపై చర్చించడం జరిగింది. ఈ సందర్భంగా మల్లాపూర్ డివిజన్ లోని సమస్యలకోసం మరియు డివిజన్ అభివృద్ధికి మరింత కృషి చేస్తామని హామీ ఇవ్వడం జరిగింది.

# ఎన్ఎస్ఎస్ జాతీయ స్థాయి ఎంపికైన డిగ్రీ కాలేజీ విద్యార్థి



**కొడంగల్, నవంబర్ 15(నినాదం) :** ప్రభుత్వ డీగ్రీ కళాశాల కోడంగల్ లో బి. ఎ. మొదటి సంవత్సరం విద్యార్థి వి.సికిందర్ ఎన్ ఎస్ ఎస్ జాతీయ స్థాయి శిబిరానికి ఎంపికైనట్లు డిగ్రీ కళాశాల ప్రిన్సిపాల్ డా"బి.శ్రీనివాస్ రెడ్డి తెలిపారు. ఈ నెల 18 వ తేదీ నుండి 27 వ తేదీ వరకు హిమాచల్ ప్రదేశ్ లోని ధర్మశాలలో జరిగే ఎన్. ఎస్. ఎస్. జాతీయ స్థాయి సాహస శిబిరంలో సికిందర్ పాల్గొంటారని ఆయన అన్నారు. భారత యువజన వ్యవహారాలు మరియు క్రీడా మంత్రిత్వ శాఖచే మరియు అటల్ బీహారీ వాజ్ పేయి పర్వతా రోహణ సంస్థ ఆధ్వర్యంలో నిర్వ హించబడే ఈ సాహస శిబిరానికి తమ విద్యార్థి ఎంపిక కావడం పట్ల ప్రిన్సిపాల్ హర్షం వ్యక్తం చేశారు. ఈ శిబిరంలో ట్రెక్కింగ్, రాక్ క్లైంబింగ్, రాపెల్లింగ్, వాటర్ స్పోర్ట్స్, యోగా, శారీరక శిక్షణ, సాంస్కృతిక, పర్యావరణ అవగాహన వంటి కార్యక్రమాలు ఉంటాయని, ఇటువంటి కార్య క్రమాల వల్ల విద్యార్థులలో జాతీయ సమైక్యత, సామాజిక వికాసం, నాయకత్వ లక్షణాలు అభి వృద్ధి చెందుతాయని తెలిపారు. ఈ సందర్భంగా ఎంపికైన విద్యార్థిని ప్రిన్సిపాల్ డా. బి. శ్రీనివాస్ రెడ్డి, వైస్ ప్రిన్సిపాల్ రఫియా ఖానం, ఐ. క్యూ. ఎ. సి. సమన్వయ కర్త టి. రాంబాబు, ఎన్. ఎస్. ఎస్ ప్రోగ్రాం అధికారి డా. ఇ. సోమ్లా అధ్యాపక అధ్యాపకేతర సిబ్బంది అభినందించారు.

# నూతనంగా మంజురైన భవనాల పనులను వెంటనే ప్రారంభించాలి

**జిల్లా కలెక్టర్ ప్రతీక్ జైన్**



**వికారాబాద్, నవంబర్ 15(నినాదం):** నూతనంగా మంజూరైన భవిత భావనాల నిర్మాణ పనులు వెంటనే ప్రారంభించాలని జిల్లా కలెక్టర్ ప్రతీక్ జైన్ అధికారులను ఆదేశించారు. శనివారం కలెక్టరే ట్ లోని వీడియో కాన్ఫరెన్స్ నుండి పాఠశాల భవనాల మరమ్మ త్తులు, యూనిఫాం, డ్రాప్ బాక్స్, విద్యుత్తు, టాయిలెట్స్ తదితర అంశాలపై ఎంపిడివో, పంచాయతీ రాజ్ , ఇడబ్ల్యుఐడిసి ఏఇ లు, ఆదర్శ పాఠశాలల ప్రిన్సిపాల్ లు, కేజీబీవి ప్రత్యేక అధికారులు, ప్రధానోపాధ్యాయులతో జూమ్ ద్వారా జిల్లా కలెక్టర్ సమీక్ష నిర్వహించారు. ఈ సందర్భంగా కలెక్టర్ మాట్లాడుతూ నూతనంగా మంజూరు అయిన పెద్దేముల్, తాండూర్, చౌడాపూర్ మండలాల్లో భవిత కేంద్రాలకు వెంటనే పనులు మొదలు పెట్టి పూర్తి చేయాలన్నారు. పాఠశాల భవనాలపై నీరు నిలవకుండా, చెత్త చెదారం లేకుండా చూడాలని తెలిపారు. ప్రతి పాఠశాలలో విద్యార్థులకు అనుగుణంగా టాయిలెట్లు ఉండేవిధంగా చర్యలు తీసుకోవాలని అధికారులకు సూచించారు. జిల్లాలో పదవ తరగతి లో మంచి ఫలితాలు వచ్చే విధంగా విద్యార్థులను సన్నద్ధం చేయాలని అధికారులకు సూచించారు. పాఠశాలల్లో ముఖ హాజరు తప్పనిసరిగా పాటించాలని కలెక్టర్ సూచించారు. మండల విద్యాధికారులు పాఠశాలలను ఎప్పటికప్పుడు తనిఖీలు చేపట్టాలని కలెక్టర్ సూచించారు. వసతి గృహాలకు, పాఠశాలకు నాణ్యమైన బియ్యాన్ని సరఫరా చేయాలని పౌర సరఫరా ల శాఖ అధికారాలను ఆదేశించారు. పాఠశాలలు వసతి గృహాల్లో ఎప్పటికప్పుడు విద్యుత్ సమస్యలను పరిష్కరించుకోవాలని కలెక్టర్ సూచించారు. ఈ సమావేశంలో అదనపు కలెక్టర్ సుధీర్, అసిస్టెంట్ ట్రైనీ కలెక్టర్ హర్ష్ చౌదరి, డిఇఓ రేణుకా దేవి, పంచాయతీ రాజ్ ఇ.ఇ. ఉమేష్, ఎంఇఓ లు పాల్గొన్నారు.

# నవవధూవరులను ఆశీర్వదించిన ఎమ్మెల్యే



**ఆల్వాల్, నవంబర్ 15 (నినాదం) :** గౌతమ్ నగర్ డివిజన్ కు చెందిన కిరణ్ కుమార్ వివాహం ఐశ్వర్యతో ఓల్డ్ మల్కాజ్గిరి లోని సరికొండ నరసింహారెడ్డి గార్డెన్లో జరిగిన వివాహ కార్యక్రమానికి ముఖ్య అతిథిగా హాజరై నూతన వధూవరులను ఆశీర్వదించిన మల్కాజ్గిరి ఎమ్మెల్యే మర్రి రాజశేఖర్ రెడ్డి. గౌతమ్ నగర్ డివిజన్ కార్పొరేటర్ శ్రీమతి మేకల సునీత రాము యాదవ్, బిఆర్ఎస్ నాయకులు, కార్యకర్తలు, యువకులు, అధిక సంఖ్యలో పాల్గొన్నారు.

# రాఘవేందర్‌కు ఉస్మానియా విశ్వవిద్యాలయం డాక్టరేట్ పట్టా



**చేవెళ్ళ నవంబర్ 15:( నినాదం):** రంగారెడ్డి జిల్లా చేవెళ్ళ నియోజకవర్గం శంకర్‌పల్లి మండల పరిధిలోని ఎల్వెర్తి గ్రామానికి చెందిన కావలి రాఘవేందర్ తెలుగు సాహిత్యంలో చేసిన విస్తృతమైన పరిశోధనకు గాను ఉస్మానియా విశ్వవిద్యాలయం ప్రతిష్ఠాత్మక డాక్టరేట్ (పీహెచ్ డీ) పట్టాను ప్రకటించింది. శనివారం హైదరాబాద్ ఉస్మానియా విశ్వవిద్యాలయం పరీక్షల విభాగం ఈ మేరకు అధికారికంగా ప్రకటించింది. వీరనారి చాకలి ఐలమ్మ మహిళా విశ్వ విద్యాలయం ఉప కులపతి ఆచార్య సూర్యాధనంజయ్ పర్యవేక్షణలో కావలి రాఘవేందర్ "సాహిత్య చరిత్రలు – తెలంగాణ సాహిత్యం" అనే అంశంపై పరిశోధన చేశారు.డాక్టరేట్ పట్టా సాధించిన సందర్భంగా కావలి రాఘవేందర్ కి అధ్యాపకులు, కుటుంబ సభ్యులు, మిత్రులు, సాహితీవేత్తలు, బంధువులు, గ్రామస్థులు ప్రశంసలు, అభినందనలు తెలిపారు.

# సామాజిక న్యాయం ఆర్థిక అభివృద్ధికి ప్రభుత్వ పథకాలే ఆలంబనలు

**మేడ్చల్ ఎమ్మెల్యే మాజీ మంత్రి మల్లారెడి**

**హాజరైన మాజీ మేయర్, మాజీ కార్పొరేటర్లు**







**జవహర్ నగర్, నవంబర్ 15 (నినాదం):** సామాజిక న్యాయం ఆర్థిక అభివృద్ధికి ప్రభుత్వ పథకాలే ఆలంబనలు అని మేడ్చల్ ఎమ్మెల్యే మాజీ మంత్రి చామకూర మల్లారెడ్డి అన్నారు. జవహర్ నగర్ మున్సిపల్ కార్పొరేషన్ పరిధిలోని విఆర్ఓ కార్యాలయంలో శనివారం కళ్యాణ లక్ష్మి, షాదీ ముబారక్ చెక్కుల పంపిణీ కార్యక్రమం నిర్వహించారు. ఈ కార్యక్రమానికి ముఖ్యఅతిథిగా మాజీ మంత్రి మేడ్చల్ ఎమ్మెల్యే చామకూర మల్లారెడ్డి హాజరై మాట్లాడుతూ గత ప్రభుత్వం ప్రారంభించిన ఈ పథకాలు లక్షలాది పేద కుటుంబాలకు అండగా నిలిచాయని సామాజిక న్యాయం ఆర్థిక భద్రత మహిళా సాధికారకథకు ఈ పథకాలు ప్రతీకలని తెలిపారు. ప్రస్తుత ప్రభుత్వం ఈ పథకాలను కొనసాగిస్తుండడం సంతోషకరమని అన్నారు. లబ్ధిదారులకు చెక్కులతోపాటు తులం బంగారం ఇస్తానన్న హామీలు అన్నింటిని ప్రభుత్వం నెరవేర్చాలని డిమాండ్ చేశారు. ప్రభుత్వ పథకాలు అభివృద్ధికి ఆలంబనలని ఈ పథకాలను ఈ పథకాలను ప్రజలు సద్వినియోగపర్చుకోవాలన్నారు. జవహర్ నగర్ వెనుకబడిన ప్రాంతమని మినీ భారత్ గా పిలిచే జవహర్ నగర్ ను అన్ని విధాల అభివృద్ధి చేస్తానని తెలిపారు. "జవహర్ నగర్ నా గుండెకాయ" అని జవహర్ నగర్ అభివృద్ధికి అత్యధిక నిధులు మంజూరు అయ్యేలా కృషి చేస్తానని తెలిపారు. అనంతరము లబ్ధిదారులకు కళ్యాణలక్ష్మి, షాదీ ముబారక్ చెక్కులను పంపిణీ చేశారు. ఈ కార్యక్రమంలో బిఆర్ఎస్ పార్టీ అధ్యక్షులు కొండల్ ముదిరాజ్, మాజీ మేయర్ మేకల కావ్య, మాజీ కార్పొరేటర్లు పల్లపురవి, ఆలూరి సంగీత రాజశేఖర్ ,జట్ట శ్రీవాణి శ్రీనివాస్ రెడ్డి, మాజీ వార్డు సభ్యులు బండకింది ప్రసాద్ గౌడ్, పిన్నోజు సుధాకర్ చారి, నర్ర మహేష్, తాటికొండ శ్రీరాములు, సింగన బాలరాజు పటేల్ , జక్కుల భాస్కర్ పటేల్, విలాసాగర్ రవి, అహ్మద్ పాషా, బిఆర్ఎస్ పార్టీ నాయకులు కార్యకర్తలు పెద్ద సంఖ్యలో పాల్గొన్నారు.

# ప్రభుత్వ పాఠశాలలో మౌలిక వసతులు కల్పిస్తా

**మాజీ కార్పొరేటర్ సురేష్ రెడ్డి**

**ప్రభుత్వ పాఠశాలల అభివృద్ధికి దాతల కృషి అభినందనీయం**

**కార్పొరేటర్ హేమలత సురేష్ రెడ్డి**

**కుత్బుల్లాపూర్, నవంబర్ 15 (నినాదం) :** మహావీర్ ఇంటర్నేషనల్ చారిటబుల్ ఆర్గనైజేషన్ ద్వారా సి డి కె గ్లోబల్ ఇన్వెస్టర్స్ వారి సహకారంతో సుభాష్ నగర్ డివిజన్, సూరారం కాలనీ, మరాఠీ బస్తీలోని (ఎంపీపీ) మండల ప్రజా పరిషత్ పాఠశాలలో విద్యార్థిని విద్యార్థులకు స్కూల్ బ్యాగ్ తో పాటు, నోట్ బుక్స్, పెన్సిల్లు, కంపాస్ బాక్సులను మాజీ కార్పొరేటర్ హేమలత సురేష్ రెడ్డి అందజేశారు. ఈ సందర్భంగా సురేష్ రెడ్డి మాట్లాడుతు డివిజన్ లోని దాతల సహకారం తో ప్రతి ప్రభుత్వ పాఠశాలలో మౌలిక వసతులు కల్పించి, విద్యార్థులకు నాణ్యమైన విద్యను అందజేసేందుకు కృషి చేస్తానని పేర్కొన్నారు. గతంలో గ్లాండ్ ఫార్మా కంపెనీ సహకారం తో సూరారం కాలనీలో ఉన్నతపాఠశాల లో తరగతి గదుల నిర్మాణం చేశామన్నారు. అన్ని దానాలలోకెల్ల విద్యాధానం గొప్పది అని నమ్ముతాను అన్నారు కావున విద్యార్థులకు నాణ్యమైన విద్య అందించే విషయంలో సహకరిగా ఉంటాను అని అన్నారు. ఈ కార్యక్రమంలో డివిజన్ ప్రధాన కార్యదర్శి శివాజీ, చారిటబుల్ చైర్మన్ వీణ జెన్, స్కూల్స్ వింగ్ ఇన్చార్జ్ రేష్మ సంచిట్టి , పాఠశాల హెడ్ మినిస్ట్రీస్ సంగీత, టీచర్లు గాయత్రీ దేవి, శిరీష, నాగమణి డివిజన్ మహిళా ప్రెసిడెంట్ మంగ, వరలక్ష్మి, ప్రభాకర్ నాయుడు తదితరులు పాల్గొన్నారు.



# ఘనంగా స్వపరిపాలన దినోత్సవం



**వికారాబాద్, నవంబర్ 15(నినాదం):** వికారాబాద్ పట్టణంలోని స్థానిక జిల్లా పరిషత్ బాలికల ఉన్నత పాఠశాలలో శనివారం స్వపరిపాలన దినోత్సవాన్ని విద్యార్థులు జరుపున్నారు విద్యార్థినులే అధ్యాపకులు గా, ప్రధానోపాధ్యాయురాలిగా, బాధ్యతలు చేపట్టి, పాఠశాల నిర్వహణ, బోధన కార్యక్రమాలను విజయవంతంగా నిర్వహించారు. పాఠశాల లో విద్యను అభ్యసిస్తున్న పదవ తరగతి విద్యార్థినులు ఉపాధ్యాయులు గా మారి, జూనియర్ విద్యార్థులకు ఆయా సబ్జెక్టుల పాఠాలను బోధించారు. ఈ అనుభవం వారికి అధికార బాధ్యత, క్రమశిక్షణ, సమయపాలన గురించి అవగాహన కల్పించింది. విద్యార్థిని జాహ్నవి ప్రధానోపాధ్యాయురాలిగా వ్యవహరించి, పాఠశాలలోని అన్ని కార్యకలాపాలను పర్యవేక్షించగా ఉపాధ్యాయురాలుగా మామిండ్ల శివాని, కీర్తన, నవనీత, సిరి, దివ్య , ఇంద్రజ, కీర్తి, భార్గవి, భవ్య శ్రీ, మల్లేశ్వరి, ఇందు, అప్ప , మాధవి, దీక్ష తదితర విద్యార్థులు ఉపాధ్యాయులుగా వ్యవహరించారు ఈ సందర్భంగా పాఠశాల ప్రధానోపాధ్యాయుడు శ్రీశైలం మాట్లాడుతూ ఈ కార్యక్రమం ముఖ్య ఉద్దేశం భవిష్యత్తులో విద్యార్థినులను బాధ్యతాయుతమైన పౌరులుగా తీర్చిదిద్దడానికి, నాయకత్వ లక్షణాలు పెంపొందించడానికి ఈ దినోత్సవం ఎంతగానో దోహదపడుతుందని అన్నారు. ఈ కార్యక్రమంలో పాఠశాల ఉపాధ్యాయులు పాల్గొని విద్యార్థినుల నైపుణ్యాన్ని అభినందించారు. ఉపాధ్యాయురాలుగా పాఠాలు బోధించిన విద్యార్థులకు బహుమతులను అందజేశారు. విద్యార్థినులు కూడా తమకు లభించిన ఈ అద్భుతమైన అనుభవంపై సంతోషాన్ని వ్యక్తం చేశారు.

# ప్రభుత్వ పాఠశాలల్లో ఇంటర్నెట్ సౌకర్యం కల్పించాలి

**గౌరారం గోపాల్, అలీమొద్దీన్**



**కొడంగల్, నవంబర్ 15(నినాదం) :** కడ ఆధ్వర్యంలో ప్రభుత్వ పాఠశాలలో ఏర్పాటు చేసిన ఏఐ కంప్యూటర్ ల బోధనకు ఉపాధ్యాయులను కేటాయించాలనీ, ప్రతి పాఠశాలలో ఇంటర్నెట్ సౌకర్యం కొరకు టీఫైబర్ ద్వారా నెట్ సౌకర్యం కల్పించాలని యుటిఎఫ్ సంఘం మండల అధ్యక్ష, కార్యదర్శులు గౌరారం గోపాల్, అలీమొద్దీన్ రాష్ట్ర ప్రభుత్వాన్ని కోరారు. యుటిఎఫ్ సభ్యత్వ నమోదు లో భాగంగా మండలం లోని బొట్లవాణి తాండ, నాగిరెడ్డి పల్లి, పుర్యనాయక్ తాండ, నాందార్ పూర్, బాపల్లి తాండ, బొంరాస్ పేట్ జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాలలో సభ్యత్వం నమోదు చేయించారు. ఈసందర్భంగా వారు మాట్లాడుతూ,పాఠశాలల పర్యవేక్షణ కోసం ఎంఈఓ, క్లస్టర్ ప్రధానోపాధ్యాయులు ఎంఎన్ ఓ లు ఉండగా రాష్ట్ర ప్రభుత్వం అదనపు టీం లు వేయడానికి ఉత్తర్వులు జారీచేయడం సరికాదని అన్నారు. ఉపాధ్యాయులకు ప్రతినెల ఒకటవ తేదీన వేతనాలు చెల్లించాలని, పెండింగ్ లో ఉన్న డిఏ, జిపిఎఫ్, మెడికల్ బిల్లులు, సరెండర్ బకాయిలు వెంటనే విడుదల చేయాలని డిమాండ్ చేశారు. ఈకార్యక్రమంలో ఎఫ్ డబ్ల్యూ ఎఫ్ జిల్లా కార్యదర్శి నడిమింటి మల్లేషం, జిల్లా కార్యదర్శి శివరాజ్, నరేందర్ గౌడ్, రమేష్ తదితరులు పాల్గొన్నారు

# సెన్ మేరీస్ బెతాని కాన్వెంట్ విద్యాలయ హై స్కూల్ లో సైన్స్ ఫెయిర్





**కీసర, నవంబర్ 15, (నినాదం) :** కీసర మండలం, నాగారం మున్సిపల్ సమీపంలో ఉన్న సెన్ మేరీస్ బెతాని కాన్వెంట్ విద్యాలయ హై స్కూల్లో సైన్స్ ఫెయిర్, అలాగే ఫుడ్ ఫెస్ట్ కార్యక్రమం ఘనంగా నిర్వహించారు. దీనిలో భాగంగా విద్యార్థులు ఏఐ జనరేషన్కు తగ్గట్టు వివిధ రకాల పరికరాలతో, వివిధ రకాల ప్రక్రియల్లో ఆధునిక టెక్నాలజీ సహాయంతో వర్కింగ్ మోడల్, స్టిల్స్, చాట్స్ అటువంటి వివిధ రకాలైన ప్రాజెక్టులు తయారుచేసి అద్భుతాన్ని సృష్టించారు. ఈ కార్యక్రమానికి ముఖ్యఅతిథిగా జడ్జిలు విచ్చేసి సైన్స్ ఫెయిర్ ను సందర్శించి విద్యార్థులకు అలాగే ఉపాధ్యాయులకు, యాజమాన్యానికి అభినందించారు. ఈ కార్యక్రమానికి విద్యార్థుల తల్లిదండ్రులు అధిక సంఖ్యలో సందర్శించి సంతోషం వ్యక్తం చేశారు.

# బౌరంపేట గాయత్రి గార్డెన్స్‌లో అక్రమ నిర్మాణాలు కూల్చివేసిన అధికారులు





**కుత్బుల్లాపూర్, నవంబర్ 15 (నినాదం) :** కుత్బుల్లాపూర్ నియోజక వర్గం దుండిగల్ మున్సిపల్ బౌరంపేట గాయత్రి గార్డెన్ నందు అనుమతులు లేకుండా అక్రమంగా చేస్తున్న బస్సు పార్కింగ్, గుడిసెలను, హై కోర్టు ఆదేశాల ప్రకారం మున్సిపల్, పోలీసు శాఖ సంయుక్తంగా తొలగించారు. ఈ కార్యక్రమంలో మున్సిపల్ కమిషనర్ ఎన్ వెంకటేశ్వర్ నాయక్, సర్కిల్ ఇన్స్పెక్టర్ సతీష్, ఎస్ ఐ రామ్మోహన్ రెడ్డి , రెవెన్యూ ఆఫీసర్ నగేష్ బాబు, మున్సిపల్ ఇంజనీర్ సురేందర్ నాయక్, మున్సిపల్ వార్డు అధికారులు, మున్సిపల్ సిబ్బంది పాల్గొన్నారు.

# ప్రజాక్షేమమే ప్రభుత్వ లక్ష్యం

**పీఏసీ చైర్మన్ ఆరెకపూడి గాంధీ**

**శేరిలింగంపల్లి, ప్రతినిధి (నినాదం) :** ప్రజాక్షేమమే ప్రభుత్వ లక్ష్యంగా తెలంగాణ ప్రభుత్వం కృషి చేస్తుందని, ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి పేదల పక్షపాతి అని పిఏసి చైర్మన్ ఆరెకపూడి గాంధీ అన్నారు. ఆల్విన్ కాలనీ డివిజన్ పరిధిలోని మహంకాళి నగర్ కాలనీకి చెందిన మదపతి దివ్యకి అత్యవసర వైద్య చికిత్స నిమిత్తం సీఎం రిలీఫ్ ఫండ్ కు దరఖాస్తు చేసుకొనగా పిఏసి చైర్మన్ ఆరెకపూడి గాంధీ ముఖ్య మంత్రి సహాయ నిధి ద్వారా రూ.2,75,000 ఆర్థిక సహాయాన్ని మంజూరు చేయించారు. మంజూరి అయిన ఆర్థిక సహాయాన్ని శనివారం పిఏసి చైర్మన్ ఆరెకపూడి గాంధీ కార్పొరేటర్ ఉప్పలపాటి శ్రీకాంత్ తో కలిసి బాధిత కుటుంబానికి అందజేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ముఖ్యమంత్రి సహాయ నిధి పేద ప్రజలకు గొప్ప వరం అని అన్నారు. అదేవిధంగా ముఖ్యమంత్రి సహాయ నిధి నిరంతరం సేవలను అందిస్తూ ఆపదలో ఉన్న వారికి ఆపన్న హస్తంలా ఆదుకుంటున్నదని అన్నారు. అనారోగ్యంకు గురై ఆర్థిక స్తోమత లేక ఆసుపత్రిలో చికిత్స పొందిన నిరుపేదలకు, అభాగ్యులకు అండగా సీఎం సహాయ నిధి ఆర్థిక భరోసా నిస్తుందని అన్నారు. ఈ సందర్భంగా వైద్య చికిత్సకి సహకారం అందించిన ఆరెకపూడి గాంధీకి బాధిత కుటుంబ సభ్యులు ప్రత్యేక కృతజ్ఞతలు తెలిపారు. ఈ కార్యక్రమంలో నాయకులు బ్రిక్ శ్రీనివాస్, అనిల్ కావూరి, జిల్లా గణేష్, ఎల్లం నాయుడు, శివసాగర్ తదితరులు పాల్గొన్నారు.



# కుక్క కరిచిన కేసుల్లో ప్రత్యేక పర్యవేక్షణ అవసరం

## జిల్లా కలెక్టర్ పమేలా సత్పతి




**కరీంనగర్, నవంబర్ 15(నినాదం):** కుక్క కోతి కరిచిన వారికి చికిత్స పట్ల ప్రత్యేక పర్యవేక్షణ అవసరమని జిల్లా కలెక్టర్ పమేలా సత్పతి అన్నారు. హౌసింగ్ బోర్డ్ కాలనీలోని అర్బన్ ప్రాథమిక ఆరోగ్య కేంద్రాన్ని కలెక్టర్ శనివారం సందర్శించారు. చికిత్స కోసం వచ్చిన పలువురు వృద్ధులతో మాట్లాడి వైద్య సేవల గురించి అడిగి తెలుసుకున్నారు. బిపి, షుగర్ వంటి వ్యాధులకు కావలసిన మందులు ప్రాథమిక ఆరోగ్య కేంద్రాల్లో ఉచితంగా ఇస్తారని వారికి సూచించారు. వృద్ధురాలికి అవసరమైన మాత్రలను అందజేశారు. 40 సంవత్సరాలు దాటిన మహిళలకు విటమిన్, ఐరన్, కాల్షియం మాత్రలను పంపిణీ చేయాలని ఆరోగ్య సిబ్బందికి సూచించారు. కుక్క, కోతి కరిచిన వారిపై ప్రత్యేక శ్రద్ధ ఉంచాలని, క్రమం తప్పకుండా చికిత్స అందిస్తూ కోర్సు పూర్తయ్యే వరకు నిరంతరం పర్యవేక్షణ ఉంచాలని ఆదేశించారు. చిన్నారుల నెలవారి టీకాలు, గర్భిణీల నాలుగు ఆరోగ్య పరీక్షలు 100 శాతం పూర్తి చేయాలని అన్నారు. ప్రాథమిక ఆరోగ్య కేంద్రాల్లో ఆరోగ్య మహిళ వైద్య పరీక్షలు, ఇతర వైద్య సేవలను సూచించే బోర్డులను ఏర్పాటు చేయాలని తెలిపారు. ప్రతి ప్రభుత్వ పాఠశాలలో విటమిన్ గార్డెన్లపై బయోసైన్స్ ఉపాధ్యాయులు దృష్టి పెట్టాలని జిల్లా కలెక్టర్ పమేలా సత్పతి ఆదేశించారు. హౌసింగ్ బోర్డ్ కాలనీలోని ప్రభుత్వ ఉన్నత పాఠశాలను జిల్లా కలెక్టర్ పమేలా సత్పతి సందర్శించారు. మధ్యాహ్న భోజనం నాణ్యతను పరిశీలించారు. పాఠశాలల్లో విటమిన్ గార్డెన్లను ఆకర్షణీయంగా ఏర్పాటు చేయడమే కాకుండా పండిస్తున్న కూరగాయలు, ఆకుకూరల్లో ఏ రకమైన విటమిన్లు, మినరల్స్ ఉన్నాయో విద్యార్థులకు తెలిసేలా ప్రదర్శన బోర్డులు ఏర్పాటు చేయాలని తెలిపారు. తీసుకునే ఆహార పదార్థాల ద్వారా శరీరానికి ఏ రకమైన విటమిన్లు అందుతాయో తెలియజేయడమే విటమిన్ గార్డెన్ ప్రధాన ఉద్దేశమని అన్నారు. ప్రతి పాఠశాలలో స్నేహిత బోర్డులు, విద్యార్థుల కెరియర్ చార్ట్ తప్పనిసరిగా ఉండాలని ఆదేశించారు. కలెక్టర్ వెంట జిల్లా వైద్యాధికారి వెంకటరమణ, ప్రోగ్రాం ఆఫీసర్ సనా, విద్యాశాఖ కోఆర్డినేటర్ అశోక్ రెడ్డి ఉన్నారు.



# ప్రజలకు సత్వర న్యాయం అందించడమే కోర్టుల ధ్యేయం

## నూతన కోర్టు ఏర్పాటుకు స్థలం పరిశీలించిన సీనియర్ సివిల్ జడ్జి

**జమ్మికుంట, నవంబర్ 15 (నినాదం):** ప్రజలకు సత్వర న్యాయం అందించడమే కోర్టుల ధ్యేయమని హుజురాబాద్ సీనియర్ సివిల్ జడ్జి పి బి కిరణ్ కుమార్ అన్నారు. జమ్మికుంట పట్టణంలో కోర్టు ఏర్పాటు చేయాలని హైకోర్టుకు స్థానికంగా ఉన్న న్యాయవాదులు వినతి పత్రం అందజేయడంతో హైకోర్టు ఆదేశాల మేరకు శనివారం కోర్టు ఏర్పాటు చేసేందుకు స్థల పరిశీలన చేసేందుకు హుజురాబాద్ సీనియర్ సివిల్ జడ్జ్ పిబి కిరణ్ కుమార్ సందర్శించారు. ప్రభుత్వ డిగ్రీ కళాశాల, ఆశ్రమ పాఠశాల, పాత మున్సిపల్ కార్యాలయాలను పరిశీలించి కోర్టు ఏర్పాటు చేసేందుకు సుముఖతను వ్యక్తం చేశారు. అనంతరం జడ్జ్ మాట్లాడుతూ ఇల్లందకుంట ,జమ్మికుంట వీణవంక మూడు మండలాలకు చెందిన ప్రజలు తమ సమస్యల పరిష్కారానికై ప్రతినిత్యం 45 కిలోమీటర్లకు పైగా హుజురాబాద్ కు రావాల్సి వస్తుందని, అన్ని వనరులు సమృద్ధిగా ఉన్న జమ్మికుంట పట్టణంలో కోర్టు ఏర్పాటు చేసినట్లయితే సమస్యలను సత్వరమే పరిష్కరించే విధంగా ఉంటుందని తాను సానుకూలతను వ్యక్తం చేశారు. ప్రముఖ వ్యాపార కేంద్రంగా ఉన్న జమ్మికుంట పట్టణంలో కోర్టు ఏర్పాటు చేసేందుకు తన వంతు సహాయ సహకారాలు అందించడంతోపాటు ఉన్నత అధికారులకు నివేదికను అందజేస్తానని పేర్కొన్నారు. ఈ కార్యక్రమంలో తాసిల్దార్ వెంకట్ రెడ్డి, మున్సిపల్ కమిషనర్ ఆయాజ్, బార్ అసోసియేషన్ అధ్యక్షులు నూతల శ్రీనివాస్, న్యాయవాదులు, స్థానిక నాయకులు తదితరులు పాల్గొన్నారు.

# పారమిత వరల్డ్ స్కూల్‌లో లిటరసీ ఆర్ట్ ఎగ్జిబిషన్



**కరీంనగర్, నవంబర్ 15(నినాదం):** బాలల దినోత్సవం పురస్కరించుకొని స్థానిక అల్గునూర్‌లోని పారమిత వరల్డ్ స్కూల్‌లో డిజిటల్ లిటరసీ ఆర్ట్ ఎగ్జిబిషన్ అత్యంత విజయవంతంగా రెండు రోజులపాటు నిర్వహించారు. సుమారు 200 మంది విద్యార్థులు మరియు వారి తల్లిదండ్రులు పాల్గొన్నారు. విద్యార్థులే తమ స్వతంత్ర ప్రతిభతో ఈ ప్రదర్శనలో పాల్గొన్నారు. ఈ కార్యక్రమంలో సైబర్ సెక్యూరిటీ, డిజిటల్ మీడియా వంటి ఆధునిక అంశాలను విద్యార్థులు మోడల్స్, పోస్టర్ల రూపంలో ఆకర్షణీయంగా ఆవిష్కరించారు. అదేవిధంగా, విద్యార్థుల సృజనాత్మకత, కళాత్మక చాతుర్యాన్ని ప్రతిఫలించే వివిధ రకాల చిత్రాలు, చిత్రకళా కృతులు ప్రత్యేక ఆకర్షణగా నిలిచాయి. ఇవి తల్లిదండ్రులను, సందర్శకులను విశేషంగా ఆకట్టుకున్నాయి. కార్యక్రమానికి ముఖ్య అతిథిగా హాజరైన పారమిత పాఠశాలల చైర్మన్ డాక్టర్ ఈ. ప్రసాద్ రావు విద్యార్థుల ప్రతిభను అభినందిస్తూ ప్రత్యేక శుభాకాంక్షలు తెలిపారు. ఈ కార్యక్రమంలో పాఠశాల డైరెక్టర్ ప్రసూన, వియుఎం. ప్రసాద్, ప్రిన్సిపాల్ ఎం. శ్రీకర్, ఆర్ట్ టీచర్ చిరంజీవి చారి, కంప్యూటర్ ఉపాధ్యాయులు ఎ. సతీష్, ఉపాధ్యాయులు, విద్యార్థులు వారి తల్లిదండ్రులు పాల్గొన్నారు.



# విద్యుత్ షార్ట్ సర్క్యూట్‌తో బేకరీ దగ్ధం

**జమ్మికుంట, నవంబర్ 1 5 (నినాదం):** జమ్మికుంట మున్సిపల్ పరిధిలోని కొత్తపల్లి గ్రామంలో గల చెర్రీ బేకరీలో ప్రమాదవశాత్తు విద్యుత్ షార్ట్ సర్క్యూట్ జరగడంతో బేకరీ పూర్తిగా దగ్ధమైంది. శుక్రవారం అర్ధరాత్రి ప్రమాదవశాత్తు విద్యుత్ షార్ట్ సర్క్యూట్ జరగడంతో బేకరీలో మంటలు చెలరేగగా గమనించిన స్థానికులు ఫైర్ ఇంజన్ సిబ్బందికి సకాలంలో సమాచారం అందించడంతో పెను ప్రమాదం తప్పింది. బేకరీలో ఉన్న దాదాపు 5 లక్షల రూపాయల విలువ చేసే సామాగ్రి పూర్తిగా దగ్ధమైనట్లు బాధితులు తెలిపారు.



# జర్నలిస్ట్ రాజేందర్‌ను పరామర్శించిన ప్రణవ్

**జమ్మికుంట, నవంబర్ 15 (నినాదం):** జమ్మికుంట వెలుగు దినపత్రిక రిపోర్టర్ కొలగాని రాజేందర్ మాతృమూర్తి రాధమ్మ ఇటీవల గుండెపోటుతో మృతి చెందగా శనివారం వారి నివాసానికి వెళ్లి రాజేందర్ ను పరామర్శించిన కాంగ్రెస్ పార్టీ హుజురాబాద్ నియోజకవర్గం ఇంచార్జ్ ప్రణవ్ బాబు. ఈ సందర్భంగా రాధమ్మ మృతికి గల కారణాలు తెలుసుకొని ఆమె చిత్రపటానికి నివాళులు అర్పించి వారికి ధైర్యం చెప్పారు. ఈ కార్యక్రమంలో కాంగ్రెస్ పార్టీ పట్టణ అధ్యక్షుడు సుంకరి రమేష్ సాయిని రవి దేశిని కోటి దొంత రమేష్ గంగారపు మహేష్ గడ్డం దీక్షిత్ పంజాల అజయ్ దేవునూరి వినయ్ సీనియర్ పాత్రికేయులు ఐజేయూ అధ్యక్షుడు నర్సిని శ్రీనివాస్ తదితరులు ఉన్నారు.




# సాయి ఆశ్రమానికి రూ.5 వేల విలువైన క్రీడా పరికరాలు అందజేత

**జమ్మికుంట నవంబర్ 15 (నినాదం):** జమ్మికుంట పట్టణానికి చెందిన జోగు సారంగపాణి జమ్మికుంట గర్ల్స్ హైస్కూల్లో ఆంగ్ల ఉపాధ్యాయుడిగా పనిచేసి రిటైర్డ్ అయినారు. వాళ్ళ పాప నవ్య దివ్యాంగ విద్యార్థిని గత కొన్ని సంవత్సరాల క్రితం ఇదే ఆశ్రమంలో ఉంది. దివ్యాంగ విద్యార్థులకు ఉపయోగపడే స్పోర్ట్స్ మెటీరియల్ లేవని జోగుసారంగపాణి సార్ తెలుసుకొని,ఐదువేల రూపాయల విలువ గల స్పోర్ట్స్ మెటీరియల్ను ఆశ్రమ వ్యవస్థాపకులు సూత్రపు బుచ్చి రాములు కి అందజేశారు. ఒక పేరెంట్ గా మా దివ్యాంగ విద్యార్థులకు ఉపయోగపడే మెటీరియల్ ఇచ్చినందుకు చాలా సంతోషంగా ఉన్నదని, ఇది చిన్న సహకారమని ఇంకా మునుముందు ఆశ్రమానికి సహకరిస్తానని జోగు సారంగపాణి తెలిపారు. ఇట్లాంటి సహకారం అందించిన సారంగపాణి కుటుంబ సభ్యులందరికీ పేరెంట్స్ కమిటీ తరఫున హృదయపూర్వక ధన్యవాదాలు తెలుపుతున్నట్లు ఆశ్రమ వ్యవస్థాపకులు సూత్రపు బుచ్చి రాములు తెలిపారు. ఈ కార్యక్రమంలో ఆశ్రమ సిబ్బంది,పేరెంట్స్ కమిటీ కోశాధికారి శాంత తదితరులు పాల్గొన్నారు .

# మాజీ మంత్రి రఘురాంతో కేడిసిసి బ్యాంక్ చైర్మన్ రవీందర్ రావు సమావేశం



**కరీంనగర్, నవంబర్ 15(నినాదం):** విజయవాడలోని కేడీసీసీ రీజనల్ కార్యాలయంలో, మాజీ మంత్రి, కేడీసీసీ బ్యాంక్ చైర్మన్ నెట్టెం రఘురాం ఆహ్వానం మేరకు నేషనల్ ఫెడరేషన్ ఆఫ్ స్టేట్ కోఆపరేటివ్ బ్యాంక్స్, నాఫ్సకబ్ చైర్మన్, మాజీ తెలంగాణ రాష్ట్ర సహకార అపెక్స్ బ్యాంకు లిమిటెడ్ టెస్కాబ్ చైర్మన్ కరీంనగర్ డిస్ట్రిక్ట్ కోఆపరేటివ్ సెంట్రల్ బ్యాంక్ చైర్మన్ కొండూరు రవీందర్‌రావు మర్యాదపూర్వకంగా సమావేశమయ్యారు. ఈ సమావేశం సందర్భంగా నెట్టెం రఘురాం రవీందర్‌రావు ని శాలువాతో సత్కరించి, స్మారక చిహ్నం.మెమెంటో అందజేశారు. కోఆపరేటివ్ రంగ అభివృద్ధికి ఆయన అందిస్తున్న సేవలను ఆయన ప్రత్యేకంగా అభినందించారు. అనంతరం రాష్ట్రవ్యాప్తంగా ఉన్న అన్ని డీసీసీబీ పరిధిలోని సహకార సొసైటీల ఆర్థిక బలోపేతం కోసం అవసరమైన చర్యలను నెట్టెం రఘురాం వివరించారు. ప్రస్తుతం నార్మ్స్ ప్రకారం ఉన్న 40 లక్షల క్రెడిట్ లిమిట్‌ను పెంచాలని, తద్వారా గ్రామీణ సహకార వ్యవస్థ మరింత బలపడుతుందని పేర్కొన్నారు. అలాగే, రైతులకు అందుతున్న క్రాప్ లోన్లపై నాబార్డ్ నుంచి వచ్చే లిమిట్‌ను తగ్గించకుండా, దానిని మరింత పెంచేలా చర్యలు తీసుకోవాలని ఆయన అభ్యర్థించారు. గ్రామీణ పరిశ్రమల అభివృద్ధి కోసం ప్రాజెక్టులకు మరింత చేయూత అందించాలని, ఇందుకు సంబంధించి మార్గదర్శకాలు మరియు ఫండింగ్ సపోర్ట్‌ను బలోపేతం చేయాల్సిన అవసరాన్ని కూడా నొక్కి చెప్పారు. ఈ సందర్భంలో, తెలంగాణ రాష్ట్రంలో అత్యుత్తమ పనితీరుతో గుర్తింపు పొందిన కరీంనగర్ డీసీసీబీకి మీరు తప్పకుండా రావాలని, రవీందర్‌రావు నెట్టెం రఘురాంను ఆహ్వానించారు. రెండు సంస్థల మధ్య కోఆపరేటివ్ రంగ అభివృద్ధికి సంబంధించిన అనుభవాలు, ఉత్తమ పద్ధతుల మార్పిడి, పరస్పర సహకారంపై చర్చించేందుకు ఈ పర్యటన ఎంతో ఉపయోగకరమని ఆయన పేర్కొన్నారు. సమావేశం మొత్తం సానుకూల వాతావరణంలో సాగి, కోఆపరేటివ్ బ్యాంకింగ్ రంగ భవిష్యత్ పురోగతికి సంబంధించిన ముఖ్యమైన అంశాలపై ఇద్దరి మధ్య విస్తృత చర్చలు జరిగాయి. ఈ కార్యక్రమంలో కేడీసీసీ బ్యాంకు సీఈవో శ్యాం మనోహర్, సిబ్బంది పాల్గొన్నారు.

# దొంగతనాలకు పాల్పడ్డ నిందితుల అరెస్ట్

### 20 లక్షల విలువైన దొంగిలించిన సొత్తు స్వాధీనం. ఆరుగురు దొంగల అరెస్టు

### ఏసీపీ జి. విజయ కుమార్ బృందాన్ని అభినందించిన

### పోలీస్ కమిషనర్ గౌస్ ఆలం, ఐపీఎస్




**కరీంనగర్, నవంబర్ 15(నినాదం):** కరీంనగర్ జిల్లా గ్రామీణ ప్రాంత పరిధిలో గత కొన్ని నెలలుగా రైతులు, పౌరుల ఆస్తులకు నష్టం కలిగించిన దొంగతనాల కేసులను జిల్లా పోలీసులు విజయవంతంగా ఛేదించారు అని పోలీస్ కమిషనర్ గౌస్ ఆలం శనివారం రోజున కమిషనరేట్‌లో ఏర్పాటు చేసిన విలేకరుల సమావేశంలో చెప్పారు. ఈ సందర్బంగా కమీషనర్ మాట్లాడుతూ, ప్రధానంగా 12 కాపర్, కరెంట్ మోటార్ వైర్ దొంగతనాలు, 3 పశువులు, పందులు, గొర్రెలు-మేకల దొంగతనాల కేసుల మొత్తం 15 కేసులు మిస్టరీని ఛేదించి, ఆరుగురు నిందితులను అరెస్టు చేశామన్నారు. శనివారం రోజున, చొప్పదండిలోని గుమ్లాపూర్ చౌరస్తా వద్ద పోలీసులు నిర్వహించిన వాహన తనిఖీలలో అనుమానాస్పదంగా వెళ్తున్న ఒక బోలెరో క్యాంపర్, ఒక అశోక లేల్యాండ్ వాహనాలను ఆపి తనిఖీ చేయగా, ఈ దొంగతనాలలో పాల్గొన్న నిందితులు పట్టుబడ్డారు. దొంగల ముఠా సభ్యులు, రిసీవర్ల అరెస్టు:పట్టుబడిన నిందితులు గతంలో పలు పోలీస్ స్టేషన్ల పరిధిలో నమోదైన 15 కేసుల్లో నిందితులుగా పేర్కొన్నారు. నిందితులనుండి 20 లక్షల విలువైన దొంగిలించిన సొత్తు స్వాధీనం చేసుకొని, ఆర్గురుని అరెస్టు చేసినట్లు, తెలిపారు. పట్టుబడిన నిందితులపై సంబంధిత సెక్షన్ల ప్రకారం చట్టపరమైన చర్యలు తీసుకుని రిమాండ్‌కు తరలించనున్నామని సీపీ తెలిపారు. పరారీలో ఉన్న మిగిలిన 8 మంది నిందితుల కోసం గాలింపు చర్యలు కొనసాగుతున్నాయన్నారు. పోలీసు కమీషనర్ . గౌస్ ఆలం ఆదేశాల మేరకు, ఏసిపి జి. విజయ కుమార్, ఏసీపీ కరీంనగర్ రూరల్ నేతృత్వంలో ఈ కేసులను ఛేదించడం జరిగింది. ఈ బృందంలో ఏ. ప్రదీప్ కుమార్ సిఐ చొప్పదండి, సంజీవ్ ఇన్స్ పెక్టర్ మానకొండూర్, నరేష్ రెడ్డి ఎస్ఐ, వంశీ కృష్ణ ఎస్సై చొప్పదండి, సిబ్బంది అనిల్, రాజ్ నాయక్, హేమసుందర్, శ్రీనివాస్, హసనోద్దీన్ హెచ్సి, రవీందర్ సి.సి.ఎస్., సృజన్ తదితరులు పాల్గొన్నారు. వారి కఠినమైన కృషిని సీపీ అభినందించారు.



# అర్హులైన సంఘ సభ్యురాలికి బ్యాంకు రుణం అందించాలి

## అసిస్టెంట్ జనరల్ మేనేజర్ శ్రీలత

**మల్యాల,సెప్టెంబర్ 15 (నినాదం):** మహిళా సంఘాలలో అర్హులైన ప్రతి సంఘ సభ్యురాలికి బ్యాంకు రుణం అందించాలని యూనియన్ బ్యాంకు ఆఫ్ ఇండియా నిజామాబాద్ బ్రాంచ్ ఏజీఎం శ్రీలత కోరారు . సందర్భంగా శనివారం మండల కేంద్రంలోని సెర్ప్ కార్యాలయంలో యూనియన్ బ్యాంకు ఆఫ్ ఇండియా మల్యాల బ్రాంచ్ పరిధిలో వివో ఏల ప్రత్యేక సమావేశం నిర్వహించారు. సమావేశానికి అసిస్టెంట్ జనరల్ మేనేజర్ ముఖ్య అతిథిగా పాల్గొని మాట్లాడుతూ జగిత్యాల జిల్లా కేంద్రంలో మంగళవారం రుణమేళ నిర్వహిస్తున్నందున అర్హత కలిగిన ప్రతి మహిళా సంఘ సభ్యురాలి బ్యాంకు రుణం అందజేయాలని రెండు రోజుల్లో సంబంధిత సంఘాల పత్రాలు సమర్పించాలని వివోఏలకు ఆదేశించారు. ఈ కార్యక్రమంలో జగిత్యాల లీడ్ బ్యాంక్ మేనేజర్ రామ్ కుమార్, మల్యాల బ్యాంక్ మేనేజర్ పాషా,ఏపిఎం దేవరాజ్, సీసీలు కృష్ణమోహన్, చిన్న మల్లయ్య, గంగరాజు, అశోక్, సిబ్బంది లక్ష్మి నారాయణ, సరిత, వివో ఏలు పాల్గొన్నారు.

# ప్రభుత్వ పాఠశాలలో భోజనం చేసిన జడ్జి



**జమ్మికుంట, నవంబర్ 15 (నినాదం):** జమ్మికుంట పట్టణంలో బాలికల పాఠశాలను సందర్శించి మధ్యాహ్నం భోజనంలో నాణ్యతను హుజురాబాద్ సీనియర్ సివిల్ జడ్జి కిరణ్ కుమార్ పరిశీలించారు. ఇటీవల జరిగిన మధ్యాహ్న భోజనంలో కోడి గుడ్డు ద్వారా ఫుడ్ పాయిజన్ కావడంతో విద్యార్థులకు వాంతులు విరోచనాలు కడుపునొప్పికి గురై ఆస్పత్రిలో చికిత్స పొందిన విద్యార్థుల సంఘటనపై హుజురాబాద్ కోర్ట్ సీనియర్ సివిల్ జడ్జి కిరణ్ కుమార్ బాలికల పాఠశాలకు సందర్శించి మధ్యాహ్నం భోజనం పై వివరాలు సేకరించారు. పాఠశాలలో మధ్యాహ్న భోజనం తయారు చేసే నిర్వాహకులు తమ ఆర్థికంగా నష్టపోతున్న గోడును జడ్జి కిరణ్ కుమార్ దృష్టికి తీసుకువచ్చారు.

# ప్రభుత్వ ఉపాధ్యాయుడిపై సస్పెన్షన్

**జమ్మికుంట, నవంబర్ 15 (నినాదం):** జమ్మికుంట పట్టణంలోని ప్రభుత్వ బాలికల ఎంపీపీ ఎస్ పాఠశాలలో ఉపాధ్యాయునిగా పనిచేస్తున్న వి ఐ ఎం శ్రీనివాస్ ను సస్పెండ్ చేస్తూ జిల్లా విద్యాధికారి ఉత్తర్వులు జారీ చేశారు. ప్రభుత్వ పథకాలకు సంబంధించిన మధ్యాహ్న భోజన విషయంలో అసత్య ఆరోపణలు చేయడంతో పాటు పాఠశాలలో ఉన్న ప్రధానోపాధ్యాయినితోపాటు మిగతా ఉపాధ్యాయులతో దురుసుగా ఉంటూ అబద్ధపు వార్తలను వీడియో తీసి ప్రసారం చేయడం ప్రభుత్వ నియమ నిబంధనకు విరుద్ధం కావడం వల్ల అతనిపై సస్పెన్షన్ విధించినట్లు ఉత్తర్వులు జారీ చేశారు. సస్పెన్షన్ ఉత్తర్వులను తక్షణమే అమలయ్యేలా చూడాలని మండల విద్యాధికారి హేమలతకు సూచించారు.

# 19న బూత్ సమ్మేళనాన్ని విజయవంతం చేయండి

## బీజేపి జిల్లా అధ్యక్షులు గంగాడి కృష్ణారెడ్డి



**కరీంనగర్, నవంబర్ 15(నినాదం):** ఈనెల 19 న హుజురాబాద్ లో జరిగే కరీంనగర్ పార్లమెంట్ స్థాయి బూత్ కార్యకర్తల సమ్మేళనాన్ని విజయవంతం చేయాలని కరీంనగర్ జిల్లా బీజేపి అధ్యక్షులు గంగాడి కృష్ణారెడ్డి పిలుపు నిచ్చారు. మండలం లోని పర్లపల్లి గ్రామం లో శనివారం మండల ముఖ్యకార్యకర్తల సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా తిమ్మాపూర్ అధ్యక్షులు సుగుర్తి జగదీశ్వరా చారి ఆధ్వర్యంలో ఏర్పాటు చేసిన సమావేశం లో ముఖ్య అతిథిగా హాజరైన జిల్లా అధ్యక్షులు మాట్లాడుతూ, పార్టీ సంస్థాగత నిర్మాణం లో భాగంగా త్వరలో జరగబోయే జరగబోయే స్థానిక సంస్థల ఎన్నికల దృష్ట్యా పార్లమెంట్ పరిధిలోని కార్యకర్తలతో సమావేశం నిర్వహిస్తున్నట్లు తెలిపారు. ప్రతీ గ్రామం నుండి బూత్ అధ్యక్షులు, కార్యదర్శి, సోషల్ మీడియా కార్యకర్తలతో బీజేపి రాష్ట్ర నాయకత్వం తో పాటుగా కేంద్ర మంత్రి వర్యులు బండి సంజయ్ సమ్మిలితం కానున్నారని తెలిపారు. రెండేళ్లుగా అధికారం లో ఉన్నటువంటి కాంగ్రెస్ ప్రభుత్వం అసమర్థ పాలనపై ప్రజలకు వివరించేలా కార్యకర్తలకు సూచనలు ఇవ్వనున్నట్లు తెలిపారు. కాంగ్రెస్ ఆరు గ్యారంటీల పరంగా ప్రజలకు ఏమాత్రం న్యాయం జరగడం లేదని అన్నారు. త్వరలో జరగబోయే స్థానిక సంస్థల ఎన్నికల్లో కాంగ్రెస్ ప్రభుత్వం మోసాలను ప్రజలకు వివరించి ఎండగట్టుతామని అన్నారు. సర్దార్ వల్లాభాయ్ పటేల్ 150 జయంతి సందర్భంగా పార్లమెంట్ స్థానిక ఎంపీ ఆధ్వర్యంలో పరిధిలో జరగబోయే పాదయాత్ర లో కార్యకర్తలు, ప్రజలు భాగస్వామ్యం కావాలని కోరారు. వందేమాతరం గీతానికి 150 ఏళ్ళు పూర్తయిన సందర్భంగా ప్రతీ గ్రామం లో అలాగే మండల స్థాయిలో గీతాలాపన కార్యక్రమం నిర్వహించాలని సూచించారు. ప్రతీ కార్యక్రమంలో ప్రజల భాగస్వామ్యం ఉండాలని తెలిపారు. రాష్ట్ర కౌన్సిల్ మెంబర్ దండు కొమురయ్య,సీనియర్ నాయకులు కరివేద జగన్ రెడ్డి,జిల్లా కార్యవర్గ సభ్యులు బూట్ల శ్రీనివాస్, చింతం శ్రీనివాస్, మండల ప్రధాన కార్యదర్శి గొట్టిముక్కల తిరుపతి రెడ్డి, బిజెవైఎం అధ్యక్షులు గడ్డం అరుణ్,ఓబీసి మోర్చా జిల్లా కార్యదర్శి ఎర్రోజు లక్ష్మణ్, అధికార ప్రతినిధి తాళ్లపెల్లి రాజు,కిసాన్ మోర్చా మండల ప్రధాన కార్యదర్శి బుర్ర శ్రీనివాస్ గౌడ్,ఐల రాజశేఖర్,బూర్గు శ్రీనివాస్ రెడ్డి,వేల్పుల ఓదయ్య,బూత్ అధ్యక్షులు గట్టు రాజు,బుడిగె మహేష్,పిట్టల మహేష్,జాడి రాజు,సుద్దాల సతీష్, పల్లె శ్రీనివాస్ రెడ్డి,మూడపల్లి కుమార్, గొల్లపల్లి శ్రీనివాస్ తదితరులు పాల్గొన్నారు.

## ధాన్యంలో తాలు ఉంటే
# క్లీనర్ల ద్వారా తొలగించి కొనుగోలు చేయాలి

**జిల్లా కలెక్టర్ ఆదర్శ్ సురభి ఆదేశం**



**వనపర్తి (ప్రతినిధి, నవంబర్ 15 (నినాదం)** వరి కొనుగోలు కేంద్రాల నిర్వాహకులు రైతులు తెచ్చిన ధాన్యంలో తాలు ఉంటే క్లీనర్ల ద్వారా తొలగించిన తర్వాతే కొనుగోలు చేయాలని జిల్లా కలెక్టర్ ఆదర్శ్ సురభి ఆదేశించారు. శనివారం జిల్లా కలెక్టర్ వనపర్తి మండలం పెద్దగూడెం గ్రామంలో ఏర్పాటు చేసిన ఐకెపి వరి కొనుగోలు కేంద్రాన్ని కూడా ఆకస్మికంగా తనిఖీ చేశారు. కొనుగోలు కేంద్రంలో నిర్వాహకులు రైతుల ధాన్యం రిజిస్ట్రేషన్కు సంబంధించిన రిజిస్టర్ నిర్వహణను పరిశీలించారు. రైతులు తెచ్చిన ధాన్యాన్ని తెచ్చినట్లుగా రిజిస్టర్లలో నమోదు చేయాలని, తేమ శాతాన్ని కూడా ప్రతిరోజు చెక్ చేసి రిజిస్టర్లో నమోదు చేయాలని సూచించారు. ఈ సందర్భంగా కలెక్టర్ మాట్లాడుతూ నిర్దేశించిన తేమ శాతం వచ్చిన వెంటనే కొనుగోలు చేసి ధాన్యాన్ని మిల్లులకు తరలించాలని సూచించారు. రైస్ మిల్లుకు తరలించిన అనంతరం అక్కడ వేగంగా అన్లోడ్ చేసి ట్రక్ షీట్లు తెప్పించుకొని రైతులకు వేగంగా నగదు పడే విధంగా చర్యలు తీసుకోవాలని పౌరసరఫరాల అధికారికి సూచించారు. అదేవిధంగా కొనుగోలు కేంద్రాల్లో రైతులకు ఇబ్బందులు కలగకుండా చూడాలని నిర్వాహకులకు సూచించారు. పాక్స్ కొనుగోలు కేంద్రం నిర్వాహకులు కూడా అక్కడికే వచ్చి ధాన్యం కొనుగోలు నిర్వహిస్తుండటంతో ఇబ్బందికరంగా ఉందని, ఐకెపి నిర్వాహకులు సమస్య వివరించడంతో ఆ విధంగా చర్యలు తీసుకోవాలని పౌరసరఫరాల అధికారికి కలెక్టర్ సూచించారు. జిల్లా పౌర సరఫరాల అధికారి కాశీ విశ్వనాథ్, తహసిల్దార్ రమేష్ రెడ్డి తదితరులు కలెక్టర్ వెంట ఉన్నారు.

# వయో వృద్ధులను హింసిస్తే చట్టపరంగా చర్యలు

**జిల్లా అదనపు కలెక్టర్ యాదయ్య**



**వనపర్తి ప్రతినిధి, నవంబర్ 15 (నినాదం)** : వయో వృద్ధులను హింసించిన వారిపై చట్టపరమైన చర్యలు తీసు కోవడం జరుగు తుందని అదనపు కలెక్టర్ (లోకల్ బాడీస్) యాదయ్య అన్నారు. వయో వృద్ధుల అంతర్జాతీ య దినోత్సవంలో భాగంగా శనివారం మహిళా, శిశు, విక లాంగుల, వయోవృద్ధుల శాఖ ఆధ్వర్యంలో పాలిటెక్నిక్ కళాశాల మైదానం నుండి బాలుర కళాశాల మైదానం వరకు వాకథాన్ ర్యాలీ నిర్వహించారు. ఈ ర్యాలీలో ముఖ్య అతిథులుగా అడిషనల్ కలెక్టర్ లోకల్ బాడీస్, డీఎస్పీ వెంకటేశ్వర రావు పాల్గొని జెండా ఊపి ర్యాలీని ప్రారంభించారు. ఈ సందర్భంగా అడిషనల్ కలెక్టర్ మాట్లాడుతూ వయోవృద్ధులను ఎవరు హింసిం చిన వారిపై చట్టపర చర్యలు తీసుకోవడం జరుగు తుందన్నారు. యువ త తమ తల్లిదండ్రులపై ప్రేమ అభిమానం చూ పించాలని, వృద్ధాప్యంలో వారి బాగోగులు చూడాలని సూచించారు. డీఎస్పీ మాట్లా డుతూ ఎవరైనా సీనియర్ సిటిజన్ హింసించినా, వారికి పోషణ, రక్షణ, లేని ఎడల సంబంధిత అధికారితో కేసు నమోదు చేయడం జరుగుతుందన్నారు.జిల్లా సంక్షేమ అధికారి కే.సుధారాణి, వయోవృద్ధులు, వయోవృద్ధుల సంఘాలు, విద్యార్థులు, ఐసిడిఎస్ సిబ్బంది పాల్గొన్నారు.

# ప్రజల మనిషి.. పేదల డాక్టర్ బాల కిష్టయ్య

**మాజీమంత్రి సింగిరెడ్డి నిరంజన్ రెడ్డి**



**వనపర్తి ప్రతినిధి, నవంబర్ 15 (నినాదం)** ప్రజల మనిషి.. పేదల డాక్టర్.. సోషలిస్ట్ అభ్యుదయ భావాలు కలిగిన అపర మేధావి డాక్టర్ బాలకిష్టయ్య అని మాజీ మంత్రి సింగిరెడ్డి నిరంజన్ రెడ్డి అన్నారు. మాజీ ఎమ్మెల్యే డాక్టర్ బాలకిష్టయ్య శత జయంతి సందర్భంగా శనివారం కుటుంబ సభ్యులు, నాయకులు, కార్యకర్తలతో కలిసి ప్రభుత్వ జనరల్ ఆసుపత్రిలో కాంస్య విగ్రహానికి పూలమాలలు వేసి నివాళులర్పించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ డాక్టర్ బాలకిష్టయ్య తన జీవితకాలం పేదల పక్షాన నిలబడి సేవలు అందించిన మహోన్నత శక్తి అని, సోషలిస్ట్ అభ్యుదయ భావాలు కలిగి కాంగ్రెస్ వ్యతిరేక రాజకీయాలు చేశారని అన్నారు. ప్రజలందరినీ కుటుంబ సభ్యులుగా భావిస్తూ వారి ఉన్నతికి, అభివృద్ధికి కృషి చేశారని అన్నారు. స్వాతంత్ర సమరయోధుడూ, సంఘసంస్కర్త సామాజిక న్యాయం, విద్యాభివృద్ధి వనపర్తి అభివృద్ధి చేశారని కొనియాడారు. ప్రజా డాక్టర్గా కొనసాగుతూ పట్టణ అభివృద్ధి సంస్థ స్థాపించి ప్రత్యేక రాజకీయాలలోకి వచ్చి సర్పంచిగా, మున్సిపల్ చైర్మన్ గా పట్టణానికి మంచినీటి సౌకర్యం, మౌలిక వసతులు, ఎందరికో ఉద్యోగాలు కల్పించి వనపర్తి పితామహునిగా పేరు తెచ్చుకున్నారని కొనియాడారు. ఎమ్మెల్యేగా మండలానికి జూనియర్ కళాశాల, మహిళా జూనియర్ కళాశాల, డిగ్రీ కళాశాల ఏర్పాటు చేసి విద్యాభివృద్ధికి తోడ్పడ్డారని అన్నారు. అనంతరం మాజీ మంత్రి సింగిరెడ్డి నిరంజన్ రెడ్డి స్వగృహంలో శతజయంతి ఉత్సవ కమిటీ సమావేశమైంది. ప్రజా డాక్టర్ బాలకిష్టయ్య సాహితీ కళా పోషణ, రాజకీయ జీవితం, ప్రజాసేవ, అభివృద్ధి పరంపర నేటి సమాజానికి తెలియజేయాలని శ్రేయోభిలాషులు, అభిమానులు ఒక కమిటీగా ఏర్పడి సంవత్సరం పాటు శతజయంతి ఉత్సవాలు నిర్వహించడం జరుగుతుందని అన్నారు. ఈ కార్యక్రమంలో కుటుంబ సభ్యులు డాక్టర్ భూపేష్ కుమార్, మాజీ ఐ.ఏ.యస్ దినకర్, మాజీ మున్సిపల్ వైస్ చైర్మన్ ప్రమీలమ్మ, మాజీ సర్పంచ్ జయంతి, సంజీవ్ ముదిరాజ్, సంజయ్, జిల్లా బీఆర్ఎస్ అధ్యక్షులు గట్టు యాదవ్, అధికార ప్రతినిధి వాకిటి శ్రీధర్, పట్టణ అధ్యక్షులు పలుస రమేష్ గౌడ్, కురుమూర్తి యాదవ్, నందిమల్ల అశోక్, బాల్ రామ్, వేణు రెడ్డి, సుధాకర్రెడ్డి, వీరయ్య, కృష్ణయ్య, అమర్నాథ్, శంకర్ గౌడ్, బైరోజు చంద్రశేఖర్, మాజీ జెడ్.పి.టి.సి రఘుపతి రెడ్డి, మాజీ కౌన్సిలర్స్ కాగితాల లక్ష్మీనారాయణ, బండారు కృష్ణ, నాగన్న యాదవ్, ఉంగ్లం తిరుమల్, ప్రేమ్ నాథ్ రెడ్డి, ఇమ్రాన్, కె.మాణిక్యం, జాత్రు నాయక్, జోహెబ్ హుస్సేన్, హిట్లర్ రాము, మంద రాము తదితరులు పాల్గొన్నారు.

# రైతులను ఇబ్బందులకు గురిచేస్తే చర్యలు

**ఎమ్మెల్యే తూడి మేఘారెడ్డి**



**వనపర్తి ప్రతినిధి, నవంబర్ 15 (నినాదం)** వరి ధాన్యం కొనుగోళ్లలో రైతులను ఇబ్బందులకు గురి చేస్తే కఠిన చర్యలు తప్పవని వనపర్తి శాసనసభ్యులు తూడి మేఘారెడ్డి పేర్కొన్నారు. శనివారం పెద్దమందడి మండలం పామిరెడ్డిపల్లి గ్రామంలో మహిళా సమైక్య ఆధ్వర్యంలో ఏర్పాటు చేసిన వరి ధాన్యం కొనుగోలు కేంద్రాన్ని ఆయన ప్రారంభించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ వరి ధాన్యం కొనుగోలు కేంద్రం నుంచి రైతుల ధాన్యాన్ని లారీల లోకి ఎత్తిన తర్వాత రైతులకు ఎలాంటి సంబంధం ఉండదని, ఏం సమస్యలున్నా కొనుగోలు కేంద్రంలోనే పరిష్కరించి ధాన్యాన్ని తీసుకోవాలని, మిల్లర్లతో రైతులకు ఎలాంటి సంబంధం లేదని ఎమ్మెల్యే చెప్పారు. కొనుగోలు కేంద్రాలలో అన్నదాతలకు ఎలాంటి ఇబ్బందులు లేకుండా చూసుకోవాల్సిన బాధ్యత నిర్వాహకులదేనని ఆయన అన్నారు. మిల్లర్లపై అధికారులు ప్రత్యేక దృష్టి సారించి ఎక్కడ ఎలాంటి ఇబ్బందులు లేకుండా ధాన్యం కొనుగోళ్లు కొనసాగించాలని ఎమ్మెల్యే అధికారులకు సూచించారు. ఈ కార్యక్రమంలో వనపర్తి వ్యవసాయ మార్కెట్ యార్డ్ అధ్యక్షులు శ్రీనివాస్ గౌడ్, ఉపాధ్యక్షులు రామకృష్ణారెడ్డి, మాజీ జెడ్పిటిసి సభ్యులు రమేష్ గౌడ్, మాజీ ఎంపీపీ రఘు ప్రసాద్, మాజీ సర్పంచ్ సిద్ధయ్య, ఎంపీడీవో, తాహసిల్దార్, ఏపీఎం, మహిళా సంఘం అధ్యక్ష, కార్యదర్శులు, కాంగ్రెస్ పార్టీ నాయకులు, కార్యకర్తలు తదితరులు పాల్గొన్నారు

## ఉద్యమకారులకిచ్చిన హామీలను
# వెంటనే అమలు చేయాలి

**- ఉద్యమకారుల ఫోరం మండల ప్రధాన కార్యదర్శి లింగమల్ల సడవలిరావు**



**మహాముత్తారం నవంబర్ 15(నినాదం):** తెలంగాణ ఉద్యమకారులకు ప్రభుత్వం ఇచ్చిన హామీలను వెంటనే అమలు చేయాలని మండల ఉద్యమకారుల ఫోరం ప్రధాన కార్యదర్శి లింగమల్ల సడ వలి రావు డిమాండ్ చేశారు. గత అసెం బ్లీ ఎన్నికల్లో కాంగ్రెస్ పార్టీ మేనిఫెస్టోలో తెలంగాణ ఉద్యమకారులకు ఇచ్చిన హామీల అమలు నేటి వరకు నోచుకోలే దన్నారు. తెలంగాణ ఉద్యమకారుల సంక్షేమ బోర్డు ఏర్పాటు చేసి ఉద్యమకా రులను గుర్తించి గుర్తింపు కార్డులు జారీ చేయాలన్నారు. ప్రతి ఉద్యమకారునికి 250 గజాల ఇంటి స్థలం మంజూరు చేయా లని, పెన్షన్లు ఇవ్వాలని, తెలంగాణ ఉద్యమకారుల సమస్యలు వెంటనే పరిష్కరించాలని ఆయన ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు. అలాగే తెలంగాణ ఉద్యమకారులందరూ జిల్లాలోని ప్రతి మండలంలోని స్థానిక ప్రజా ప్రతినిధులకు ఉద్యమకారుల సమస్యల పరిష్కారం కొరకు వినతి పత్రాలు అందజేయాలని ఆయన ఈ సందర్భంగా పిలుపునిచ్చారు.

## రాజీమార్గం ద్వారా
# కేసులను పరిష్కరించుకోవాలి


**ప్రధాన న్యాయమూర్తి సి.హెచ్ రమేష్ బాబు**



**జయశంకర్ భూపాలపల్లి బ్యూరో, (నినాదం):** వివిధ కేసుల్లోని ఇరువర్గాలు రాజీమార్గం ద్వారా పయనించి కేసులను పరిష్కారం చేసుకోవాలని జిల్లా ప్రధాన న్యాయమూర్తి, న్యాయ సేవాధికార సంస్థ చైర్మన్ సిహెచ్ రమేష్ బాబు తెలిపారు. కోర్టు ప్రాంగణాల్లో శనివారం స్పెషల్ లోక్ అదాలత్ నిర్వహించారు. ఈ సందర్భంగా ఏర్పాటు చేసిన సమావేశానికి ప్రధాన న్యాయమూర్తి ముఖ్యఅతిథిగా హాజరై మాట్లాడుతూ రాజీ మార్గాన్ని ఎంచుకోవడం ద్వారా కక్షిదారుల విలువైన సమయం డబ్బు వృధా కాకుండా ఉంటుందని అన్నారు. చిన్నచిన్న పంతాలు పట్టింపులకు పోయి పగలు ప్రతీకారాలు పెంచుకొని కేసుల్లో ఇరుక్కుని పోలీసులు కోర్టుల చుట్టూ తిరిగితే నష్టమే తప్ప లాభం ఉండదని ప్రతి ఒక్కరూ సోదరాభావంతో మెలగాలని సూచించారు. ఈ కార్యక్రమంలో సీనియర్ సివిల్ జడ్జి, న్యాయ సేవాధికార సంస్థ కార్యదర్శి ఏ.నాగరాజ్ , ప్రిన్సిపల్ జూనియర్ సివిల్ జడ్జి ఎస్. ఆర్. దిలీప్ కుమార్ నాయక్ , అడిషనల్ జూనియర్ సివిల్ జడ్జి జి. అఖిల, అడిషనల్ ఎస్పీ ఏ. నరేష్ కుమార్ , ఎక్సైజ్ సూపరింటెండెంట్ శ్రీనివాస్ , కాటారం డిఎస్పి సూర్యనారాయణ , గవర్నమెంట్ ప్లీడర్ బోట్ల సుధాకర్, అడ్వకేట్స్ బార్ అసోసియేషన్ అధ్యక్షులు శ్రీనివాస్ చారి, సీఐ నరేష్ కుమార్, ఇతర పోలీసు అధికారులు, న్యాయవాదులు, కక్షిదారులు, కోర్టు సిబ్బంది పాల్గొన్నారు.

## ఎల్టా ఇంగ్లీష్ ఒలంపియాడ్ పోస్టర్ ఆవిష్కరణ

**- జిల్లా విద్యాశాఖ అధికారి దక్షిణామూర్తి**



**దోర్నకల్/ మరిపెడ నవంబర్ 15(నినాదం న్యూస్):** మహబూబాద్ జిల్లా విద్యాశాఖ అధికారి కార్యా లయం లో జిల్లా విద్యాశాఖ అధికారి దక్షిణా మూర్తి చే ఎల్టా ఇంగ్లీష్ ఒలంపియాడ్ పోస్టర్ ఆవిష్కరించడం జరిగింది. ఈ సందర్భంగా వారు మాట్లా డుతూ ప్రభుత్వ పాఠశాలలో విద్యను అభ్యసిస్తున్న విద్యార్థిని విద్యార్థులకు ఆంగ్ల నైపుణ్యాన్ని పెంపొందించడానికి ఆంగ్ల ఉపా ధ్యాయులు అందరూ కూడా కృషి చేయాలని చెప్పారు. ఈ కార్యక్ర మంలో మహబూబాబాద్ ఎల్టా జనరల్ సెక్రెటరీ బయగాని రామ్మోహన్ మాట్లాడు తూ ఎల్టా తెలంగాణ, భారతి ఎయిర్టెల్ ఫౌండేషన్ సహకారంతో 15 -11- 2025 న పాఠశాల స్థాయి, 27 -11- 2025 న మండలస్థాయి 18-12- 2025 న జిల్లా స్థాయి 08-01-2026 న రాష్ట్ర స్థాయి పోటీలు నిర్వహించబడ తాయని, తద్వారా విద్యార్థుల్లో మానసిక ధైర్యం పెంపొందిం చడం, ఆంగ్లంలో అనర్గళంగా మాట్లాడడం, ఆంగ్ల భాష నైపుణ్యా న్ని పెంపొందించడం, ప్రపంచ పోటీని ఎదుర్కొనే విధంగా తయారు చేయడమే ధ్యేయంగా ఎల్టా పనిచేస్తుందని అన్నారు. ఏడి. వీ.రాజేశ్వర్, ఏసీజీఇ శ్రీరాములు,జిల్లా సైన్స్ అధికారి అప్పారావు,వివిధ పాఠశాలల గెజిటెడ్ ప్రధానోపాధ్యాయులు, ఎల్టా ఉపాధ్యక్షురాలు వి.శ్యామలాదేవి దేవుల పాల్గొన్నారు.

# ఆయిల్ పామ్ సాగు చేయండి..

## పత్తి వరికంటే అధిక లాభాలు పొందండి

**పతంజలి మేనేజర్ ప్రసాద్**



**మునుగోడు నవంబర్ 15 (నినాదం):** మును గోడు మండల పరిధిలోని కొంపెల్లి గ్రామం నందు రైతువేదికలో, రైతులకు ఆయిల్ ఫామ్ సాగుపై మరియు పత్తి రైతులు కు పత్తి అమ్ముకొనుట లో అవగాహన సదస్సును నిర్వహించారు. ఇట్టి కార్యక్రమంలో, పతంజలి మేనేజర్ ప్రసాద్ పాల్గొన్నారు. అనంతరం వారు మాట్లాడుతూ, ఎకరానికి 57 మొక్కలను నాటుకోవచ్చని పత్తి వరి పంటల కంటే అధిక లాభాలు పొందవచ్చునని తెలిపారు. మార్కెట్ సమస్య కూడా లేదని ఆ పంట కు ప్రభుత్వ ఆధ్వర్యంలో బై బ్యాక్ అగ్రిమెంట్ కూడా ఉంటుందని అన్నారు. కాబట్టి ఆయిల్ పామ్ ద్వారా ఇప్పటికే వేసిన రైతులు చెప్పిన ప్రకారం ఎకరానికి సుమారు 1 లక్ష నుండి 1 లక్షా 50 వేల వరకు నికర ఆదాయం వస్తుంది అని తెలియజేశారు. అదేవిధంగా కొంపల్లి క్లస్టర్ వ్యవసాయ విస్తరణ అధికారి పి యాదగిరి గౌడ్ మాట్లాడుతూ,ఎప్పుడూ సాంప్రదాయం బద్ధంగా వేసే పంటలనే కాకుండా పంట మార్పిడి విధానం కూడా చేయాలని అన్నారు. అలాగే నీటి వసతి కలిగిన రైతులు ఆయిల్ ఫామ్ సాగు చేయడం వలన అధిక లాభాలను పొందవచ్చని భారత దేశ జనాభా కనుగొనంగా పామాయిల్ ఉత్పత్తి లేనందువలన విదేశాల నుండి పామ్ ఆయిల్ ని దిగుమతి చేసుకోవడం జరుగుతుం దని ఆయన తెలిపారు. కాబట్టి తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వం లక్ష్యం అనుగుణంగా, రైతులు అధిక సంఖ్యలో ఆయిల్ ఫామ్ ని సాగు చేయాలని కోరారు. అదేవిధంగా పత్తి రైతులు ప్రస్తుతం పత్తిని అమ్ముకోవడానికి కాపాస్ కిసాన్ యాప్ ద్వారా స్లాట్ బుక్ చేసుకొని మాత్రమే పంట అమ్ముకోవాలని డెమో ద్వారా చూపెట్టడం జరిగింది. అదేవిధంగా ఇప్పటివరకు ఎకరాకు కేవలం ఏడు క్వింటాలను మాత్రమే సీసీఐ ద్వారా కొనుగోలు చేయడం జరిగింది. కానీ ఇప్పుడు కొంపెల్లి క్లస్టర్ నందు అధిక దిగుబడులు సాధించిన రైతులు అసౌకర్యం కలవకుండా ఏడు నుంచి 12 క్వింటాళ్ల వరకు పంట ధ్రువీకరణను ఆన్లైన్ ద్వారా సర్టిఫై చేయడం వల్ల రైతులు పండించిన పూర్తి పం టను అమ్ముకోవడం జరుగుతుందని తెలిపారు. అదేవిధంగా కౌలు రైతులు తమ యొక్క వివరా లను ఆన్లైన్లో రిజిస్ట్రేషన్ చేయించుకొని, తాము పండించిన పంటను తమ ఖాతాలోనే డబ్బులు జమ అయ్యేలా ఆన్లైన్లో రిజిస్ట్రేషన్ చేయడం జరుగుతుందని తెలిపారు. అదేవిధంగా మం డల వ్యవసాయ అధికారి ఎస్ పద్మజ మాట్లాడు తూ, సాంప్రదాయ పంటలనే కాకుండా పంట మార్పిడి ద్వారా అధిక దిగుబడులు సాధించవ చ్చని మరియు సేంద్రీయ వ్యవసాయాన్ని రైతు లందరూ పాటించాలని కోరారు. శివాలయం గుడి చైర్మన్ విజయేందర్ రెడ్డి మాట్లాడుతూ, పత్తి మిల్లు యాజమాన్యంతో మాట్లాడి రైతులకు ఎటువంటి అసౌకర్యం కలగకుండా చూస్తానని తెలిపారు.పి ఎసి ఎస్ మానిటరింగ్ ఆఫీసర్ టి రేణుక, సిఈవో పాలకూరి సుఖేందర్ గౌడ్, అశోక్ రెడ్డి , డైరెక్టర్ ఎం యాదయ్య, మండల వ్యవసాయ అధికారి ఎస్ పద్మజ, వ్యవసాయ విస్తరణ అధికారి పాలకూరి యాదగిరి గౌడ్, ఆలయ కమిటీ చైర్మన్ వెదిరే విజయేందర్ రెడ్డి, పామ్ ఆయిల్ ఫీల్డ్ అసిస్టెంట్ పి స్వామి, రైతులు మక్కెన అప్పారావు, దాం యాదయ్య, వీరమల్ల భాస్కర్ పాల్గొన్నారు.

## పిహెచ్‌సీ నల్లబెల్లిలో
# డా. సాంబశివరావు తనిఖీలు



**నల్లబెల్లి, నవంబర్ 15 (నినాదం):** వరంగల్ జిల్లా నల్లబెల్లి మండలంలో ఉన్న ప్రాథమిక ఆరోగ్య కేంద్రం (పిహెచ్‌సీ) లో ఆరోగ్య సేవల అమలు పరిస్థితిని డీఎంహెచ్ఓ డా. బీ. సంబశివరావు శనివారం పర్యవేక్షించారు. ఈ సందర్భంగా పిహెచ్‌సీ లో రోగులకు అందిస్తున్న వైద్య, ప్రసూతి, శిశు ఆరోగ్య సంరక్షణ, ఔషధాల లభ్యత, డ్యూటీ రోస్టర్ నిర్వహణ తదితర అంశాలను సమగ్రంగా పరిశీలించారు. వివిధ విభాగాల్లో నిర్వహిస్తున్న జాతీయ ఆరోగ్య కార్యక్రమాలు క్షయ నిర్మూలన, మలేరియా నివారణ, ఎన్‌సీడీ సేవలు, ఆయుష్మాన్ భారత్%-%హెల్త్ అండ్ వెల్‌నెస్ సెంటర్ కార్యకలాపాలు, మెంటల్ హెల్త్ ప్రోగ్రామ్, మాతృశిశు ఆరోగ్య సేవలు,తదితరాలపై అమలుస్థాయిని పరిశీలించి సంబంధిత రికార్డులను ధృవీకరించారు. సేవలలో మరింత మెరుగుదల కోసం సిబ్బందికి తగిన సూచనలు చేశారు. ప్రజలకు నాణ్యతతో కూడిన ఆరోగ్య సేవలు అందేలా జాగ్రత్తలు తీసుకోవాలని, సమయానుసారంగా రికార్డులను అప్‌డేట్ చేయాలని డీఎంహెచ్ఓ ఆదేశించారు. పర్యటనలో డాక్టర్ ఆచార్య ఆరోగ్య కేంద్ర సిబ్బంది పాల్గొన్నారు.

## సొంత నిధులతో రోడ్లు మరమ్మతులు చేయించిన కాంగ్రెస్ రాష్ట్ర నాయకులు



**మునుగోడు నవంబర్ 15 (నినాదం):** మునుగోడు నియోజకవర్గం. యాదాద్రి భువనగిరి జిల్లా, నారాయణపురం మండలం.సర్వేల్ నుంచి చౌటుప్పల్ వెళ్లే దారి పూర్తిగా గుంతలమయంగా మారడంతో, సర్వేల్ గ్రామ ప్రజలు సమస్యను కాంగ్రెస్ పార్టీ రాష్ట్ర నాయకులు చల్లమల్ల కృష్ణారెడ్డి దృష్టికి తీసుకొని వెళ్లగా వెంటనే స్పందించిన అయన, సర్వేల్ నుంచి అల్లందెవిచెరువు వరకు తన సొంత నిధులతో మరమ్మ తులు చేయించారు. రాష్ట్రంలో నే ఎంతో ప్రాముఖ్యత కలిగిన గురుకుల పాఠశాల ఉండడం తో పాఠశాలకు వచ్చే విద్యార్థుల తల్లిదండ్రులు ఇబ్బంది పడకూ డదనే ఉద్దేశ్యంతో రోడ్డు మర మ్మత్తు పనులను పూర్తి అయినా యి కాబట్టి అడగగానే జెసిబి మరియు డోజర్ తో పనులు పూర్తి చేయించినందుకు చలమ ల్ల కృష్ణా రెడ్డి కి గ్రామ ప్రజలు హర్షం వ్యక్తం చేశారు.

## వధూవరులను ఆశీర్వదించిన ఎమ్మెల్యే

**మిర్యాలగూడ నవంబర్ 15 (నినాదం) :** నల్గొండ జిల్లా మిర్యాలగూడ పట్టణం నందిపహాడ్ లోని టివిఎస్ఆర్ ఏసీ ఫంక్షన్ హాల్లో శనివారం జరిగిన మిర్యాలగూడకు చెందిన హోటల్ అసోసియేషన్ రాష్ట్ర ఆర్గనైజింగ్ కార్యదర్శి, లయన్స్ క్లబ్ డిస్టిక్ మాజీ చైర్మన్, డైమండ్ నేత్ర నిధి వ్యవస్థాపకులు లయన్ మాశెట్టి శ్రీనివాస్ గీత (డైమండ్) కూతురు అంతర్జాతీయ చెస్ క్రీడాకారిణి న్యాయవాది మాశెట్టి దివ్యశ్రీ వరుణ్ కుమార్ వివాహానికి ఎమ్మెల్యే బత్తుల లక్ష్మారెడ్డి (బిఎల్ఆర్) మాజీ ఎమ్మెల్యే జూలకంటి రంగారెడ్డి, మల్లేష్, రైస్ మిల్లర్స్ అసోసియేషన్ రాష్ట్ర ఉపాధ్యక్షులు కర్నాటి రమేష్, కీర్తి రైస్ ఇండస్ట్రీస్ ఎండి రేపాల అంతయ్య, ప్రముఖ రైస్ మిల్లర్ రాయిని శ్రీనివాస్, సామాజికవేత్త గుడిపాటి నవీన్, బిఆర్ఎస్ పార్టీ రాష్ట్ర నాయకులు అలుగుబెల్లి అమరేందర్ రెడ్డి, ఎస్.బి.ఆర్ ఫౌండేషన్ చైర్మన్, బిఆర్ఎస్ యువ నేత నల్లమోతు సిద్ధార్థ, ఎడవెల్లి శ్రీనివాస్ రెడ్డి (రాంబో) ముదిరాజ్ మహాసభ రాష్ట్ర ఆర్గనైజింగ్ కార్యదర్శి లయన్ కోల సైదులు ముదిరాజ్, లయన్స్ క్లబ్ మాజీ డిస్టిక్ గవర్నర్ కేవన్ ప్రసాద్, ముక్కపాటి వెంకటేశ్వరరావు, డాక్టర్లు శ్రీనివాస్ రాజు, జాడిరాజు, తోపాటు కోటేశ్వరరావు, పట్టణ కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులు నూకల వేణుగోపాల్ రెడ్డి, నాయకులు పాతూరి శరత్, సిద్దు నాయక్, బిజెపి నాయకులు సాధినేని శ్రీనివాసరావు, బంటు సైదులు ముదిరాజ్, దొండపాటి వెంకట్ రెడ్డి, వనం మదన్ మోహన్, సత్య ప్రసాద్, రేపాల పురుషోత్తంరెడ్డి, చిలుకూరి శ్యామ్, న్యాయవాది గూడూరు శ్రీనివాసరావు, తెలంగాణ మట్టి మనిషి వేనేపల్లి పాండురంగారావు, లయన్స్ క్లబ్ అధ్యక్ష కార్యదర్శులు నాయుడు, వర్షిత హాస్పిటల్ ఎండి కూటాల రాంబాబు, సామా శ్రీనివాస్, యనగండ్ల లింగయ్య, బంజారా ఉద్యోగుల సంఘం రాష్ట్ర కన్వీనర్ మాలోతు దశరథ్ నాయక్, రిటైర్డ్ గెజిటెడ్ హెచ్ఎం చాపల శ్రీనివాస్, వాసవి వనిత క్లబ్ ఉప్పల సేవిత ఉప్పల శ్రీనివాస్, అభ్యాస్ విద్యాసంస్థల చైర్మన్ వంగాల నిరంజన్ రెడ్డి, వివిధ పాఠశాలల కరస్పాండెంట్లు కందాల శ్రీనివాస చారి, వరప్రసాద్, ఓరుగంటి శ్యాంసుందర్, మహమ్మద్ ఖాన్, వెంకట్, త్రిపురారం ఆల్ఫా స్కూల్ ప్రిన్సిపాల్ సలీం, అక్షిత జాతీయ దినపత్రిక చైర్మన్ ఎం దాస్, ప్రింట్ అండ్ ఎలక్ట్రానిక్ మీడియా సీనియర్ జర్నలిస్టులు, నాయకులు హాజరై వధూవ రులను ఆశీర్వదించారు.

## చేప పిల్లల పంపిణీకి
# ఆన్‌లైన్‌లో దరఖాస్తు చేసుకోండి

**జిల్లా మత్స్యశాఖ అధికారి లక్ష్మప్ప**

**వనపర్తి ప్రతినిధి, నవంబర్ 15 (నినాదం):** 2025-26 సంవత్సరానికి చేపపిల్లల పంపిణీ కోసం ఆసక్తి గల చేపపిల్లల సరఫరాదారులు వనపర్తి జిల్లా టెండర్లలో పాల్గొనేందుకు ఆన్లైన్లో దరఖాస్తు చేసుకోవాలనీ జిల్లా మత్స్యశాఖ అధికారి బి.లక్ష్మప్ప కోరారు.వనపర్తి జిల్లాలో మత్స్యశాఖ ఆధ్వర్యంలో ప్రతి సంవత్సరం లాగే ఈ సంవత్సరం 2025-26 కు గాను చేపపిల్లల సరఫరా నిమిత్తము %వ%-ప్రొక్యూర్మెంట్ ప్లాట్ ఫాం, తెలంగాణ ద్వారా బిడ్లు ఆహ్వానించడం జరిగిందని, కానీ చేపపిల్లలు సరఫరా చేయుటకు ఎవరు ముందుకు రానందున తిరిగి బిడ్లు ఆహ్వానించడమైనదని ఆయన తెలిపారు. ఇందులో తేది 17.11.2025 నుండి బిడ్ డాక్యుమెంట్ ను డౌన్లోడ్ చేసుకోవచ్చుని, ప్రీ బిడ్ కు సంబందించిన మీటింగ్ వనపర్తి అదనపు కలెక్టర్ (రెవిన్యూ) చాంబర్ లో తేది 18.11.2025 న ఉదయం 11 గం. తర్వాత జరుగుతుందని, అదేరోజు బిడ్ సమర్పణ ఉదయం 11 నుంచిప్రారంభమవుతుందన్నారు.

## ప్రీ-మెట్రిక్ స్కాలర్షిప్‌కు
# దరఖాస్తుల ఆహ్వానం

**వనపర్తి ప్రతినిధి, నవంబర్ 15 (నినాదం)** ఆర్థికంగా వెనుకబడిన తరగతు ల కుటుంబాల పిల్లల విద్యాభివృద్ధికి బీసీ సంక్షేమశాఖ అండగా నిలుస్తోందని జిల్లా వెనుకబడిన తరగతుల అభివృద్ధి అధికారి ముజాహిద్ ఖాన్ తెలిపారు. 2025-26 విద్యాసంవత్సరానికి గాను 9, 10వ తరగతుల బీసీ, ఈబీసీ విద్యా ర్థుల కోసం ప్రీ-మెట్రిక్ స్కాలర్షిప్ పథ కం కింది ప్రభుత్వ జడ్పీహెచ్ఎస్, ఎయి డెడ్, మున్సి పల్ పాఠశాలల్లో చదువు తున్న అర్హులైన విద్యార్థులు తప్పనిసరిగా https://telan-ganaepass. cgg.gov.in వెబ్సైటు ద్వారా ఆన్లైన్ దరఖాస్తులు సమర్పించా లని కోరారు. ఈ విషయంలో పాఠశాలల ప్రధానోపా ధ్యాయులు విద్యార్థులకు సహ కరించాలని, అర్హులైన ప్రతి విద్యార్థికి రూ.4,000 ప్రీ-మెట్రిక్ స్కాలర్షిప్ మంజూరు చేస్తామని ముజాహిద్ ఖాన్ పేర్కొన్నారు. దరఖాస్తుకు అవసరమైన పత్రాల విషయంలో విద్యార్థులు పూర్తి జాగ్రత్త వహించాలని ఆయన వివరిం చారు.

ఆధార్ కార్డు, కుల ధృవపత్రం, ఆదాయ ధృవపత్రం (గ్రామీణ ప్రాంతాల విద్యార్థులకు రూ.1 లక్ష 50 వేల లోపు, పట్టణ ప్రాంతాల విద్యార్థులకు రూ.2 లక్షల లోపు), పాస్పోర్ట్ సైజు ఫోటో, బ్యాంకు పాస్బుక్ కాపీ, స్టడీ సర్టిఫికేట్, ఆన్లైన్ దరఖాస్తు హార్డ్ కాపీ పత్రాలను పూర్తిగా జతపరచాలని సూచించారు. ఆన్లైన్ దరఖాస్తు అనంతరం అభ్యర్థులు తమ ధృవీకరణ పత్రాలతో కూడిన హార్డ్ కాపీలను వనపర్తి జిల్లా కలెక్టరేట్ లోని జిల్లా వెనుకబడిన తరగతుల అభివృద్ధి కార్యాలయంలో తప్పనిసరిగా అందజే యాలని కోరారు. పత్రాలు అసం పూర్ణం గా ఉంటే దరఖాస్తులు తిరస్కరణకు గురయ్యే అవకాశం ఉన్నందున విద్యా ర్థులు అప్రమత్తంగా ఉండాలని సూచిం చారు

# సీఎం రిలీఫ్ చెక్కుల పంపిణీ



**నల్లబెల్లి మండలం (నినాదం):** వరంగల్ జిల్లా నల్లబెల్లి మండలంలో గుండ్లపహాడ్ గ్రామంలో తెలంగాణ రాష్ట్ర ముఖ్యమంత్రి ఎనుముల రేవంత్ రెడ్డి సహాయ నిధి కింద మంజూరైన చెక్కులను నర్సంపేట నియోజకవర్గ గౌరవ ఎమ్మెల్యే దొంతి మాధవరెడ్డి ఆదేశాల మేరకు శనివారం గుండ్లపహాడ్ గ్రామంలో లబ్ధిదారులకు అందజేశారు. గ్రామంలో ప్రత్యేక కార్యక్రమం ఏర్పాటు చేసి లబ్ధిదారుల చేతికి చెక్కులను అప్పగించారు. లబ్ధిదారులు, చింత బాబు 1,00,000 రూపాయలు, పెంతల కుమారస్వామి 20,000 రూపాయ లు నాన్న బోయిన రవి 12, 000రూపాయలు సహాయం అందుకోవడంతో లబ్ధిదారులు ఎమ్మెల్యే దొంతి మాధవ రెడ్డి కృతజ్ఞతలు తెలిపారు. కార్యక్రమంలో గ్రామ మాజీ సర్పంచ్ కర్నూరి కట్టయ్య, నల్లబెల్లి మండల యువజన కాంగ్రెస్ అధ్యక్షులు పురుషోత్తం సురేష్, గ్రామ పార్టీ అధ్యక్షులు గోవింద రంజిత్, కక్కర్ల రమేష్, పెంతల బుచ్చిరెడ్డి, ఎండీ కాజా, పొన్నం రాజకుమార్, గుండెబోయిన సునీల్, గుండెబోయిన ప్రవీణ్, సాంబయ్య, రవి తదితరులు పాల్గొన్నారు.

# 16న సర్వ బ్రాహ్మణ సంఘ కార్తీక సమారాధన

**కోదాడ( నినాదం):** కోదాడ పట్టణంలోని సర్వ బ్రాహ్మణ సేవా సమాజం ఆధ్వ ర్యంలో సంఘ భవ నంలో ఈనెల 16న కార్తీక సమారా ధన వనభోజన మహో త్సవం నిర్వహించ నున్నట్లు సంఘ బాధ్యులు తుంగతుర్తి శేషగిరిరావు సాధు సుబ్రహ్మణ్యం కొండపల్లి నర్సింగరావులు పేర్కొన్నారు... ఈ సమారాధనకు నియోజక వర్గ వ్యాప్తంగా ఉన్న బ్రాహ్మణ బంధువులందరూ కుటుంబ సభ్యులతో కలిసి హాజరుకావాలని వారు కోరారు.. ఇదే ఆహ్వానంగా భావించి కార్తీక సమారా ధనను విజయవంతం చేయాలని వారు కోరారు

## దాతల సహకారంతో అన్నదానం



**కోదాడ/అనంతగిరి (నినాదం):**

అనంతగిరి మండల కేంద్రంలోని పురాతన గుట్టపై తెలంగాణ శబరిమల పేరుగాంచిన హరిహర పుత్ర అయ్యప్ప స్వామి దేవాలయంలో అఖిలభారత అయ్యప్ప దీక్ష ప్రసార సమితి సూచనలతో58 రోజులపాటు నిర్వహిస్తున్న అన్న ప్రసాద వితరణ కార్యక్రమం నిర్విఘ్నంగా కొనసాగుతుంది. శనివారం సైతం ఈ అన్న ప్రసాద వితరణ కార్యక్రమానికి 275 మంది స్వాములు బిక్ష ను స్వీకరించారు. 40వ రోజు దాతలుగా భద్రంరాజు వెంకటేశ్వర్ రావు, ప్రసన్నలక్ష్మీ వారి కూతురు, హిమజ, కుమారు డు సాయి ప్రణీత్ ,అమీనాబాద్ గ్రామానికి చెందిన నలమాద ఉదయ కిరణ్ పుట్టినరోజు సందర్భంగా నలమాద గురవయ్య - లక్ష్మీ, రాగి ణి వ్యవహరించారు..దాతల సహకారం తోనే ఈ కార్యక్రమాన్ని నిర్వహిస్తున్నామని ట్రస్ట్ చైర్మన్ కొండపల్లి వాసు గురుస్వామి తెలిపారు.

# రైతులందరూ పంట మార్పిడిపై దృష్టి సారించాలి

**వాణిజ్య పంటలతో భూములు సారవంతం**

**ఆయిల్ పామ్ సాగుకు చీడపీడలు సోకే ఆస్కారం తక్కువ**

**ఎమ్మెల్యే చింతకుంట విజయ రమణారావు**



**సుల్తానాబాద్, నవంబర్ 15(నినాదం):** రైతులందరూ పంట మార్పిడి పై దృష్టి సారించాలని పెద్దపల్లి ఎమ్మెల్యే చింతకుం ట విజయ రమణా రావు స్పష్టం చేశారు. వాణిజ్య పంటలతో భూసా రం పెరుగుతుం దని రైతులకు పిలుపునిచ్చారు. సు ల్తానా బాద్ మండలం చిన్నకల్వల ప్రాథమిక వ్యవసాయ సహకార సంఘం ఆధ్వర్యంలో నిర్వహించిన 72వ అఖిల భారత సహకార సంఘం వారో త్సవాలకు ముఖ్య అతిథిగా హాజరయ్యారు. ముందుగా వరిధాన్యం కొనుగోలు కేంద్రాన్నిప్రారంభించా రు. అనంతరం జిల్లా ఉద్యాన, వ్యవసాయ, జిల్లా సహకార, ప్యాక్, తిరుమల ఆయిల్ కెం ఇండియా ప్రైవేట్ లిమిటెడ్ ఆధ్వర్యంలో నిర్వహించిన ఆ యిల్ ఫామ్ సాగుపై అవగాహన సదస్సు కార్యక్ర మంలో పాల్గొని రైతులకు పలు సూచనలు చేశా రు. అనంతరం ఆయన మాట్లాడుతూ,రైతులు వ రితో పాటు ఆరుతడి పంటలకు ప్రాధాన్యతను ఇ వ్వాలని, ఆరుతడి పంటల ద్వారా అధిక లాభా లు అర్జించవచ్చునని పేర్కొన్నారు. నిత్యం వరి వే యడం ద్వారా భూమిలో ఉన్న సారవంతం పూర్తి గా పోయి భూములు సౌడు భూములుగా మారు తున్నాయని అన్నారు. సేంద్రియ ఎరువుల ద్వా రా భూము లు సారవంతంగా మారే అవకాశాలు ఉన్నాయని అధిక యూరియా వాడడం ద్వారా దిగుబడులు సైతం తగ్గుతున్నాయని పేర్కొన్నా రు. రైతులకు ఉన్న భూములలో కొంత భాగం ఇ తర పంటలకు మార్చు కోవాలని సూచించారు. ఈ కార్యక్రమంలో జిల్లా గ్రంథాలయ సంస్థ చైర్మన్ అంతటి అన్నయ్య గౌడ్, వ్యవసాయ మార్కెట్ క మిటీ చైర్మన్ మినుపాల ప్రకాష్ రావు, సింగిల్ విండో చైర్మన్ మోహన్ రావు,పన్నాల రాములు, పడాల అజయ్ గౌడ్, ఏరుకొండ తిరుపతి గౌడ్, గుర్రం అజయ్ గౌడ్, సీ ఈవో వల్ల కొండ రమేష్ తో పాటు పాలక మండ లి సభ్యులు,కాంగ్రెస్ పార్టీ నాయకులు, కార్యకర్త లు, రైతులతో పాటు పలు వురు పాల్గొన్నారు.

## 14 నుంచి సహకార వారోత్సవాలు

**కలెక్టర్ కోయ శ్రీ హర్ష**



**పెద్దపల్లి, (ప్రతినిధి నవంబర్ 15 (నినాదం):** నవంబర్ 14 నుంచి 20 వరకు సహకార వారోత్సవాలు నిర్వహిస్తున్నామని జిల్లా కలెక్టర్ కోయ శ్రీ హర్ష తెలిపారు. 72వ అఖిల భారత సహకార వారోత్సవాల పోస్టర్ ను జిల్లా కలెక్టర్ కోయ శ్రీ హర్ష శనివారం కలెక్టరేట్ లోని తన చాంబర్లో ఆవిష్కరించారు. జిల్లా కలెక్టర్ కోయ శ్రీ హర్ష మాట్లాడుతూ, సహకార సంస్థల ద్వారా ఆత్మనిర్భర్ భారత్ అనే నినాదంతో సహకార వారోత్సవాలు వారం రోజుల పాటు ఒక్కో అంశంతో నిర్వహించడం జరుగుతుందని తెలిపారు. నవంబర్14న కార్యకలాపాల సామర్థ్యం,భద్రత, పారదర్శకతను పెంపొందించడానికి డిజిటలైజేషన్ ప్రోత్సాహం,నవంబర్15 త్రిభువన్ సహకార విశ్వవిద్యాలయం-పరిశోధన, శిక్షణ ద్వారా సహకార విద్య పరివర్తన నిర్వహిస్తామని అన్నారు. నవంబర్16న సహకార సంఘాల ద్వారా గ్రామీణాభివృద్ధిని బలోపేతం చేయడం నవంబర్ 17న భారతదేశ సహకార సంస్థలకు జాతీయ సహకార విధాన వ్యవస్థ, నిర్మాణాత్మక అవసరం ఉంటుందని తెలిపారు.నవంబర్18న సహకార వ్యవస్థాపకత ద్వారా హస్తకళలు, చేనేత,కార్మిక,మత్స్య సంపదతో సహా యువత, మహిళలు బలహీన వర్గాల సాధికారత సాధించాలని అన్నారు.నవంబర్19న టూరిజం,ఆరోగ్యం,గ్రీన్ ఎనర్జీ రంగాలలో సహకార సంస్థలు-కిచెన్ వంటి కొత్త రంగాల్లో సహకార సంఘాల విస్తరణ,నవంబర్ 20న వ్యాపార పోటీ శక్తికి అనుగుణంగా సహకార వ్యాపార నమూనాలలో ఆవిష్కరణ ఉంటుందని తెలిపారు. ఈ కార్యక్రమంలో జిల్లా సహకార అధికారి శ్రీమాల తదితరులు పాల్గొన్నారు.

## స్పెషల్ లోక్ అదాలత్

**పెద్దపల్లి ప్రతినిధి నవంబర్ 15 (నినాదం):** జిల్లా న్యాయ సేవ సంస్థ చైర్మన్ సునీత కుంచాల ఆదేశానుసారం శనివారం పెద్దపల్లి జిల్లాలో ఉన్న అన్ని న్యాయస్థానాలలో స్పెషల్ లోక్ అదాలత్ నిర్వహించారు.లోక్ అదాలత్ లో మొత్తం 1349 కేసులు, సివిల్, పోలీస్ చెక్ బౌన్స్ కేసులు,మోటార్ వెహికల్ యాక్సిడెంట్ కేసులు సమ్మరీ ట్రయల్ కేసులు రాజీమార్గం ద్వారా పరిష్కరించబడ్డాయి.ఈ స్పెషల్ లోక్ అదాలత్ ద్వారా మోటార్ వాహన చట్టం బాధితులకు 24 లక్షల పరిహారము అందించబడినదని తెలిపినారు.జిల్లా లోక్ అదాలత్ న్యాయమూర్తులు న్యాయవాదులు పోలీస్ సిబ్బంది కక్షిదారులు అందరూ పాల్గొన్నారు. అలాగే 446 కేసులు పెద్దపెల్లి సంబంధించినవి 171 కేసులు సుల్తానాబాద్,ఓదెల కోర్టులకు సంబంధించినవి 205 కేసులు మంథని కోర్టులకు సంబంధించినవి 527 కేసులు గోదావరి ఖని కోర్టుకు సంబంధించినవి అని తెలిపినారు.

## రాజీ మార్గంతో కేసులు పరిష్కారం

**జడ్జి దుర్గం గణేశ్**

**సుల్తానాబాద్,నవంబర్ 15 (నినాదం):** లోక్ అదాలత్ లో రాజీ మార్గం ద్వారా కేసులను పరిష్కరించుకోవచ్చునని జూనియర్ సివిల్ జడ్జి దుర్గం గణేశ్ అన్నారు. మండల న్యాయ సేవాధికార సంస్థ ఆధ్వర్యంలో స్థానిక కోర్టు ఆవరణలో శనివారం జడ్జి దుర్గం గణేశ్ స్పెషల్ లోక్ అదాలత్ నిర్వహించారు. ఈ సందర్భంగా జడ్జి గణేష్ మాట్లాడుతూ ఇరువర్గాలకు సమ న్యాయం జరుగుతుందని, ఇరు పక్షాల అంగీకారంతో కేసులను పరిష్కరించుకోవచ్చని అన్నారు. స్పెషల్ లోక్ అదాలత్ లో పలు క్రిమినల్ కేసులు, కుటుంబ వివాదాలు, భూమి తగాదాలు, ప్రమాదాలు,చెక్ బౌన్స్ కేసులకు సంబంధించి (5 4) కేసులు పరిష్కరించారని కోర్టు అధికారులు తెలిపారు. ఈ కార్యక్రమంలో బార్ అసోసియేషన్ అధ్యక్షుడు మేకల తిరుపతి రెడ్డి, ప్రధాన కార్యదర్శి బోయిని భూమయ్య, ఏపీపీ వ్యాం ప్రదీప్ రా వు, ఏజీపీ దూడం ఆంజనేయులు, మాడూరి ఆంజనేయులు,చీకటి సంతోష్ కుమార్,న్యాయవాదులు ఆలూరి శ్రీనివాస రావు,వొడ్నాల రవీందర్,ఆకారపు సరోత్తం రెడ్డి,అవు నూరి సత్యనారాయణ, జోగుల రమేష్, సా మల రాజేంద్ర ప్రసాద్,వేముల స్నేహ,మదూరి పృథ్వీ, కోర్టు సిబ్బంది,పోలీస్ సిబ్బంది పాల్గొన్నారు.

## క్రీడల్లో రాణిస్తే ఉజ్వల భవిష్యత్

**జిల్లా టేబుల్ టెన్నిస్ అధ్యక్షుడు కోడంఅజయ్**

**సుల్తానాబాద్,నవంబర్ 15(నినాదం):** క్రీడల్లో రాణిస్తే ఉజ్వల భవిష్యత్తు ఉంటుందని పె ద్దపల్లి జిల్లా టేబుల్ టెన్నిస్ అధ్యక్షుడు కోడెం అ జయ్ విద్యార్థులకు పిలుపునిచ్చారు.సుల్తానాబా ద్ మున్సిపల్ కేంద్రంలోని ఇండియన్ పబ్లిక్ పాఠ శాలలో శనివారంపెద్దపల్లిజిల్లా టేబుల్ టెన్నిస్ అ సోసియేషన్ ఆధ్వర్యంలో నిర్వహించినపోటీలకు జిల్లాలోని వివిధ పాఠశాల నుంచి 100 మంది వి ద్యార్థిని విద్యార్థులు పాల్గొన్నారు.ఈసందర్భంగా మాట్లాడుతూ, విద్యార్థులు చదువుతో పాటు క్రీడ ల్లో రాణించాలని, లక్ష్యం దిశగా ముందుకు సాగా లని, టేబుల్ టెన్నిస్ ఆడడం వల్ల మెదడు చురు కుగా పనిచేస్తుందని అన్నారు. రాష్ట్రస్థాయిలో వి జయం సాధించి మంచి పేరు తీసుకురావాలని అ న్నారు.ఐపీఎస్ అధినేతలు మా టేటి కృష్ణప్రియ సంజీవ్ కుమార్,స్పోర్ట్స్ క్లబ్ అ ధ్యక్షులు ముస్త్యాల రవీందర్, టేబుల్ టెన్నిస్ జి ల్లా కార్యదర్శి బొల్లి సత్యనారాయణ, అసోసియే షన్ కోశాధికారి గోపికృష్ణ, సహాయ కార్యదర్శి ప్రణ య్,తిరుపతి,పీఈటీలు ఆసియా,శేఖర్ వెంకటే ష్ పాల్గొన్నారు.

**బిర్సా ముండా జయంతి..**

## నివాళులర్పించిన బిజెపి నాయకులు



**నిర్మల్ ప్రతినిధి, నవంబర్ 15.(నినాదం):** గిరిజన నాయకులు, స్వాతంత్ర్య సమరయోధులు శ్రీ బిర్సా ముండా150వ జయంతి సందర్భంగా నిర్మల్ జిల్లా కేంద్రంలోని ఎమ్మెల్యే క్యాంప్ కార్యాలయంలో బీజేపీ నాయకులు వారి చిత్రపటానికి పూలమాల వేసి ఘనంగా నివాళులర్పించారు. ఈ సందర్భంగా బీజేపి నాయకులు మాట్లాడుతూ గిరిజనుల హక్కుల కోసం, బ్రిటిషర్లను ఎదిరించిన గొప్ప మహనీయుడు బిర్సా ముండా అని కొనియాడారు. గతంలో కాంగ్రెస్ ప్రభుత్వం ఎందరో నిజమైన స్వాతంత్ర్య సమరయోధుల చరిత్రను బయటికి రాకుండా చేసిందని అన్నారు. నేడు కేంద్రంలోని బీజేపీ ప్రభుత్వం ప్రతి చరిత్రకారునికి, స్వాతంత్ర్య సమరయోధులకు గుర్తు చేసుకుని ఘనంగా నివాళులర్పిస్తుందని అన్నారు. ఈ కార్యక్రమంలో సీనియర్ నాయకులు రావుల రాంనాథ్, మెడిసిమ్మ రాజు,జిల్లా ప్రధాన కార్యదర్శిలు కరిపే విలాస్, చిన్నా రెడ్డి,జిల్లా కార్యదర్శి, పుస్పూర్ నర్సారెడ్డి, పట్టణాధ్యక్షులు ఆకుల కార్తీక్, బీజేవైఎం జిల్లా అధ్యక్షుడు ఒడిసెల అర్జున్,పట్టణ ప్రధాన కార్యదర్శి కొండాజి,శ్రావణ్, కార్యదర్శి గంజి రాజు, ఉపాధ్యక్షుడు, జాప,ప్రసాద్,తదితరులు పాల్గొన్నారు

## స్వాతంత్ర సమరయోధుడు బీర్సా ముండా జయంతి



**నిర్మల్ ప్రతినిధి, నవంబర్ 15,( నినాదం) :** నిర్మల్ కలెక్టరేట్‌లో శనివారం బిర్సా ముండా జయంతి వేడుకలు ఘనంగా నిర్వ హించారు. జయంతి వేడుకలలో భాగం గా జిల్లా అదనపు కలెక్టర్ (రెవెన్యూ) కిషోర్ కుమార్ పాల్గొని, బిర్సా ముండా చిత్రపటా నికి పూలమాలలు వేసి నివాళులు అర్పించా రు. అనంతరం అదనపు కలెక్టర్ మాట్లాడు తూ, ఆదివాసుల హక్కులు, ఆత్మగౌరవం కోసం పోరాడిన గొప్ప వ్యక్తి బిర్సా ముండా అని కొనియాడారు. ప్రతి ఒక్కరూ బిర్సా ముండా ఆశయ సాధనకు కృషి చేయాలని చెప్పారు. ఆదివాసుల హక్కుల కోసం ఎన్నో ఉద్యమాలు చేశారని గుర్తు చేశారు. బిర్సా ముండా వంటి మహనీయుల జయంతి వేడుకలు అధికారికంగా నిర్వహించడం గొప్ప విషయం అని తెలిపారు. ఈ జయంతి వేడుకలలో సిపిఓ జీవరత్నం, బిసి, మైనారిటీ సంక్షేమ అధికారులు శ్రీనివాస్, మోహన్ సింగ్, గిరిజన సంక్షేమ కార్యాలయ అధికారులు శివాజీ, పలువురు కుల సంఘాల నాయకులు, ఇతర అధికారులు, సిబ్బంది, తదితరులు పాల్గొన్నారు.

**కూతురు పుట్టిన రోజుకు**

## గొప్పగా ఆలోచన చేసిన తండ్రి




**నిర్మల్ ప్రతినిధి, నవంబర్ 15.(నినాదం) :** సమాజంలో కొంతమంది కూతురు పుట్టగానే బాధపడే ఈ రోజుల్లో (భారంగా భావించే) ఈ రోజుల్లో తన కూతురిపై ఉన్న ప్రేమతో పుట్టిన రోజున బస్సే బుక్ చేసాడు.ఆర్టీసీ నిర్మల్ డిపో ఆధ్వర్యంలో శనివారం అప్ అండ్ టౌన్ ఒకరికి 300/- రూ!! ల కు బాసర టూర్ ప్యాకెజ్ బస్ అని పేపర్లో వేయడం జరిగింది.నాగుల మారుతి రెడ్డి అక్కాపూర్ నివాసి. ఆయన కుమార్తె అయిన ఆర్నిక పుట్టిన రోజు 15 నవంబర్ రోజు బస్సులోని 55 సీట్లు తనే కొనుక్కుని అక్కాపూర్ ప్రభుత్వ పాఠశాల పిల్లలని బాసర కు పంపాడు. తన కూతురు ఆర్నిక పుట్టిన రోజులు ఇంకా ఎన్నో జరపుకువాలని ఆమె ఆయురారోగ్యాలతో కలకాలం జీవించాలని పలువురు దీవించారు. ప్రవేట్ పాఠశాల లో చదివే పిల్లలను వారి పేరెంట్స్ కారు లల్లో తిప్పుతారు.కాని ప్రభుత్వ పాఠశాల లలో చదివే పిల్లలు చాలా మట్టుకు పేద వారుంటారని అందుకే ఈ నిర్ణయం తీసుకుంట్లు ఆర్నిక తండ్రి మారుతి రెడ్డి తెలిపారు.ఇలాగే మారుతి రెడ్డి ని స్ఫూర్తిగా తీసుకొని ఎవరైనా అనాథ పిల్లలకు ఏదయినా ఒక యాత్ర చూయించడానికి ముందుకు రావాలని డిపోమేనేజర్ కే పండరి తెలిపారు.ఈ టూర్ ప్యాకేజి ని ఒక్కడే బుక్ చేసునందులకు డిపోమేనేజర్ మారుతి రెడ్డి ని అభినందించారు.

**షెడ్యూల్డ్ కులాల విద్యార్థులు**

**ఉన్నత విద్యను అభ్యసించే దిశగా ప్రోత్సహించాలి**

**-వడ్డేపల్లి రామచందర్, లవ్ కుశ్‌కుమార్**



**కాగజ్ నగర్ నినాదం నవంబర్ 15:** షెడ్యూల్డ్ కులముల విద్యార్థులు ఉన్నత విద్యను అభ్యసించే దిశగా ప్రోత్సహించాలని జాతీయ కమిషన్, సామాజిక న్యాయం %మ% సాధికారత మంత్రిత్వ శాఖ సభ్యులు వడ్డేపల్లి రామచందర్, లవ్ కుశ్ కుమార్ అన్నారు. శనివారం కొమురం భీం జిల్లా పర్యటనలో భాగంగా జిల్లా కలెక్టర్ వెంకటేష్ ధోత్రే,కాగజ్ నగర్ సబ్ కలెక్టర్ శ్రద్ధ శుక్లా, షెడ్యూల్డ్ కులాల సహకార సంస్థ ఈ. డి. సురేష్ కుమార్, జిల్లా షెడ్యూల్డ్ కులాల అభివృద్ధి అధికారి సత్యజిత్ మండల్ లతో కలిసి జిల్లాలోని కాగజ్ నగర్ మండల కేంద్రంలోని సాంఘిక సంక్షేమ పాఠశాలలు, వసతి గృహాల సందర్శించి షెడ్యూల్డ్ కులాల విద్యార్థుల సంక్షేమం, వసతి గృహ సదుపాయాలు, విద్యా ప్రమాణాలపై అధికారులతో సమీక్షించారు. ఈ సందర్భంగా జాతీయ కమిషన్ సభ్యులు మాట్లాడుతూ షెడ్యూల్డ్ కులముల విద్యార్థులకు సకల సదుపాయాలు కల్పించి ఉన్నత విద్యను అభ్యసించే దిశగా ప్రోత్సహించాలని తెలిపారు. ప్రభుత్వం అమలు చేస్తున్న మెనూ ప్రకారం పౌష్టిక ఆహారం అందిస్తూ వారి ఆరోగ్యం పట్ల ప్రత్యేక శ్రద్ధ వహించాలని, విద్యార్థులకు అర్థమయ్యే రీతిలో విద్యాబోధన చేసి ఉత్తమ ఫలితాలు సాధించే దిశగా కృషి చేయాలని తెలిపారు. దళిత అణగారిన వర్గాల సంక్షేమం కోసం కమిషన్ కృషి చేస్తుందని తెలిపారు. భారత రాజ్యాంగ నిర్మాత డా. బి.ఆర్. అంబేద్కర్ షెడ్యూల్డ్ కులాల కమిషన్ కు విశేష అధికారాలను అందించారని, తద్వారా అణగారిన వర్గాలకు ఎలాంటి అన్యాయం జరిగిన కమిషన్ సత్వరమే స్పందించి దళితుల పక్షాన అండగా నిలుస్తుందని తెలిపారు.ఈ కార్యక్రమంలో సిర్పూర్ ఎమ్మెల్యే పాల్వాయి హరీష్ బాబు నాయకులు సంబంధిత అధికారులు తదితరులు పాల్గొన్నారు.

## ముగిసిన లెర్నింగ్ శిక్షణ కార్యక్రమం



**కాగజ్ నగర్ నినాదం నవంబర్ 15:** ఉపాధ్యాయులకు లెర్నింగ్ శిక్షణా ముగింపు సందర్భంగా కోర్స్ డైరెక్టర్ కాగజ్‌నగర్ మండల విద్యాశాఖ అధికారి వాసాల ప్రభాకర్ మాట్లాడుత ఈ మూడు రోజుల శిక్షణలో ఉపాధ్యాయులు నేర్చుకున్న డిజిటల్ నైపుణ్యాలను పాఠశాల స్థాయిలో 6 నుండి 9 తరగతుల విద్యార్థులకు బోధించి, వారి డిజిటల్ సామర్థ్యాలను వికసింపజేయాలి అని సూచించారు. ఈ శిక్షణ ఉపాధ్యాయుల్లోడిజిటల్ లిటరసీ,కోడింగ్ నైపుణ్యాలు, హార్డ్‌వేర్ ప్రోగ్రామింగ్లమ్ బోధన పద్ధతులపైదృఢమైన పునాది వేసిందని, మండలంలోని పాఠశాలల్లో స్టెమ్ ఆధారిత కార్యాచరణలను సమర్థవం తంగా అమలు చేయడానికి ఈ శిక్షణ ఉపాధ్యాయులకు ఎంతో ఉపయుక్తం కానుందని పేర్కొన్నారు.ఈ కార్యక్రమంలో భౌతిక శాస్త్రం టీ రాకేష్ పి.శ్రీధర్ గణితశాస్త్ర రిసోర్స్ పర్సన్లుగా కే సంతోష్ నాగేష్ పాల్గొన్నారు.

## పాఠశాలల అభివృద్ధి పనులను జిల్లా అధికారులు పర్యవేక్షించాలి

**కలెక్టర్ కోయ శ్రీ హర్ష**

**ప్రతి జిల్లా అధికారికి రెండు ప్రభుత్వ పాఠశాలలు కేటాయింపు**

**22 నాటికి నిరుపయోగంగా ఉన్న బ్యాంకు ఖాతాల వివరాలు అందించాలి**

**పాఠశాలల పర్యవేక్షణ పై జిల్లా అధికారులతో సమీక్ష**



**పెద్దపల్లి,ప్రతినిధి నవంబర్-15 (నినాదం):** జిల్లాలోని ప్రభుత్వ పాఠశాలలో చేపట్టిన అభివృద్ధి పనులు సకాలంలో పూర్తి చేసే విధంగా జిల్లా అధికారులు పర్యవేక్షించాలని,జిల్లా కలెక్టర్ అన్నారు.శనివారం జిల్లా కలెక్టర్ కోయ శ్రీ హర్ష సమీకృత జిల్లా కలెక్టరేట్ లో పాఠశాలల పర్యవేక్షణ,ప్రభుత్వ బ్యాంక్ ఖాతాల నిర్వహణ పై జిల్లా అధికారులతో సమీక్ష సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా జిల్లా కలెక్టర్ కోయ శ్రీ హర్ష మాట్లాడుతూ, జిల్లాలోని వివిధ శాఖలలో వినియోగించని బ్యాంకు ఖాతాలలో జమ చేసి ఉన్న ఆర్.బి.ఐ నుంచి వెనక్కి తీసుకునేందుకు కే.వై.సి వివరాలు, రిక్వెస్ట్ లెటర్ సంబంధిత శాఖలు అందించాలని కలెక్టర్ సూచించారు. నవంబర్ 22 నాటికి పెద్దపల్లి జిల్లాలోని ప్రభుత్వ శాఖల పరిధిలో ఉపయోగించని బ్యాంకు ఖాతాల నుంచి ఆర్.బి.ఐ ఫ్రీజ్ చేసిన డబ్బులు వెనక్కి తీసుకునేందుకు కార్యాచరణ పూర్తి చేయాలని కలెక్టర్ అధికారులకు సూచించారు. డిసెంబర్ చివరి నాటికి పెద్దపల్లి జిల్లాలోని ప్రభుత్వ విద్యా సంస్థల్లో అవసరమైన మౌలిక వసతుల పనులు పూర్తి చేసే దిశగా నిధులు మంజూరు చేయడం జరిగిందని, కలెక్టరేట్ నుంచి దాదాపు 30 కోట్ల నిధులు మంజూరు చేసి పాఠశాల ల్లో మౌలిక వసతుల కల్పన పనులు చేపట్టామని అన్నారు.ప్రతి జిల్లా అధికారికి రెండు ప్రభుత్వ పాఠశాలలను తనిఖీ చేసి,అక్కడ జరుగుతున్న పనులను పరిశీలించాలని, రాబోయే 5 సంవత్సరాలకు సంబంధించి పాఠశాలలో అవసరమైన మేర అభివృద్ధి పనులు జరిగేలా చూడాలని, పాఠశాల అవసరాలకు ఇంకా ఏమైనా పనులు చేపట్టాల్సి ఉంటే ప్రతిపాదనలు అందించాలని అవసరమైన నిధులు మంజూరు చేయడం జరుగుతుందని అన్నారు.ఈ సమావేశంలో జిల్లా అధికారులు అందరూ పాల్గొన్నారు.

**ఆదివాసుల హక్కుల కోసం పోరాడిన**

## గొప్ప వ్యక్తి బిర్సా ముండా

**అదనపు కలెక్టర్ కిషోర్ కుమార్**



**నిర్మల్ ప్రతినిధి, నవంబర్ 15.(నినాదం):** నిర్మల్ కలెక్టరేట్ లో శనివారం బిర్సా ముండా జయంతి వేడుకలను ఘనంగా నిర్వహించారు. ఈ జయంతి వేడుకలలో భాగంగా జిల్లా అదనపు కలెక్టర్ (రెవెన్యూ) కిషోర్ కుమార్ పాల్గొని, బిర్సా ముండా చిత్రపటానికి పూలమాలలు వేసి నివాళులు అర్పించారు. అనంతరం అదనపు కలెక్టర్ మాట్లాడుతూ, ఆదివాసుల హక్కులు, ఆత్మగౌరవం కోసం పోరాడిన గొప్ప వ్యక్తి బిర్సా ముండా అని కొనియాడారు. ప్రతి ఒక్కరూ బిర్సా ముండా ఆశయ సాధనకు కృషి చేయాలని ఆయన చెప్పారు. ఆదివాసుల హక్కుల కోసం నిరంతరం ఎన్నో ఉద్యమాలు చేశారని గుర్తు చేస్తూ, బిర్సా ముండా వంటి మహనీయుల జయంతి వేడుకలు అధికారికంగా నిర్వహించడం గొప్ప విషయం అని తెలిపారు. ఈ జయంతి వేడుకలలో తుడుం దెబ్బ అధ్యక్షులు సాకి లక్ష్మణ్,ఉపాధ్యక్షులు తోడుసం గోవర్ధన్, కార్యదర్శి సూరపు సాయన్న , మాజీ అధ్యక్షులు మొసలి చిన్నయ్య, నాయకపోడు సంఘం నాయకులు పోతురాజు శ్రీనివాస్,ప్రవీణ్ కుమార్,సిపిఓ జీవరత్నం, బిసి, మైనారిటీ సంక్షేమ అధికారులు శ్రీనివాస్, మోహన్ సింగ్, గిరిజన సంక్షేమ కార్యాలయ అధికారులు శివాజీ, మనోజ్ ,రాహుల్, పలువురు కుల సంఘాల నాయకులు, ఇతర అధికారులు, సిబ్బంది, తదితరులు పాల్గొన్నారు.


## ప్రభుత్వ పాఠశాలల విద్యార్థులకు టై, బెల్ట్ వితరణ



**ధర్మారం, నవంబర్15 (నినాదం):** మండలంలోని కటికనపల్లి ప్రాథమిక పాఠశాల విద్యార్థులకు అదే గ్రామానికి చెందిన తాజా మాజీ ఉపసర్పంచ్ రామడుగు గంగారెడ్డి మూడు వేల రుపాయల విలువైన టైం, బెల్ట్స్, ఐడెంటిటీ కార్డులు ఈ రోజు అందించారు. ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథిగా హాజరైన కటికనపల్లి స్కూల్ కాంప్లెక్స్ ప్రధానోపాధ్యాయులు ఎల్మ దాసరి మల్లేశం మాట్లాడుతూ కటికనపల్లి గ్రామంలో దాతలు ముందుకు వచ్చి ప్రాథమిక, ఉన్నత పాఠశాలల విద్యాభివృద్ధికి సహ కారం అందించటం అభినందనీయమన్నారు. ఈ సందర్భంగా దాత గంగారెడ్డికి కృతజ్ఞతలు తెలిపారు. ఈ కార్యక్రమంలో పాఠశాల ప్రధానోపాధ్యాయులు నున్సావత్ మోతిలాల్ నాయక్,అమ్మ ఆదర్శ పాఠశాల కమిటీ ఛైర్ పర్సన్ రామడుగు భాగ్యలక్ష్మి, పత్తిపాక ప్రాథమిక పాఠశాల ప్రధానోపాధ్యాయులు నూతి మల్లన్న,ఉపాధ్యాయులు ప్రభాకర్ రెడ్డి, వెంకటరమణారెడ్డి, కాంప్లెక్స్ రిసోర్స్ పర్సన్ బట్టు కుమార స్వామి, మాజీ ఉపసర్పంచ్ రామడుగు గంగారెడ్డి, బల్ల రమేష్,బోనగిరి అజయ్ కుమార్, తుమ్మ కనుకయ్య తదితరులు పాల్గొన్నారు.

**వరి కొనుగోలు కేంద్రాలు**

## ప్రారంభించిన ఎమ్మెల్యే



**నిర్మల్ ప్రతినిధి, (భైంసా) నవంబర్ (నినాదం):** రైతులకు మద్దతు కల్పించేందుకు ప్రభుత్వం ద్వారా వరి కొనుగోలు కేంద్రాలు ప్రారంభించడం జరుగుతుందని ఎమ్మెల్యే పవార్ రామరావ్ పటేల్ అన్నారు. శనివారం భైంసా మండలంలోని కోతుల్గాం, బిజ్జూర్ , వానల్ పాడ్, పెండ్పెల్లి, తిమ్మాపూర్, గ్రామాల్లో ఐకేపీ ఆధ్వర్యంలో వరి కొనుగోలు కేంద్రాలను ప్రారంభించిన సందర్భంగా అయన మా ట్లాడారు. రైతులకు ఇబ్బందులు కలుగకుండా కొనుగోళ్ళను వెనువెం టనే చేపట్టాలని నిర్వాహకులను ఆదేశించారు. రైతులకు రవాణా పరంగా ఇబ్బందులు కలగకూడదన్న ఉద్దేశంతో నియోజక వర్గంలో దాదాపు వంద కొనుగోలు కేంద్రాలు ఏర్పాటు చేయడం జరిగింద న్నారు. రైతులు తమ పంటను దళారులకు అమ్మవ ద్దన్నారు. మహిళ సంఘాల సభ్యులు ఆర్థిక అభివృద్ధి సాధించాలన్న లక్ష్యంతో కేంద్రాల నిర్వహణ బాధ్యత మహిళ సంఘ సభ్యులకు అప్పజేప్పడం జరిగిందని అన్నారు. కొనుగోలు కేంద్రాల ప్రారంభం సందర్భంగా మొదట పంటను అమ్ముతున్న రైతును ఎమ్మెల్యే సన్మానించారు. కార్యక్రమా నికి హాజరైన ఎమ్మెల్యేను ఆయా గ్రామాల ప్రజలు స్వాగతించి శాలు వాతో సత్కరించారు. మార్కెట్ కమిటీ చైర్మన్ ఆనంద రావు పటే ల్, తహసీలార్ ప్రవీణ్, ఎంపీడీవో నీరజ్, ఎంపీవో జాదవ్ ప్రదీప్, సీనియర్ నాయకులు సోలంకి భీమ్రావు, భైంసా మం డల బిజెపి అధ్యక్షురాలు సిరం సుష్మ రెడ్డి, వైస్ ఎం పి పి గంగాధర్ పాల్గొన్నారు.

## జర్నలిస్టుల సంక్షేమమే ధ్యేయంగా పనిచేస్తా..




**పెద్దపల్లి,ప్రతినిధి నవంబర్ 15(నినాదం):** జర్నలిస్టులకు హక్కుగా దక్కాల్సిన సంక్షేమ ఫలాల కోసం శాయాశక్తుల కృషి చేస్తానని పెద్దపల్లి ప్రెస్ క్లబ్ అధ్యక్షుడు గుడ్ల శ్రీనివాస్ స్పష్టం చేశారు. శ్రీనివాస్ జన్మదినాన్ని పురస్కరించుకొని ప్రెస్ క్లబ్బులో సహచర జర్నలిస్టులు శనివారం వేడుకలు నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ, అనేక యేళ్ళుగా జర్నలిజం వృత్తినే నమ్ముకొని సమాజసేవలో భాగంగా నిలుస్తున్న వారి ఆర్థిక పరిస్థితి అంతంతమాత్రంగా ఉండటం శోచనీయమన్నారు.ఎన్నికల సందర్భంగా వరాలు కురిపించడం, జర్నలిస్టులను ప్రకటనలతో మురిపించడం మినహా ప్రభుత్వం నుండి అందుతున్న సహాయం శూన్యమని ఆవేదన వ్యక్తం చేశారు. ఇకపై ఒక ప్రణాళిక ప్రకారం ఉద్యమాలను కొనసాగించి పాలకులను ఒప్పించేందుకు పాటు పడతానని, తన జన్మదినం సందర్భంగా దీవెనలందించిన ప్రతీ ఒక్కరికి శ్రీనివాస్ కృతజ్ఞతలు తెలిపారు. అంతకుముందు కేక్ కట్ చేశారు. ఈ వేడుకల్లో ప్రధాన కార్యదర్శి కొల్లూరి గోపాల్, ఉపాధ్యక్షులు బెజ్జంకి నరేష్, కోశాధికారి ఆరెల్లి మల్లేష్, సీనియర్ జర్నలిస్టులు బొల్లబత్తిని రాజేందర్, అంకరి ప్రకాష్, ఎర్రోజు వేణుగోపాల్, లైశెట్టి రాజు, తిరుపతి యాదవ్, నగిశెట్టి శ్రీనివాస్, బందెల రాజశేఖర్, మారుపాక అంజి, అర్కూటి మాలేష్, తిర్రి సుధాకర్ గౌడ్, దొమ్మటి రాజేష్, సంపత్, రేవెళ్ళి తిరుపతి, తూర్పాటి శ్రీనివాస్, కొయ్యడ తిరుపతి, అనకట్ల ప్రసాద్ తదితరులు పాల్గొన్నారు.

## మత్స్యకారులు ఆర్థికంగా బలపడేందుకు చర్యలు

**కలెక్టర్ వెంకటేష్ ధోత్రే**



**కొమురం భీం ఆసిఫాబాద్ ప్రతినిధి, నవంబర్ 15(నినాదం):** మత్స్యకారులు ఆర్థికంగా బలపడేందుకు ప్రభుత్వం చర్యలు తీసుకుంటుందని జిల్లా కలెక్టర్ వెంకటేష్ దోత్రే అన్నారు. శనివారం జిల్లాలోని ఆసిఫాబాద్ మండలం కొమురం భీం ప్రాజెక్టులో జిల్లా అదనపు కలెక్టర్ (రెవెన్యూ) డేవిడ్, మత్స్యకార సంఘ ప్రతినిధులతో కలిసి జిల్లా మత్స్యశాఖ ఆధ్వర్యంలో చేప పిల్లలను విడుదల చేశారు. ఈ సందర్భంగా జిల్లా కలెక్టర్ మాట్లాడుతూ మత్స్యకారుల అభివృద్ధి, సంక్షేమ కోసం అనేక చర్యలు చేపడుతుందని, ఇందులో భాగంగా ప్రాజెక్టులు, చెరువులు, కుంటలలో ఉచితంగా చేప పిల్లలను విడుదల చేసి వారి ఆర్థిక అభివృద్ధికి దోహదపడుతుందని తెలిపారు. మత్స్యకార కుటుంబాలు ఉపాధి పొందాలని ఉద్దేశంతో ప్రభుత్వం చేప పిల్లలను ఉచితంగా అందిస్తుందని, మధ్యాహ్న భోజన పథకం మెనూలో చేపలను చేర్చే అవకాశం ఉన్నందున మరింత ఆదాయాన్ని పొందేందుకు అవకాశం ఉంటుందని తెలిపారు. అంతకుముందు చేప పిల్లల సైజు, బరువు వివరాలను పరిశీలించారు.



# ప్రతి రోజు కేసులు పరిష్కరించుకోవచ్చు

**ఎడిజె చంద్రశేఖర్ రావు**

మిర్యాలగూడ నవంబర్ 15(నినాదం): మూడు నెలలకోసారి జరిగే జాతీయ లోక్ అదాలత్ కాక ప్రతి రోజు కోర్టుల్లో లోక్ అదాలత్ లు నిర్వహిస్తారని సద్వినియోగం చేసుకోవాలని మిర్యాలగూడ ఐదో అదనపు జిల్లా జడ్జి కెవి.చంద్రశేఖర్ రావు అన్నారు. శనివారం స్థానిక కోర్టు సముదాయ ఆవరణలో ప్రత్యేక లోక్ అదాలత్ ను ప్రారంభించి మాట్లాడుతూ పెండింగ్ కేసుల పరిష్కారమే లక్ష్యంగా నిర్వహిస్తున్న లోక్ అదాలత్ లో కక్షిదారులు, ఫిర్యాదుదారులు పరస్పరం చర్చించి రాజీమార్గంలో దీర్ఘకాలిక పెండింగ్ కేసులను పరిష్కరించుకోవాలని కోరారు. మోటార్ వెహికల్ యాక్ట్ కింద ప్రమాదంలో గాయపడ్డ వ్యక్తి రూ. 5లక్షలు క్లెయిమ్ చేస్తూ కేసు వేశారని రాజమార్గంలో రూ.2.35లక్షలు పొందారని ఆయనను ఆదర్శంగా తీసుకుని పరిష్కార దిశగా వెళ్లాలని, మానసికంగా, ఆర్థికంగా ఇబ్బందులు పడకుండా పరిష్కరించుసుకోవాలని ఆయన కోరారు. అదనపు జిల్లా కోర్టు, ప్రిన్సిపల్ జూనియర్ సివిల్ జడ్జి కోర్టు, రెండో అదనపు జూనియర్ సివిల్ జడ్జి కోర్టుల్లో ఎడిజె చంద్రశేఖర్ రావు, ప్రిన్సిపల్ జూనియర్ సివిల్ జడ్జి పవన్ కుమార్, రెండో జూనియర్ సివిల్ జడ్జి అరుణ్ తేజ్ లు సివిల్ 2, క్రిమినల్ 20, డిడి, పెట్టి కేసులు 528 పరిష్కరించారు. అదాలత్ లో పబ్లిక్ ప్రాసిక్యూటర్లు దీపారాణి, సుధాకర్, బార్ అసోసియేషన్ అధ్యక్ష, కార్యదర్శులు నేతి సత్యనారాయణ, ఎ.భూపతిరెడ్డి, ఒన్ టౌన్ ఇన్స్పెక్టర్ నాగభూషణరావు, రూరల్ ఇన్స్పెక్టర్ పిఎన్డి. ప్రసాద్, ఎస్ఐ ఏం. లక్ష్మయ్య, వాడపల్లి ఎస్ఐ సతీశ్ రెడ్డి, న్యాయవాదులు వేలాద్రి, సిహెచ్.రఘురామారావు, ఎండి.ఇబ్రహీం, రాయారపు భాస్కర్ నాయుడు, కొంక వెంకన్న, నాగరాజు, పి.కిరణ్,జె. ఎల్లయ్య, ఎ.లచ్చిరాం, బివి.రవి పాల్గొన్నారు.

## భగవాన్ బీర్సా ముండా, కొమురం భీం స్ఫూర్తితో

# గిరిజనుల అభివృద్ధికి చర్యలు

**జిల్లా కలెక్టర్ వెంకటేష్ ధోత్రే**



**కొమురం భీం ఆసిఫాబాద్ ప్రతినిధి, నవంబర్15(నినాదం):** భగవాన్ బీర్సా ముండా, కొమురం భీమ్ స్ఫూర్తితో గిరిజనుల అభివృద్ధికి చర్యలు తీసుకోవడం జరుగుతుందని జిల్లా కలెక్టర్ వెంకటేష్ ధోత్రే అన్నారు. శనివారం గుజరాత్ రాష్ట్రం దెడియాపాడ నుండి జన జాతీయ గౌరవ వర్ష్ వేడుకలను ప్రధానమంత్రి నరేంద్ర మోడీ, గుజరాత్ రాష్ట్ర ముఖ్యమంత్రి భూపేంద్ర పటేల్ పాల్గొని వర్చువల్ విధానం ద్వారా నిర్వహించిన భగవాన్ బీర్సా ముండా 150వ జయంతి ఉత్సవాలలో జిల్లా కేంద్రంలోని జనకాపూర్ లో గల రైతు వేదిక నుండి ఆసిఫాబాద్ నియోజకవర్గ శాసనసభ్యులు కోవ లక్ష్మి, గిరిజన సంక్షేమ శాఖ అధికారి రమాదేవి, గిరిజన సంఘాల నాయకులు, పటేళ్లు, సర్ మేడిలు, అధికారులు, విద్యార్థులతో కలిసి పాల్గొన్నారు. ఈ సందర్భంగా బీర్సా ముండా చిత్రపటం వద్ద జ్యోతిని వెలిగించి నివాళులు అర్పించారు. అనంతరం జిల్లా కలెక్టర్ మాట్లాడుతూ భగవాన్ బీరస ముండా 25 సంవత్సరాల వయసులో గిరిజన హక్కుల కోసం బ్రిటిష్ వారిని ఎదిరించి పోరాడారని, బీర్సా ముండా ధైర్య సాహసాలు అందరికీ స్ఫూర్తిదాయకమని తెలిపారు. కేంద్ర ప్రభుత్వం నవంబర్ 15వ తేదీన జెన్ జాతీయ గౌరవ దివస్ గా బిర్సా ముండా జయంతిని ప్రకటించిందని, ఇలాంటి ఎందరో గిరిజన వీరుల గాథలను వెలుగులోకి తీసుకువచ్చేందుకు, సమాజానికి ఆదివాసీలు అందించిన సేవలను స్మరించుకునేందుకు ఇలాంటి కార్యక్రమాలు నిర్వహించడం సంతోషంగా ఉందని తెలిపారు. భగవాన్ బిర్సా ముండా, కొమురం భీం స్ఫూర్తితో గిరిజనుల అభివృద్ధికి జిల్లాలో చర్యలు తీసుకుంటామని తెలిపారు. అనంతరం పలు అభివృద్ధి పనులకు శిలాఫలకాలు ఆవిష్కరించి గిరిజన పెద్దలను, నాయకులను శాలువాలతో సత్కరించారు. ఈ కార్యక్రమంలో జిల్లా సర్మేడి మెస్రం దుర్గు, డీడీ అంబాజీ, జి సి సి డిమ్ సందీప్, ఈ ఈ తానాజీ, జెడియం నాగభూషణం, ఏటీడీవో సదానందం, మెస్రం మనోహర్, మాజీ ఎంపీపీ పంద్ర జైవంతరావు, నాయకులు మార్సుకోల తిరుపతి, పెందుర్ ప్రభాకర్, కుడ్మెత తిరుపతి, పెందుర్ దాదీరావు, పూర్క బాపురావు, పెందుర్ పుష్ప రాణి, బొంత ఆశ రెడ్డి నాయకులు, మహిళలు, విద్యార్థులు తదితరులు పాల్గొన్నారు.



## ఇంజక్షన్ వికటించిన 17 మంది చిన్నారులకు అస్వస్థత

**సంఘటనపై కమిటీ నివేదిక ఆధారంగా కఠిన చర్యలు**

**అదనపు కలెక్టర్ నారాయణ్ అమిత్**

మిర్యాలగూడ నవంబర్ 15ని( నినాదం): నాగార్జునసాగర్ కమలా నెహ్రూ ఏరియా హాస్పిటల్ లో శుక్రవారం రాత్రి 17 మంది చిన్నారులకు వైద్యం వికటించిన విషయం తెలుసుకున్న నల్గొండ జిల్లా అదనపు కలెక్టర్, మిర్యాలగూడ సబ్ కలెక్టర్ ఎం.నారాయన్ అమిత్ హుటాహుటిన సాగర్ చేరుకొని ఆసుపత్రిలో వైద్యం వికటించి చికిత్స పొందుతున్న చిన్నారులను నల్లగొండ జిల్లా ఆసుపత్రుల కో ఆర్డినేటర్ మాత్రునాయక్ తో కలిసి పరామర్శించి వివరాలను తెలుసుకున్నారు. ఆస్పత్రిలో చిన్నారులకు అందజేస్తున్న చికిత్స విధానాలను ఆసుపత్రి సూపరింటెండెంట్ భాను ప్రసాద్ నాయక్ ను అడిగి తెలుసుకున్నారు. అనంతరం విలేకరులతో మాట్లాడుతూ ఇంజక్షన్ వికటించి 12 మంది చిన్నారులు అస్వస్థతకు గురయ్యారని ప్రస్తుతం వారి పరిస్థితి నిలకడగా ఉందని పేర్కొన్నారు. ఈ సంఘటనపై విచారణ కమిటీ వేశామని, కమిటీ నివేదిక ఆధారంగా చర్యలు చేపడతామని ఆయన అన్నారు.

## 10వ తరగతి విద్యార్థులపై ప్రత్యేక దృష్టి సారించాలి

**జిల్లా అదనపు కలెక్టర్ (స్థానిక సంస్థలు), ఇన్చార్జి జిల్లా విద్యాధికారి దీపక్ తివారీ**





**కొమురం భీం ఆసిఫాబాద్ ప్రతినిధి, నవంబర్ 15(నినాదం):** 10వ తరగతి విద్యార్థులపై ప్రత్యేక దృష్టి సారించి వార్షిక పరీక్షలలో ఉత్తమ ఫలితాలు సాధించే దిశగా చర్యలు తీసుకోవాలని జిల్లా అదనపు కలెక్టర్ (స్థానిక సంస్థలు), ఇన్చార్జి జిల్లా విద్యాధికారి దీపక్ తివారి అన్నారు. శనివారం జిల్లా కేంద్రంలోని సమీకృత జిల్లా కలెక్టరేట్ భవన సమావేశ మందిరంలో మండల విద్యాశాఖ అధికారులు, కాంప్లెక్స్ పాఠశాలల ప్రధానోపాధ్యాయులు, ఆశ్రమ పాఠశాలల ప్రధానోపాధ్యాయులతో 10వ తరగతి విద్యార్థులకు విద్యా బోధన, విద్యార్థుల హాజరు, మౌలిక వసతుల కల్పన అంశాలపై సమీక్ష సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా జిల్లా అదనపు కలెక్టర్ మాట్లాడుతూ 10వ తరగతి విద్యార్థులను ఇప్పటి నుండే వార్షిక పరీక్షలకు సన్నద్ధం చేయాలని తెలిపారు. సబ్జెక్టులలో వెనుకబడిన విద్యార్థులను గుర్తించి వారిపై ప్రత్యేక దృష్టి సారించాలని, 100 శాతం విద్యార్థుల హాజరు ఉండేలా చర్యలు తీసుకోవాలని తెలిపారు. గైర్హాజరు అయ్యే విద్యార్థులగైర్హాజరు అయ్యే విద్యార్థుల తల్లిదండ్రులతో మాట్లాడి విద్యార్థులు క్రమం తప్పకుండా పాఠశాలకు వచ్చే విధంగా ఉపాధ్యాయులు పర్యవేక్షించాలని, విద్యార్థులకు ఎలాంటి అసౌకర్యం కలగకుండా పాఠశాలలో మౌలిక వసతుల కల్పనకు చర్యలు తీసుకోవాలని తెలిపారు. ఈ కార్యక్రమంలో సంబంధిత అధికారులు తదితరులు పాల్గొన్నారు.

## పలు వివాహ వేడుకల్లో మాజీ మంత్రి






వనపర్తి ప్రతినిధి, నవంబర్ 15 (నినాదం): గోపాల్ పేట మండలం ఎదుట్ల మాజీ ఎంపీటీసీ బుద్దుల బాల్ రెడ్డి కుమారుడు ప్రదీప్ రెడ్డి, అపర్ణల వివాహానికి శనివారం మాజీ మంత్రి సింగిరెడ్డి నిరంజన్ రెడ్డి హాజరయ్యారు.ఈ సందర్భంగా నూతన వధూవరులను అక్షింతలు వేసి ఆశీర్వదించి శుభాకాంక్షలు తెలిపారు. పెబ్బేరు పట్టణంలోని సహారా ఫంక్షన్ హాల్ లో బీఆర్ఎస్ పార్టీ సీనియర్ నాయకుడు దేశాగౌని రామన్ గౌడ్ కుమారుడు కిరణ్ కుమార్ గౌడ్, ప్రణితల వివాహానికి మాజీ మంత్రి సింగిరెడ్డి నిరంజన్ రెడ్డి హాజరై నూతన వధూవరులను ఆశీర్వదించి శుభాకాంక్షలు తెలిపారు. మాజీ మంత్రి వెంట బాలరాజు, తిరుపతి యాదవ్, శ్రీధర్ రావు, వెంకటేశ్వర రావు, శ్రీనివాసులు, మన్యం నాయక్, లక్ష్మీనారాయణ, ఉ ఒగ్గం తిరుమల్, దిలీప్ కుమార్ రెడ్డి, కర్రె స్వామి, చిన్న ఏళ్ల రెడ్డి, మజీద్, శంకర్ నాయుడు, సురేష్, అఖిల్ చారి తదితరులు పాల్గొన్నారు.

NINADAM CINEMA

# మాస్ ఈజ్ బ్యాక్



మరికొన్ని రోజుల్లో బాలకృష్ణ – బోయపాటి శ్రీను కాంబినేషన్‌లో వస్తున్న "అఖండ 2" నుంచి మొదటి ఆడియో సింగిల్ రిలీజ్ కానుంది. ఇప్పటికే ఈ సినిమాపై ఫ్యాన్స్‌లో ఎక్సైట్మెంట్ ఎక్కడికో వెళ్లిపోయింది. అయితే ఇప్పటిదాకా యూనిట్ నుంచి పెద్దగా ప్రమోషనల్ కంటెంట్ రాలేదు. ఇప్పుడు ఆ నిశ్శబ్దాన్ని చెరిపేసే సాంగ్ వస్తోందట. మ్యూజిక్ డైరెక్టర్ తమన్ ఈ సాంగ్ గురించి తెగ ఊరిస్తున్నాడు. "శంకర్ మహదేవన్, కైలాష్ ఖేర్ కలిసి పాడిన ఈ పాటను వింటే నిద్రపట్టదట, ఆ ఎనర్జీ మనలో ప్రవహిస్తుందట. ఇది సాధారణ గీతం కాదు – ఇది శివుడి తాండవం!" అంటూ సోషల్ మీడియాలో ఫైర్ లెవెల్ హైప్ క్రియేట్ చేస్తున్నాడు. తమన్ నుంచి ఇలా వస్తే ఫ్యాన్స్ అంచనాలు ఆకాశాన్నంటడం సహజమే. ఇకపోతే, రిలీజ్ డేట్‌కు కేవలం మూడువారాలు (23 రోజులు) మాత్రమే మిగిలి ఉన్నాయి. ఈ తక్కువ టైమ్‌లోనే అఖండ 2 టీమ్ అన్నీ ఫినిష్ చేసి ప్రమోషన్స్‌ను రాకెట్ స్పీడ్‌లో పూర్తి చేయాల్సి ఉంది. ఎందుకంటే ఇది ప్యాన్ ఇండియా రిలీజ్. కేవలం తెలుగు కాకుండా హిందీ, తమిళం, కన్నడ, మలయాళం మార్కెట్లలో కూడా భారీగా బజ్ క్రియేట్ చేయాల్సిన అవసరం ఉంది. సోషల్ మీడియాలో సినిమా గ్యాప్‌ను "చికిరి చికిరి" సాంగ్ తీర్చేసింది. ఆ పాటకు చరణ్ డాన్స్, ఏఆర్ రెహమాన్ వైబ్స్ కలిసిపోవడంతో నార్త్ నుంచి సౌత్ దాకా వైరల్ అయిపోయింది. ఇప్పుడు ఆ స్థాయిని అఖండ 2 తాండవం సాంగ్ అందుకోవాలి. తమన్ మాటల ప్రకారం పాట ఎక్స్ట్రా ఆర్డినరీగా ఉంటే, ఈ సినిమా ప్రమోషన్‌కు అదే స్టార్ట్‌పాయింట్ అవుతుంది. ఇక యూనిట్ లోపల టాక్ ప్రకారం – "సినిమా అవుట్‌పుట్ అద్భుతంగా వచ్చింది" అంటున్నారు. కానీ ఆ ఎమోషన్ పబ్లిక్ కి రీచ్ కావాలంటే, సరైన ఆల్బమ్, టీజర్, ట్రైలర్ చాలా కీలకం. అందుకే రాబోయే మూడు వారాల్లో బోయపాటి, బాలయ్య, తమన్ త్రయం అగ్నిదేవుడి వేగంతో పరిగెత్తబోతున్నారని టాక్. అదే సమయంలో బాలయ్య ఫ్యాన్స్ కూడా సోషల్ మీడియాలో గట్టిగా ఫుల్ స్వింగ్‌లో ఉన్నారు. "మాస్ ఈజ్ బ్యాక్" అంటూ పోస్టులు షేర్ చేస్తున్నారు. 14 రీల్స్ ఎంటర్‌టైన్‌మెంట్ టీమ్ కూడా రిలీజ్ ముందురోజు ప్రీమియర్స్ ప్లాన్ చేస్తోందట. "ఓజీ" తరహాలో స్పెషల్ షోలు వేస్తే హైప్ ఇంకా రెట్టింపు అవుతుందని బోయపాటి టీమ్ భావిస్తోంది. కేజీఎఫ్, పుష్ప, బాహుబలి, కాంతార తరహాలో సీక్వెల్ మొదటి పార్ట్‌ను మించిపోయేలా హిట్టవ్వాలని ఫ్యాన్స్ ఆశలు పెట్టుకున్నారు. "అఖండ 2" అదే స్థాయిలో తాండవం చేస్తే, అది బాలయ్య కెరీర్‌లో కొత్త యుగం అవుతుంది!

## ప్రేమ్ రక్షిత్ దర్శకత్వంలో నటించనున్న ప్రభాస్





ప్యాన్ ఇండియా హీరోలు ఒక సమయంలో ఒక సినిమా చేయడానికే కిందా మీద పడుతూ రెండు మూడేళ్లు తీసుకుంటున్న ట్రెండ్ లో పానీపూరిలు తిన్నంత ఈజీగా ప్రభాస్ దర్శకులకు గ్రీన్ సిగ్నల్ ఇవ్వడం అంతు చిక్కడం లేదు. తాజాగా డాన్స్ మాస్టర్ ప్రేమ్ రక్షిత్ కథకు ఇంప్రెస్ అయిన డార్లింగ్ ఓకే చెప్పేశాడట. ఆర్ఆర్ఆర్ నాటు నాటుకి కొరియోగ్రఫీ సమకూర్చడం ద్వారా ఆస్కార్ స్టేజి ఎక్కిన ఈ నృత్య దర్శకుడికి ఇది పెద్ద ప్రమోషన్. ఎందుకంటే టయర్ 2 హీరో దొరికితే అదే గొప్పనే పరిస్థితిలో ఏకంగా ప్రభాస్‌తో మూవీ అంటే చేతిలో రెండు వేల కోట్ల ప్రాజెక్టు ఉన్నట్టే. ఇంతకన్నా ఏం కావాలి. దీని గురించిన అధికారిక ప్రకటన రాలేదు కానీ దాదాపు కన్ఫర్మ్ అన్నది విశ్వసనీయ వర్గాల సమాచారం. నిర్మాణ సంస్థ తదితర వివరాలు తెలియాల్సి ఉంది. ఇతర సోర్స్ నుంచి అందుతున్న సమాచారం ప్రకారం ఇదో యానిమేషన్ మూవీ అని, ప్రభాస్ లైవ్‌గా నటించకపోవచ్చని, కేవలం తన పాత్రకు డబ్బింగ్ మాత్రమే చెబుతారని అంటున్నారు. ఇదింకా నిర్ధారణ కావాల్సి ఉంది. డాన్స్ మాస్టర్లు డైరెక్టర్లు కావడం కొత్త కాదు.లారెన్స్ రాఘవేంద్ర, ప్రభుదేవా బ్లాక్ బస్టర్లు సాధించారు. అమ్మ రాజశేఖర్ ఖాతాలోనూ సూపర్ హిట్ ఉంది. ప్రేమ్ రక్షిత్‌కి వీళ్ళ నుంచి స్ఫూర్తి తీసుకుని ఉండొచ్చు. జనవరిలో రాజా సాబ్ విడుదల కాగానే ప్రభాస్ స్పిరిట్‌లో బిజీ అయిపోతాడు. ఆ తర్వాత ఫౌజీ వేసవి లేదా దసరా పండక్కు ఉంటుంది. అటుపై కల్కి 2, సలార్ 2 శౌర్యంగపర్వం లైన్‌లో ఉన్నాయి. ఇవి కాకుండా ప్రశాంత్ వర్మతో చేయాల్సిన సినిమా ఇంకా ఫైనల్ కావాలి.



## త్రిశూలంతో మహేశ్ బాబు స్వారీ..

**గూస్‌బంప్స్ తెప్పిస్తున్న వారణాసి టైటిల్ గ్లింప్స్**



తెలుగుతోపాటు ప్రపంచవ్యాప్తంగా ఉన్న మూవీ లవర్స్ ఆసక్తికరంగా ఎదురుచూస్తున్న ప్రాజెక్ట్ ఎస్ఎస్ఎంబీ 29. రామోజీఫిలిం సిటీలో ఏర్పాటు చేసిన గ్లోబ్ ట్రాటర్ ఈవెంట్‌లో టైటిల్ లాంచ్ చేశారు. ఈ చిత్రానికి అంతా అనుకున్నట్టుగా వారణాసి టైటిల్‌ను ఫైనల్ చేశారు. ఈ చిత్రానికి ముందుగా వచ్చిన కథనాల ప్రకారం వారణాసి టైటిల్‌ను ఫిక్స్ చేశారు. మహేశ్ బాబు త్రిశూలాన్ని చేతపట్టుకుని ఎద్దు (నంది)పై స్వారీ చేస్తున్న విజువల్స్‌తో వారణాసి టైటిల్‌ను అనౌన్స్ చేసింది జక్కన్న టీం. ఎంతో ప్రఖ్యాతి గాంచిన ఆధ్యాత్మిక ప్రదేశం వారణాసినే టైటిల్‌గా పెట్టి సినిమాపై అంచనాలు అమాంతం పెంచేస్తున్నాడు ఎస్ఎస్ రాజమౌళి. బాక్సాఫీస్‌పై దండయాత్ర చేయడం గ్యారంటీ అని మహేశ్ బాబు గ్రాండ్ ఎంట్రీ చెప్పకనే చెబుతోంది.

## బలవంతంగా సీన్స్ చేయించారు

టాలీవుడ్ నటి చాందిని చౌదరి కెరీర్ ప్రారంభంలో ఒక సినిమా యూనిట్ తనపై ఇంటిమేట్ సీన్ చేయాలని బలవంతం చేసిన అనుభవాన్ని బయట పెట్టింది. కథ చెప్పేటప్పుడు కిస్ సీన్ చెప్పలేదని, షూటింగ్‌కు వెళ్లాక ఒక్కసారిగా ఒత్తిడి తెచ్చారని ఆమె తెలిపింది. 'అర్జున్ రెడ్డి' హిట్ కావడంతో అలాంటి సీన్ పెడితే సినిమాకు హైప్ వస్తుందని టీమ్ చెప్పిందట. చేయకపోతే అన్‌ప్రొఫెషనల్‌గా భావిస్తారనే భయం కూడా పెట్టారట. అదృష్టంగా హీరో ఆ సీన్ చేయనని ముందే చెప్పడంతో తనకు రిలీఫ్ దొరికిందని చెప్పింది. నటి కన్సెంట్‌కి ప్రాధాన్యత ఇవ్వాలని నెటిజన్లు ఆమెకు మద్దతు ఇస్తున్నారు.షార్ట్ ఫిల్మ్స్ ద్వారా ఫేమ్ తెచ్చుకుని సినీ ఇండస్ట్రీలోకి అడుగుపెట్టింది అచ్చ తెలుగు అమ్మాయి చాందినీ చౌదరి . 2013లో వచ్చిన 'మధురం' షార్ట్ ఫిల్మ్‌లో ఆమె నటన చూసిన ముళ్లపూడి వరా, కె.రాఘవేంద్రరావు 'కుందనపు బొమ్మ' అనే మూవీలో అవకావమిచ్చారు. కొన్ని కారణాల వల్ల ఆ సినిమా ఆలస్యమై 2015 జనవరిలో ప్రారంభమైంది. దీంతో అదే ఏడాది 'కేటుగాడు' చిత్రంతో టాలీవుడ్‌కి హీరోయిన్‌గా పరిచయమైంది. అంతకుముందు ఆమె లైఫ్ ఈజ్ బ్యూటిఫుల్, ప్రేమ ఇష్క్ కాదల్ సినిమాల్లో చిన్న పాత్రలు పోషించింది. ఆ తరువాత బ్రహ్మోత్సవం, శమంతకమణి సినిమాల్లో కూడా నటించింది. 2020లో సుహాస్ సరసన 'కలర్ ఫోటో' సినిమాలో ఆమె నటనకు మంచి మార్కులు పడ్డాయి. సమ్మతమే, గామి, మ్యూజిక్ షాప్ మూర్తి, యేవమ్, డాకు మహారాజ్ చిత్రాల్లోనూ నటించి మెప్పించింది.తాజాగా 'సంతాన ప్రాప్తిరస్తు' మూవీతో ప్రేక్షకుల ముందుకొచ్చిన ఈ బ్యూటీ ఓ ఇంటర్వ్యూలో చేసిన కామెంట్స్ వైరల్ అవుతున్నాయి. ఓ సినిమా షూటింగ్ సందర్భంగా ఇంటిమేట్ సీన్స్ చేయాలని తనను ఎలా బలవంతం చేశారో చెప్పుకొచ్చింది. "నాకు కథ చెప్పినప్పుడు ఎక్కడా రొమాన్స్ సీన్స్ గురించి చెప్పలేదు. అది నాకు రెండో సినిమా మాత్రమే. కథ నచ్చి ఓకే చేశా. కానీ షూటింగ్‌కి వెళ్లాక కిస్ సీన్ చేయాలని చెప్పడంతో షాకయ్యా. ఆ టైమ్‌లో అర్జున్ రెడ్డి బ్లాక్‌బస్టర్ అవడంతో మా టీమ్‌కి కూడా అలాంటి సీన్స్ పెడితే మూవీకి హైప్ వస్తుందని అనిపించింది. 'ఇది ట్రెండ్' ఇలా చేస్తే సినిమా బాగా వర్కౌట్ అవుతుంది' అంటూ నన్ను ఒత్తిడి చేయడం మొదలుపెట్టారు. చెప్పినట్లు చేయకపోతే కొత్త అమ్మాయి మాట వినడం లేదన్న ప్రచారం జరిగి

Printed, Published & Owned by B.Srinivas, Printed at Sree Seshasai Enterprises Plot no.98/1, Co-operative Industrial Estate, Gandhi Nagar, Near Balanagar Medchel, Malkajgiri Dist. Hyderabad 500037 (T.S)
Published at Plot S11, 3rd Floor, Ballard Estate Margadarshi Building Tarnaka Secundrabad, Hyderabad 500 007 (T.S), Editor : B.Srinivas, PRGI.REGN.NO. APTEL /2003/11288, CELL : +91 8333068787